05-04Pg1exHMNWJQE:Layout 1 4/5/23 12:52 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

5-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 64, పేజీలు : 10+6 వెల : 6.50

పెళ్లికానుకలో హోమ్ థియేటర్ బాంబు..
**వరుడు సహా ఇద్దరు మృతి**
13లో

**ఇంగ్లీషు మాట్లాడితే రూ.89 లక్షల జరిమానా**



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యాల్ వాంగ్‌చుక్

## భారత్ భూటాన్ మధ్య పరస్పర ఆర్థిక సహకారం

### ప్రధాని మోడీతో వాంగ్చుక్ భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** భారత్‌లో రెండురోజుల పర్యటనకు వచ్చిన భూటాన్‌రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యాల్ వాంగ్‌చుక్ ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. విభిన్న రంగాల్లో ఆర్థిక పరస్పరసహకారం కూడా పెంపొందించుకునేందుకు ఈ భేటీలో చర్చలు జరిగాయి. థింపుప్రాంతంలో చైనా తన పరిధిని విస్తరించు కోవడంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో భూటాన్‌రాజు రెండురోజుల భారత్ పర్యటన ఇపుడు ప్రాధాన్యతను సంతరించుకుంది. లోటే త్సేరింగ్ ఇటీవల డోక్లామ్ ట్రైజంక్షన్‌పై చేసిన వ్యాఖ్యలు కొంత వివాదాస్పదంగా మారిన సంగతితెలిసిందే. హిమాలయదేశంగా చెపుతున్న భూటాన్ ఇపుడు చైనాకు చేరువ అవుతున్నట్లుగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయి. అయితే పైకి మాత్రం సరిహద్దు వివాదంపై తమ ≫2

# సాగుకు మరింత సాయం



### సేంద్రియ విధానాలకు ప్రోత్సాహం
### వ్యవసాయ అనుబంధ రంగాల్లో విప్లవాత్మక మార్పులు
### సహకార సంఘాల ద్వారా వ్యవసాయ పరికరాల కొనుగోలు: సీఎం జగన్

**విజయవాడ, ఏప్రిల్4 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి కీలక ఆధాయ వనరుగా వ్యవసాయరంగం ఉందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వ్యవసాయరంగంలో విప్లవాత్మక ఫలితాలను సాధించాలన్నదే ప్రభుత్వ కీలక ఉద్దేశమని తెలిపారు.సాగు విధానాల్లో సేంద్రీయ పద్దతులను ప్రోత్సహిస్తునే, యాంత్రిక సాగు పద్దతులకు సహకారిస్తాన్నారు.రైతు భరోసా కేంద్రాల పరిధిలో వైఎస్సార్ యంత్రసేవ కింద ఇస్తున్న పరికరాలు,యంత్రాలు అన్ని కుడా రైతులకు అందుబాటులో ఉంచామన్నారు.రైతులకు దేశచరిత్రలో ఎన్నడులేని రీతిలో అనేక ప్రోత్సహకాలను,పథకాలను, సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయాన్ని రైతులకు అత్యంత లాభసాటి మార్చాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.సాగువిధానాల్లోను రైతులకు అవసరమైన సాంకేతిక, యాంత్రీక సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. సేంద్రీయ వ్యవసాయ విధానాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ వ్యవసాయ ఉత్పత్తులను సాధించే దిశలో నూతన సాగుపద్ధతులను ప్రోత్సహిస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఆర్థిక సహకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే వెసులుబాటు కలిపించామన్నారు.ఈ సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను రైతులకు వివరించే బాధ్యతలను క్షేత్రస్థాయి నుంచి అధికారులు బాధ్యతగా స్వీకరించాలన్నారు,రైతులకు యాంత్రీకరణకు సంబంధించి రైతులకు వ్యవసాయ పరికరాల కోసం కనిష్టంగా రూ.12 లక్షల నుంచి రూ.15లక్షలు,గరిష్టంగా రూ.1.20 కోట్లు నుంచి రూ. 1,30కోట్లును ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు. గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే, ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది.యంత్రిక పరికరాలను రాయితీపై పొందిన సంఘాలు,కస్టమ్ హైరింగ్ సెంటరును ఏర్పాటు చేసుకుని అక్కడి ఇతర రైతులకు ఆ పరికరాలను అద్దెకు ఇచ్చుకోవచ్చు,ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ఈ రైతు ప్రయోజిత సదుపాయంపై అధికారులకు మరి కొన్ని మార్గదర్శకాలను సీఎం జగన్ కీలక ఆదేశాలు జారీ చేసారు.వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించాలన్నారు.ఆ దిశలో అవస రమైన చేయూతను రైతులకు ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు.వ్యవసాయంలో సెంద్రీయ విధానాలను ప్రోత్స హిస్తునే,ఆధునీకంగా వచ్చిన యంత్రాలను వినియోగిస్తామన్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు చేపడుతున్న క్రమంలో సాగుపద్దతులకు సంబంధించి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు..ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఆయా వ్యవసాయ ఉపకరణ పనిముట్లను సహకార సంఘాల ద్వారా రైతులకు అందుబాటులోకి వస్తాయనే అంశంపై పూర్తిస్ధాయిలో అవగాహన కలిగించాలన్నారు.గత ప్రభుత్వాలు వ్యవసాయ పని ముట్లుకు సంబంధించి ఎటువంటి విధానాలు అవలంబించాయో, ఇప్పుడు మనం ఎలాంటి వెసులుబాటు కల్పించామో రైతులకు తెలియవలసి ఉందన్నారు.పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణం ఎలా ఉంటుందని తెలియజెప్పే పరిస్ధితులు ఏర్పడతాయన్నారు.వీటన్నింటి మీద నిరంతరం సమాచారం ఇచ్చే కార్యక్రమం ఈ చానెల్ అన్నారు. రాబోయే రోజుల్లో ఆర్బీకె కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా, ఇంకా ఎక్కువగా ఉపయోగపడే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ≫2

# లెక్కతప్పని 'సంక్షేమం'

### ముందుగా ప్రకటించినట్లే పథకాలు అమలు
### 2023-24 సంక్షేమ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సిఎం

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఎక్కడా లేని విధంగా ముందుగానే ఫలనా నెలలో సంక్షేమ పథకాల లబ్దిని అందిస్తామని ప్రకటించి అమలు చేస్తున్న ఘనత ఆంధ్రప్రదేశ్‌కే దక్కిందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఆయన సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ(వేణు),సమాచార,పౌరసంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డితో కలిసి జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండర్ 2023-24ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత మన ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత 45 నెలల్లోనే సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ది (డీబీటీ,నాన్ డీబీటీ) రూ.2,96,148.09 కోట్లు అన్నారు.నెలలవారిగా ప్రభుత్వం అందజేయనున్న సంక్షేమ పథకాల వివరాలను సంక్షేమ క్యాలెండరులో పొందుపర్చటం జరిగిందన్నారు.ఏప్రిల్2023లో జగనన్న వసతి దీవెన,వైఎస్సార్ ఈబీసీ నేస్తం,మే2023లో వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్ మొదటి విడుదల నిధుల విడుదల, ఉచిత పంటల బీమా, జగనన్న విద్యాదీవెన(మొదటివిడుత), వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోపా(మొదటి త్రైమాసికం), వైఎస్సార్ మత్సకార భరోసా, జూన్‌లో 2023లో జగనన్న విద్యాకానుక, జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ లా నేస్తం(మొదటి విడుత), వివిధ సంక్షేమ పథకాల పరిధిలో మిగిలి పోయిన ప్రయోజనదారులకు లబ్ధి అందజేస్తారు.జూల్2023లో జగనన్న విదేశీవిద్యాదీవెన(మొదటి విడుత), వైఎస్సార్ నేతన్న నేస్తం,ఎంఎస్ఎంఈ ప్రోత్సహకాలు, జగనన్న తోడు(మొదటి విడుత),వైఎస్సార్ సున్నా వడ్డీచ, వైఎస్సార్ షాదీతోపా(రెండవ త్రైమాసికం) అందజేస్తారు.ఆగస్టు2023లో జగనన్న విద్యాదీవెన(రెండో విడుత), వైఎస్సార్ కాపు నేస్తం,వైఎస్సార్ వాహనమిత్ర, సెప్టెం బరు 2023లో వైఎస్సార్‌చేయూత. అక్టోబరు 2023లో వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(రెండవ విడత),జగనన్న వసతిదీవెన(మొదటి విడుత), నవంబరు2023లో వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు,కల్యాణమస్తు- షాదీతోపా(మూడవ త్రైమాసికం),జగనన్న విద్యాదీవెన అందజేస్తారు. డిసెంబరులోజగనన్న విదేశీ దీవెన(రెండవ విడుత), జగనన్న చేదోడు,ఆయా సంక్షేమ పథకాల్లో మిగిలి పోయినలబ్దిదారులకు ఆయా మొత్తాలు డిబిటీ ద్వారా చెల్లింపు చేస్తారు.జనవరి ≫2



మంగళవారం సంక్షేమ క్యాలెండరును ఆవిష్కరిస్తున్న సిఎం జగన్, మంత్రి వేణుగోపాలకృష్ణ, సమాచారశాఖ కమిషనర్ విజయకుమార్



# ట్రంప్ అరెస్టు

### పోర్న్‌స్టార్‌కు చెల్లింపుల కేసులో చిక్కుకొన్న అమెరికా మాజీ అధ్యక్షుడు
### న్యూయార్క్‌కోర్టు ఆవరణలోనే అదుపులోకి తీసుకొన్న పోలీసులు

**న్యూయార్క్ ఏప్రిల్ 4:**అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌జేమ్స్‌ట్రంప్ మంగళవారం వ్యూహాత్మకంగా కోర్టులో లొంగిపోయారు. పోర్న్‌స్టార్ కేసులో లంచం ఇచ్చి ఎన్నికల్లో తనకు ప్రతికూల ప్రచారం లేకుండా చేసుకోవ ≫2



మంగళవారం విద్యుత్ కాంతులతో మెరిసి పోతున్న ఒంటిమిట్ట కోదండరామాలయం

# సీతారాముల కల్యాణం నేడే

### కనీవిని ఎరుగని రీతిలో ఏర్పాట్లు
### విద్యుత్‌కాంతుల్లో మెరిసిపోతున్న కోదండరామాలయం

**ఒంటిమిట్ట, ఏప్రిల్4ప్రబాతవార్త:** ఒంటిమిట్ట కోదండరాముని కల్యాణనికి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారంరాత్రి సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఆలయ పురవీదులు, కల్యాణ వేదిక చూస్తే వైకుంఠమే ఒంటిమిట్టకు దిగి వచ్చిందా అని అనిపిస్తోంది. ఈ ఏడాది ఆలయాన్ని అన్నిరకాలుగా అలంకరించారు.ఆలయంలోవివిధరకాలపూలతో సుందరంగా అలంకరించారు. ≫2

# అమృత్‌భారత్ కింద 72 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అమృత్‌భారత్ పథకం కింద 72 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.ఈ పథకం కింద దేశవ్యాప్తంగా 1275 రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తుండగా అందులో 72 ఏపీలో ఉన్నాయన్నారు. ఇప్పటికే వీటిలో 53 రైల్వేస్టేషనుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఏపీలో వివిధ రైల్వే ప్రాజెక్టులపై రాజ్యసభలో బిజెపి ఎంపీ జివిఎల్ నరసింహారావు పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు రైల్వేశాఖమంత్రి అశ్విని ≫2

# మహిళలపై సైకో దాడి

### ఓ మహిళ మృతి
### ప్రాణాపాయ స్థితిలో మరో మహిళ

**అమలాపురం బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణంలోని ఎఎంజి కాలనీలో ఒక ఉన్మాది ఇద్దరు మహిళలపై దాడి చెయ్యడంతో మన్నే శ్రీదేవి (28) అనేమహిళ అక్కడికక్కడే మృతిచెందగా కమ్మిడి వెంకటరమణ (45)అనే మహిళ తీవ్రగాయాలు పాలవ్వడంతో అమలాపురం ఏరియా ఆసు ≫2

# బిజెపితో కలిసి నడకకు సిద్ధమే

### మా విధానంపై ఆపార్టీ ఆలోచించుకోవాలి: పవన్
### ఢిల్లీలో కొనసాగుతున్న జనసేన అధినేత పర్యటన
### ఇద్దరు కేంద్రమంత్రులు, బిజెపి చీఫ్ నడ్డాతో భేటీ




మంగళవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

**విజయవాడ,ఏప్రిల్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వైకాంగ్రెస్ పార్టీ విముక్త ప్రభుత్వం రావాలని కోరు కుంటున్నట్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు.ఈ విషయంలో తమ స్ట్రాటజీ బిజెపి నేతలకు తెలిపామన్నారు.వారితో కలిసి నడవటానికి సిద్దంగా ఉన్నాం, అయితే మా ఆలోచన విధానంపై ఆ పార్టీ చర్చించుకోవాలన్నారు.అధికార సాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గత రెండు రోజులుగా బిజెపితో తమ చర్చలు భవిష్యత్తులో మంచి ఫలితాలను ఇస్తాయని భావిస్తున్నామన్నారు. తమ పార్టీ విధానాలపై ఆ పార్టీకి ఇంకా స్పష్టత రావాల్సి ఉందన్నారు. జనసేన పార్టీ వ్యవస్థాపకుడు, ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్‌తో కలిసి ఢిల్లీలో మంగళవారం రెండవరోజు పర్యటించారు.ఇప్పటికే ఆయన ఆంధ్రప్రదేశ్ బిజెపి వ్యవహారాల ఇన్‌చార్జీ మురళీధరన్‌తోను, కేంద్రజలశక్తిశాఖమంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కలు సు కున్నారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులపై వారితో పవన్ కల్యాణ్,నాదెండ్ల చర్చించినట్లు ≫2

# ఇది ట్రైలర్.. అసలు సినిమా త్వరలో

### జగన్ నాలుగేళ్లలో ప్రాజెక్టులకు ఖర్చు చేసింది 2700 కోట్లు మాత్రమే: అనంత బహిరంగ సభలో లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో :** మేము యువగళం పాదయాత్ర ప్రారంభించకముందు జగన్మోహన్‌రెడ్డి పొగరు పీక్స్‌లో ఉంది. పోటుగాడిలా యాత్రను అడ్డుకోవడానికి వచ్చారు. నేను అప్పుడే చెప్పా.. సాగనిస్తే పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్ర అని అయినా వినలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో యూత్ కొట్టిన దెబ్బకు వైఎస్ జగన్ అహంకారం తగ్గిందని, అయ్యా మీ సీట్లు మీకే అని..నన్ను ఒంటరి చేసి పోకండని ఎమ్మెల్యేలను బ్రతిమిలాడుతున్నారు. ఇది ట్రైలర్ మాత్రమేనని అసలు సినినామా రాబోయే రోజుల్లో చూపిస్తామని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, యువనేత నారా లోకేష్ నిప్పులు చెరిగారు. మంగళవారం అనంతపురం నగరంలోని విజయనగర్ లా కాలేజీ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడారు. టీడీపీ అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్ ప్రభాకంచౌదరి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో టీడీపీనేతలు కాలవ శ్రీనివాసులు, బిటి నాయుడు, ఉన్నం హనుమంతరాయచౌదరి, ఉమా మహేశ్వర నాయుడు,భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు జగన్ వేరు..తరువాత జగన్ వేరన్నారు. అన్ని రంగాల్లో సీఎం జగన్ ఫెయిల్ అయ్యారని, అప్పులు, గంజాయిసాగు, పెట్రోల్ డీజిల్‌ధరలు పెంచడంలో నెంబర్ వన్ అయ్యాడని ఆయన విమర్శించారు.



మంగళవారం ప్రభాకర్‌చౌదరితో కలిసి సభకు హాజరైన జనంతో సెల్ఫీ తీసుకుంటున్న నారా లోకేష్

వైసీపీ పాలనలో రైతులు పండించిన పంటలకు ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు కానీ గంజాయి పంటకు మాత్రం గిట్టుబాటు ధర ఇస్తున్నారన్నారు. రాయలసీమ రైతులకు టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం మిగిలిన వారికి 90 శాతం సబ్సిడితో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. జగన్ సీఎం అయిన తర్వాత దానికి కూడా ఎగనామం పెట్టారని విమర్శించారు. హంద్రీనీవా గాలేరు నగరి తదితర ప్రాజెక్టులకు రాయలసీమలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 11వేల కోట్లు ఖర్చు చేస్తే సీఎం జగన్ నాలుగేళ్లలో ఖర్చు చేసింది 2700 కోట్లు మాత్రమేనని ఆయన విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్టుకు గేట్లు మరమ్మత్తు కూడా మర్చి పోయారని, దీంతో ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారని ఆయన విమర్శించారు.రైతులను ఆదుకోకపోగా ఇప్పుడు వ్యవసాయ విద్యుత్‌కనెక్షన్లకు మీటర్లు పెడతానని ప్రభుత్వం చెబుతోంది. రాయలసీమలో వెయ్యి అడుగుల వరకు బోర్లు వేస్తే.. నీళ్లు రాని పరిస్థితి నెలకొంది. మరి కరెంటు బిల్లుఎంత వస్తుందో మీరే ఆలోచించండి.ఈపరిస్థితుల్లో వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు బిగిస్తే రాయలసీమ రైతులకు ఉరితాళ్లుఅవుతాయని ఆయన విమర్శించారు. **యువత ఆశయాలను గాలిలో కలిపారు:** రాష్ట్రంలో ≫2

# 7నుంచి 20 దాకా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మంత్రులు మెరుగు నాగార్జున, చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణలతో కలిసి 'జగనన్నే మా భవిష్యత్తు' పోస్టరును ఆవి ≫2



మంగళవారం న్యూఢిల్లీలో మహావీర్ జయంతి ఉత్సవాలకు హాజరైన ప్రతినిధులతో కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్

# లెక్క తప్పని 'సంక్షేమం'

≫ 2024లో వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్(మూడవ విడుత),వైఎస్సార్ ఆసరా, జగనన్నతోడు(రెండో విడుత),లానేస్తం(రెండవ విడుత),రూ.3000లకు పెంచిన పెన్షనుల పంపిణీ ప్రారంభం కార్యక్ర మాలుంటాయి.ఫిబ్రవరి2024లో జగనన్న విద్యా దీవెన(నాల్గవ విడుత),కల్యాణమస్తు- షాదీతోఫా(నాలుగవ త్రైమాసికం),మార్చి2024లో జగనన్న వసతి దీవెన(రెండవ విడుత),ఎంఎస్ఎంఈలకు ప్రోత్సహకాలు అందజేస్తారు. నిర్దేశిత నెలల్లో ఆయా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి అర్హత కలగిన వారికి అందుతుందని సీఎం జగన్ తెలిపారు. **ఇంటింటికి వెళ్లి సంక్షేమ కార్యక్రమాలు వివరించాలి:** రీజనల్ కోఆర్డినేటర్లు ప్రభుత్వ సంక్షేమాన్ని ఇంటింటికి వెళ్ళి సంక్షేమ కార్యక్రమాలను వివరించే దిశలో పార్టీ క్యాడరుపై పర్యవేక్షణ కలిగి ఉండాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.రీజనల్ కోఆర్డినేటర్లు తమ నిర్దేశిత బాధ్యతలను నిర్వర్తించడమంటే పార్టీని బలోపేతం చేయడమన్నారు.గడప,గడపకు మన ప్రభుత్వాన్ని విజయవంతంగా అమలు చేయడం,ఆగస్టు మాసాంతానికి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసే విధంగా ఉండాలన్నారు.ఆయా నియోజకవర్గాల్లో ప్రజలను గుర్తించిన సమస్యలు పరిష్కరించడం కీలకంశంగా తీసుకోవాలన్నారు. గృహసారధులు, సచివాలయాల కన్వీనరు,జోనల్ కన్వీనర్లుతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. సంక్షేమాభివృద్ధి పథకాల ప్రయోజనాలు పూర్తి స్ధాయిలో అందించాల్సిన అంశంపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు.విపక్షాల విమర్శలను గట్టిగా తిప్పి కొట్టడం,వారు చేసే విష ప్రచారాలను అసత్యాలు ప్రజలకు వివరించడం చేయాలన్నారు.కోఆర్డినేటర్లు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.

# మహిళలపై సైకో దాడి

≫ పత్రికి తరలించారు. నెల్లూరుకి చెందిన మత్తులో ఉన్న ఒక ఉన్మాది ఎఎంజి కాలనీలోని ఒక ఇంట్లోకి చొరబడి ఇద్దరు మహిళలపై కత్తితో విచక్షణా రహితంగా దాడి చేయడంతో మన్నే శ్రీదేవి అక్కడికక్కడే మృతిచెందగా, మరో మహిళకు తీవ్రంగా గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన కమ్మిడి వెంకటరమణ అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. డిఎస్పి ఎం. మాధవరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందుతున్ని స్థానికులు పోలీసులకు అప్పగించారు. సంఘటన వివరాలు తెలిసిన వెంటనే రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు చేరుకుని మృతి చెందిన శ్రీదేవి కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. సైకో గురించి దర్యాప్తు జరుగుతుందని పోలీసులు అన్ని విషయాలు వెల్లడిస్తారని మంత్రి చెప్పారు. అదేవిధంగా ఆస్పత్రిలోని చికిత్స పొందుతున్న వెంకటరమణను మంత్రి విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల , ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి, మంత్రి తనయుడు శ్రీకాంత్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి, సత్యనాగేంద్రమణి, వైఎస్సార్‌సిపి నేతలు చెల్లుబోయిన శ్రీను, వంటెద్దు వెంకన్నాయుడు, సంసాని బులినాని, కౌన్సిలర్లు తదితరులు పరామర్శించారు.

# సాగుకు మరింత సాయం

≫ ముందుకు వేస్తున్నామన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్దం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.రైతు పండించిన పంట అమ్ముకునే విషయంలో దళారుల ప్రమేయం,పంటలకు తగిన గిటుబాటు ధర రాకపోవడం,ప్రకృతి వైపరీత్యాలతో కలిగే పంట నష్టం అని ముఖ్యమంత్రి జగన్ వివరించారు.తమ ప్రభుత్వ పాలనలో రైతుసమస్యల పరిష్కారం కోసమే అధికంగా కృషిచేసామన్నారు. రాష్ట్రంలో 19.70లక్షల పంపుసెట్లు ఉండగా, వ్యవసాయానికి పగటి పూటే తొమ్మిదిగంటల పాటు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడం ద్వారా రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గాలని ఏటా రూ.8,800 కోట్లు చొప్పున రెండేళ్ళలో దాదాపు 17,600 కోట్లు ఖరు చ్చేసామన్నారు. ఫీడర్ల నాణ్యత కోసం రూ.1700కోట్లు ఖర్చు చేసామన్నారు.రైతుకు వ్యవసాయ తరుణాల్లో మూడు పర్యాయాలుగా అందిస్తున్న ఈ పెట్టుబడి సాయం వారికి 80శాతం వరకు ఉపయోగపడుతుందన్నారు. ఏడాదికి రైతు భరోసా- పీఎం కిసాన్ సమ్మాన్ కింద రైతులకు రూ.13,500లు అందజేస్తున్నామని తెలిపారు.గత రెండేళ్ళ కాలంలో ఈ పథకం కింద 51.29లక్షల మంది రైతులకు రూ.13,101కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.రూపాయి కడితే చాలు రైతులకు బీమా సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ- క్రాప్ డేటా నమోదు చేసుకునే సదుపాయం ఉందన్నారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద ఇప్పటి వరకు 15.67లక్షల రైతులకు ఇంచుమించు మూడేళ్ళ కాలంలో రూ.1,968 కోట్లుకు పైగా బీమా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు,సున్నా వడ్డీ పథకం కింద రైతులకు గతంలో చెల్లించిన బకాయిలుకాక,ఖరీఫ్‌కు సంబంధించి రూ.289కోట్లు ఇచ్చినట్లు తెలిపారు.ఇవి కాక ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే రైతులకు అండగా నిల్చేందుకు ప్రకృతి వైపరీత్యాల సహాయనిధి రూ.2వేల కోట్లు ధరల స్థిరీకరణ నిధికి రూ.3వేల కోట్లు కేటాయించడమే కాకుండా, కనీస మద్దతు ధరలేని పంటలకు కుడా గిట్టుబాటు ధరలు కలిపిస్తున్నామన్నారు.ఆ దిశలో అక్షరాల రూ. 4,761 కోట్లు ఖర్చు చేసి పలు పంటలు కొనుగోలు చేయడం జరిగిందన్నారు.ఇది కాకుండా ధాన్యం కొనుగోలు కోసం రూ.18,344 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు.పాడి ద్వారా రైతులు బాగుపడాలని చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో భాగంగా ఏపీ అమూల్ పాలవెల్లువ ద్వారా నాలుగు జిల్లాలల్లోని దాదాపు 600 గ్రామాల్లో పాలసేకరణ, ఒక్కో లీటరుపై పాడి రైతులకు దాదాపు రూ.7 లీటరుపై మార్కెట్ ధరకన్నా ఎక్కువ గిట్టుబాటు అవుతుందన్నారు.జగనన్న జీవన క్రాంతి పథకంలో 1.20లక్షల అక్కచెల్లెమ్మలకు చేయూతలో పాడి గేదేలు ఇస్తున్నామన్నారు.ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్తును రూ.1.50కే అందిస్తున్నామన్నారు. ఇందు కోసం ఏటా దాదాపు రూ.780 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహిస్తుందన్నారు.ఈ క్రమంలో వ్యవసాయానికి సాగునీటి అవసరాలకు అనుగుణంగా బోరు బావుల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందిస్తోందన్నారు. వ్యవసాయఉత్పత్తిదారుల సంఘాలు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 40శాతం రాయితీలపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందిదన్నారు. వ్యవసాయ పనిముట్ల విలువలో 10శాతం నిధులను ఆయా సహకార సంఘాలు సమకూర్చుకుంటే,బ్యాంకులు 50శాతం రుణాన్ని అందజేస్తాయన్నారు.,మిగిలిన 40శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇప్పటికే రెండు విడుతల రైతులకు యాంత్రీక పరికరాలు అందించామన్నారు.గతంలో ఎన్నడులేని రీతిలో పంటల నష్టానికి ఎప్పటికప్పుడు ఇన్‌పుట్ సబ్సీడీ అందిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

# అమృత్‌భారత్ కింద 72 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

≫ వైష్ణవ్ సమాధానం ఇచ్చారు.2022 ఏప్రిల్ నెల వరకు రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి సంబంధించి 16 కొత్త లైన్లు,15డబ్లింగ్ లైన్లు మొత్తం 31ప్రాజెక్టులు కేటాయించామన్నారు.వాటి దూరం 5,581 కిలో మీటర్లు అన్నారు. రూ.70,594 కోట్లుతో ఈపనులు చేపట్టామన్నారు.ఈ నిర్మాణాలు వివిధదశల్లో ఉన్నా యన్నారు. మార్చి2022 వరకు 636 కిలో మీటర్లు దూరాన్ని రూ.19,414 కోట్లుతో నిర్మించినట్ల తెలిపారు.గత ప్రభుత్వ హాయంతో పోలిస్తే 2014-19మధ్య 219శాతానికిపైగా రైల్వేబడ్జెట్‌లో కేటాయింపులు పెంచడంజరిగిందని తెలిపారు.

# ఇది ట్రైలర్.. అసలు సినిమా త్వరలో

≫ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి యువతి, యువకుల ఆశలను గాల్లో కలిపివేశాడని, టిడిపి యువనేత నారా లోకేస్ ఆరోపించారు. **పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిన పాదయాత్ర : ప్రభాకర్ చౌదరి:** యువనేత నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర అనంతపురంలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, మండుటెండను సైతం లెక్క చేయకుండా నారా లోకేష్ చేస్తున్న కఠోర దీక్ష తప్పకుండా ఫలిస్తుందని టీడీపీ అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి వెల్లడించారు. ఈ సభలో అనంతపురం మాజీ మేయర్ స్వరూప, మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, అనంతపురం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఆదినారాయణ, టీడీపీనాయకులు సరిపూటి రమణ, దేవళ్ల మురళీ, విజయశ్రీరెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# 7నుంచి 20 దాకా 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం

≫ ష్కరించారు.ఈ సందర్బంగా మీడియాతో మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ నినాదాలు ప్రజల నుంచి వచ్చినవన్నారు.ప్రజల నుంచి వచ్చిన నినాదాన్నే కార్యక్రమం పేరుగా నిర్ణయించామన్నారు.ఈ నెల 7 నుంచి 20వరకు 14 రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ అన్ని వర్గాల అబివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన కొనసాగుతుందన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకుని రావాలన్నదే జగన్ లక్ష్యమన్నారు. ప్రజలకు జవాబుదారీగా రాజకీయ పార్టీలు ఉండాలన్నారు.14 రోజుల్లో 1.60 కోట్ల కుటుంబాల వద్దకు గృహా సారధులు,తమ పార్టీ కార్యకర్తలు వెళ్తున్నారని చెప్పారు.ఆ కుటుంబాలకు వాలంటీర్లు లాగే,వైకాంగ్రెస్ పార్టీ నుంచి గృహసారధులుంటారని తెలిపారు. జగన్ సంక్షేమ రథానికి అడ్డు డాలనే ప్రతిపక్షాల పేరుతో కొన్ని శక్తులు చేస్తున్న కుట్రకు ఈ కార్యక్రమంతో చెక్‌పడుతుందన్నారు. ప్రజల అవసరాలు తీర్చడాన్ని బాధ్యతగా భావించే కార్యకర్తలున్న పార్టీగా ప్రజల సంతృప్తి రేటును ఎప్పటికప్పుడు ఎసెస్ చేసుకునే పార్టీగా వైకాంగ్రెస్ ఉందన్నారు.ప్రజల ఆకాంక్షలకు తగినట్లుగా పనిచేసే అధ్యక్షుడు ఉన్న పార్టీ తమదన్నారు. గృహసారధుల వ్యవస్థను ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల మంది వరకు కార్యకర్తలు, ఒక్కొక్కరు 100మందిని కవర్ చేస్తారని చెప్పారు. వలంటీర్ వ్యవస్ధను ఆధారంగా చేసుకుని గృహసారధుల వ్యవస్ధను ప్రారంభించామని తెలిపారు.గృహా సారధులపైన సచివాలయ కన్వీనర్లు వ్యవస్ధ, ఆ పైన మండల ఇన్‌చార్జీల వ్యవస్ధ, రాష్ట్ర స్ధాయిలో జోనల్ కోఆర్డినేటర్లు ఉంటారన్నారు.మొత్తం యంత్రాంగం కదులుతుంది. ప్రజల్లోకి వెళ్తుందని వివరించారు.రాజకీయ పార్టీలకు జవాబుదారీతనం ఉండాలన్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన భూటాన్‌రాజు వాంగ్చుక్

# సీతారాముల కల్యాణం నేడే

≫ ఆలయ మాఢవీదులు కూడా ప్రత్యేకంగా ఆలంకరించారు. కల్యాణ వేదికను వివిద రకాల పూలతో, పలురకాల పండ్లతో కూడా ఆలంకరించారు.కాల్యాన ం సందర్భంగా పోలిసులు బారీ భద్రతను ఏర్పాటు చేశారు. కాల్యాణ సందర్భంగా ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మెహన్‌రెడ్డి రానున్నరు. బుధవారం మద్యాహ్నం 3 గంటలకు ఆలయానికి విచ్చేస్తున్నారు. కల్యాణనికి సూమారు లక్ష మంది భక్తులు విచ్చేస్తారని ఆదికారులు ఆంచానా. ఆందుకు తగినట్లు కల్యాన వేదిక వద్ద ఆన్ని ఏర్పటుచేశారు. భక్తులకు వివి ద రకాల గ్యాలరీలు ఏర్పాటు చేశారు. ఒక్కో గ్యాలరీకి ఒక్కో ఆదికారిని ఇన్‌చార్జగా నియమించారు. కాల్యాణనికి విచ్చేసే భక్తులకు గ్యాలరీలోమొదలులోనే వారికి ముత్యాలు, పసుపు కుంకుమ ప్యాకెట్‌లు, ఆలాగే ఆన్న ప్రసాదం బ్యాగ్ ఆందిస్తారు. కల్యాణ వేదిక వద్ద భక్తులకుతాగునీరు. మజ్జిగ ప్యాకెట్‌లను కూడా పంఫిణ చేస్తారు. కల్యాణం సందర్బంగా గ్యాలరీలోని భక్తులకు ఆన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆదికారులు తెలిపారు.కాల్యాణం ఆనంతరం భక్తులు బయటికి వెళ్లేందుకు తగిన ఏర్పాటు చేశారు. ఆందరూ ఒక్కసారిగా కాకుండా ఒక్కో గ్యాలరీలోని భక్తులు బయటికి పోయేలా ఏర్పాటు చేస్తున్నారు. వేసవి కాలం కావడంతో గ్యాలరీల్లో కూలర్‌లను ఏర్పాటు చేశారు. కల్యాణానికి రాష్ట్ర గవర్నర్, రా ష్ట్రమంత్రులు రానున్నట్లు అధికారులు తెలిపారు.దీంతో ఒంటిమిట్టలో భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం కల్యాణ వేదిక, రామాలయంను సియం బస చేయనున్న గెస్టుహౌస్‌ను జిల్లా కలెక్టర్ విజయరామరాజు,ఎస్పీ ఆన్బురాజన్‌లు పరిశీలించారు. ముఖ్యమంత్రి బుధవారం మధ్యాహ్నం రామాలయానికి విచ్చేస్తున్నారు. ఆందుకు సంబందించిన ఏర్పాట్లును ఆలయంలో అధికారులతో చర్చించారు. గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

# బిజెపితో కలిసి నడకకు సిద్ధమే

≫ సమాచారం. బిజెపి అభ్యర్ధి మాధవ్ గెలిచేందుకు అవకాశం ఉనా ్న జనసేన పార్టీ ఉద్దేశపూర్వకంగా సహకరించలేదన అంశంప మురళీధరన్ పవన్ సూటిగా ప్రశ్నించినట్లు సమాచారం.బిజెపితో పొత్తు దిశలో ముందుకు సాగాలనుకుంటున్న మీరు రూట్‌మ్యాప్ సాకుగా చెప్పడం సరికాదని పవన్‌ను మురళీధరన్ వ్యాఖ్యానించారంటున్నారు.అయితే పవన్ టీడీపీతో మైత్రితో వ్యవహరిస్తూ అధికార పార్టీ వ్యతిరేక ఓటు చీలకుండా వ్యవహరించాలన్నదే పట్టభద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో తమ వ్యూహమని నచ్చచెప్పినట్లు చెబుతున్నారు.పోలవరం విషయంలో గజేంద్రసింగ్ షేకావత్‌తో పవన్ కల్యాణ్ మాట్లాడారంటున్నారు.ఈ సందర్భంలో పోలవరం పూర్తి సహకరించాలని కోరినట్లు చెబుతున్నారు.గత ప్రభుత్వ హాయంలో 75శాతం ప్రాజెక్టుపూర్తయితే,ఈ ప్రభుత్వ హాయంలో మూడుశాతం పనులే జరిగినట్లు షేకావత్ దృష్టికి పవన్ తెచ్చినట్లు సమాచారం. సాంకేతికంశాల్లో మీడియాపై ఆధారపడకూడదని గజేంద్రసింగ్ షేకావత్‌కు పవన్ తెలిపినట్లు సమాచారం.పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి పనులు పురోగతిలోనే ఉన్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ పవన్‌కు వివరించినట్లు చెబుతున్నారు.2019 తరువాతే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కీలకనిర్మాణాలు జరిగాయనే విషయాన్ని పవన్ గుర్తించాలని కేంద్రమంత్రి పవన్‌కు వివరించినట్లు తెలిపారు. కేంద్రమంత్రులతో రాష్ట్ర పరిస్ధితులు,తాము అనుసరించాలను కుంటున్న వ్యూహం తదితరంశాలపై పవన్ మాట్లాడినట్లు సమాచారం.పలు అంశాలపై వచ్చిన విమర్శలపై తన వివరణతో పవన్ వారికి నచ్చచెప్పినట్లు చెబుతున్నారు.పవన్ కేంద్రమంత్రులతో బేటీ అంశాలను మొదట మీడియాకు వెల్లడించలేదు.భారతీయ జనతాపార్టీ ముఖ్యనేతలందరినికలిసిన తరువాత అన్ని విషయాలు మాట్లాడతానని ఆయన తెలిపారు.,బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాతో సమావేశమయ్యారు.ఆయనతో పలు అంశాలు చర్చించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు ఢిల్లీకి రావడంలో ప్రత్యేక ఏమీ లేదన్నారు.తాము రాజకీయాల్లో ఎటువంటి పరిణామాలు రావాలని మొదటి నుంచి చెబుతున్నామో అదే విషయాన్ని బిజెపి నేతలకు తెలిపామన్నారు.రాష్ట్రంలో మేము బలోపేతం అవుతున్నాం,చేసుకుంటున్నాం,భారతీయ జనతాపార్టీ సంస్ధాగతంగా బలోపేతం కావాలన్నారు.అయితే పవన్ అమిత్‌షాతో ఈ రాత్రికి కలుస్తారని ప్రచారం జరుగుతుంది.

# ట్రంప్ అరెస్టు

≫ డంతో పాటు 1.30 లక్షల డాలర్లు ఇవ్వడంపై అభియోగాలను ఎదుర్కొన్న ట్రంప్ చివరకు న్యూయార్క్ సిటీకోర్టులో లొంగిపోయారు. ముందు తన నివాసంనుంచి కోర్టువరకూ వచ్చిన ట్రంప్‌ను పోలీసులు అరెస్టుచేసినట్లుప్రకటించారు. ట్రంప్ టవర్ ఫ్లోరిడానుంచి న్యూయార్క్ సిటీ కోర్టువరకూ పెద్ద ర్యాలీగా వచ్చినట్రంప్ చివరకు కోర్టులో లొంగిపోవడంతో జడ్జి ఆదేశాలమేరకు ట్రంప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 2016 ఎన్నికల సందర్భంగా ఒక పోర్న్‌స్టార్‌తో లైంగిక వాంఛలు తీర్చుకున్నారని, ఆసందర్భంగా బయటికి పొక్కకుండా ఉండేందుకుగాను 1.30 లక్షల డాలర్లు మధ్యవర్తులద్వారా చెల్లించినట్లు కూడా బయటికి వచ్చింది. ఈ సమాచారం మొత్తం ఆ పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్ తన స్వీయరచనలో వెల్లడించడంతో మొత్తం బయటకు వచ్చింది. అమెరికా సీక్రెట్‌సర్వీస్ రక్షణమధ్య ట్రంప్ మోటార్‌కేడ్ కోర్టుకు చేరుకుంది. నిఘా కెమేరాలు, గాలిలో హెలికాప్టర్లు కింద ఉన్న ట్రంప్ కాన్వాయ్‌కు రక్షణగా గస్తీ తిరిగాయి. ముందుప్రాథమికంగా వేలిముద్రలు తీసుకుని తర్వాత ఫోటోలు తీసారు. తాను ఎలాంటినేరంచేయలేదని, తనపై కుట్రపూరితంగా ఈ అభియోగాలునమోదుచేసారని వాదించిన ట్రంప్ చివరకు కోర్టులో లొంగిపోవడంతో పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ట్రంప్ మద్దతుదారులు, వ్యతిరేకులు అనేకమంది అక్కడకు చేరుకుని నినాదాలుచేసారు. వాస్తవానికి ట్రంప్ కొన్ని క్రిమినల్ విచారణలను ఎదుర్కొంటున్నారు. 2020 ఎన్నికల నష్టంతో జార్జియాలో రహస్యపత్రాలను ధ్వంసంచేసారని, అమెరికా పార్లమెంటు కాపిటల్‌పై 2021 జనవరి ఆరవ తేదీ దాడులకు పురిగొలిపారన్న ఆరోపణలు కూడా ఆయనపై నమోదయ్యాయి. వీటన్నిటంటితోపాటు ఇపుడు స్టార్మీడేనియల్స్ రూపంలో ట్రంప్‌ను వెంటాడిన ఈ పోర్న్‌స్టార్ చెల్లింపుల వ్యవహారం చివరకు కోర్టులో లొంగిపోవడం తర్వాత అరెస్టు వంటి అంశాలకు దారితీసాయి. దీనితో 2024 ఎన్నికల్లో తాను అధ్యక్ష ఎన్నికల రేసులో ఉన్నానన్న ట్రంప్ ఆశలకు నీళ్లుచల్లినట్లయింది. అభియోగాలు రుజువైతే ట్రంప్‌కు జైలుశిక్ష జరిమానా ఖాయం అన్న న్యాయ నిపుణుల నివేదికలతో ఇపుడు రిపబ్లికన్ అభ్యర్థిగా అధ్యక్షపదవి రేసునుంచి ట్రంప్ తప్పుకున్నట్లేనని భావించక తప్పదు.

# భారత్ భూటాన్ మధ్య పరస్పర ఆర్థిక సహకారం

≫ వైఖరి మారేప్రశ్నేలేదని చెపుతూ వస్తోంది. భూటాన్‌రాజు, ప్రధానిమోడీ మధ్య ఇపుడు ద్వైపాక్షిక సంబంధాల పటిష్టతపైనే చర్చలు జరిగాయని విదేశాంగశాఖ వెల్లడించింది. కేంద్రమంత్రి జైశంకర్ ఢిల్లీ ఎయిర్‌పోర్టులో భూటాన్‌రాజుకు స్వాగతం పలికి తోడ్కొని వెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భూటాన్ భారత్‌కు వ్యూహాత్మక మిత్రదేశమని రక్షణ, భద్రత సంబంధాల్లో రెండుదేశాలమధ్య మరింతశక్తివంతమైన సహకారం కొనసాగు తోందని, గడచిన కొన్నేళ్లలో రెండుదేశాలు ఈ దిశగానే పనిచేస్తున్నట్లు తెలిపారు. 2017లో డోక్లాం ట్రైజంక్షన్‌లో 73 రోజులపాటు జరిగిన సైనిక ప్రతి ష్టంభనే ఇందుకు కారణంగా తెలుస్తోంది. డోక్లాం పీఠభూమి భారత్‌కు ఇపుడు చైనా ప్రవేశించకుండా అడ్డుపడటం అత్యంత కీలకమైన అంశంగా భావి స్తోంది. భూటాన్ ప్రాదేశిక ప్రాంతంలో చైనా రోడ్డు నిర్మాణానికి ప్రయత్నించింది. 2017లో ఇందుకోసమే డోక్లాం ట్రైజంక్షన్‌లో రెండుదేశాల సైనిక స్థావరాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భద్రతాపరంగా ఈ రోడ్డు ఎంతో ముప్పు తెస్తుందని భారత్ ఇప్పటికే తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2021లో భూటాన్ చైనా మూడంచెల సంప్రదింపులతో ఒక ఒప్పందానికి వచ్చింది. సుదీర్ఘకాలంగా ఉన్న తమ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవాలని నిర్ణయించింది.

## వారం - వర్జ్యం

**5-4-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి

చతుర్దశి ఉ.08-59; ఉత్తర ఉ.11-06

వర్జ్యం రా.07-59 ల 09-40

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆదాయం సంతృప్తినిస్తుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**వృషభం:** భాగస్వామ్య వ్యవహారాలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** వృథా సంచారం చేస్తారు. ఒత్తిడికి లోనవుతారు.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. సమస్యలుంటాయి.

**సింహం:** స్త్రీల వల్ల సమస్యలు ఎదురవుతాయి. ఖర్చులు అధికం.

**కన్య:** మనోవేదనకు లోనవుతారు. ఉద్యోగులు సంయమనం పాటించండి.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. జాగ్రత్తలు పాటించండి.

**వృశ్చికం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**ధనస్సు:** సామాన్య ధన లాభాలుంటాయి. పనుల్లో ప్రతికూలతలుంటాయి.

**మకరం:** గృహ లాభం. సామాన్య ధన లాభం. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** శత్రు బాధలు సమసిపోతాయి. చోర భయం పొంచి వుంది.

**మీనం:** ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి. సామాన్య ధన లాభం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:04/04/23

| DAY - SINGAM SERIES Dr No:181 | DAY - KUIL SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.100000/- 957285 | 1st Prize Rs.100000/- 174239 |
| 2nd Prize Rs.7000/- 34293 | 2nd Prize Rs.7000/- 42302 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 38598 41607 43146 43220 44443 | 12058 24511 27930 60204 65197 |
| 58607 63926 83766 91999 93209 | 78363 87736 88439 92177 94594 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 4815 4882 5040 5529 6031 6915 7656 | 0695 1702 2751 3813 4698 4875 6407 |
| 7971 8827 9371 | 8473 9283 9706 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0112 1547 2411 4255 4374 4535 4823 | 0496 1190 2189 2868 6049 6869 7745 |
| 5497 8028 9479 | 8722 8947 9610 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1750 3164 4821 6339 7571 8996 | 0049 1653 2704 4055 5101 7148 8927 |
| 0064 1774 3165 4886 6638 7572 9166 | 0107 1689 2787 4100 5126 7352 8950 |
| 0245 1952 3179 5002 6699 7647 9264 | 0285 1840 2817 4138 5235 7614 9139 |
| 0353 2115 3285 5188 6709 7708 9276 | 0293 1888 2842 4193 5381 7809 9193 |
| 0358 2224 3322 5310 6761 7804 9283 | 0572 2047 2895 4205 5558 7882 9195 |
| 0731 2496 3680 5413 7013 7836 9377 | 0638 2103 3019 4208 5731 7931 9249 |
| 0816 2550 3759 5769 7025 7967 9419 | 0641 2225 3148 4310 5738 7957 9516 |
| 0887 2709 3889 5860 7085 7988 9755 | 0754 2234 3358 4401 5917 7986 9651 |
| 1107 2910 3933 5877 7209 8004 9869 | 1113 2255 3377 4502 5940 8307 9862 |
| 1210 2940 4122 5935 7311 8100 9932 | 1129 2307 3592 4542 6009 8539 9930 |
| 1324 2945 4357 6030 7334 8113 | 1150 2313 3614 4547 6321 8558 |
| 1549 3066 4532 6108 7457 8500 | 1176 2327 3642 4556 6815 8757 |
| 1664 3137 4562 6151 7484 8567 | 1245 2450 3666 4659 6872 8793 |
| 1708 3157 4588 6212 7508 8755 | 1488 2614 3696 4661 6943 8878 |
| 1747 3159 4797 6229 7540 8816 | 1559 2648 3763 4727 7147 8893 |

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:04/04/23

| DAY - ROSA SERIES Dr No:181 | DAY - DEAR SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.100000/- 315728 | 1st Prize Rs.100000/- 243494 |
| 2nd Prize Rs.7000/- 79052 | 2nd Prize Rs.7000/- 34849 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02964 26543 40851 42626 48738 | 03088 25283 28144 32269 48882 |
| 50619 65741 71622 96500 99752 | 61522 68525 70772 73168 73665 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0092 1560 1733 1967 4638 5246 5310 | 1314 1622 2815 3921 4132 4466 6699 |
| 6094 8201 9012 | 7004 7941 8031 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1832 2712 3937 4398 4792 4851 5143 | 0334 1910 2563 3892 4249 8371 8589 |
| 8341 9822 9996 | 8846 9111 9908 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0200 1664 2197 3750 5847 7418 8922 | 0027 1683 3336 4901 6276 7237 8506 |
| 0210 1678 2223 3798 5912 7509 9028 | 0054 1759 3478 4930 6331 7425 8509 |
| 0295 1784 2529 4078 5958 7548 9029 | 0094 2161 3536 4932 6460 7500 8673 |
| 0463 1786 2599 4285 6021 7632 9113 | 0173 2256 3600 5228 6527 7666 9064 |
| 0529 1791 2777 4343 6023 7799 9137 | 0366 2375 3602 5235 6620 7671 9379 |
| 0693 1823 2900 4419 6306 7839 9400 | 0377 2457 3645 5269 6631 7673 9419 |
| 0764 1824 2933 4429 6410 7858 9457 | 0677 2536 3732 5281 6757 7801 9439 |
| 0772 1872 2976 4452 6485 7947 9780 | 0804 2783 3807 5601 6769 8014 9489 |
| 0796 1880 3178 4460 6561 7949 9789 | 0892 2786 3826 5618 6886 8093 9593 |
| 0883 1950 3258 4747 6816 8032 9871 | 0919 2803 3860 5661 7015 8191 9657 |
| 1041 1971 3309 4863 6990 8235 | 0965 2973 4312 5889 7089 8201 |
| 1206 2076 3331 5174 7107 8283 | 1041 3068 4342 5920 7162 8254 |
| 1435 2107 3407 5548 7129 8569 | 1412 3108 4548 6138 7223 8307 |
| 1492 2119 3469 5643 7174 8650 | 1466 3154 4683 6165 7233 8400 |
| 1589 2189 3719 5730 7357 8890 | 1487 3219 4791 6169 7236 8454 |

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:04/04/23

| DAY - THANGAM SERIES Dr No:181 | DAY - VAIRAM SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.100000/- 426137 | 1st Prize Rs.50000/- 375874 |
| 2nd Prize Rs.7000/- 22235 | 2nd Prize Rs.7000/- 18453 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03229 07363 10479 13254 51348 | 03367 13718 30013 35137 51013 |
| 51413 54512 73995 76359 77342 | 52027 60942 67749 73089 77126 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1833 2608 3980 4852 4876 7094 7368 | 0689 0865 1213 4136 5429 5999 6126 |
| 8248 8629 8902 | 6646 9253 9641 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0722 2033 2059 2559 2715 4258 4348 | 0236 0763 1783 2208 2663 3044 4335 |
| 6624 8843 9600 | 4510 5602 6807 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0101 1531 3149 4477 5938 7266 8424 | 0131 1624 2954 4528 5761 7408 8829 |
| 0146 1593 3161 4619 6039 7270 8510 | 0138 1822 3090 4613 5782 7423 8865 |
| 0151 1698 3249 4702 6054 7283 8635 | 0151 1923 3118 4674 5820 7495 9196 |
| 0368 1720 3305 4884 6178 7566 8719 | 0505 2005 3157 4801 5917 7595 9367 |
| 0386 1744 3571 4945 6608 7581 8908 | 0527 2032 3230 4840 6099 7607 9490 |
| 0400 1875 3785 5079 6681 7585 8996 | 0571 2050 3465 4901 6128 7704 9506 |
| 0768 2315 3805 5080 6763 7668 9114 | 0584 2052 3526 5050 6164 7754 9647 |
| 0782 2322 3893 5094 6766 7718 9262 | 0734 2068 3586 5095 6202 7916 9708 |
| 0878 2353 3944 5212 6811 7750 9278 | 0885 2093 3847 5110 6585 7946 9984 |
| 0911 2492 3976 5235 6954 7845 9345 | 0918 2106 3902 5153 6769 7957 9990 |
| 0969 2503 4092 5368 6983 7918 | 0953 2384 4002 5269 6987 8002 |
| 0984 2522 4206 5731 7156 8026 | 0976 2532 4150 5280 7236 8120 |
| 1118 2795 4265 5761 7165 8237 | 0993 2580 4157 5303 7263 8169 |
| 1177 2893 4280 5838 7185 8240 | 1094 2645 4390 5518 7278 8408 |
| 1391 2966 4333 5894 7224 8333 | 1124 2652 4507 5718 7336 8413 |

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:04/04/23

| DAY - NALLANERAM SERIES Dr No:181 | DAY - MANI SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.50000/- 687369 | 1st Prize Rs.50000/- 381592 |
| 2nd Prize Rs.7000/- 28928 | 2nd Prize Rs.7000/- 60401 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01101 05739 27683 36245 48135 | 09742 10915 38446 46851 51923 |
| 56819 66113 71635 85579 92589 | 58075 72420 76473 81905 84683 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0066 0130 2109 3036 3824 4366 4622 | 1019 1563 5189 5876 6705 7169 7561 |
| 5406 8063 8632 | 8276 8713 9794 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0024 0238 0534 1780 1847 2260 6460 | 0522 2263 3193 4564 4837 5662 5768 |
| 7166 7277 8261 | 9009 9389 9517 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0033 1604 2364 4165 6094 7081 8644 | 0158 1465 2949 4312 6231 7821 9243 |
| 0075 1618 2390 4171 6161 7379 8850 | 0188 1571 2994 4329 6321 7896 9396 |
| 0099 1727 2412 4194 6179 7461 8955 | 0223 1617 3153 4467 6351 8045 9419 |
| 0106 1730 2999 4278 6295 7732 9196 | 0320 1795 3405 4738 6370 8091 9574 |
| 0120 1953 3146 4581 6301 7745 9409 | 0388 1814 3454 4788 6384 8110 9616 |
| 0290 1975 3160 4645 6372 7943 9521 | 0483 1841 3512 4799 6399 8250 9649 |
| 0842 2055 3175 5112 6458 8002 9594 | 0543 1898 3607 4845 6573 8353 9672 |
| 0856 2107 3194 5247 6595 8091 9616 | 0576 2047 3657 5332 6641 8440 9738 |
| 0892 2118 3333 5275 6715 8214 9620 | 0649 2452 3754 5506 6677 8461 9756 |
| 0920 2126 3507 5491 6718 8337 9834 | 0662 2523 3759 5552 6961 8587 9878 |
| 1267 2167 3539 5681 6720 8406 | 1079 2534 3910 5837 6990 8675 |
| 1334 2174 3682 5743 6803 8517 | 1091 2656 3984 5844 7187 8790 |
| 1367 2189 3686 5879 6991 8570 | 1180 2679 4055 5975 7491 8809 |
| 1379 2282 3851 5933 7004 8602 | 1237 2686 4076 6152 7706 8810 |
| 1508 2326 4007 6066 7011 8628 | 1411 2878 4194 6183 7771 9237 |

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:04/04/23

| DAY - KUMARAN SERIES Dr No:181 | DAY - VISHNU SERIES Dr No:181 |
|---|---|
| 1st Prize Rs.50000/- 169484 | 1st Prize Rs.50000/- 465765 |
| 2nd Prize Rs.7000/- 28769 | 2nd Prize Rs.7000/- 32675 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11564 38742 41788 49643 54533 | 04413 09641 34700 39327 40422 |
| 59065 68017 86421 97646 99547 | 43191 46224 54391 69812 91189 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0079 1957 4179 4453 5409 5820 6101 | 1167 2358 5625 8337 8343 8421 8609 |
| 8230 8629 9110 | 9422 9684 9786 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0177 2381 2948 2994 5359 5959 6599 | 0545 1893 2312 2785 4178 4287 4312 |
| 8022 9452 9775 | 5784 7296 8108 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0235 1805 2912 4527 5997 7315 8834 | 0022 1529 2828 5189 6549 8098 9566 |
| 0286 1932 3103 4619 6029 7527 8878 | 0120 1608 2986 5220 6650 8290 9627 |
| 0481 1976 3111 4958 6035 7690 8894 | 0533 1660 2992 5410 6756 8303 9661 |
| 0491 1993 3139 4991 6119 7853 9018 | 0590 1688 3547 5468 6825 8368 9705 |
| 0610 2045 3183 5050 6123 7877 9035 | 0627 1713 3668 5489 7047 8380 9879 |
| 0620 2063 3353 5218 6324 7892 9122 | 0830 1779 3706 5711 7156 8429 9907 |
| 0851 2101 3472 5237 6369 8164 9225 | 0831 1962 3751 5861 7375 8457 9959 |
| 0900 2255 3660 5300 6618 8243 9427 | 0964 1989 3813 5894 7406 8509 9987 |
| 1043 2332 3823 5402 6640 8264 9541 | 0987 2040 3985 5976 7407 8571 9988 |
| 1257 2340 3864 5501 6847 8400 9900 | 1199 2088 4159 6063 7410 8883 9997 |
| 1317 2393 3919 5560 6888 8407 | 1236 2282 4643 6111 7441 8925 |
| 1320 2505 4169 5661 6965 8443 | 1363 2478 4781 6243 7478 8934 |
| 1380 2806 4178 5709 7129 8489 | 1380 2756 4905 6277 7494 8986 |
| 1681 2860 4368 5848 7261 8500 | 1386 2780 4939 6380 7906 9203 |
| 1714 2909 4504 5968 7301 8705 | 1474 2816 5099 6404 8048 9445 |

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:04/04/23

| SWARNALAXMI SERIES Dr No:181 | DAY - LION SERIES Dr No:40 |
|---|---|
| 1st Prize Rs.50000/- 598625 | 1st Prize Rs.50000/- 218151 |
| 2nd Prize Rs.7000/- 21116 | 2nd Prize Rs.7000/- 86794 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13960 18457 27536 33574 42474 | 17568 23857 34523 48382 57681 |
| 57851 69402 75215 81364 95649 | 68358 78976 79633 84681 95755 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0217 0477 0628 0898 1392 1598 3014 | 0985 1537 1782 2565 4521 4973 5501 |
| 6161 6235 8401 | 5892 6539 7000 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1742 3158 3461 3830 4099 4373 4538 | 0490 0700 3392 5059 5883 6483 7886 |
| 8229 8501 9640 | 7970 8501 9453 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1749 3383 4812 6324 7883 9596 | 0227 1752 2554 4706 6609 7491 8934 |
| 0148 1773 3558 5249 6398 7905 9605 | 0346 1778 2655 4972 6634 7494 8936 |
| 0357 1815 3565 5487 6524 7944 9616 | 0497 2042 2678 5169 7006 7707 9119 |
| 0393 2032 3603 5600 6528 8109 9641 | 0597 2069 2682 5174 7040 7876 9156 |
| 0522 2065 3632 5634 6637 8663 9669 | 0604 2107 3055 5265 7076 7896 9539 |
| 0728 2139 3684 5673 6670 8764 9741 | 0631 2115 3067 5272 7118 7969 9786 |
| 0983 2236 3868 5677 6912 8772 9773 | 0654 2155 3133 5522 7214 8185 9845 |
| 1036 2292 3932 5713 7079 9152 9788 | 0686 2204 3234 5748 7224 8387 9919 |
| 1048 2307 3936 5738 7118 9190 9899 | 0900 2397 3326 5786 7253 8448 9946 |
| 1058 2451 4017 5859 7240 9208 9922 | 1010 2400 3340 5863 7301 8555 9977 |
| 1109 2727 4058 6030 7319 9223 | 1122 2414 3494 6020 7308 8563 |
| 1255 2737 4154 6082 7528 9287 | 1348 2481 3684 6169 7330 8703 |
| 1417 2804 4227 6136 7597 9325 | 1349 2497 3762 6216 7409 8762 |
| 1655 2894 4605 6171 7813 9413 | 1427 2498 4398 6481 7451 8865 |
| 1705 3171 4798 6258 7841 9510 | 1492 2511 4475 6515 7467 8903 |

05-04Pg3exHMNWJQERFF:Layout 1 4/5/23 12:34 AM Page 1



# సహాయకులు లేకుండా 10వ తరగతి పరీక్షలు రాసిన అంధ విద్యార్థులు

**అనంతపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త బ్యూరో :** అంధ విద్యార్థులు పరీక్షలను సహాయకుల సాయంతో పరీక్షలు రాసేవారు. విద్యార్థులు చెప్పిన సమాధానాలను పరీక్షలలో సహాయకులు రాసేవారు. ఈ విధంగా అంధ విద్యార్థులు ఇంత వరకు పరీక్షలకు హాజరయ్యేవారు. కానీ, మొట్టమొదటి సారిగా సహాయకులు అవసరం లేకుండా సొంతంగా పరీక్షలు రాసేందుకు అంధ విద్యార్థులకు అవకాశం లభించింది. నూతనంగా ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అనంతపురం జిల్లాలోని రాప్తాడులో ప్రవేశ పెట్టారు. ఆర్డీటి అంధుల పాఠశాలలోని ఆరుగురు విద్యార్థినులు దివ్యశ్రీ, ఎం.లావణ్య, పి.చైత్ర, యు.నాగలక్ష్మమ్మ, ఇ.సౌమ్య, సి.పావని సొంతంగా పదో తరగతి పరీక్షలు రాశారు. సోమవారం ప్రారంభమైన ఈ 10వ తరగతి పరీక్షలను, ల్యాప్ ట్యాప్ వినియోగించి రాశారు. ల్యాప్‌ట్యాప్‌లో ఉన్న ప్రశ్న పత్రాన్ని హెడ్ ఫోన్ ద్వారా విని, సమాధానాలను ల్యాప్‌టాప్‌లోనే టైప్ చేశారు. సాంకేతిక సమస్యల కారణంగా ప్రశ్నలు వినిపించకపోతే సహాయంగా ఉపాధ్యాయులు సైతం ప్రభుత్వం సిద్ధం చేసింది. అంధుల కోసం ప్రత్యేకంగా ఎన్‌వీడీఏ సాఫ్ట్‌వేర్ రూపొందించి, వినియోగిస్తున్నారు. కేరళకు చెందిన సాఫ్ట్‌వేర్ నిపుణుడు రామ్ కమల్ వీరికి సాంకేతిక సహాయం అందిస్తున్నారు. సోమవారం తెలుగు పరీక్ష రాయగా, ఆంగ్లం, గణితం, సాంఘిక శాస్త్రం, పరిసరాల విజ్ఞాన పరీక్షలను రాయనున్నారు. పలు కారణాలతో హిందీ పరీక్షను వీరికి మినహాయించారు. ల్యాప్‌ట్యాప్‌పై పరీక్షలు రాసేందుకు వీరు మూడు నెలలుగా సాధన చేశారు. ల్యాప్ ట్యాప్‌లో టైప్ చేసిన సమాధానాలను, పరీక్షలు ముగియగానే ప్రింట్ తీసి ఓఎంఆర్ షీట్‌కు జత చేశారు.

# నేను పార్టీ మారడమేమిటి! ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** నేను పార్టీ మారడమేమిటి, ఎందుకీ తప్పుడు ప్రచారమంటూ మండిపడ్డారు మంగళగిరి ఎంఎల్ఏ ఆళ్ళ రామకృష్ణారెడ్డి.చిన్నపాటి అనారోగ్య సమస్యలు,ఇంట్లో శుభకార్యం ఉండటంతోనే తాను సీఎం జగన్ నిన్న నిర్వహించిన గడప,గడపకు మన ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమానికి హాజరు కాలేకపోయానన్నారు.తాను సీఎం జగన్‌కు అనుచరుణ్ని అని స్పష్టం చేశారు.ఆయన మాట జవదాటే పనే లేదని ఖరాఖండీగా తెల్చిచెప్పారు.వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేసినా,చేయక పోయినా జగన్ వెన్నంటే ఉంటానన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దంత సమస్యలు సంబంధించిన చిన్న శస్త్రచికిత్స జరిగింది, ఇంట్లో శుభకార్యం పెట్టుకున్నామన్నారు.దాంతో వీలు కుదరక సీఎం జగన్ నిర్వహించిన సమావేశానికి వెళ్లలేదన్నారు.ఆ మేరకు సమాచారం పంపించామన్నారు.తనకు ఎప్పటికీ నాయకుడు జగన్మోహనరెడ్డే అన్నారు. ఆయన రమ్మతే పొలం దున్నుకుంటాను తప్పించి నాయకుడికి ఎదురు తిరిగే ప్రశక్తే లేదన్నారు. సీఎం జగన్ నిర్దేశిత పనులు నేను కచ్చితంగా నెరవేర్చుతున్నాను. తాను అనివార్య కారణాలతో సమావేశానికి వెళ్లక పోతే కొన్ని ప్రసార, ప్రచురణ మాధ్యమాలు కట్టుకథలు అల్లేసాయన్నారు. తాను పార్టీ మారుతున్నట్టు ప్రచారం చేసాయన్నారు. ఇది వాస్తవవిరుద్దమన్నారు.తనకు సీఎం జగన్‌కు ఉన్న అనుబంధాన్ని దెబ్బతీసేందుకే ఈ కుట్ర అంతా అన్నారు. తమను సీఎం జగన్ విడదీయగలరా ? అని ప్రశ్నించారు. గడప,గడపకు మన ప్రభుత్వానికి నిన్న ఆళ్ళ హాజరు కాలేదు.దాంతో ఆయన సీఎం జగన్‌పై అసంతృప్తితో ఉన్నారని,పార్టీ మారుతున్నారని ప్రచారం జరిగింది.ఆళ్లతలంపుకుపైన్నప్రచారాన్నివిడంతో ఆపవారాలకు తెర దింపిన్నట్లయింది.

# కాంగ్రెస్ పార్టీకి నులుకుర్తి రాజీనామా

## త్వరలో ఏ పార్టీలోకి వెళ్లేది తెలియజేస్తా



**కాకినాడ బ్యూరో, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి పదవికి, పార్టీ సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్టు కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. తాను సుమారు 26ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ స్థాయిలో పనిచేస్తూ నేటితో ఆ పార్టీతో ఉన్న బంధాలను తెంచుకుంటున్నట్లు ఆయన చెప్పారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన కాకినాడలోని ఓ హోటల్లో తన రాజీనామాకు సంబంధించిన విషయాలను వెంకటేశ్వరరావు వెల్లడించారు. ఈ సందర్భంగా నులుకుర్తి మాట్లాడుతూ 1998లో అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. అప్పటి నుంచి తాను కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా ఉన్నత పదవులలో చేసినట్లు చెప్పారు. 2001లో కాకినాడ రూరల్, 2006లో పెదపూడి నుండి జెడ్పీటీసీగా రెండు మార్లు గెలుపొందినట్టు చెప్పారు. అప్పుడు జిల్లా పరిషత్ చైర్మన్‌గా అవకాశం కొద్దిలో చేజారినట్లు తెలిపారు.2009, 2019లో కాకినాడ రూరల్ అసెంబ్లీ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశానని కొద్ది ఓట్ల తేడాతో ఓటమి చెందానన్నారు. అప్పటి నుంచి పార్టీలో ఉన్న చేశానని రాష్ట్రంలో వైకాపా, టీడీపీ, జనసేన వంటి ప్రాంతీయ పార్టీల ప్రభావం వల్ల కాంగ్రెస్‌లో ఉండి తనను నమ్ముకున్న పార్టీకి, కార్యకర్తలకు ఎటువంటి పనులు చేయ లేని గ్రహించడంతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు.తన రాజీ నామా లేఖను రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుకు పంపించనున్నట్టు తెలిపారు. త్వరలోనే తన రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడించారు. సుమారు ఈ 26 ఏళ్ల కాలంలో సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలను నులుకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు.

# బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం

## ఇద్దరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

**కాకినాడ, ఏప్రిల్4, ప్రభాతవార్త:** కాకినాడజిల్లా పెదపూడిలోని కృపా ఫైర్ వర్క్స్ బాణాసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఇద్దరికి తీవ్రగాయాలు, అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పెదపూడి తహసీల్దార్ సుభాష్, ఎస్ఐ పి.వాసు తెలిపిన వివరాల ప్రకారం పెదపూడి గ్రామశివారులో కృప ఫైర్ వర్క్స్ పేరుతో దూలపల్లి శ్రీను అనే వ్యక్తి ఫైర్‌వర్క్స్ నిర్వహిస్తున్నారు.మంగళవారం మధ్యాహ్నం 1గంట ప్రాంతంలో విద్యుదాఘాతం కారణంగా ఫైర్ వర్క్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో అక్కడ పనిచేస్తున్న దొడ్డ బుర్రరాజు (45) పల్లంసెట్టి శేషారావు(35)లకు తీవ్ర గాయాలయ్యాయి.వీరిని పెదపూడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక చికిత్స అనంతరం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. సామర్లకోటకు చెందిన దొడ్డ బుర్రరాజు (45) పల్లంసెట్టి శేషారావు (35) వీరిద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఫైర్‌వర్క్స్ యజమాని దూలపల్లి శ్రీనుకు స్వల్ప గాయాలయ్యాయి. పెదపూడి ఎస్ఐ పి.వాసు, తహసీల్దార్ సుభాష్‌లు ప్రమాద స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాద ఘటనపై పెదపూడి గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. మంటలను అదుపు చేసేందుకు కాకినాడ ఫైర్ స్టేషన్ సిబ్బంది శ్రమించి మంటలను అదుపు చేశారు.

# గురుకుల కాలేజీల్లో ఇంటర్ ప్రవేశ పరీక్ష

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ(ఏపీఆర్ఈఐఎస్) నిర్వహణలో ఉన్న జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రవేశాల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.ఏపీఆర్జేసీ ఉమ్మడి ప్రవేశ పరీక్ష(ఏపీఆర్జేసీ సెట్2023)కు మంగళవారం నుంచి ఈ నెల 24వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏపీఆర్ఐఎస్ కార్యదర్శి ఆర్.నరసింహారావు ఈ విషయాన్ని నేడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశ పరీక్ష హాల్ టిక్కెట్లను మే12నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. మే 20న మధ్యాహ్నం 2.30గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్ష ఉంటుంది. ఈ పరీక్షఫలితాలను జూన్ 8న ప్రకటిస్తారు.అనంతరం ఇంటర్ కోర్సుల వారిగా సీట్లు భర్తీ చేసేందుకు తొలివిడత కౌన్సిలింగ్ జూన్ 12 నుంచి 16 వరకు నిర్వహిస్తారు.జూన్ 19నుంచి 21వరకు రెండో విడత కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. జూన్ 26నుంచి 28 వరకు మూడో విడత కౌన్సిలింగ్ జరుగనుంది.

# సిఎం జగన్ కార్యాలయంలో ఘనంగా మహావీర్ జయంతి



మంగళవారం మహావీరునికి నివాళి అర్పిస్తున్న సీఎం జగన్, తదితరులు

**విజయవాడ,ఏప్రిల్4,ప్రభాతవార్తప్రతినిధి:** భగవాన్ మహావీర్ జయంతి సీఎం జగన్ వ్యక్తిగత కార్యాలయంలో ఘనంగా జరిగింది. భగవాన్ మహావీర్‌జైన్ చిత్రపటానికి సీఎం జగన్ పూలమాల వేసి, నివాళిని అర్పించారు. ఈ సందర్భంగా మహావీర్‌ను సీఎం జగన్ స్మరించారు. జైన మత విశిష్టతను గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జైన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, రమేష్ జైన్, రవి కొఠారి, నిర్మల్ జైన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనుసరణగా ఏపీ జైన్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ,ప్రతినిధులు సీఎం జగన్‌ను ఘనంగా సత్కరించారు. వారి సమస్యలను వారికి వివరించారు. వారి సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని సీఎం జగన్ వారికి తెలిపారు. రాష్ట్రంలో జైన్ ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రూ.380 కోట్లకు పెరిగిన అంబేద్కర్ స్మృతివనం నిర్మాణ వ్యయం: మంత్రి నాగార్జున

**సచివాలయం, ఏప్రిల్4, ప్రభాతవార్త:** బీఆర్ అంబేద్కర్ స్మృతీవనం నిర్మాణ వ్యయం రూ.268 కోట్ల నుంచి రూ.380 కోట్లకు చేరిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ మేరుగు నాగార్జున వెల్లడించారు. నిర్మాణ వ్యయం ఎంతగా పెరిగినా నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా జరగుతున్న స్మృతీవనం, 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను జూలై నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మంత్రి మేరుగు నాగార్జున అంబేద్కర్ స్మృతీవనం పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా మేరుగు నాగార్జున మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడో మారుమూలన రూ.100 కోట్ల వ్యయంతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారని చెప్పారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం జగన్ విజయవాడలో వేల కోట్ల రూపాయల విలువైన పీడబ్ల్యూడీ గ్రౌండ్స్ భూములను అంబేద్కర్ స్మృతీవనంకు కేటాయించడంతో పాటుగా రూ.286 కోట్లను మంజూరు చేశారని తెలిపారు. అయితే స్మృతీనంలో చిరస్థాయిగా నిలిచిపోయేలా మరికొన్ని భవనాలను నిర్మించాలని నిర్ణయించడంతో అదనంగా మరో రూ.106 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి నాటికి పనులను పూర్తి చేయాలనుకున్నా అనివార్యకారణాలతో జూలై నాటికి స్మృతీవనం పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పురపాలక ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మీ, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయలక్ష్మీ, సోషల్ వెల్ఫేర్ డైరక్టర్ హార్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అక్రమరవాణాలో 8మంది నిందితులు జిల్లా బహిష్కరణ?

## తిరుపతి ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి నిర్ణయం



**తిరుపతి,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాకు ప్రత్యేకత ఉందని...ఇక్కడ పుణ్యక్షేత్రాలు, విద్యాసంస్థలు, వైద్యశాలలు నెలకొని ఉండటంతో పవిత్రతను కాపాడటానికి జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు పనిచేస్తోంది. ఇప్పటికే తిరుపతి జిల్లాను మాదకద్రవ్యాలు,గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో పోలీసుయంత్రాంగంకూడా సెబ్ అధికారులతో కలసి సిద్ధమైంది. ఇదివరకే ప్రజాసంఘాలు, రాజకీయపార్టీల నాయకుల నుంచి వచ్చిన ఆరోపణలు, విమర్శలతో మరింత గట్టిగా గంజాయిపై నిఘా ఉంచారు. గత పదిరోజుల క్రిందట పుణ్యక్షేత్రమైన తిరుమలకొండపైనే ఏకంగా సులభకాంట్రాక్టు ఉద్యోగి వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోనే 125గ్రాముల గంజాయి తీసుకువచ్చి పట్టుబడిన విషయం తెలిసిందే. తాజాగా తిరుపతి జిల్లాశ్రీకాళహస్తి సమీపంలో భారీ ఎత్తున గంజాయి కలిగిఉన్న, విక్రయాలకు సిద్ధంగా ఉన్న 22కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 20మంది నిందితులను అరెస్టు చేయడంతో సంచలనంగా మారింది .ఈ నేపథ్యంలో పట్టుబడిన వారిలో 8మంది గంజాయి అక్రమరవాణాలో గతంలోనూ ముద్దాయిలుగా ఉన్నారని, వారిపై పీడి యాక్ట్ నమోదు చేశామని ఎస్‌పి పరమేశ్వరరెడ్డి తెలిపారు. అవసరమైతే 8మందిని జిల్లా బహిష్కరణ కూడా చేయడానికి వెనుకాడబోమని తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలో గంజాయి రవాణా, విక్రయించే ప్రాంతాలు,గంజాయి సేవించే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ,పోలీసుశాఖ అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టిందన్నారు. యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. తిరుపతి జిల్లాలో గంజాయి అనే మాట వినిపించకుండా,అక్రమరవాణాతో ఇక్కడకు రాకుండా ప్రత్యేకబృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# విద్యావంతులే రాజకీయాల్లో ఉండాలి: ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్




ప్రసంగిస్తున్న ఎంఎల్‌సి డా॥అరుణ్‌కుమార్, వేదికపై వీసి ఆచార్య రాజశేఖర్, తదితరులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్4, ప్రభాతవార్త:** ఉత్తమ రాజకీయాలు కావాలంటే విద్యాధికులే రాజకీయాల్లో ఉండాలని ఎంఎల్‌సి డా॥ మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు. వర్సిటీలోని బాబూ జగ్జీవన్‌రాం చైర్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం 115వ జయంతి వేడుకలు మంగళవారం జరిగాయి. వేడుకలకు చైర్ కోఆర్డినేటర్ ఆచార్య కె.మధుబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా కీలకోపన్యాసం చేసిన డా॥అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సమాజానికి కావల్సిన రాజకీయాలు ఉన్నత ఆలోచనలతో సంస్కరణలతో కూడినవై ఉండాలన్నారు. ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడేవారు యుగాంతం గుర్తుండిపోతారన్నారు. అటువంటి కోవలోకి వచ్చే వ్యక్తుల్లో బాబూ జగ్జీవన్‌రాం ఒకరని అన్నారు. సుదీర్ఘకాలం పాటు ఓటమి ఎరుగని నేతగా రాజకీయల్లో ఉండి అనేక మంత్రిపదవులను నిర్వహించారన్నారు. ఇందులో ప్రజలకు మేలుచేసేలా జగ్జీవన్‌రాం పాలన అందరి మన్ననలు పొందిందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా॥అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడిన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. తనకు ఉన్న అపార రాజకీయ అనుభవంతో దేశ రాజకీయాల్లో 3దశాబ్దాలపాటు చక్రం తిప్పారని కొనియాడారు. ఇదంతా చేయడానికి ఒకేఒక్క కారణం అధిక విద్యావంతుడు కావడమే అన్నారు. విద్య ద్వారా అనేక సామాజిక రుగ్మతలు రూపుమాపవచ్చునన్నారు. నాయకుల ఎంపిక మన చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. నేడు రాజకీయాలు కూడా వృత్తిగా మారిపోయాయన్నారు. తనను ప్రభావితం చేసిన వారిలో డా॥బి. ఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీగవన్‌రాం ఆశయాలే అని అన్నారు. నేటితరం పరిశోధకులు సమాజంలో ఉన్న లోటుపాట్లను పూడ్చేలా అధ్యయనాలు చేయాలని అందుకు తన ఎంఎల్‌సి వేతనంలో ఈఏడాది నుంచి ప్రతీ ఏడాది రెండు నెలలు వర్సిటీలోని అంబేద్కర్ చైర్, పూలే చైర్, జగజ్జీవన్‌రాం చైర్‌లకు అందిస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీలోని ఉన్న అంబేద్కర్ చైర్, పూలే చైర్, జగజ్జీవన్‌రాం చైర్‌లు కలిసి ఒకేవిభాగంగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ముఖ్యంగా పరిశోధకులు యూనివర్సిటీ స్థాయి నుంచి గ్లోబల్ స్థాయికి ఎదిగేలా అధ్యయనాలు చేయాలన్నారు. దేశవిదేశాల్లో ఉన్న దళితులు అక్కడ రాణిస్తున్నారని ఇది కేవలం విద్య ద్వారా మాత్రమేసాధ్యమన్నారు. వర్సిటీలో ఉన్న ఈ అధ్యయన కేంద్రాల్లో డిప్లమో కోర్సులను ఏర్పాటుచేయాలని కమ్యూనికేటివ్ ఇంగ్లీష్‌పై తరగతులు నిర్వహించాలన్నారు. నేటి రోజుల్లో మేధోసంపత్తి రూపాంతరం చెందాలన్నారు. అది విశ్వవ్యాప్తం కావాలని సూచించారు. సభాధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ వర్సిటీలోని జగ్జీవన్‌రాం చైర్ ఆధ్వర్యంలో నిరంతరం పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. ఆయన ఆలోచనా విధానంను సమాజంలోకి తీసుకెళ్ళాలా అకడమిక్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, ప్రిన్సిపాల్స్, డీన్స్, డైరెక్టర్లు, కోఆర్డినేటర్లు, ఉద్యోగ సంఘ నాయకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో పని చేయటానికి అధికారులు పోటీ పడతారు!

## ఆర్‌డిఓ కార్యాలయ వార్షికోత్సవ సభలో ఎంఎల్‌ఏ

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో పని చేయటానికి అధికారులు పోటీ పడుతున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.సోమవారం శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయ వార్షికోత్సవ అభినందన సభలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆర్‌డిఓ కెయస్ రామారావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆర్‌డిఓ రామారావు మాట్లాడుతూ ఆధ్యాత్మిక దివ్య క్షేత్రమైన శ్రీకాళహస్తిలో పని చేయటం అదృష్టమన్నారు. ఇక్కడ సమస్యలున్నాయని అన్ని సమాలోచనలు, సమీక్షలతో పరిష్కరిస్తున్నామన్నారు. అయితే నిత్యం అభివృద్ధికి సంబంధించి ఆలోచించే శాసనసభ్యుని బియ్యపు మధుసూధనరెడ్డి పరిపాలనలో పని చేయటం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి అభివృద్ధి గురించి ఆలోచించే ఒకే ఒక్క అధికారి ఆర్‌డిఓ రామారావు అన్నారు. శ్రీకాళహస్తికి సంబంధించి ఏ పథకం కోరినా ఏ అభివృద్ధి కోరినా లేదనకుండా మంజూరు చేసే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆర్‌డిఓ కార్యాలయానికి సంబంధించి ఎందరో పోటీ పడ్డారు. అయితే ముఖ్యమంత్రి శ్రీకాళహస్తిని ఖరారు చేసి తనకు చెప్పారన్నారు. తాను ఏది తీసుకెళ్ళినా లేదనకుండా మంజూరు చేస్తున్నారన్నారు.ఈ సభలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మరో సంచలన ప్రకటన చేసారు. త్వరలో శ్రీకాళహస్తిలోని కలెక్టరేట్ వస్తుందని ప్రకటించారు. అందుకు పది ఎకరాల స్థలం కోరారని దానిని కేటాయిస్తామన్నారు. ఇక్కడ ఉంటే పారిశ్రామికంగా గణనీయ అభివృద్ధి జరుగుతుందని ఎంఎల్‌ఏ అన్నారు. ఇది ప్రకటనలు కాదు. సాధించే ప్రగతి అని వివరించారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తెచ్చామన్నారు.

**13 వేల మంది పూజారులతో యాగాలు:** శ్రీకాళహస్తి ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రపంచంలో ఏ ప్రాంతంలోనూ జరపని విధంగా 13వేల మంది పూజారులతో యాగం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. మనం ఎంత కాలం పని చేసామన్నది కాదు. పని చేసినపుడు నిరుపేదలకు, ప్రజలకు ఏం అందించామన్నది ప్రధానం అన్నారు.ఈ సభలో శ్రీకాళహస్తీశ్వరాలయధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,గుమ్మడి బాలకృష్ణయ్య,ఎంవి ఇన్స్‌పెక్టర్ దామోదరం నాయుడు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండల తహశీల్దార్‌లు జరీనా,సుధీర్‌రెడ్డి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది,అన్ని మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.



ఆర్‌డిఓ కార్యాలయం వార్షికోత్సవంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ మధుసూదన రెడ్డి



# వసంతోత్సవాల వేళ ఉభయదేవేరులతో స్వర్ణరథంపై మలయప్ప

**తిరుమల,ఏప్రిల్ 4 ప్రభాతవార్తప్రతినిధి:** వసంతరుతువులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి జరిపిస్తున్న వసంతోత్సవాల్లో రెండవరోజు మంగళవారం ఉదయం ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగారు. వేంకటేశ్వరునికి శ్రీదేవిభూదేవులు ఇరువైపులా ఉంటారు. శ్రీదేవి(లక్ష్మి)బంగారు. స్వామికి బంగారు రథంలో ఊరేగడం ఎంతో ఆనందం. బంగారం శరీరాన్ని తాకుతుంటే శరీరంలో రక్తప్రసరణ చక్కగా జరుగుతుంది. బంగారం మహాశక్తివంతమైన లోహం. వెంకన్నకు ఇల్లు, ఇల్లాలు బంగారం. ఇంటపాత్రలు బంగారం. సింహాసనము బంగారమే. స్వర్ణరథం శ్రీనివాసునకి అత్యంత ప్రీతిపాత్రమైంది. స్వర్ణరథాన్ని దర్శించడం వల్ల లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలు, భూదేవి కరుణతో సమస్తధాన్యాలు, స్వామివారి కరుణతో సర్వశుభాలు, సుఖాలు కలుగుతాయని విశ్వాసం. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడు భక్తుల కొంగుబంగారం శ్రీవేంకటేశ్వరస్వామి మంగళవారం ఉదయం తనకెంతో ఇష్టమైన స్వర్ణరథంపై ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు ఉభయదేవేరులతో కలసి ఆలయమాఢవీధుల్లో ఊరేగారు. స్వర్ణాభూషిత అలం కృతుడై ధగధగమెరిసే ఆభరణాలతో బంగారు రథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు. దారుకుడు ఆయన సారధి. ఈ రథంమీద పయమినిస్తూన్న శ్రీమలయప్పస్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీ తులయ్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు లాగారు. స్వర్ణరథంలో పెద్దజీయర్ స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి చైర్మన్ సతీ మణి స్వర్ణలతరెడ్డి, టిటిడి బోర్డుసభ్యుడు మారుతీప్రసాద్, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగ దీశ్వర్‌రెడ్డి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# రెండవరోజూ మలయప్ప ఉత్సవర్లకు విశేష స్నపనతిరుమంజనం



**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల్లో ఆనందనిలయానికి పశ్చిమాన వసంతోత్సవ మండపంలో మలయప్పస్వామి ఉత్సవర్లకు ఆగమోక్తంగా నిర్వహిస్తున్న వసంతోత్సవాల్లో రెండవరోజు మంగళవారం మధ్యాహ్నం విశేష స్నపన తిరుమంజనం జరిపించారు. వసంతరుతువులో వేసవి వేడి నుంచి ఉపశమనం కోసం చైత్ర శుద్ధ పౌర్ణమికి ముగిసేలాగా మూడురోజులు జరిపే వసంతోత్సవాల్లో మంగళవారం మధ్యాహ్నం శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి పాలు,తేనె, పెరుగు, చందనం, పసుపు, కొబ్బరిజలంతో ఆలయ అర్చకులు స్నపనతిరు మంజనం వేదోక్తంగా చేపట్టారు. అనంతరం అక్కడ నుంచి స్వామివారు మం గళమేళ వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకున్నారు. సాయంత్రం 6గంటల నుంచి 6.30గంటల వరకు ఆస్థానం నిర్వహించారు. మూడురోజుల వేడుకకు వసంతమండపాన్ని సహజప్రకృతిసిద్దంగా పలు రకాల జంతువులు, చెట్ల ప్రతిరూపాలతో తీర్చిదిద్దారు. 250కిలోల వట్టివేర్లు, 500కిలోల సంప్రదా యపుష్పాలు, 10వేలు కట్‌ఫ్లవర్స్‌తో సుందరంగా రూపొందించారు. పచ్చనిచెట్లు, పుష్పాలతో జంతవులు పులి, చిరుత, కోతులు, పునుగుపిల్లి, కొండచిలువ,కోబ్రా, నెమలి, హంసలు,బాతులు, హమ్మింగ్‌బర్డ్స్, మైనా,చిలుకలు ఉన్నాయి. ఈ వేదోక్త కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, చైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ ఏవిఎస్ఒ అల్లం సురేంద్ర, అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు. ఆలయంలో స్వామివారికి జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలు రద్దయ్యాయి.

**నేడు ముగ్గురు ఉత్సవర్లకు స్నపనం:** ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టు చెంత సన్నిధిలో కొలువై ఉన్న ఉత్సవమూర్తులు వసంతోత్సవాల్లో చివరిరోజు బుధవారం పూజలందుకోవడం విశేషం. చివరిరోజు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామితో బాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణీ సమేత కృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగిసాయంత్రం ఆలయానికి చేరుకుంటారు.



# వేదవిశ్వవిద్యాలయంలో ఔషధీవనం అభివృద్ధిపనులు మరింతగా చేపట్టండి: గవర్నర్ అబ్దుల్ నజీర్

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీవేంకటేశ్వర వేదవిశ్వవిద్యాలయంలో ఔషధీవనం ఏర్పాటు, పలు అభివృద్ధి పనులు దిశగా విశ్వవిద్యాలయం అధికారులు చర్యలు తీసుకోవడం మంచిదని కులాధిపతి, రాష్ట్రగవర్నర్ అబ్దుల్‌నజీర్ తెలిపారు. ప్రపంచానికి వేదవిద్య ప్రధానమని, వేదాలను కాపాడుకోవాల్సిన బాధ్యత,అవసరం ఉందనిఅన్నారు. సనాతన హిందూ ధర్మంలో వేదాలకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. రాష్ట్రగవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్‌నజీర్‌ను ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి , కులసచివులు డాక్టర్ ఏవి రాధేశ్యామ్‌తో బాటు విజయవాడలోని రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వ కంగా మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరగనున్న వేదవిశ్వవిద్యాలయం ఏడవ స్నాతకోత్సవానికి గవర్నర్‌ను ఆహ్వానించారు. విశ్వవిద్యాలయం ప్రగతిని, విద్యా విధానాన్ని వివరించారు.

# తిరుపతి ఎస్‌జిఎస్ ఆర్ట్సుకళాశాలకు న్యాక్ ఎ గ్రేడ్

**తిరుమల,ఏప్రిల్ 4ప్రభాతవార్తప్రతినిధి::** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థల్లో తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆర్ట్సు కళాశాలలో ఉత్తమవిద్యాబోధనకుగాను న్యాక్ ఏ ప్లస్‌గ్రేడ్ గుర్తింపు లభించింది. కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత గోవిందరాజస్వామి ఆర్ట్సు కళాశాలలో ఉత్తమ విద్యాబోధన, కళాశాల నిర్వహణ, గ్రంథాలయం, వసతి గృహాలు, కళాశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించి పర్యావ రణం పరిరక్షణ, ఇతర అన్ని అంశాల్లో ఉత్తమ విధానాలు అమలు చేస్తున్నందుకు న్యాక్ సంస్థ ఈ సర్టిఫికెట్ అందించింది. టిటిడి పరిపాలన భవనంలో మంగళవారం ఉదయం జరిగిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షలో టిటిడి జెఇఒ సదా భార్గవి, డిఇఒ భాస్కర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి న్యాక్ ఏ ప్లస్‌గ్రేడ్ సర్టిఫికెట్ అందుకున్నారు. తొలిప్రయత్నంలోనే ఈ గుర్తింపు లభించడంతో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పనితీరును ఇఒ ధర్మారెడ్డి అభినందించారు. ఇప్పటికే టిటిడిలోని అన్ని కళాశాలలకు ఏప్లస్ గ్రేడ్ వచ్చిన విషయం విదితమే.



వార్త


ప్రభుత్వ పదవిని చేపట్టిన ప్రతివ్యక్తి తనను తాను ప్రజల ఆస్తిగా భావించుకోవాలి.

-థామస్ జఫర్సన్

# అవినీతి పాపం ఎవరి పుణ్యం?


చేసింది చెప్పుకోవడం చాలా సులభం. కానీ చెప్పింది చేయడం ఎంతో కష్టతరం. అది అందరి వల్ల సాధ్యమయ్యే పని కాదు. అందులో రాజకీయాల్లో మరింత కష్టం. ఎన్నికల్లో ఓట్లు దండుకొని అధికార పీఠం ఎక్కేందుకు ఎన్నో ఆపదమొక్కులు, వాగ్దానాలు చేస్తుంటారు. అవన్నీ అమలు చేయలేరని, చేయరని అటు చెప్పేవారికి ఇటు వినేవారికి స్పష్టంగా తెలుసు. అయినా వారు చెప్తూనే వుంటారు, వీరు వింటూనే వుంటారు. దేశంలో మహావృక్షంలా పెరిగి పట్టిపీడిస్తున్న అవినీతి అంతమొందించే విషయంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ తిరుగులేని పోరాటం చేస్తున్నామని, కూకటివేళ్లతో సహా పెకిలించి వేస్తామని, ఉక్కుపాదంతో అణచివేస్తామని పెద్దపెద్ద ప్రకటనలు చేస్తూనే వున్నారు. సందర్భం వచ్చినా రాకపోయినా అవినీతి గురించి అధికారంలో వున్న నాయకులుగానీ, ప్రతిపక్ష నాయకులుగానీ అందరూ మాట్లాడే మాటలే ఇవి. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అవినీతిపై యుద్ధమే ప్రకటించారు. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో ఏర్పాటు చేసిన కేంద్ర దర్యాప్తుసంస్థ (సిబిఐ) వజ్రోత్సవాల్లో పాల్గొన్న సందర్భంగా ప్రసంగిస్తూ అవినీతిపరులు ఎంతటి శక్తివంతులైనా కర్తవ్య దీక్షలో ముందడుగు వేసి తిరుగులేని పోరాటం చేయాలని సిబిఐ అధికారులకు కర్తవ్యబోధ చేసారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో అవినీతిని ఎదుర్కొనేందుకు రాజకీయ సంకల్పానికి కొదవ లేదని ప్రభుత్వం నుంచి పూర్తి సహకారాలు అందుతాయని సిబిఐ అధికారులు చేయాల్సిందల్లా అవినీతిపై పోరాటం చేయడమొక్కటేనని స్పష్టం చేసారు. ప్రజాస్వామ్య న్యాయాలకు అవినీతి పెద్ద అవరోధంగా మారిందని దాన్నించి దేశాన్ని విముక్తి చేయాల్సిన బాధ్యత సిబిఐ అధికారులపైనే ఉందని స్పష్టం చేసారు. ప్రభుత్వం ద్వారా నిజమైన లబ్ధిదారులకు దక్కాల్సిన రేషన్, ఇళ్లు, పింఛన్, స్కాలర్‌షిప్పులను లూటీ చేస్తున్నారని ప్రధాని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రధాని వ్యక్తం చేసిన అభిప్రాయాల్లో ఎంతో వాస్తవం ఉంది. అందులో మరో వాదనకు చోటు లేదు. దేశవ్యాప్తంగా నిరుపేద సంక్షేమం కోసం లక్షలాది కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న అనేక పథకాలు దళారుల ప్రమేయంతో నీరుగారిపోతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణాలు, ఇతర నిర్మాణాత్మక పథకాలు కూడా ఈ అవినీతి నుంచి బయట పడలేకపోతున్నాయి. ఇక అవినీతిపరులైన అధికారులను అటు కేంద్ర స్థాయిలో సిబిఐ, ఇటు రాష్ట్రాల స్థాయిలో అవినీతి నిరోధక శాఖలు(ఎసిబి) వలపన్ని పట్టుకుంటున్నారు. ఆదాయానికి మించిన ఆస్తులున్న అక్రమార్కులపై దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. సంఖ్యాపరంగా తక్కువేమీ కాదు. ఒక్కొక్కరి దగ్గర కోట్లాది రూపాయల విలువైన ఆదాయానికి మించిన ఆస్తులను కనుగొంటున్నారు. మరికొందరు లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొంటూ రెడ్‌హాండెడ్‌గా పట్టుపడుతున్నారు. కేసు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారు. ఇవన్నీ పత్రికల్లో, టీవీల్లో విస్తారంగా ప్రచారం అవుతున్నాయి. ఇంత పెద్ద ఎత్తునదాడులు జరుగుతున్నా అవినీతిపరులుగా ప్రచారం చేస్తున్న ఈ అవినీతిపరుల్లో ఏమాత్రం జంకూబొంకూ లేకుండాపోతున్నది. లంచాలు తీసుకునేందుకు వెనుకాడ్డం లేదు. సిబిఐ, ఎసిబి దాడులను పెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలో సిబిఐ,ఎసిబి దాడులంటే భయభక్తులుండేవి. పట్టుబడి అరెస్టు అయితే సమాజంలో విలువవుండదనే భయం ఉండేది. ఇప్పుడవేమీ లేవు. జైలుకు వెళ్లి శిక్ష అనుభవించి వచ్చినవారు కూడా మళ్లీ అదేబాటలో పయనిస్తున్నారు. ఇందుకు కారణాలుఏమిటి, కారకులెవరు తదితర కోణాల్లో ఆలోచించాల్సిన తరుణమిది. అన్నిటికంటే మించి చట్టాల్లో వున్న లొసుగులు, రాజకీయ అండదండలుంటే ఎంతటి అవినీతికి పాల్పడినా తమను ఎవరూ ఏమీ చేయలేరని ధైర్యం అంతకంతకూ పెరిగిపోతున్నది. దీనికి తగినట్లు కొందరు రాజకీయ నాయకులు ఈ అవినీతిపరులకు రక్షణగా నిలబడుతున్నారు. వీటన్నింటికంటే మించి దేశంలో రాజకీయ అవినీతి ప్రబలిపోతున్నది. పరాకాష్టకు చేరిందన్నా తప్పులేదు. రాజకీయ అవినీతిని కట్టడి చేయడంలో పాలకులు విఫలమవుతున్నారేమోనని అనిపిస్తున్నది. నేతలే చట్టానికి చుట్టాలై చక్రం తిప్పుతున్నారు. మొన్నామధ్య పశ్చిమ బెంగాల్ మంత్రి ఒకరు ఉపాధ్యాయ నియామక కుంభకోణంలో భారీఎత్తున లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కోట్లాది రూపాయలు తీసుకువెళ్లి తన ఆప్త మిత్రురాలి ఇంట్లో భద్రపరిచారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ గుట్టును రట్టుచేసి ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించారు. టెండర్లు, వస్తువుల కొనుగోళ్లలో ఒక శాతాన్ని మంత్రి అడుగుతున్నారని చెప్తూ తన మంత్రివర్గ సహచరుడు విజయ్‌సింగ్లాపై పంజాబ్ సిఎం భగవత్ సింగ్ మాన్ ఆ మధ్యవేటు వేసారు. ఇంకోమంత్రి తన చావుకు కారణమని స్పష్టంగా రాసి ఆ మధ్య కర్ణాటక ఓ యువకాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకన్నాడు. దాంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ రాష్ట్రాన్ని గతంలో కాంగ్రెస్ అధికారంలో వున్న కాలంలో "పది శాతం కమీషన్ సర్కార్" అని ప్రతిపక్షంలో వున్న బిజెపి పెద్ద ఎత్తున విమర్శలు చేసింది. కానీ బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ లంచాల శాతం ముప్పైనుంచి నలభైశాతానికి ఎగబాకిందని స్థానిక కాంట్రాక్టుల సంఘం బహిరంగంగా ఆరోపించింది. ఇలా చెప్పుకుంటూపోతే దేశంలో ఎక్కడెక్కడ అవినీతి జరుగుతున్నదో రాజకీయ అవినీతి పరాకాష్టకు చేరుకున్నదో నిఘాఏజెన్సీలకు తెలియందికాదు. ఉన్నతస్థాయిలో రాజకీయ అవినీతికి ఫుల్‌స్టాప్ పెట్టించగలిగితే కింది స్థాయిలో కొంతవరకైనా ఈఅవినీతికి మంగళం పాడగలుగుతాం.

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహాం లింకన్

దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి.



గాంధీజీ

# కర్షక జీవితాలు కన్నీటి జలపాతాలు!

**దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి. మరో సంవత్సరంలో జరగ బోయే పార్లమెంటు వివిధరాష్ట్రాల ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీ లు ఉచిత విద్యుత్ విషయంలో,రైతు రుణమాఫీవిషయంలో తమ మేనిఫెస్టోల్లో స్పష్టత ఇవ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. అధికారంలోకి వస్తామని భావిస్తున్న పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి. ఉద్యోగులకు ఇస్తున్న సదుపాయాలు రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రత కల్పించాలి. మూడెకరాలలోపు వ్యవసాయ భూములు గల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగ చేయాలి.**



సుంకవల్లి సత్తిరాజు

వర్తమాన పరిస్థితుల్లో వ్యవసాయరంగం మనుగడ అత్యంత ఆందోళనకరంగా మారింది. వ్యవసాయరంగంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతిసంవత్సరం పెరుగుతున్న వ్యవసాయ ఖర్చులు రైతులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఎరువులు, పురుగుమందుల ధరల పెరుగుదలకు అంతం లేకుండాపోయింది. వ్యవసాయరంగానికి సంబంధించిన అన్నిరకాల ఖర్చులు పెరిగిపోయాయి. పెట్టుబడులకు, రాబడికి హస్తిమశకాంత మంత వ్యత్యాసముంది. తిండిపెట్టే రైతన్న తిండిలేక అలమటిస్తున్నాడు. ఆరుగాలం శ్రమించి దేశానికే కాదు ప్రపంచంలోని ఇతర దేశాల ప్రజల కడుపు నింపుతున్న కర్షకుల కడుపులు ఆకలితో అలమటిస్తున్నాయి. రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. పండించిన పంటలను అమ్ముకోవడానికి ఎన్నో నిబంధనలు అడ్డొస్తున్నాయి. ఒక్కోసారి కొనే నాథుడే లేక పంటలు కారుచౌకగా అమ్ముకోవడం జరుగుతున్నది. రైతు జీవితం నిరంతరం కష్టాలకు గురవుతున్నది. అప్పుల బాధలు అధికమవుతున్నాయి. అనుకూలమైన పరిస్థితులు రైతన్నలను నిండా ముంచుతున్నాయి. వాతావరణం మీద ఆధారపడి నిరంతరం ఆందోళనతో జీవించే అన్నదాతల కష్టాలను అవగతం చేసుకోవడంలో దాదాపుగా అన్ని ప్రభుత్వాలు విఫలమైనాయి. వ్యవసాయం తీవ్రమైన అన్యాయానికి గురవుతున్న వాస్తవం విస్మరించలేం. రైతుల జీవితాలు అప్పుల కుప్పలుగా మారిపోతున్నాయి. బ్యాంకు అప్పులు, ప్రైవేట్ అప్పులు తీర్చలేక రైతులు దిగాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు బయట అప్పులు తెచ్చి వాటిని తీర్చలేక, ఒత్తిళ్లు భరించలేక అవమానాలు సహించలేక పంట చేలో చల్లే పురుగు మందులతో జీవితాలను ముగిస్తున్నారు. మరికొంత మంది రైతులు ఉరితాళ్లతో ఊపిరిని తీసుకుంటున్నారు. రైతులపై అప్పుల భారం విపరీతంగా పెరిగిపోయింది. రైతులకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంతా కాదు. అన్నదాతల జీవితాలు విషాదాంతంగా ముగియడానికి కారణమేమిటి? ఇందుకు బాధ్యులెవరు?వ్యవసాయ రంగంపై ఎందుకింత నిర్లక్ష్యం? ఎందుకింత వివక్షత? వ్యవసాయరంగం లేకపోతే పెరుగుతున్న జనాభాకు ఆహారం ఎక్కడ నుంచి లభిస్తుంది? ప్రపంచంలో సంభవించిన ఆర్థిక మాంద్యం ప్రభావం వలన చాలా దేశాల్లో ప్రజలకు తినడానికి తిండిలేక ఆకలిచావులు సంభవిస్తున్నాయి. పెరిగిన చమురు ధరలు కూడా వ్యవసాయరంగంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అరకొరగా ఉపయోగించే యంత్ర పరికరాలు కూడా పెరిగిన ఇంధన ధరలు భరించలేక, రైతులకు భారంగా తయారైనాయి. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు చేపట్టాలని, యాంత్రీకరణ ముమ్మరం చేయాలనే సలహాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇవి కేవలం ఉచిత సలహాలు మాత్రమే. ప్రస్తుతం వినియోగిస్తున్న ట్రాక్టర్లు, వరికోత యంత్రాల ఖర్చులకే కుదేలైపోతున్న పరిస్థితుల నేపథ్యంలో రైతులకు వ్యవసాయరంగంలో యాంత్రీకరణ తలకు మించిన భారం కాగలదు. దీనిపై విస్తృత మేథోమథనం జరగాలి. ప్రపంచం 2020 సంవత్సరం నుండి ఆర్థికంగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. కొవిడ్ విలయతాండవం ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. కొవిడ్ సంక్షోభం సుమారు రెండు సంవత్సరాలు అత్యంత తీవ్రంగా కొనసాగి జన జీవితాలను అనేక అష్టకష్టాలకు గురిచేసింది. సరఫరా వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. సామాన్య ప్రజలపై తీవ్రప్రభావం చూపింది. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా సుమారు 67 లక్షల మంది కొవిడ్ వలన మరణించారు. కరోనా సంక్షోభం నుండి కుదుటపడి, ప్రపంచ జనజీవనం సాధారణస్థితికి వచ్చి, ఊపిరిపీల్చుకుంటున్న తరుణంలో పుండుమీద కారం చల్లినట్లు రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సంవత్సరకాలంపైగా కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ దేశాలను ఆర్థికంగా అధఃపాతాళానికి దిగజార్చింది. ప్రపంచ ప్రజల బతుకులను ఛిద్రం చేసింది. చమురుపై ఆధారపడిన ప్రపంచ రష్యా,



ఉక్రెయిన్ మధ్య యుద్ధంతో కకావికలమై ఆర్థిక మాంద్యంలోకి జారిపోయింది. పలు దేశాలు ఆకలికేకలతో అలమటిస్తున్నాయి. ఆకలి కేకలు ప్రతిధ్వనులతో మారుమోగుతున్న ప్రపంచాన్ని ఆదుకోవాలి. ఆకలితో అలమటిస్తున్న వివిధ దేశాల పరిస్థితిని అవగాహన చేసుకుని, ప్రపంచ జనాభా ఆకలి తీర్చగల శక్తి కేవలం వ్యవసాయరంగానికే ఉందన్న వాస్తవాన్ని గ్రహించాలి. వ్యవసాయ రంగం ప్రాధాన్యతను గుర్తించాలి. దురదృష్టవశాత్తు వ్యవసాయ రంగం తీవ్రమైన నిర్లక్ష్యానికి గురవుతున్నది. భారతదేశంలో సగం మందికి జీవనాధారం వ్యవసాయం. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఎంతో మందికి జీవనోపాధి కలిగిస్తున్న వ్యవసాయం రంగం తీవ్ర సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్నది. వ్యవసాయరంగమంటే నష్టాలకు, కష్టాలకు నిలయమన్న అభిప్రాయం ప్రబలిపోయింది. పండించే పంటలు చేతికొచ్చేవరకు గ్యారంటీ లేదు. పంటలకు గిట్టుబాటు ధరలేక సొంత భూములున్న రైతులే అప్పుల ఊబిలో కూరుకుపోతున్న నేపథ్యంలో ఇక కౌలు రైతుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్న చందంగా తయారైన పరిస్థితుల్లో రైతాంగం ఇక వ్యవసాయం చేసే స్థితిలో లేదు. ఇప్పటికే హలాలను వదిలేసి పొలాలను అమ్ముకుని నగరాలకు వలసపోయి, ఏదో ఒక వ్యాపారంతో భద్రంగా జీవిస్తున్న వారిని స్ఫూర్తిగా తీసుకుని, కాడెద్దులను వదిలేస్తున్న రైతు కుటుంబాలను చూస్తున్నాం. ఇప్పటికే రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారెవరూ వ్యవసాయం చేయడం లేదు. భవిష్యతరాలకు వ్యవసాయం అంటే ఏమిటో తెలియని రోజులు సమీపించాయి. ఇలాంటి అస్తవ్యస్తమైన స్థితిలో వ్యవసాయం కనుమరుగైపోయే దుర్దినాలు దాపురిస్తున్నాయి. అనేక ఉపాధి రంగాలు ముందుకు దూసుకు వస్తున్నాయి. అయితే వెన్నెముక లాంటి వ్యవసాయం అంపశయ్య మీద పడితే మిగిలిన రంగాలు మనగలుగునా? ప్రజల క్షుద్బాధను తీర్చే ఆహారం లేకపోతే ఇక మిగిలిన రంగాలు ఆహార సమస్యను తీర్చగలవా?ప్రపంచం ప్రస్తుతం ఆహారకొరతను ఎదుర్కొంటున్నది. యూరప్ దేశాల్లో ఉక్రెయిన్, యుద్ధ ప్రభావం వలన ఆహార కొరత ఏర్పడింది. ఆహార సరఫరాలో ఏర్పడిన ఆటంకాలు నీటికొరత వలన ప్రజలు ఎన్నోఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను అధిగమించిన భారత్ ప్రపంచంలో ఐదో బలమైన ఆర్థిక శక్తిగా ఆవిర్భవించినట్లు బ్లూంబర్గ్ నివేదిక చెబుతున్నప్పటికీ బ్రిటన్ తలసరి ఆదాయంతో పోల్చిచూస్తే భారత్ తలసరి ఆదాయం చాలా తక్కువ. భారతదేశంలో కూడా పౌష్టికాహార సమస్య పెరిగింది. వ్యవసాయిక దేశమైన భారత్‌లో ఇబ్బడిముబ్బడిగా ఆహార ధాన్యాలు పండుతున్నాయి. అయినా చాలా మంది ప్రజలు ఇంకా ఆహారం లేక అలమటిస్తున్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి సన్నగిల్లుతున్నది. ద్రవ్యోల్బణం స్థాయి పెరిగింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నా ప్రజలు ఆకలి బాధలు అనుభవిస్తున్నారు. ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ ఆహార పదార్థాల కోసం ఎదురుచూస్తున్నారు. పంటలు పండిస్తున్న రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. మార్కెట్లో మాత్రం ఆహార ధాన్యాల ధరలు చుక్కలనంటుతున్నాయి. ఒకదానికొకటి పొంతనలేని పరిస్థితుల మధ్య దగాపడుతూ దిక్కుదోచని రైతులు రుణమాఫీల కోసం ప్రభుత్వాలను అర్థిస్తున్నాయి. ఎన్నో రంగాలకు ఉదారంగా రాయితీలిస్తూ వారి అప్పులను మాఫీ చేస్తున్న ప్రభుత్వాలు రైతుల రుణాలను మాఫీ చేయడానికి ఎందుకు వెనుకడుగు వేస్తున్నాయో అర్థంకావడం లేదు. ప్రభుత్వరంగ సంస్థలు నష్టాల పాలయితే వాటిని ఆదుకోవడంలో అలసత్వంవహిస్తూ, ప్రైవేటీకరణ ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ వ్యవస్థలు నష్టపోతే, వాటిని ఆదుకోవడానికి ముందుకు రావడంలో గల ఔచిత్యం అర్థం కావడం లేదు. దశాబ్దాల తరబడి సాగుతున్న ప్రహసనానికి స్వస్తి చెప్పాలి. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఆందోళన కలిగిస్తున్నది. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే రైతాంగం వ్యవసాయానికి పూర్తిగా స్వస్తిచెప్పక తప్పదు. ఈ విషయంలో కేంద్రం పెద్ద మనసుతో ఆలోచించాలి. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి. మరో సంవత్సరంలో జరగబోయే పార్లమెంటు వివిధరాష్ట్రాల ఎన్నికల్లో అన్ని రాజకీయపార్టీలు ఉచిత విద్యుత్ విషయంలో,రైతు రుణమాఫీవిషయంలో తమ మేనిఫెస్టోల్లో స్పష్టత ఇవ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. అధికారంలోకి వస్తామని భావిస్తున్న పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి. ఉద్యోగులకు ఇస్తున్న సదుపాయాలు రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రత కల్పించాలి. మూడెకరాలలోపు వ్యవసాయ భూములు గల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగ చేయాలి. ●

# ఆర్థికాభివృద్ధిలో జలరవాణా కీలకం

యేచన్ చంద్రశేఖర్

భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న జాతీయ సముద్రయాన దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఇది ప్రతి సంవత్సరం డిసెంబర్‌లో జరుపుకునే జాతీయ నేవీ దినోత్సవంలా కాక ప్రధానంగా పౌర షిప్పింగ్‌కు సంబంధించి జరుపుకునే వేడుక. ప్రపంచంలోని ఒక మూల నుండి మరొక మూలకు వస్తువులను రవాణా చేయడంలో అత్యంత చక్కటి వ్యవస్థీకృత, సురక్షితమై, బలమైన పర్యావరణహితంగా ఖండాంతర వాణిజ్యం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో అవగాహనను విస్తరించడానికి జాతీయ సముద్ర దినోత్సవం ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. భారతదేశానికి సంబంధించినంత వరకు మొట్టమొదటిసారి 5 ఏప్రిల్ 1919న సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ వారి నౌక ఎస్ఎస్ లాయల్టీ ముంబై నుండి లండన్ వరకు జరిపిన ప్రయాణం జ్ఞాపకార్థం. జాతీయ సముద్రయాన దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5వ తేదీన జరుపుకుంటారు. ఈ సందర్భంగా 30మార్చి నుండి 5 ఏప్రిల్ వరకు మర్చంట్ నేవీ వీక్‌గా భారత ప్రభుత్వం హోం వ్యవహారాలు, ఓడరేవుల మంత్రిత్వశాఖలు ప్రకటించాయి. భారతీయ సముద్ర పరిశ్రమ అభివృద్ధికి మరింత దోహదపడాలనే లక్ష్యంతో 22 ఫిబ్రవరి 2021న ప్రధాన మంత్రి మారిటైమ్ ఇండియా విజన్ 2030ని ప్రకటించారు. గత సంవత్సరం జాతీయ సముద్రయాన దినోత్సవం సందర్భంగా కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ సహాయమంత్రి ఈ దృక్పథాన్ని నెరవేర్చడానికి ప్రపంచ భాగస్వామ్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం గురించి ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రపంచ వాణిజ్యం సముద్ర పరిశ్రమకు జీవనాధారం. అది లేకపోతే ఈ పరిశ్రమకు ఉనికే లేదు. ప్రపంచవాణిజ్యంలో



భాగంగా 95 శాతం కంటే ఎక్కువ సరుకు రవాణా అంటే సాలీనా దాదాపు 11 బిలియన్ టన్నులు జలమార్గం ద్వారానే జరుగుతుంది. ఒకింత నమ్మశక్యం కానప్పటికీ ఇదంతా కూడా కేవలం 50వేల వాణిజ్య నౌకల ద్వారా జరుగుతుంది. వాణిజ్య నౌకల నిర్మాణం, పటిష్టత, ఓడరేవుల సామర్థ్యం ప్రపంచ వాణిజ్యంపై ఎంతో ప్రభావాన్ని చూపుతాయి. ఇందుకు ఉదా హరణంగా 2020లో సుజాయ్ కెనాల్‌లో ఎవర్ గివెన్ వాణిజ్య నౌక మునక గురించి ప్రస్తావించవచ్చు. సముద్ర గర్భం నుండి ఈ నౌక విడుదలయ్యే వరకు 60బిలియన్ డాలర్ల విలువైన ప్రపంచ వాణిజ్యం స్తంభించిపోయింది. మిగతావాటితోపాటు ఈనౌకలో ప్రత్యేకించి టాయిలెట్ కాగితం తయారీకి కావలసిన కలప గుజ్జు ఉండడంతో టాయిలెట్ పేపర్‌కు తీవ్ర కొరత ఏర్పడింది. ఈ కొరత కొవిడ్-19మహమ్మారి కారణంగాకాక జలరవాణాలో ఉత్పన్నమైన సంక్షోభం కారణంగా ఏర్పడిన ప్రత్యక్ష ప్రభావం. పర్యావరణ పరిరక్షణకు సముద్ర పరిశ్రమ అత్యంత కీలకమైనది. 90 శాతం ప్రపంచ వాణిజ్యం జలరవాణా ద్వారా జరుగుతున్నప్పటికీ ప్రపంచ జిహెచ్‌జి ఉద్గారాలలో షిప్పింగ్ పరిశ్రమ నుండి వెలువడేది కేవలం 1.7 శాతం మాత్రమే. దీని అర్థం టన్ను కిలోమీటర్‌కు జిహెచ్‌జి ఉద్గారాల విషయానికి వస్తే షిప్పింగ్ అత్యంత సమర్థవంతమైన రవాణా విధానం అన్ని స్పష్టమవుతోంది. పర్యావరణ ప్రభావాన్ని మరింత తగ్గించేందుకు పరిశ్రమ తీవ్రంగా కృషి చేస్తోంది. 2008 స్థాయిలతో పోలిస్తే 2050 నాటికి షిప్పింగ్ నుండి జిహెచ్‌జి ఉద్గారాలను కనీసం 50శాతం తగ్గించాలని 2015లో ఐఎంఒ లక్ష్యంగాపెట్టుకుంది. 2008-2018మధ్య ఉద్గారాలు 3.2శాతం తగ్గడంతో ఈ లక్ష్య సాధనలో విజయం సాధిస్తుందని ఆశిద్దాం. ప్రస్తుతం భారతదేశ తీర భద్రత మూడుఅంచెల నిర్మాణం ద్వారా నిర్వహించబడుతుంది. ఇండియన్ నేవీ ఇంటర్నేషనల్ మారిటైమ్ బౌండరీ లైన్‌లో గస్తీ నిర్వహిస్తుంది. అయితే ఇండియన్ కోస్టుగార్డ్ 200 నాటికల్ మైళ్ల వరకు పెట్రోలింగ్ నిఘాను నిర్వహిస్తుంది. ●

# కోర్టులు ప్రజాస్వామ్యానికి గొడుగులు!

పూసాల సత్యనారాయణ

కంచే చేను మేస్తే దిక్కెవ్వరు? పాలకులే అవినీతికి పాల్పడితే ఇంకెక్కడిది ప్రజాస్వామ్యం? కరుడుగట్టిన నేరస్తులే ముఖ్యమంత్రులు, మంత్రులుగా ఎన్నికై రాజ్యాంగం కాపాడుదామని ప్రజాస్వామ్యాన్ని రక్షించే ప్రజలకు నిస్వార్థ నిష్పక్షపాత సేవ చేస్తామని త్రికరణశుద్ధిగా చేసిన ప్రమాణాలు నిలిస్తే ఒట్టు. భారత రాజ్యాంగం తెలిసిన ప్రజాప్రతినిధులు ఎంత మంది ఉన్నారు? వారిలో పరిపాలన దక్షత ఉందా? న్యాయవ్యవస్థపై కనీస పరిజ్ఞానం ఉన్న రాజకీయ నాయకులు అసలు ఉన్నారా? కేంద్రమంత్రి కిరణ్‌రిజిజూ చేసిన వ్యాఖ్యలపై 320 మంది న్యాయవాదులు ఎందుకు తీవ్ర నిరసన తెలియచేస్తున్నారు. అత్యున్నత కార్యాలయంలో న్యాయశాఖ మంత్రిగా ఉండి న్యాయవాదులను యాంటీ ఇండియా గ్యాంగ్ అని సంబోధించి వారిని కించపరచడం ఎంతవరకు సమంజసం? చట్టాలను పరిరక్షించుటకు జీవితాలను అంకితం చేస్తున్నవారిపై బాహాటంగా విమర్శించడం ఎట్టి పరిస్థితిలోనూ సహించేది లేదని న్యాయవాదులు మూకుమ్మడిగా గళం ఎత్తారు. అర్హత లేని వారిని అందలం ఎక్కిస్తే ఇలాగే ఉంటుంది. దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనిష్ సిసోడియాకు ఎందుకు ఎదురుదెబ్బ తగిలింది?తనకు బెయిల్ మంజూరీ చేయాలని వేసిన పిటిషన్ రోస్ అవెన్యూకోర్టు ఎందుకు నిరాకరించింది? ఆయనపై అభియోగాలు చాలా తీవ్రమైనవని బెయిల్ ఇస్తే సాక్షాలను తారుమారు చేసే ప్రమాదం ఉందని సాక్షులను బెదిరించే అవకాశం కూడా ఉందని ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించడం సరైనదని విశ్లేషకుల అభిప్రాయం. ఉన్నతమైన పదవిలో ఉండి ఢిల్లీ లిక్కర్ స్కాంలో అభియోగాలు ఎదుర్కోవడం ప్రజాస్వామ్యం నవ్వుల పాలవుతుంది. వార్త ఆగదు నిజం దాగదు. దానికి ఎంతటి వారైనా మూల్యం చెల్లించుకోకతప్పదు. నీతివంతమై నిజాయితీకి నిలువెత్తుగా ఉండే ఆమ్ ఆద్మీ పార్టీకి ఢిల్లీ ప్రజలు అధికారం కట్టబెడితే చేసే నిర్వాకంఇదేనా? ఇటువంటి గడ్డు కాలంలో ప్రజాస్వామ్యం ఎక్కిఎక్కి ఏడుస్తుంటే కన్నీరు తుడిచి తల్లిలా అక్కున చేర్చుకొని రక్షించేది కోర్టులు మాత్రమే. తెలంగాణ కొరకు తెగించి కొట్లాడి సాధించింది. అంతటి చరిత్ర ఉన్న బిఆర్ఎస్ తక్కువ కాలంలో ఎక్కువ ప్రగతి సాధించి రికార్డులు బద్దలుకొట్టింది అనడంలో అతిశయోక్తి లేదు. హైదరాబాద్‌కు ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చింది బిఆర్ఎస్ మాత్రమేనని ఘంటాపథంగా చెబుతున్న తరుణంలో ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ముఖ్య



మంత్రి కుమార్తె కవితను ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పలుమార్లు ప్రశ్నించడం తెలంగాణ రాజకీయాలలో గాలిదుమారం సృష్టించింది. నిప్పు లేనిది పొగరాదు అన్నట్లు కవిత నీతి నిజాయితీని సంకోచిస్తున్నారు. ఈ తీవ్రమైన ఆరోపణలు తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బిజెపి ప్రయత్నించదని ఒక్కొక్క ఎమ్మెల్యేకు వంద కోట్లతో పాటు పదవులు కాంట్రాక్టులతో బేరంకుదిర్చే ప్రయత్నం చేశారని, అడ్వాన్స్ డబ్బుతో మొయినాబాద్‌లోని ఫైలెట్ రోహిత్‌రెడ్డి హౌస్‌కు వచ్చారని బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. ఇది దేశవ్యాప్తంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి గట్టి ఎదురుదెబ్బతగిలింది. ఈ ఆరోపణలపై విచారణలు పూర్తి అయి కోర్టులో తేలేవరకు ఏది నిజమో ఏది అబద్ధమో చెప్పలేని పరిస్థితి ఉంది. స్వామీజీలకు ఆధ్యాత్మికవేత్తలకు రాజకీయాలతో సంబంధం ఎందుకు? పరిపాలకులకు మతాధికారులతో చేతులు కలపడం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడమే. అటువంటి ప్రభుత్వం పేకమేడల్లా కూలిపోక తప్పదు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడగట్టుకొని కేంద్ర ప్రభుత్వంపై యుద్ధాలు ప్రకటించడంతో అభివృద్ధి కుంటుపడుతుంది. ఆవులు ఆవులు కుమ్ములాడితే మధ్యన లేగల కాళ్లు విరిగినట్లుగా ఉంది. నేటిరాజకీయ పరిస్థితి. ఇటీవల చోటు చేసుకున్న టిపిఎస్‌సి ప్రశ్నపత్రం లీకేజి రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఒకవైపు విచారణలు మరోవైపు అరెస్టులు కొనసాగుతున్నాయి. రోజురోజుకు అనేక కొత్త విషయాలు వెలుగులోనికి వస్తున్నాయి. తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఉంది నేటి భారతదేశ రాజకీయాలు. ఉన్నతాధికారులు మంత్రులు నీతి నిజాయితీగా ఉంటే అవినీతికి అర్రులు చాచకుండా ఉంటే దర్యాప్తు సంస్థలకు పోలీసు వారికి కోర్టువారికి చేతి నిండా పనిఉండేనా?పరిపాలకుల నీతి నిజాయితీ ఏ పాటి ఉందో తేటతెల్లం అవుతుంది. ప్రశ్నపత్రాల లీకేజీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. ప్రతిభ ఉన్నవారికి అన్యాయం జరగకుండా చూడాలి. దీనికి రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించాలి. డబ్బున్న అనర్హత వ్యక్తి అధికారంలోనికి వస్తే దొంగకు తాళపు చెవి ఇచ్చినట్లే అవుతుంది. దేశం గురించి లెక్చర్ ఇచ్చేవారు తన సొంత రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపై ఉంది. ఉట్టి కెగురనమ్మ స్వర్గానికి ఎలా ఎగురుతుంది. అధికారం పీఠం కొరకు అహర్నిశలు కొట్లాడుకునే రాజకీయ పార్టీలు ప్రజాక్షేమాన్ని పట్టించుకునేదెక్కడా?ఆర్థిక సంక్షోభం ఒకవైపు, సామూహిక హత్యాచారాలు మరోవైపు, కొమ్ముకాస్తున్న కాలుష్యం ఇంకొకవైపు, సందట్లో సడేమియాలా విజృంభిస్తున్న కరోనా మనిషి ఊపిరి తీస్తుంది. కోట్లు కుమ్మరించి నిర్వహించుతున్న ఉప ఎన్నికలు దేశాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని రక్షించేది అవినీతిపరులను శిక్షించేది న్యాయస్థానాలు మాత్రమే. ప్రజలు చైతన్యవంతులై ఓటునే ఆయుధంగా చేసుకొని ప్రజాస్వామ్యాన్ని పట్టాలపై ఎక్కించే సమయం ఆసన్నమయింది. ●

# ప్రజావాక్కు



## విద్యాహక్కు చట్టంలో లొసుగులు

పదమూడేళ్లక్రితం ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు చట్టం తీసుకురావడం వెనుక ముఖ్యోద్దేశ్యం అందరుపిల్లలు స్కూళ్లకు వెళ్లడం,చేరినవారు కనీసం 10వ తరగతి వరకు కొనసాగడం,వారందరూఅర్థవంతంగా చదువునేర్చుకోవడానికి అనువైన, ప్రోత్సాహకరమైన,స్వేచ్ఛాపూరిత వాతావరణం పాఠశాలల్లో కల్పించడం. 6-14వయస్సు ఉన్న పిల్లలందరికీ ప్రాథమిక విద్యను హక్కుగా మారుస్తూ సమున్నత ఆదర్శాలతో పట్టాలెక్కిన ఈచట్టం ఆచరణలో చతికిలపడింది. దేశంలోని ప్రైవేట్ స్కూళ్లన్నీ 25శాతంసీట్లను నిరుపేద విద్యార్థులకు కేటాయించాలనే నిబంధనను బేఖాతరు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న పాఠశాలలను నియంత్రించే సరైన పర్యవేక్షణ లేకపోవడంవల్ల క్షేత్రస్థాయిలో చట్టం అమలు అభాసుపాలు అవుతున్నది. విద్యాహక్కు చట్టం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల దేశంలో ఆరు కోట్లమంది పిల్లలు పాఠశాల ముఖమే చూడటం లేదని, 25 శాతం బాలబాలికలు ఐదో తరగతిలోనే బడి మానివేస్తున్నట్లు జాతీయ సాక్షరమిషన్ వార్షికనివేదిక తెలియచేస్తోంది. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతుల, సిబ్బందిలేమి ఇందుకు ముఖ్య కారణం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి!

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్రమంత్రి కెటిఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాయడం అందరూ స్వాగతించాలి. మన రాష్ట్ర ముఖ్యమంత్రి తరచూ ఢిల్లీ వెళ్లినా ప్రైవేటీకరణ వద్దని కేంద్రాన్ని కోరడం లేదు. ప్రైవేటీకరణ తమకు ఆమోదయోగ్యమైతే అదే విషయం ప్రజలకు చెప్పాలి. ఇది తెలుగుప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఇప్పటికే ఆంధ్రా బ్యాంక్ కనుమరుగైపోయింది. తెలుగు ప్రజలంతా ముక్తకంఠంతో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అందరినీ కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయండి

రాష్ట్రంలో 11యూనివర్సిటీలలో బోధన, పరిశోధన తగినంత మంది ప్రొఫెసర్లులేక ఉన్నత విద్యారంగం యూనివర్సిటీలలో కుంటుపడుతుంది. నియామకాలు జరగక చాలా సంవత్సరాలు అవుతుంది. పి. హెచ్.డి పట్టాలు పొందిన డాక్టరేట్ అర్హత కలిగిన నిరుద్యోగులు ప్రొఫెసర్ నియామకం కోసం సంవత్సరాల కొద్దీ ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో అన్ని పోస్టులు నింపుతున్నారు కానీ ప్రొఫెసర్ పోస్టులను నింపకపోవడం బాధాకరం.

-రాపాక రవీందర్, జనగాం

## మరో పెద్ద స్కాం?

అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో పాలకులు మరో మోసానికి తెరలేపారు. నిన్ననే మంత్రిగారు అమరావతిలో గోతులు పూడ్చడానికి రూ.లక్షల కోట్లు గుమ్మరించాలా అని ప్రశ్నించారు. సామాన్యులకు దీని వెనుక దాగున్న కుతంత్రం అర్థం కాదు. కానీఇప్పుడు ఆఇళ్లస్థలాల గోతులు పూడ్చేనెపంతో ప్రజల సొమ్ము కైంకర్యం చేయడానికి వేసిన ఎత్తుగడ మాత్రమే. ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఇలా స్థలాలు ఇచ్చిన ప్రతిచోటా భారీగా దోచుకున్నారు. కొండలు,గుట్టలు,అడ్డంగా తవ్వుకుపోయి ప్రజాధనం కొల్లగొట్టారు. ప్రతి సంక్షేమపథకం వెనుక భారీ కుంభకోణాలుదాగి ఉంటున్నాయి. కేంద్రపెద్దల అండదండలు ఉన్నంత వరకు ఈ కార్యక్రమాలు నిరంతరం, నిర్విఘ్నంగా కొనసాగుతాయనడంలో ఎటువంటి సందేహంలేదు. ఢిల్లీ పర్యటనల చిదంబర రహస్యంకూడా ఇదే. అప్పుతెచ్చుకోవడం, అక్కడి వారికి కావలసిన ఎన్నికల నిధులు సమకూర్చడం? ప్రజలందరూ ఇప్పుడిప్పుడే ఈ వాస్తవాలను గ్రహిస్తున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ఎవరొచ్చినా చేసేదేమీ ఉండదు

తెలంగాణలో బి.ఆర్.ఎస్ పాలనముగియడానికి మరో తొమ్మిది నెలలు మిగిలి ఉంది. అధికారంలో ఉన్న ఈ తొమ్మిదేళ్లలోను బి.ఆర్.ఎస్ నాయకులు రాష్ట్రానికిమంచి చేయాలని తపించారు. ప్రజలకు చేయగలిగినదంతా చేశారు. తమపాలనలో వినూత్న పథకాలన్నింటినీ ప్రవేశపెట్టారు. దేశమంతా తెలంగాణవైపు చూసేలా చేశారు. మెట్రో సర్వీసులు, ఫ్లైఓవర్లు ఎటువైపు చూసినా కనబడుతున్నాయి. బి.ఆర్.ఎస్ నాయకులు గతంలో ఎన్నడూలేని విధంగా విద్య, వైద్య, సాంకేతిక రంగాలను అభివృద్ధి చేశారు. అయితే ఇవేమీ చూడలేక కళ్లు మూసుకున్న బిజెపి కాంగ్రెస్‌లు సాధారణ ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి మేము వస్తామంటే మేము వస్తామని కొట్లాడుకుంటున్నారు. ఈ రెండు పార్టీల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా జరిగేవి కొట్లాటలు. మతకలహాలేకానీ అభివృద్ధి కాదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ప్రత్యేక సదుపాయాలు కల్పించాలి

ఈ నెలలో ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ ప్రారంభం అయింది. ఈ సమయంలో ప్రభుత్వ యంత్రాంగం సహరి, ఇఫ్తార్ వేళలలోకరెంట్ కోతలేకుండా చూడాలి. అలాగే ప్రార్థనా మందిరాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే ముస్లింలకు అవసరమయ్యే వస్తువులు మార్కెట్లో విరివిగా దొరికే విధంగా చూడాలి. రంజాన్ నెలలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com





పెదవాల్తేరులోని కరకచెట్టు పోలమాంబ అమ్మవారి సందర్శనానికి పోటెత్తిన భక్తులు (ప్రభాతవార్త, విశాఖపట్నం)



## సింహాచలం అప్పన్న చందనోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు

**-భక్తుందరికీ అప్పన్న నిజరూప దర్శనం -సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత**

**-వికలాంగులకు వృద్ధులకు ప్రత్యేక దర్శన ఏర్పట్లు**

**-రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ**



విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఈనెల 23వ తేదీన జరుగు సింహాచలం అప్పన్న నిజరూప దర్శనం చందనోత్సవ యాత్రకు పకడ్బందీగా ఏర్పాట్లు గావించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎమ్మెల్యేలతో కలిసి సంబందింత శాఖల అధికారులతో చందనోత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ తెల్లవారుజామున మూడు గంటలకు సింహాచలం చందనోత్సవ మొదటి దర్శనం మిగతా 7లో

# నేను మీ జగన్‌ను మాట్లాడుతున్నాను...

**- మీ సమస్య చెప్పండి...!- బెంగాల్ ఫార్ములాతో వస్తున్న ఏపీ సీఎం**



విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

కార్పొరేట్ కంపెనీలు కస్టమర్ల సమస్యను పరిష్కరించినట్లుగానే ప్రజల సమస్యలను పరిష్కరించే కొత్త స్కీమే జగనన్నకు చెప్పకుందాం ఇవిగో ఎక్స్ క్లూజివ్ డీటైల్స్....జగనన్నకు చెప్పుకుందాం అనే కొత్త స్కీమ్‌ను 13వ తేదీ నుంచి ప్రారంభించాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఇది కొత్త పథకం అయితే ఇది సీఎం జగన్మోహన్‌రెడ్డి డీబీటీ స్కీం కాదు., ప్రజల సమస్యలను అదే పద్దతిలో నీట నొక్కి పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థ అనుకోవచ్చు సీఎం జగన్మోహన్‌రెడ్డి తన సమస్యలు చెప్పుకోవాలనుకునేవాళ్లు లక్షల మంది ఉంటారు కారణాలు ఏమైనా సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజాదర్బార్ లాంటివి పెట్టలేకపోయారు. ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్న విమర్శలను విపక్షాల నుంచి ఎదుర్కోంటున్నారు. స్పందన కార్యక్రమం ప్రభావంతంగా లేదన్న విమర్శలను విపక్షాల నుంచి ఎదుర్కోంటున్నారు. స్పందన కార్యక్రమం ప్రభావంతంగా లేదన్న విమర్శలూ ఉన్నాయి. వీటిన్నింటికి చెక్ పెట్టేందుకు జగనన్న కు చెప్పుకుందాం కార్యక్రమాన్ని డిజైన్ చేసినట్లుగా తెలుస్తోంది.

### నేరుగా జగన్ వాయిస్‌తోనే సమస్యలు వినేలా ప్రోగ్రామింగ్!

జగనన్నకు చెప్పుకుందాం కార్యక్రమం కోసం ముందుగా ఓ నెంబర్ ప్రకటిస్తారు ఆ నెంబర్‌కు ఫోన్ చేసి సీఎం జగన్మోహన్‌రెడ్డి సమస్య చెప్పుకోవచ్చు ఈ వ్యవస్థ ఎలా పని చేస్తుందంటే మనం ఫ్లిప్ కార్డులేదా అమోజన్ లోనే లేకపోతే ఇంకో ఆన్‌లైన్ వ్యవస్థలో సేవలు పొందినప్పుడో మనకు సమస్య వస్తే...వెంటనే వారి కాల్ సెంటర్ కు ఫోన్ చేస్తాం వారు ఐవీఆర్ఎస్ పద్దతిలో సమస్యను వర్గీకరించి...నమోదు చేసుకుని ఓ టిక్కెట్ నెంబర్ కేటాయిస్తారు. ఆ టిక్కెట్‌ను ఫలానా సమయంలోపు పరిష్కరిస్తారు. అచ్చంగా ఇదే పద్దతిని ప్రభుత్వంలోకి తీసుకు వస్తున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి సమస్య చెప్పుకునేందుకు ఎవరైనా కాల్ చేయగానే, ఫస్ట్ జగన్ వాయిస్ వస్తుంది. మీ సమస్య ఏంటో చెప్పమని జగన్ చెప్పే ఇంటారాక్టివ్ వాయిస్ ఉంటుంది. వాళ్లు ఐవీఆర్ఎస్‌లో విభాగాల వారీగా సమస్యను వర్గీకరించుకున్న తర్వాత మళ్లీ మిగతా 7లో

## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై దిశా నిర్ధేశం చేసిన ఆడారి

విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో 52, 56, 57, 89, 90, 91, 92 వార్డుల నందు గల సచివాలయం కన్వీనర్లుకు జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమం విధి విధానాలను వివరించి చేపట్టవలసిన కార్యక్రమాలను చేపట్టవలసిన కార్యక్రమాలను తెలియజేశారు. ఈ నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గం





సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ వార్డు కార్పొరేటర్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రతి సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు వాలంటీర్లతో కలిసి ప్రతి ఇంటిని సందర్శించి వారికి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని తద్వారా రాబోవు ఎన్నికలో మరల వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా కృషి చేయాలని అందుకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. నియోజకవర్గం అబ్జర్వర్ ఎస్ ఏ రెహమాన్ మాట్లాడుతూ మిగతా7లో

## నేడు టీడీపీ జోన్-1 క్లస్టర్ల సమావేశం ఏర్పాట్లు పరిశీలన

విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

టీడీపీ జోన్ 1 క్లస్టర్ల సమావేశం ఏర్పాట్లను పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. బుధవారం మధురవాడ వీ కన్వెన్షన్ హాల్‌లో జరగబోఏయ సమావేశానికి పార్టీ అధినేత చంద్రబాబునాముడు హాజరు అవుతున్నారు. ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి అనంతరం జరిగే విలేకరుల సమావేశంలో ఉత్తరాంధ్ర టీడీపీ ఇన్చార్జ్ బుద్ధ వెంకన్న పాల్గొని మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలను వైసీపీ దోచుకుంది అని 50వలే కోట్ల విలువైన భూములను విజయసాయిరెడ్డి దోచుకున్నారు. అని ఆరోపించారు. 94 ఎన్నికలు 2024 ఎన్నికల్లోనూ రిపీట్ అవుతుందని జోస్యం చెప్పారు. బూత్ స్థాయి నుంచి కార్యకర్తలను ఎలా మోటీ వేట్ చేయాన్నదే ప్రధాన





ఉద్దేశంగా బుధవారం జరగబోయేది విజయశంఖారావం ఉత్తరాంధ్ర నుంచే నాంది పలుకుతాము మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతన ఉత్తేజం మధ్య రేపు చంద్రబాబు పర్యటన జరగబోతుంది అని 34 అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్ష జరుగుతుంది. జగన్ జరిపిన రివ్యూ చూశాము ఎక్కడా హెచ్చరికాలు లేవు బుజ్జగింపులేవు చూశాము. మంత్రులను మారుస్తామని చెప్పి ఆగిపోయారు. సెమీఫైనల్ లో ఫలితాలు చూసి ఖంగు తిన్నారు. జగన్ నిర్వహించిన నిన్నటి సమావేశానికి ఎప్పుడు హాజరయ్యే పార్టీ పెద్దలే వెళ్లలేదు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మేధావులు ఓటింగ్ లో పాల్గొన్న ఎన్నికలంటే వైసీపీ చులకనలా మిగతా 7లో

## శ్రీ పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్





విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

పెదవాల్తేర్‌లో కొలువుతీరిన శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజా అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఎంతో ఘనంగా అమ్మవారి జాతర నిర్వహిస్తున్న నూతన ఆలయ కమిటీ ఛైర్మన్, సభ్యులను అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, ఆలయ అధికారులు, కమిటీ ఛైర్మన్, సభ్యులు, వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## దేవన్‌రెడ్డితో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేసిన సిరట్ల



విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

72వ వార్డు కూర్మన్నపాలెం సచివాలయం పరిధిలో గాజువాక నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డితో కలిసి మంగళవారం సాయంత్రం సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పింఛన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు, మధుసూధన్‌రెడ్డి, వాసవి నాయుడు, మధు మహిళా ప్రెసిడెంట్ ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, నాగమణి, కార్యకర్తలు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాళ్ళకు టిడిపి అంటేప్రాణం... అనిత అంటే అయిష్టం

**పార్టీకోసం ప్రాణం ఇచ్చే నాయకులను సస్పెండ్ చేస్తారా - పార్టీ విధి విధానాలపై భగ్గుమంటున్న సీనియర్లు**

పాయకరావుపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ అయిన వారిద్దరూ సీనియర్లు. వారికి పార్టీఅంటే ప్రాణం. అదే సమయంలో మాజీఎమ్మెల్యే అనిత అంటే అయిష్టం. 2013లో పార్టీలోనికి వచ్చిన ఓ జూనియర్ ఎమ్మెల్యే మద్దతుతో పాయకరావుపేటలో స్థానికంగా పాతుకుపోయిన మిగతా 7లో





## ప్రజా సంకల్పయాత్రలో జగన్మోహాన్‌రెడ్డి మద్యాన్ని నిషేదిస్తామని హామీ

**- మద్యనిషేధం చేయకపోగా విచ్చలివిడిగా అమ్మకాలు**

**: టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనిత**



విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. బుధవారం టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పాల్గొని మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో జగన్మోహన్‌రెడ్డి మద్యాన్ని తరిమికొడతామని చెప్పారు. మద్య నిషేధం చేయకపోగా విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తున్నారని అన్నారు. కళ్లే సుబ్బమ్మ అనే మహిళ గుర్తు ఉందా మిగతా7లో

## 7వ తేదీ నుంచి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం




7లో

# పేద ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ప్రాధాన్యత

గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి







7లో

ఏ.కోడూరు జిల్లా పరిషత్ పాఠశాలలో

## నాడు-నేడు పనులను పర్యవేక్షించిన డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



మాడుగుల, ఏప్రిల్4 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కే.కోట పాడు మండలం ఏ.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు నాడు నేడు పనులను పరిశీలించారు. ఈ పాఠశాల అభివృద్ధి పనులలో భాగంగా రూ.72 లక్షలతో నిర్మిస్తున్న అదనపు తరగతుల భవన నిర్మాణ పనులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీపడ కుండా పనులు చేయాలని సూచనలు చేశారు. స్లాబ్ నిర్మాణ పనిని పర్యవేక్షించారు. ఈ పాఠశాలకు నూతన భవన నిర్మాణం ద్వారా మరో 6 అదనపు తరగతి గదులు అందుబాటులో వస్తాయని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



## నూతన పింఛన్ పంపిణీ చేసిన మంత్రి బూడి



మాడుగుల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గంలో గల లబ్ధిదారులకు ప్రభుత్వం ఈనెల కొత్తగా మంజూరు చేసిన పెన్షన్లను మంగళవారం తారువ క్యాంపు కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తారువ గ్రామానికి చెందిన ధర్మవరపు లక్ష్మమ్మ వికలాంగుల పెన్షన్, రాయపురెడ్డి గంగమ్మ, సబ్బవరపు దేవుడమ్మలు వితంతు పింఛన్ కు అర్హత కలిగి ఉండడంతో వారి-వారి అర్హతను గుర్తించిన వాలంటీర్, సచివాలయ సిబ్బంది కలిసి సదరు వ్యక్తులకు దరఖాస్తు చేయగా వారికి నూతనంగా మంజూరైన వృద్ధాప్య, వితంతు పింఛన్ లను ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు లబ్దిదారులకు వాలంటీర్ల సమక్షంలో పంపిణీ చేశారు.

## విశాఖ జిల్లాను దోచుకుంటున్న వైసిపి ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



అనకాపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ జిల్లాను సర్వనాశనం చేసారని, ప్రభుత్వ ఆస్తులన్నీ తాకట్టుపెట్టారని ప్రజలకు ఆరోగ్యాన్ని కాపాడే కెజిహెచ్ని కూడా వదలకుండా నాశనం చేసారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీస్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆదాయం వచ్చే గంగవరం పోర్టు 32 వేలకోట్లు ప్రభుత్వ ఆస్తిని ఆదాని గ్రూపునకు 642 కోట్లకు అమ్మి వేయాల్సిన అవసరం ఏముచ్చిందని ఇది జగన్రెడ్డి కనుసన్నులలోనే జరిగిందని, దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్చేసారు. ప్రపంచంలోనే సముద్రపు ఒడ్డున ఉన్న విశాఖ స్టీల్ప్లాంట్కు గుర్తింపు ఉన్నదాన్ని కేంద్రప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తున్నామని పదేపదే ప్రకటనలు చేస్తున్న ఉత్తరాంధ్ర మంత్రులు గాని పార్లమెంటు సభ్యులుగాని ఒక్కరోజు కూడా పార్లమెంట్లోగాని, రాజ్యసభలో గాని గొంతు విప్పలేదని, ఉత్తరాంధ్ర ప్రజలను ముమ్మాటికి మోసం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని నాగజగదీష్ మండిపడ్డారు. విశాఖ స్టీల్ప్లాంట్లో ప్రభుత్వం వాటాగా ఉన్న 27వేల ఎకరాల భూమిని పోక్సో కంపెనీతో ఢిల్లీలో మంగనాలుచేసి దోచుకోవడానికి తెరిచి వెనుకనుండి ప్రయత్నాలు చేసారని స్టీల్ప్లాంట్ కార్మికులు ఉద్యోగస్తులు రాజకీయ పక్షాలు ఆందోళన చేయడంతో వైసిపి సరా ్కరుశాసనసభలో తీర్మాణంచేసి మౌనవ్రతం వహిస్తున్నదని నాగనజగదీష్ ఏద్దేవా చేశారు. ఉత ్తరాంధ్ర ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పోలవరం ప్రాజెక్టు బాబుజగ్జీవన్రామ్ సృజల స్రవంతి ప్రాజెక్టులను అభివృద్ధిచేయడానికి ముందకు రాకపోగా బడ్జెట్లో నిధులు కేటాయింపు తగ్గిస్తు ఎటువంటి పనులు చేపట్టకపోడం రైతులను, ప్రజలను మోసగించడమేనని బిల్డిఎపి పేరుతో సన్నకారు బిసి ఎస్సీ ఎస్టీ భూములను దోచుకుని వైసిపి నాయకులు కార్యకర్తలు కోట్ల రూపాయలు దిగమింగారని, విశాఖ జిల్లాలో ఉన్నచక్కెర కర్మాగారాలను ఆధునీకంగా చేస్తామనిచెప్పి వాటిని గాలికి వదిలేసారన్నారు. వాటిపై ఆధారపడి జీవిస్తున్న రైతులు, ఉద్యోగులు కార్మికులు జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తుమ్మపాల షుగర్ప్యాక్టరీని లిక్విడడేడ్ పేరు పా ్యక్టరీని అమ్మకానికి పెట్టారని ప్రజలు రాజకీయ పార్టీలు తిరుగుబాటుతో ఇప్పుడు ఫుడ్ప్రోసెసింగ్ యూనిట్గా తతంగాన్ని నడుపుతున్నారని విమర్శించారు. ఈ విశాఖ జిల్లాలో అనేకమైన భూములను ఎలమంచిలి నియోజకవర్గ అచ్యుతాపురం మండలం ఔడుపల్లలో అవుట్లో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరావు వియ్యంకుడు భాస్కరరెడ్డి వేసిన లేఅవుట్తో 200 కోట్లు విలువైన అటవీ రెవెన్యూ, రాజకీయ భాధితులకు కేటాయించిన 20 ఎకరాల భూములు కలిపేసుకున్నారని ప్రభుత్వ పెద్దల సహకారం ఉండడం వల్ల జిల్లాయంత్రాంగం చూసి చూడనట్టు ఉన్నాదని నాగజగదీశ్ వ్యాఖ్యానించారు. కశింకోట మండలంలో విస్సన్నపేట గ్రామానికి ఆనుకుని ఉన్న 660 ఎకరాల భూముల్లో వేసిన లేఔట్లో ప్రభుత్వ భములు కొండలు, వాగులు, వంకలు ఆక్రమించుకుని రోడ్డువేసిన సంబంధిత రెవిన్యూ అధికారులకు ఫిర్యాదుచేసిన ఆర్డీఓ విచారణ చేసిన రిపోర్టును బహిరంగం చేయాలని డిమాండ్ చేసినా జిల్లా మంత్రి అమర్నాథ్ కనుసన్నలో జరిగిన భూభాగోతంపై మంత్రి నోరు మెదపకపోవడంతో మంత్రికి వాటాలు ఉన్నట్టు స్పష్టం అవుతుందని నాగజగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ, రాష్ట్ర వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి నూరే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో మేట్లు కీలకం : ఏపిఓ సురేష్కుమార్



రాజవొమ్మంగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఉపాధి హామీ పనుల్లో మేట్లు కీలకమని రాజవొమ్మంగి ఉపాధి హామీ ఏపిఓ సురేష్కుమార్ అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి పంచాయతీ పరిధిలో గల ఉపాధిహామీ మేట్లతో కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఓ సురేష్కుమార్ మాట్లాడుతూ డిమాండ్ ఇచ్చిన తరువాత పేర్లు కూడా పరిశీలన చేయడం, జాబ్కార్డులు రాయడం, కొలతలు ప్రకారం పని చేయిస్తూ ఎన్.ఎమ్.ఎమ్ యస్ యాప్లో అప్లోడ్ చేయాలన్నారు. రోజువారీ మస్తర్లలో జాగ్రత్తలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సురేష్కుమార్, జెఇ శ్రీనివాస్రెడ్డి, ఫీల్డ్అసిస్టెంట్లు కలింకోట కుమార్, సోముల వెంకటేష్, మేట్లు పాల్గొన్నారు.

## మూడు నెలల క్రితం గంజాయి కేసులో ముద్దాయి అరెస్టు : సిఐ షేక్ బాజీలాల్



రాజవొమ్మంగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్స్టేషన్ పరిధిలో మూడు నెలలు క్రితం గంజాయి కేసులో ముద్దాయిని మంగళవారం పట్టుకుని అరెస్టు చేసినట్లు రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ పాత్రికేయులకు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గత ఏడాది డిసెంబరు 30 తేదీన జెడ్డంగి పోలీస్స్టేషన్ ఎదురుగా ఉన్న చెక్ పోస్టు వద్ద తనిఖీల్లో మోటార్బైక్పై 5కిలోలు గంజాయిని రవాణా చేస్తున్న ముగ్గురుని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ వేయడం జరిగిందన్నారు. ఈ కేసులో గంజాయితో పట్టుబడినవారు ఇచ్చిన సమాచారం మేరకు గంజాయి విక్రేత అయిన అల్లూరి జిల్లా చింతపల్లి మండలం కుడుంసారి పంచాయితీ నిమ్మపాడు గ్రామానికి చెందిన గెమ్మెలి కేశవరావు(29) అనే గిరిజనుడుని మంగళవారం అరెస్టు చేయడం జరిగిందన్నారు. గంజాయి సాగు చేయడం, అమ్మడం, రవాణా చేసినా చట్టపరంగా చర్యలు తీసుకోబడతాయని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, ఎస్ఐ కె.షరీఫ్, కానిస్టేబుల్లు ప్రసాద్రెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

## సూపర్ వేల్యూ డేస్ సమయంలో ఆమేజాన్ ఫ్రెష్ పై కూల్ ఆఫర్స్

విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అమెజాన్ ఫ్రెష్ మ్యాంగ్ ఫీస్టా సమయంలో వివిధ రకాలైన మామిడి పండ్లు పై గొప్ప డీల్స్ ఆఫర్స్తో వేసవి కాలాన్ని రసమయంగా చేయండి. తమ మొదటి అమేజాన్ ఫ్రెష్ ఆర్డర్ పై ప్రైమ్ కస్టమర్స్ రూ. 250వరకు క్యాష్ బ్యాక్ పొందవచ్చు, రెగ్యులర్ అమేజాన్ కస్టమర్స్ తమ మొదటి ఆర్డర్ పై రూ.200వరకు క్యాష్ బ్యాక్ పొందవచ్చు. తాజా పండ్లు, కూరగాయలు, గృహ అవసరాలు ఫార్చ్యూన్ ప్యాంపర్స్ టాటా దావత్ వంటి బ్రాండ్స్ నుంచి 45శాతం వరకు తగ్గింపు, సౌకర్యవంతమైన డెలివరి.ప్రైమ్ సభ్యులు తమ మొదటి ఆర్డర్ పై 250 వరకు క్యాష్ బ్యాక్ పొందవచ్చు. మొదటి ఫ్రెష్ ఆర్డర్ పై. 200వరకు క్యాష్ బ్యాక్పొందవచ్చు బ్యాంక్ క్రెడిట్ డెబిట్ కార్డ్స్ పై 10శాతం వరకు, 300 రూపాయలు డిస్కౌంట్ కూడా పొందవచ్చు.

## పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులకు జగన్మోహనరెడ్డి ఆదర్శం

### -అవినీతిరహితంగా రూ.2 లక్షల కోట్ల సంక్షేమ పథకాల పంపిణీ

### -అర్హతున్న ప్రతి ఒక్కరికి ఇళ్ళపట్టాలు - మంత్రి అమర్నాధ్ వెల్లడి

### -11 వేల మందికి పది కోట్ల రూపాయల 'ఆసరా' అందజేత



అనకాపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేని విధంగా మనరాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని, పక్కరాష్ట్రాల ముఖ్యమంత్రులు జగన్మోహన్రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి పట్టణ పరిధిలోని 11,472 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు మూడోవిడత ఆసరా పథకంలో భాగంగా 10,02,33,421 రూపాయల చెక్కును మంగళవారం అందజేశారు. స్థానిక రావుగోపాల్రావు కళాక్షేత్రంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి 2019 ఏప్రిల్ 11వ తేదీన మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టి అప్పటివరకు డ్వాక్రా మహిళలకు ఉన్నదుకాణాలను విడతల వారీగా తిరిగి చెల్లించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని చెప్పారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 6,500 కోట్ల రూపాయలను రాష్ట్రప్రభుత్వం డ్వాక్రా మహిళలకు అందచేసిందని అమర్నాథ్ పేర్కొన్నారు. జనవరిలో నాలుగో విడత మొత్తాన్ని కూడా డ్వాక్రామహిళలకు అందచేసిన తర్వాత ఎన్నికలకు వెళ్తామని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేసారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ మహిళలకు ఏ కష్టము రాకుండా చూసుకుంటూ వస్తున్నారని ఆయన చెప్పారు. గత ప్రభుత్వం పేదవాడిని ఎప్పుడ పట్టించుకోలేదని, ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదని ఆయనవిమర్శించారు. అవినీతి రహితంగా రెండు లక్షల కోట్లరూపాయల సంక్షేమ పథకాలను అందచేస్తున్న జగన్మోహన్రెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలోని పేదవాళ్ళను మరింతగా ఆదుకునేందుకు సంక్షేమ పథకాలు మరింత సమరథవంతంగా అందచేసినందుకు సచివాలయ కన్వీనర్లు, గృహసారధులను నియమించామని వాలంటీర్లు వీరిని కలుపుకొని పథకాలు అందచేయాలని అమర్నాథ్ సూచించారు. వైఎస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్కుమార్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి తన పాదయాత్రలో డ్వాక్రా మహిళల రుణభాధలను తెల్సుకుని, ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే వాటినిపరిష్కరించే కార్యక్రమంలో భాగంగానే ఆసరా పథకాన్ని అమలు చేసారని చెప్పారు. ఇప్పటివరకు మూడు విడతల్లో అనకాపల్లి పట్టణ డ్వాక్రా మహిలలకు 28 కోట్ల రూపాయల వరకు రుణమాఫీచేసి జగన్మోహనరెడ్డి మహిళల పక్షపాతి అని నిరూపించుకున్నారని ఆయన చెప్పారు. అనకాపల్లి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధిచేస్తున్న మంత్రి అమర్నాథ్కు ప్రతిపక్షనాయకులు విమర్శించడం అర్థరహితమన్నారు. అమర్నాథ్ పిలుపు ఒకప్రభంజనం ఆయన కుటుంబం ఈ ప్రాంతానికి ఎంతో మంచి చేసిందని, ఆ కుటుంబానికి ఇక్కడ ప్రత్యేకస్థానం ఉందని అన్నారు.

## పింఛను డబ్బులు చోరీకి సంబంధించి క్రైమ్ పోలీసులు విచారణ



మాకవరపాలెం ఏప్రిల్ 4 ప్రభాతవార్త

సోమవారం ఫింఛను సొమ్ము చోరీ సంబంధించి పోలీసులు విచారణ ముమ్మరం చేసారు. ఈమేరకు మంగళవారం అనకాపల్లి క్రైమ్బ్రాంచ్ ఎస్సై రమేష్ అధ్వర ంలో విచారణ చేపట్టారు. సోమవారం సాయంత్రం శెట్టిపాలెం సచివాలయ పరిధిలోని గ్రామాలకు సంబంధించి ఫింఛను డబ్బులు రూ,16,15,750 ఇన్చార్చి కార్యధర్శి నుంచి ఇద్దరు అగంతకులు బలవంతగా చోరీచేసిన విషయం తెలిసిందే. దీంతో అనకాపల్లి జిల్లా ఎస్,పి ఆదేశాలు మేరకు అగంతకులు అచూకి కోసం క్రైమ్ బ్రాంచ్ పోలీసులు రంగంలో దిగారు. ఈ సందర్బంగా క్రైమ్ ఎస్సై రమేష్ అధ్వర్యంలో చోరికి గురైన ప్రదేశం దుంగలవానిపాలెం జెంక్షన్లోను ఇండియన్ ఓవర్సీయస్ బ్యాంక్ వద్ద ఉన్న సి,సి పుటేజీలను పరిశీలించారు. దీనిలో భాగంగా ప్రధాన రహదారి తామరం పరిదిలో ఉన్న బజాజ్, హీరోహోండా కార్యాలయం పరిదిలోని సి,సి,పుటేజీలు పరిశీలించారు. పోలీసుల పరిశీలనలో కొంతమేరకు పురోగతి ఉన్నట్లు సమాచారం. కార్యక్రమంలో స్ధానిక ఎస్సై పి.రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు గిట్టుబాటు ధర వచ్చేలా చూడాలి



మాకవరపాలెం ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ఉపాధి కూలీలకు ప్రభుత్వం రోజువారీ నిర్ణయించిన కూలీరేటు రూ,272వచ్చే సిబ్బంది పనులు చేయించాలని ఎంపిడిఓ ఎం.అరుణశ్రీ తెలిపారు. ఈమేరకు మంగళవారం స్ధానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఉపాధి హామీ పధకం ఫీల్డ్ అసిస్టెంటులు సాంకేతిక సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణశ్రీ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కూలీరేటు గిట్టుబాటు వచ్చేలా సిబ్బంది పనులు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులు నిర్ణయించే ముందు పనితీరును పరిశీలించి తదుపరి చేసినట్లు అయితే కూలీలకు కిట్టుబాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ వరలక్ష్మి ఇంజనీరింగ్ అధికారి ఉపాధిహామీ పధకం సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సీపట్నం మున్సిపల్ చైర్పర్సన్ రాజీనామా




నర్సీపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపల్ చైర్పర్సన్ జి.ఆదిలక్ష్మీ రాజీనామా చేశారు. మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ కనకారావుకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీ చైర్పర్సన్ పదవి షెడ్యూల్ కులాలకు రిజర్వ చేశారు. 17వ వార్డు కౌన్సిలర్గా గెలుపొందిన ఆదిలక్ష్మీని చైర్పర్సన్గా ఎన్నుకున్నారు. మున్సిపాలిటీలో 28వార్డులు వుంగా మూడు వార్డులు ఎస్సీలకు రిజర్వ అయ్యాయి. రెండు వార్డులలో వైసీపీ పార్టీ అభ్యర్థులు ఒక వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థి కౌన్సిలర్లుగా గెలుపొందారు. 14 స్థానాల్లో వైసీపీ అభ్యర్థులు గెలుపొందగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా బాలమ్మ గెలుపొంది ఆ తర్వాత వైసీపీలో ఆమె చేరిపోయారు. టీడీపీ నుంచి 12మంది జనసేన నుంచి ఒకరు కౌన్సెలర్లుగా గెలిచారు. నర్సీపట్నం గ్రామ పంచాయతీ తర్వాత మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత టీడీపీ ఆదిపత్యమే కొనసాగింది. తొలిసారిగా నర్సీపట్నం మున్సిపాలిటీపై వైసీపీ జెండా రెపరెపలాడింది. కౌన్సిల్లో భారీ మెజార్టీ రాకపోవడంతో ఇండిపెండెంట్ కౌని ్సలర్ను వైసీపీలో చేర్చుకున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీతో రాజకీయ అవగాహన కుదుర్చుకున్నారు. ఈ ప్రకారంగా రెండేళ్ల పదవి కాలానికి చైర్పర్సన్ ఆదిలక్ష్మీ, వైస్ చైర్మన్గా గొలుసు నరసింహామూర్తిలు ఎన్నుకున్నారు. 2020మార్చి 18వ తేదీన వీరు ఎన్నికయ్యారు. ఎన్నిక అనంతరం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ విలేకర్లతో మాట్లాడుతూ రెండేళ్లపాటు ఆదిలక్ష్మీ చైర్మన్గా, నరసింహామూర్తి వైస్చైర్మన్గా వుంటారని తదుపరి రెండుళ్ల బోడపాటి సుబ్బలక్ష్మీ చైర్మన్గా, కోనేటి రామకృష్ణ వైస్చైర్మన్గా బాధ్యతలు చేపడతారని అదే రోజు వెల్లడించారు. రెండేళ్ల పదవీ కాలం పూర్తి కావడంతో చైర్మన్, వైస్చైర్మన్ పదవులకు రాజీనామాలు చేయాల్సి వచ్చింది. మార్చి 18వ తేదీన రాజీనామాలు చేస్తారని వైసీపీ రాజకీయా వర్గాలలో ఊహాగానాలు వినిపించాయి. అయితే నర్సీపట్నం ప్రహదాన రహదారి విస్తరణ అంశం అజెండాగా మార్చి 29న ముని ్సపల్ అత్యవసర సమావేశం ముగియడంతో సోమవారం సాయంత్రం మున్సిపల్ వైస్చైర్మన్ గొలుసు నరసింహామూర్తి ముందుగా రాజీనామా చేశారు. మంగళవారం ఉదయం మున్సిపల్ చైర్పర్సన్ ఆదిలక్ష్మీ రాజీనామా చేయడానికి ముందు ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ తో ఆమె సోదరుడు పలువురు పార్టీ సీనియర్ నాయకులు జీఎన్ఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వచ్చ కమిషనర్ కనకారావుకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. దీంతో చైర్పర్సన్ రాజీనామాపై రాజకీయ వర్గాలలో వున్న ఉత్కంఠకు తెరపడింది. రాజీనామా సమయంలో ఆమె వెంట మున్సిపల్ వైస్చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు గొలుసు నరసింహామూర్తి, వీరమాచినేని జగదీశ్వరి, మాకిరెడ్డి బుల్లిదొర, కోఆప్షన్ కౌన్సిలర్ షేక్ రోజా, వైసీసీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, నాయకులకు జీఎన్ఆర్, సుర్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్లు వెంటనే రెన్యూవల్ చేయాలి

### ఉమ్మడి జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు స్వామి



నర్సీపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

రాష్ట్రంలో జర్నలిస్టులకు కొత్త అక్రిడినేషన్ల ఇవ్వడంలో జాప్యం జరుగుతోంది. జనవరిలో కొత్త అక్రిడినేషన్లు ఇవ్వాల్సి వుంది. కానీ వివిధ కారణాల వల్ల మూడు నెలల పాటు వున్న అక్రిడినేషన్లు బస్సు పాస్లను రెన్యూవల్ చేశారని ఏపీయూడబ్ల్యూజే ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సీహెచ్బీఎల్స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన నర్సీపట్నంలో విలేకర్లతో మాట్లాడారు. మార్చి నెలాఖరుతో వాటి గడువు ముగిసింది. తిరిగి కొత్త అక్రిడినేష్ ఇవ్వడం గాని వున్న వాటిని రెన్యూవల్ చేయడం గాని ఇప్పటివరకు జరగలేదు. దీనివల్ల వర్కింగ్ జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. ఈ విషయంలో ఇంకా జాప్యం జరిరిగే ప్రత్యక ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఈమేరకు జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేస్తున్నామని వివరించారు. అక్రిడేషన్లను సంబంధించి ఇచ్చిన జీవోలో వున్న అసంబద్దత నిబంధనలను తొలగించి కొత్త జీవోను ఇవ్వాలన్నారు. మండలంలో వంద పత్రికల అనే నిబంధనలను కూడా తొలగించాలని స్వామి డిమాండ్ చేశారు.

## మండలంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పర్యటన నేడు

### డ్వాక్రా మహిళలతో 'అసరా'పై ప్రత్యేక కార్యక్రమం



కొయ్యూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఈనెల 5న బుధవారం మండలంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పర్యటించనున్నట్టు అధికారవైసిపి నేతలు, వెలుగు ఎపిఎం శ్రీనివాసరావు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. అధికారికంగా తెలియజేసిన వివరాల ప్రకారం ఉదయం సుమారు పదిగంటలకు మండలంలోని చింతలపూడి పంచాయితీల్లో వంతెన నిర్మాణానికి జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అటుపై మండల కేంద్రంలోని రాజేంద్రపాలెం అల్లూరి సీతారామరాజు కళామందిరం వేదికగా వైఎస్ఆర్' ఆసరా'పై నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాల్గొని, డ్వాక్రా మహిళలతో మాట్లాడనున్నట్టు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపిపి, జెడ్పీటిసి, వైస్ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, సచివాలయకన్వీనర్లు, గృహసారథులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్ననేతలు, వైసిపికార్యకర్తలు అంతా విధిగాపాల్గొనాలని పాడేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు.

## ఎద్దు మామిడిలో ఇక జియో 'సెల్టవర్'

### సెల్సేవలు అందుబాటులోనికి రానుండటంపై హర్షం



కొయ్యూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలోని అంతాడ పంచాయితీ, మారుమూల ఎద్దుమామిడి గ్రామంలో జియో సెల్టవర్ నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం జియో సెల్టవర్ నిర్మాణంకొరకు సంభంధితసంస్థ ప్రతినిధులు ఎద్దుమామిడి గ్రామంలో మార్కింగ్ ఇచ్చారు. ఈ సంధర్భంగా అంతాడ సర్పంచ్ సుర్లచంద్రరావు మాట్లాడుతూ మారుమూల గ్రామాలకు ఈ సెల్టవర్ నిర్మాణంతో సెల్సేవలు అందుబాటులోనికి రానున్నాయని సంతోషం వ్యక్తంచేసారు. కార్యక్రమంలో జియోసంస్థ ప్రతినిధులతోపాటు సచివాలయ కన్వీనర్ సెగ్గెబాలరాజు, వాలంటీర్ సెగ్గె నూకరాజు, కొర్రువీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినోదజల్లులు.. జేబులకు పెద్ద'చిల్లులు'

### సామాన్యుడ్ని హడలెత్తిస్తున్న కాకరపాడు తీర్ధమహోత్సవాలు



కొయ్యూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఈ ప్రాంతంలో అత్యధిక ఆదరణకలిగిన ఏకైక తీర్ధమహోత్సవాలుగా పేరుగాంచిన కాకరపాడు శ్రీరామనవమి తీర్ధమహోత్సవాలు చూపరులకు వినోదజల్లులు కురిపిస్తున్నప్పటికీ జేబులకుమాత్రం భారీగా చిల్లులు పడుతున్నాయి. సుమారు 80ఏళ్లుగా శ్రీరామనవమి సంధర్భంగా కాకరపాడులో శ్రీరామనవమి తీర్థాలను జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీరామనవమి నుండి సుమారు వారంరోజులపాటు నిర్వహించే ఈ తీర్థాలకు చుట్టుప్రక్కలగ్రామాల నుండేకాక, మండలంలోని, మండలం బయటనుండి జనాలు పెద్దఎత్తున తరలివచ్చి తిలకిస్తూ ఉంటారు. ఈ ప్రాంతంలో జరిగేతీర్థాలలో కాకరపాడు తీర్థాలకు ఉండే జనతాకిడి మరేతీర్థాలకు ఉండదు. సామాన్యుడు మాత్రం ఈ తీర్థం చూసి రావడంతోనే సనిపెట్టుకోవాలి తప్పా, అత్యాశపడకూడదు. ఎందుకంటే ఇక్కడ ఉండే జెఎన్టివీల్,బ్రేక్డ్యాన్స్, హంసా, డ్రాగన్ట్రైన్ తదితర వినోదాలజోలికి వెళ్లడానికి భయపడిపోతున్నారు. దీనికి కారణం వీటి టికెట్లు సామాన్యుడికి ఏమాత్రం అందుబాటులో లేకపోవడమే. నిన్నమొన్నటి వరకు ఈ ప్రాంతంలో జరిగిన లింగంపేట తదితర తీర్థాల్లో వీటి టికెట్లురేట్లకు, కాకరపాడులో టిక్కెట్రేట్లకు భారీగానే తేడా ఉండటం విశేషం. అలాగే తినుబండారాలు, శీతలపానీయాల రేట్లు, గృహోపకరణసామాగ్రి, కిడ్స్సామాగ్రి అన్నీ రెండింతలు అధికరేట్లుగా విక్రయిస్తుండటంతో సామాన్యప్రజలు హడలెత్తిపోతున్నారు. ఏదిఏమైనా సామాన్యుడిపై వినోదంపేరుతో ఇంత ఆర్థికభారంమోపడంపై నియంత్రణ అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## అనితా... కాపులంటే నీకెందుకీ కక్ష

### నాడు కాపు యువకుడ్ని చెప్పుతో కొట్టావు... నేడు కాపులను సస్పెండ్ చేయించావు

### - అనితా.. మాకు సస్పెండ్ గిఫ్టు ఇచ్చావ్... త్వరలోనే నీకు రిటన్ గిఫ్ట్ ఇస్తాం

### - సస్పెండ్ అయిన టిడిపి నేతలు గొర్రెల మజ్జూరి హెచ్చరిక



పాయకరావుపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత వ్యవహారశైలిపై టిడిపి నుండి సస్పెండైన మాజీ మండల పట్టణ శాఖ అధ్యక్షులు కాపునాయకులు గొర్రెల నూకరాజు, మజ్జూరి నారాయణరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వంగలపూడి అనితకు ఇంచార్జు బాధ్యతలు అప్పగించిన తర్వాత మమ్మల్ని ఏకార్యక్రమానికి పిలువలేదని పట్టించుకోలేదని అందుకే పార్టీలోనే ఉంటూ పార్టీకి ఏవిధమైన నష్టం కలుగకుండా వ్యవహరిస్తున్నామన్నారు. అలాంటి తమపై సస్పెండ్ చేయవలసిన అవసరం రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుకు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. తమ సస్పెన్షన్పై రేపు విశాఖపట్నం వస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్ధామని ఆయన స్పందించిన తీరును బట్టి తమ భవిష్యత్ ప్రణాళిక ఉంటుందని సస్పెండు అయిన వ్యక్తులు అన్నారు. కొంతమంది స్థానిక టిడిపి నాయకులు తమ ఎదుగుదలను చూడలేక మాజీ ఎమ్మెల్యే అనితతో కుమ్మక్కై తమను సస్పెండు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. సస్పెండు చేసే ముందు తాము చేసిన తప్పులు ఎత్తిచూపుతూ తమకు ఒక నోటీస్ జారీ చేయవలసి ఉండగా ఎలాంటి నోటీసు జారీ చేయకుండా సడన్గా సస్పెండు చేయడం ఏమిటని టిడిపి అధిష్టానంను ప్రశ్నించారు. 1985 నుంచి తనకు పార్టీలో సభ్యత్వం ఉందని అప్పట్లో ఒక రుపాయి కట్టి సభ్యత్వం తీసుకున్నానని 38 ఏళ్ళనుండి పార్టీకోసం అంకితభావంతో పనిచేస్తున్న తనపై సస్పెండ్ చేయడం తీవ్ర మనస్థాపం కలిగించిందని గొర్రెల రాజబాబు అన్నారు. 1914 అప్పట్లో కొత్తగా టికెట్ ట్రై చేస్తున్న అనితకు స్వయంగా చంద్రబాబుతో మాట్లాడి టికెట్ ఇప్పించిన వ్యక్తులలో తాను ఒకడినని ఆకృతజ్ఞతాభావం కూడా లేకుండా అనిత తనపై కక్షపూరితంగా సస్పెండు చేయించినట్లు గొర్రెల నూకరాజు ఆవేదన వ్యక్తం చేసారు. తమపార్టీ అధిష్టానం సస్పెండు రూపంలో గిఫ్టు ఇచ్చిందని దీంతో టిడిపిలో కొంతమంది సంబరపడి పోతున్నారని త్వరలోనే తాము కూడా రిటన్ గిఫ్టు ఇస్థామని అది ఎలా ఉంటుందో చూద్దురుగాని అని హెచ్చరించారు. 1914లో టిడిపి పాయకరావుపేటనుంచి గెలుపొందడంలో తాము కీలకపాత్ర పోషించామని ఆ విషయం అనితకు కూడా తెలుసునని మజ్జూరి నారాయణరావు అన్నారు. మాజీ మంత్రి గంటాశ్రీనువాసరావు ఇటీవల పాయకరావుపేట వచ్చిన సంధర్భంగా తాము కలిసినందునే తమపై కక్షపూరితంగా ఈనిర్ణయం తీసుకున్నారని గంటాను కలవడమే తాము చేసిన తప్పా అని సస్పెండు నేతలు ప్రశ్నించారు. పార్టీ అధిష్టానం ఇవన్నీ గుర్తించి అనితకు పాయకరావుపేట టికెట్ ఇవ్వకుండా కొవ్వూరు పంపించారని అన్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేసిన తమపట్ల కారణంలేకుండానే సస్పెండు చేసిన పార్టీ అధ్యక్షుడు అచ్చెంనాయుడు వ్యవహార్శైలిపై తాముకూడా పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్థామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుంకరసూరిబాబు, గొల్లపల్లి నాగు, తలారి రాజా, భజంత్రీల శివ, పడాల కోటీశ్వరరావు, ధామస్, భద్రరావు, చొక్కా శ్రీను, సఖిలేటి నాగేశ్వరరావు, నాగు తదితరులు పాల్గొన్నారు.


## నర్సీపట్నంలో ఎంసెట్ ఉచిత కోచింగ్

నర్సీపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నర్సీపట్నం రామారావుపేట ఆనంద్ నర్సింగ్ హోమ్ మేడపైనే ఎంసెట్కు సంబంధించి ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అక్కడ వున్న ఎస్ఏఎన్ చారిటి ఆధ్వర్యంలో అరుణ చారిటిబుల్ ట్రస్ట్ సహకారంతో ఈ నెల 5వ తేదీ నుంచి విద్యార్థిని, విద్యార్థులకు ఎంసెట్ ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఎస్ఏఎన్ వోకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఎస్.ఉమామహేశ్వరి తెలిపారు. మరిన్ని వివరాలకు ఎస్.రామకృష్ణ 7674800394, ఎస్పీకుమారి 9963407674 నెంబర్లలో సంప్రందించాలని ఉమా తెలియజేశారు.

## గురుకుల బాలికల ఐదో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

### ప్రిన్సిపాల్ ఎస్.సత్యవేణి



రాజవొమ్మంగి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి ఆన్లైన్లో దరకాస్తు చేసుకోవాలని రాజవొమ్మంగి ప్రిన్సిపాల్ ఎస్.సత్యవేణి తెలిపారు. 4వ తరగతి చదువుతున్న వారు దరకాస్తు చేసుకోవాలన్నారు. ఎస్టి, ఎస్సి అభ్యర్థులు జూన్ ఒకటో తేదీ 2010సం. నుంచి మే 31 తేదీ 2014 సం. మధ్య జన్మించి ఉండాలన్నారు. బిసి, ఒసి అభ్యర్థులు జూన్ ఒకటో తేదీ 2012సం. నుంచి మే నెల 31 తేదీ 2014సం. మధ్య జన్మించి ఉండాలని సూచించారు. సంవత్సర ఆధాయం రూ.1లక్ష, కుల ధ్రువీకరణ పత్రం ఖచ్చితంగా ఉండాలన్నారు. రిజర్వేషన్ ప్రకారం సీట్లు వివరాలు ఒసి (2), ఎస్సి (10),బిసి (4), ఏఐక్యూ (2), పిహెచ్సి ఎస్టీకి (2), ఎస్టీకి 60 సీట్లు కేటాయింపు జరిగిందన్నారు. 6వ,7వ, 8వ, 9వతరగతుల బ్యాక్ లాగ్ (ఖాళీలు) అప్లికేషన్ను ఎస్టీ విద్యార్థినులు మాత్రమే చేసుకోవాలన్నారు. దరకాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ ఏప్రిల్ 30 తేదీ అని అన్నారు. మే 7వ తేదీన ప్రవేశపరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ సత్యవేణి అన్నారు.

# వాళ్ళకు టిడిపి అంటేప్రాణం... అనిత అంటే అయిష్టం

5వ పేజీ తరువాయి

సీనియర్లపెసస్పెండ్ వేటు వేయడం సీనియర్ టిడిపి నేతలైన గొర్రెల నూకరాజు (రాజబాబు) మజ్జూరి నారాయణరావు జీర్ణించుకోలేకపోతున్నారు. 1985 నుంచి పార్టీ ఆవిర్భావంలో గొర్రెల నూకరాజు రుపాయికటిఅప్పట్లో సభ్యత్వం తీసుకున్నారు. అప్పటినుంచి ఇప్పటివరకూ సుమారు 38ఏళ్ళ పాటటిడిపిలోనే కొనసాగుతున్నారు. 1999లో చెంగల వెంకట్రావు ఎమ్మెల్యే అయినప్పటినుంచి 2009 వరకూ టిడిపిలో గొర్రెలనూకరాజు యాక్టివ్‌రోల్ పోషించారు. చెంగల వెంకట్రావు టిడిపిలో నూకరాజుకు ఒక ప్రత్యేకస్థానం కల్పించారు. 2009 ఎన్నికల్లో టిడిపి ఓడిపోయినప్పటికీ ఆయటిడిపిలో చురుకైన పాత్రపోషించారు. టిడిపి మండల ఉపాధ్యక్షులుగానూ, సిడిసి ఛైర్మన్ గాగొర్రెల నూకరాజు పనిచేశారు. 2014 ఎన్నికల్లో కొత్తగా రాజకీయాల్లోనికి ఆర ంగేట్రం చేంవంగలపూడి అనితకు టిడిపి ఎమ్మెల్యేగా టికెట్ ఇప్పించడంలో కీలకపాత్ర పోషించిన నాయకుల్లో నూకరాజు, నారాయణరావు కూడా ఉన్నారు. మజ్జూరి నారాయణరావు 1995లో తెలుగుదేశరాజకీయ ఆరంగేట్రం చేశారు. 28 సంవత్సరాలు రాజకీయాల్లో ఉన్న నారాయణరావు మధ్యరెండేళ్ళు ప్రజారాజ్యం పార్టీలో చేరి మళ్ళీ టిడిపిలో జాయినయ్యారు. 9ఏళ్ళ పాటు టిడిఎపట్టణ అధ్యక్షునిగా మజ్జూరి ఏకగ్రీవంగా పనిచేశారు. తుని, పాయకరావుపేట తాపీమేస్త్రిసంఘం అధ్యక్షులుగా మజ్జూరి నారాయణరావు పనిచేసి మంచిపేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారు. అంతకుముందు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న అనిత పాయకరావుపేటలో కాంగ్రెస్ పార్టీ టికెట్‌కూడా ప్రయత్నించినట్టు జోరుగా ప్రచారం జరిగింది. తదనంతరం ఆమె మనసు మార్చుకునిటిడిపి టికెట్‌కోసం ప్రయత్నించారు. ఆమె చిన్నవయస్సులోనే టికెట్ సాధించి ఎన్నో ఒడిదుడుకుల మధ్య ఎట్టకేలకు విజయం సాధించారు. 2009 వరకూ టిడిపికి కంచుకోటఉన్న పాయకరావుపేట నియోజకవర్గం 2009 పునర్విభజన తర్వాత వైసీపీకి కంచుకోటగా మారింది. 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అతితక్కువ మెజార్టీతో గెలుపొందగమళ్ళీ ఏడాది తర్వాత జరిగిన ఉపఎన్నికల్లో వైస్సార్ కాంగ్రెస్‌పార్టీ 15వేలకు పైగా భారీ మెజార్టీతో విజయం సాధించింది. మళ్ళీ 2014లో జరిగిన ఎన్నికల్లో టిడిపి, జనసేనబీజేపీ మూడు పార్టీలు కుస్తీపడితే దీనికి తోడు తెలుగుదేశం పార్టీ గాలివీస్తే కేవలం 2వేల700 ఓట్ల మెజార్టీతో అనిత ఎమ్మెల్యేగా గట్టెక్కారు. అప్పట్లోకూడా కోటఉరట్ల పాయకరావుపేట, నక్కపల్లి ఈ మూడు మండలాల్లో వైసిపి మెజార్టీతో ఉండగా ఎస్‌రాయవరం మండలంలో టిడిపి భారీ ఓట్లుసాధించి అప్పటివరకూ ఉన్న వైసిపి మెజార్టీని తిప్పికొట్టి 2,700 మెజార్టీతో అనిత గెలుపొందారు. మళ్ళీ 2019లో జరిగిన ఎన్నికల్లో వైసిపి 35వేలకు పైగా భారీ మెజార్టీతో గెలుపొందింది. 2019 ఎన్నికల్లో పాయకరావుపేటనుండి ఎమ్మెల్యే అనితకు టికెట్‌రాకుండప్రయత్నంచేసి సక్సెస్ అయిన వారిలో సస్పెండైన నాయకులు కూడా ఉన్నారు. దీన్ని బట్టిచూస్తే టిడిపి ఆవిర్భావం నుంచి 2009 వరకూ జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ టిడిఎఅభ్యర్ధులు వరుసగా విజయం సాధించగా పాయకరావుపేట టిడిపికి కంచుకోటగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయింది. నియోజకవర్గం పునర్విభజన అనంతరం 2009 ఎన్నికల్లోకోటఉరట్ల మండలం పేట నియోజకవర్గంలో కలిసిపోయింది. ఎస్‌రాయవరం మండలం పూర్తిగా పాయకరావుపేటలో కలిసిపోవడంతో టిడిపి కంచుకోటకు బీటలు వారడం మొదలపెట్టాయి. 2009 నుంచి 2019 వరకూ జరిగిన నాలుగు ఎన్నికల్లో టిడిపి కేవలం ఒక్కసారి మాత్రమే గెలుపొందింది. రెండుసార్లు వైసిపి భారీ మెజార్టీతో గెలుపొందగా కాంగ్రెస్ ఒకసారి గెలుపొందింది. పునర్విభజన తర్వాత నియోజకవర్గంలో వచ్చిన మార్పులపై టిడిపి గెలవాలంటే అన్నిశక్తులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో టిడిపి సస్పెండ్ వేట్లను పక్కన పెట్టి అందర్నీ కలుపుకుని పోయే ధోరణిలో వెళితేనే విజయం సాధించే అవకాశాలు ఉన్నాయి. జనసేనపార్టీ నాయకులు గెద్దం బుజ్జి కూడా మాజీ ఎమ్మెల్యే అనితకదూరంగా ఉంటున్నారు. జనసేన టిడిపితో కలిసి ఈనియోజకవర్గంలో పోటీచేస్తే ప్రస్తుతం బుజ్జి అనితకు ఉన్న విభేధాలను బట్టి గెడ్డంబుజ్జి మాజీ ఎమ్మెల్యే అనితకు మద్దతుగా నిలిచే అవకాశాలు ఏమాత్రం కనిపించడం లేదు. మరి ఈ పరిస్థితుల్లో టిడిఎఈ నియోజకవర్గంలో గెలుపొందాలంటే ఆచితూచి అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆదిశగా రాష్ట్రన్యాయకత్వం ఈ నియోజకవర్గంపై ప్రత్యేకదృష్టి సారించి అందర్నీ కలుపుకుపోయే దిశగా అడుగులు వేయాలి. అప్పుడే విజయం చేజిక్కించుకునే అవకాశాలు మెరుగుపడతాయి. ఇద్దరు సీనియర్ నాయకులు సస్పెండ్ అవ్వడంతో నియోజకవర్గంలో అప్పుడే టిడిపి విజయంపై చర్చలు మొదలయ్యాయి. 2014 ఎన్నికలు బేరీజు వేసుకుని అందరకలిసికట్టుగా పనిచేస్తేనే టిడిపి, వైసిపికి గట్టిపోటీ ఇస్తుందని విశ్లేషకుల అంచనా.

# పేద ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ప్రాధాన్యత

## గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి

గాజువాక, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఆకాంక్ష వైఎస్ఆర్ కలలు గన్న ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని అత్యవసర, ప్రమాద వైద్య ఖర్చులను, మరిన్ని రోగాలను ఆరోగ్యశ్రీ పరిధిలోనికి తెస్తూ అదనంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూడా కార్పొరేట్ హాస్పటిల్స్ పరిధిలోనికి రాని వైద్యం, రోగాల బారిన పడినవారికి ఆర్థిక సహాయం చేయడం పేద ప్రజల పట్ల ఆయనకున్న కరుణ దార్శినికతకు నిదర్శనమని గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. మంగళవారం తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన వైద్య ఖర్చుల చెక్కులు వెరసి 4 లక్షల 90 వేల రుపాయల మేరకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అయినవిల్లి పైడిరాజు 1,40000, గురవం లహరి 3,20000, మీరా మహ్మద్ షరీఫ్ 1,30000, లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో 71వ వార్డు కార్పొరేటర్ రాజాన రామారావు, తిప్పల వంశీరెడ్డి, మార్టుపూడి పరదేశి, ఇమ్రాన్, భూపతిరాజు సుజాత, పల్లా చినతల్లి, యువశ్రీ, గంగులూరి రోజారాణి, గొందేశి వెంకటరమణారెడ్డి, మంత్రి శంకర్‌నారాయణ, ధర్మాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 6న గోకులపాడులో వైకాపా సమావేశం

నక్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులకు ప్రత్యేక శిక్షణ గురువారం శాసనసభ్యులు అధ్యక్షతన ఎస్.రాయవరం మండలం, గోకుల పాడు తులసి కళ్యాణ మండపం వద్ద జరుగుతుందని పార్టీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, మామిడి చంటి, పిఎసిఎస్ అధ్యక్షులు దేవర శ్రీరామచంద్రరావులు మంగళవారం తెలిపారు. ఈ శిక్షణ గృహసారధులు సచివాలయ కన్వీనర్లతో పాటు ఎంపీపీ జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

# మూడు రోజులు హోమ్ షాపింగ్ స్ప్రీతో వేసవికి సిద్ధంగా ఉండండి

విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

వాటర్ బాటిల్స్, లంచ్ బాక్సెస్, డీప్ ఫ్రీజర్స్, కూలర్స్, ఫ్యాన్స్ వంటి కిచెన్ ఉత్పత్తుల విస్తృతమైన శ్రేణిని ఫ్లిప్ కార్ట్ చేయండి ఈనెల 6నుండి 9వరకు అన్ని వస్తువులపై 70శాతం వరకు ఉత్తేజకరమైన డీల్స్, ఆఫర్స్ పొందవచ్చు. ఆజియో, ఇన్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ క్రెడిట్ కార్డుపై కస్టమర్స్ 10శాతం తక్షణమే డిస్కౌంట్ పొందుతారు. కస్టమర్స్ కూపన్స్, కాంబో ఆఫర్స్, ఎక్స్‌చేంజ్ ఆఫర్స్ వంటి అదనపు ప్రయోజనాలతో వేయి రూ.కనీసం లావాదేవీ పై రూ.250వరకు తగ్గింపు, దీనితోపాటు ప్రెస్టీజ్, హావెల్స్, బజాజ్, ఆక్వాలిన్, లుమినస్ బ్లూస్టార్ కాకెవెల్, అర్బన్ ట్రెబెన్ ఇంకా ఎన్నో బ్రాండ్స్ పై కస్టమర్ల ఆదా చేయవచ్చు

# దివీస్ ఆధ్వర్యంలో ఉపకార వేతనాలు అందజేత



భీమునిపట్నం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

భీమిలి మండం చిప్పాడ పంచాయితీలో ఉన్న దివీస్ లేబొరేటరీస్ యాజమాన్యం వారు దివీస్ చుట్టు ప్రక్కల ఉన్న 9 పంచాయితీ గ్రామాల్లో చదువుకుంటున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ క్రింద రూ.4లక్షల ఉపకార వేతనాలను దివీస్ జీఎం వైఎస్ కోటేశ్వరరావు, ఎంఎస్ఎన్ రావు ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మంగళవారం చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ జీఎం వైఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ అన్నవరం, తూడెం, చిప్పాడ, మూలకుద్దు, గుడివాడ, చెరుకుపల్లి, లింగాలవలస, టి.నగరపాలెం, పెదనాగమయ్యపాలెం గ్రామాల్లో 8వ తరగతి, 9వ తరగతి, 10వ తరగతి, ఇంటర్ మీడియట్, డిగ్రీలలో ఫస్ట్, సెకండ్ ర్యాంకుల ప్రతిభ కనబర్చిన 64 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జీఎం ఎం.ఎస్.ఎన్ రావు మాట్లాడుతూ విద్యను, పాత్రపొందినటువంటి దివీస్ సంస్థ ఎల్లప్పుడు ముందుంటుందని, విద్యార్థులు బాగా చదువుకుని మీ తల్లిదండ్రులకు, మన గ్రామాలకు, మంచి పేరు తీసుకొస్తారని బాగా చదువుకున్న విద్యార్థులకు ప్రతి సం.స్కాలర్ షిప్స్ అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివీస్ ఏజీఎం, ఎస్.బాలాజీ, దివీస్ సామాజిక బాధ్యత అధికారులు ఇ.ఎస్.నాగరాజు, నరసింహ పాల్గొన్నారు.

# నేను మీ జగన్‌ను మాట్లాడుతున్నాను...

5వపేజీ తరువాయి

జగన వాయిస్ లో దీన్ని మా విభాగం వాళ్లకి పంపుతున్నాను అనే వాయిస్ ఉంటుంది. వాళ్లు ఐవీఆర్ఎస్ లో విభాగాల వారీగా సమస్యను వర్గీకరించుకున్న తర్వాత మళ్లీ జగన్ వాయిస్ లో దీన్ని మా విభాగం వాళ్లకి పంపుతున్నాను అనే వాయిస్ వస్తుంది. ఆ తర్వాత టిక్కెట్ రైజ్ అవుతుంది. ఇందు కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమిస్తున్నందున ఫిర్యాదు చేసే వారికి నమ్మకం కల్పించేందుకు వారితో ఫోన్‌లో మాట్లాడే అవకాశాలు కూడా ఉన్నాయి. వీరిని నేరుగా సీఎం వో మానిటర్ చేస్తుందని చెబుతున్నారు.

### సమస్యను పరిష్కరిస్తామనే భరోసా ఇవ్వడమే లక్ష్యం

ప్రభుత్వం తరుపున సమస్యల పరిష్కరం కోసం ఎంతో మంది సీఎం జగన్‌కు వినతిపత్రాలు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తూ ఉంటారు వారందరికీ ఈ వ్యవస్థ మేలు చేస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయిజ అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించకపోతే మాత్రం కొత్త ఇబ్బందులు వస్తాయన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పటికే స్పందనలో లక్షల సంఖ్యలో ఫిర్యాధులు పెండింగ్‌లో ఉన్నాయి చాలావరకూ పరిష్కరించకపోయినా పరిస్కరించినట్లుగా మెసెజులు వచ్చాయి. ఇలా జగనన్నకు చెప్పుకుందాం కార్యక్రమంలోనూ జరిగితే ప్రజలు నమ్మకం కోల్పోయే అవకాశం ఉంటుంది. ఇలాంటివి జరగకుండా అధికారులు జ్ఞాత్తలు తీసుకోవాల్సి ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

### బెంగాల్‌లో దీదీకో బోలో-ఇక్కడ జగనన్నకు చెప్పుకుందాం:

అయితే ఇది కొత్త స్కీమ్ ఏమి కాదు. ఇప్పటికే బెంగాల్‌లో అమల్లో ఉంది అక్కడ దీదీకి బోలో డబ్లు ్యడబ్ల్యుడబ్లు ్య.డిడ్కిబోలో.కమ్ పేరుతో ప్రత్యేకంగా వెబ్ సైట్ కూడా నిర్వహిస్తున్నారు. కాల్ సెంటర్ కూడా ఉంది. అక్కడి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లడానికి ముందు ఈ కార్యక్రమాన్ని తెచ్చింది. ఓ నెంబర్‌కు విస్తృతంగా ప్రచారం చేసింది. వాటికి ప్రజలు తమ సమస్యలు చెప్పుకున్నారు. అక్కడ తర్వాత ఎన్నికల్లో మమతా బెనర్జీ విజయం సాధించారు. దీంతో ఇది బాగుందని ఏపీలో అమలు చేయాలనుకుంటున్నారు. జగన్ పుట్టిన రోజు నాటికే సిద్ధం చేయాలనుకుంటున్నారు. కానీ ఆలస్యం అయింది. దీనిద్వారా పబ్లిక్‌తో నేరుగా కనెక్ట్ అవ్వొచ్చుని వైసీపీ ప్రభుతవ ం భావిస్తోంది. ముఖ్యమంత్రే నేరుగా మాట్లాడుతూ భరోసా కలి ్పంచిన భావన ప్రజలకు కలుగుతుందని భావిస్తున్నారు.

### మొత్తం ఐ ప్యాక్ పర్యవేక్షణే ;

మొత్తంగా ఐ ప్యాక్ పర్యవేక్షణలోనే ఈ స్కీమ్ అమలవుతుందని చెబుతున్నారు. బెంగాల్ దీదీకో బోలోను ప్రశాంత్ కిషోర్ డిజైన్ చేశారు. ఇప్పుడు దాన్నే ఏపీకి తీసుకువస్తున్నారు. అక్కడ ఐ ప్యాక్ పర్యవేక్షణ చేసినట్లు ్లగానే ఏపీలోనూ అదే పద్దతి అమలు చేస్తారని భావిస్తున్నారు.

# జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై దిశా నిర్దేశం చేసిన ఆడారి

5వపేజీ తరువాయి

దేశంలో ఏ ముఖ్యమంత్రి ఏ ప్రభుత్వం చేయనటువంటి అందించినటువంటి సంక్షేమ పధకాలను మన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తుందని కావున వాటిని ప్రతి గడపకు చేర్చాలని తద్వారా రాబోవు ఎన్నికలలో ఆనంద్‌ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, కోఆప్షన్ సభ్యులు బెహర భాస్కరరావు కార్పొరేటర్ ముర్రు వాణి నానాజీ, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ ఆల్ఫా కృష్ణ రెడ్డి కార్పొరేషన్ మెంబర్ బాకీ శ్యామ్ కుమార్‌రెడ్డి సింహాచలం దేవస్థానం ట్రస్టీ శ్రీదేవి వర్మ, వార్డు అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు, చుక్కప్రసాద్‌రెడ్డి, దొడ్డి కిరణ్, గొర్లె అప్పలస్వామి నాయుడు, సీనియర్ నాయకులు, నమ్మి శ్రీను, ఐతంశెట్టి గోపి, సచివాలయం క్లస్టర్ కన్వీనర్లు పల్లా ఎర్నికుమార్ గేదెల మురళీకృష్ణ, సచివాలయం కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు టీడీపీ జోన్-1 క్లస్టర్ల సమావేశం ఏర్పాట్లు పరిశీలన

5వ పేజీ తరువాయి

వుంది అరకొర చదువులు చదివి ఫేక్ సర్టిఫికేట్‌తో పదవులు ఏలుతోన్న వారి నుంచి ఇలాంటి మాటలే వస్తాయి. ఆరు నెలల్లో ఎన్నికలు వచ్చినా మేము సిద్దం అని అన్నారు. ఏరాప్రట్లు పరిశీలించిన వారిలో జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారుప రామారావు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి చిక్కాల విజయబాబు, స్థానిక నాయుకులు మొల్లి లక్ష్మణరావు, పిల్లా వెంకట్రావు దాసరి శ్రీను, పిఎస్ నాయుడు తదితర తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంకల్పయాత్రలో జగన్మోహాన్‌రెడ్డి మద్యాన్ని నిషేదిస్తామని హామీ

5వ పేజీ తరువాయి

జగన్మోహన్‌రెడ్డి దశలవారిగా మద్యపానం నిషేదం అన్నారు. మద్యపానం నిషేదంపై అధికారులతో ఒక్కసారైనా సమీక్ష పెట్టారా? అని ప్రశి ్నంచారు. కల్తీ మద్యంతో మహిళలు తాళిబొట్టులతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుంటోంది. మహిళల మనోభావాలు జగన్మోహన్‌రెడ్డి దెబ్బతీస్తున్నారు. అని అన్నారు మద్యం తయారీలో 18వేల కోట్ల రూపాయలు జగన్ జోబుకు వెలుతోంది అని మధ్యపానం నిషేధం చేసి 175 నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు నామినేషన్ వేసే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు.

# సింహాచలం అప్పన్న చందనోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు

5వ పేజీ తరువాయి

ప్రారంభమవుతుందని తెలిపారు. భక్తులందరికీ సంతృప్తిగా దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేలాది సంఖ ్యలో భక్తులు సింహగిరిపకి రానున్నారని ఈ నేపధ్యంలో సామాన్య భక్తులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులందరికీ సరిపడేలా ప్రసాదాలు తయారు చేయాలని పేర్కొన్నారు. సిబ్బందికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రవాణా, పారిశుధ్యం, టాయిలెట్లు మంచినీటి మంచినీటి సరఫరాల మెడికల్ తదితర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వికలాంగులకు, వృద్ధులకు ప్రత్యేక దర్శనం, వాహనాలు లిఫ్ట్ సౌకర్యం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ మాట్లాడుతూ వీలైనంత ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులకు 24గంటలు బస్సు సౌకర్యం ఏర్పటు చేయాలని అన్నారు విధులలో పాల్గొను సంబందింత శాఖల అధికారులు పూర్తిస్థాయిలో పనిచేసి ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. దేవాదాయ కమిషనర్ హరిజవహర్ లాల్ మాట్లాడుతూ అధికారులందరూ ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఏ మల్లికార్జున మాట్లాడుతూ చందనోత్సవం జరుగు రోజన మాంస దుకాణాలు మద్యపాన దుకాణాలు మూసివేయడం జరుగునని తెలిపారు. ఉచిత దర్శనాలతో పాటు రూ.300, 1000 రూ 1500 టికెట్లు విక్రయం జరుగునని తెలిపారు. పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలుగకుండా స్లాట్ సిస్టం ద్వారా దర్శనం కల్పించబడునని తెలిపారు. త్వరతగతిన దర్శనానికి పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, డీసీపీ సమిత్ సునీల్ గరుడ్, ధర ్మకర్తల మండలి సభ్యులుగంట్ల శ్రీనుబాబు, ఇతర మండలి సభ్యులు దేవదాయ శాఖ అధికారులు, రెవెన్యూ పోలీస్, ఆర్టీసి, వైద్య ఆరోగ్య, ఫైర్ జీవీఎంసి తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపాలెం సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు త్వరలో పింఛను పంపిణీ

మాకవరపాలెం ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మండలంలోని శెట్టిపాలెం సచివాలయం పరిదిలో ఫింఛను డబ్బులు చోరికి సంబందించి ఫింఛను లబ్ధిదారులకు అంధళోన చెందనవసరం లేదన్నారు. ఈమేరకు అమె మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సోమవారం చోరికి గురైన డబ్బులు విషయమైన జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. రెండు మూడు రోజుల్లో డబ్బులు వస్తాయని వెంటనే ఫింఛను దారులకు అందజేయడం జరుగుతుందన్నారు. అందువలన శెట్టిపాలెం సచివాయ పరిదిలోని బి,బి,పాలెం చింతలూరు జెడ్.గంగవరం దుంగలవానిపాలెం గ్రామాల్లో ఉన్న ఫింఛను దారులు ప్రతీ ఒక్కరికి అందజేయడం జరుగుతుందన్నారు.

# తోపుడుబండ్ల చిరు వ్యాపారులపై కేటాయింపులను రద్దుచేసి చట్టపరిధిలో చర్యలు తీసుకోవాలి

జగదాంబ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విశాఖపట్నం సిటి ఆర్టీసి కాంప్లెక్స్ వెనుక ప్రస్తుతం సెంట్రల్ పార్క ఎదురుగా సుమారు గత 30 సంవత్సరాలుగా తోపుడుబండ్లపై చిరుతిళ్ళు వ్యాపారులతో జీవనోపాధి పొందే పేదవారిని తొలగించి పార్కింగ్‌స్థలం కేటాయించడానికి ఆర్టీసి యాజమాన్యం ప్రయత్నించిందని న్యాయవాది పి.వి.గిరిధర్ పేర్కొన్నారు. మంగళవారం తోపుడుబండ్ల వ్యాపారుల స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఈ ఖాళీ స్థలం చిరువ్యాపారుల ఆక్రమణలో చలాకాలం నుండి ఉండగా,జివిఎంసి గానీ, వుడా గానీరెవెన్యూయంత్రాంగం కానీ ఏ ఇతర ప్రభుత్వ శాఖలుగానీ ఎటువంటి అభ్యంతరం చెప్పలేదన్నారు. అయితే కొంతభాగం ద్విచక్ర పార్కింగ్ స్టాండ్‌రూపంలో ఆర్టీసి ఆక్రమణలో ఉండగా వారినితొలగించి సదరు స్థలాన్ని విఎంఆర్‌డిఎ స్వాధీనం చేసుకుని చిరువ్యాపారుల ఆక్రమణలో ఉన్న స్థలం మేరకు అప్పగించినట్లయితే నామ మాత్రపు అద్దెకు వారికి మాత్రమే దుఖానాలు కేటాయిస్తామని మాట ఇచ్చి వారి నుండి స్థలం స్వాధీనం పొందారని వివరించారు. ఈ స్థలంలో ఉన్న 42 చిన్న, చిన్న ఇరుకు దుకాణాలు నిర్మించి వాటికి ఎటువంటిప్రామానికాలు, ప్లాన్‌లేకుండా ముందు వెనుక జాగా గానీ ఇతరత్రా అనగా నీరు తదితర సదుపాయాలు గానీ లేకుండి నిర్మాణ రపమానాకాలకు వ్యతిరేకంగా నిర్మించారన్నారు. సుమారు ఐదు సంవత్సరాలు వాటికికేటాయించమని ప్రాధేయపడగా కొన్ని వారాల క్రితం 27 దుకాణాలు కేటాయించి లక్ష రూపాయలు పైగా అడ్వాన్సు, నెలకు 18000 అద్దె, జిఎస్‌టి ఒకొక్క దుఖానానికి చెకలి ంచమని ఆదేశాలు జారీ చేశారన్నారు. దీనిలో ఆదేశ పత్రంలో ఆచరణ యోగ్యంకాని షరతులువిధించారన్నారు. ఒకరోజుకు 80 రూపాయల నుండి 500రూపాయలుమాత్రమేవ్యాపారం జరిగేతోపుడుబండి వ్యాపారికి లక్షలు, వేళ్లో సొమ్ము చెలి ్లంచగలిగే స్తోమతెలుంటుందని, ఒకవేల అప్పోసప్పోచేసి సొమ్ముచెలి ంచినా ప్రభుత్వ రంగ పథకాలన్నింటికి వేటు పడుతుందని వివరించారు. రెంట్‌కంట్రోల్, ఫెయిర్‌రెండటట్, పబ్లిక్ ప్రిమిసెస్, స్ట్రీట్ వెండార్స్ చట్టాలకు వ్యతిరేకంగా జారీ చేసిన ఆదేశాలు, దేశ అత్యున్నత న్యాయస్థానంయొక్క తీర్పు, షరతులు కోర్టుదికారణ, తీవ్రస్థా యి మానవహక్కుల భంగం పరిధిలోకి వస్తాయి కనుక తక్షణమే సదరు కేటాయింపులను రద్దుచేసి చట్టపరిధిలో తగినచర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ విలేకరుల సమావేశంలో దాకమ్రరి బాలాజీ, జి.మనీశ్వరరావు,కె.శివపార్వతి,ఎస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క దాడిలో 15 మంది గాయాలు



చోడవరం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

చోడవరం పట్టణంలో కుక్కలు బెడద అధికమవడంతో పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకచోట అయితే బాటసారులను పట్ట పగలే పరుగులు పెట్టిస్తున్నాయి. అలాగే వాహనదారులు వెంట పడి వెంటాడుతున్నాయి. దీంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మంగళవారం లక్ష్మీ దేవి పేట రెల్లి వీధిలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసి ఏకంగా 15 మందినీ గాయపరిచింది. దీంతో వారందరికీ చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు నిర్వహించారు. కాబట్టి పంచాయితీ వారు తగు శ్రద్ధ చూపి విచ్చలవిడిగా తిరుగుతున్న పిచ్చి కుక్కలను నెరవేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉర్లవ కొండపై మైనింగ్ లీజులు రద్దు చేయాలి

మాడుగుల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



మాడుగుల మండలం వి.జె.పురం పంచాయితీ కేంద్రంలో శ్రీ మైఖేల్ ఆంటోనీకి కలర్ గ్రానైట్ క్వారీ సర్వే నెంబర్ 1/13/1/14 1/23లో ఉర్లోవ రెవెన్యూ పరిధిలో 116 ఎకరాలకు పర్యావరణ అనుమతుల నిమిత్తం వి.జే.పురం పంచాయితీ కేంద్రంలో మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సభ అనకాపల్లి డిఆర్ఓ వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ప్రారంభంలో దళితులు గిరిజనులకు పట్టా ఇచ్చిన భూములకు వెబ్ లాండ్ నమోదు చేయాలని, అడంగల్‌లో నమోదు చేయాలని. కొండపై మైనింగ్ లీజులు రద్దు చేయాలని కోరుతూ ఆందోళన చేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి డిఆర్ఓ మాట్లాడుతూ నినాదాలు చేయకుండా సభలో అందరూ మాట్లాడాలని సూచించడంతో ఆందోళన విరమించారు. విజె పురం గ్రామానికి కొంత మంది వ్యక్తులు మాట్లాడుతూ వారి వల్ల గ్రామం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. వారి ప్రదేశంలో సంబంధించిన గంటికొర్లం, చిన్నపాచిలి గ్రామస్తులు ఈ క్వారీ వల్ల చెరువులుపంట పొలాలు తీవ్రం నష్టం కలిగిస్తే. ఊరుకునేది లేదని రైతులు హెచ్చరించారు. అనంతరం గిరిజనులు మాట్లాడుతూ మా పట్టాలు వెబ్లాండ్ అడంగల్లో నమోదు చేయాలనీ, మైనింగ్ లీజులు రద్దు చేయాలని కోరుతూ. డిఆర్ఓని అడ్డుకున్నరు. ఆందోళనకారులు మైనింగ్ దారులకు వత్తాసు పలుకుతున్న డిఆర్ఓ డౌన్ డౌన్ అంటూ గిరిజనులు దళితులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు. కే గోవిం దరావు గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ నరసింహమూర్తి. వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు కే భవాని తదితరులు పాల్గొన్నారు.

# మందు బాబులకు అండగా సామాజిక భవనం



చోడవరం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

చోడవరం ఎడ్ల వీధి రామ మందిరం వెనుక భాగంలో గల కమ్యూనిటీ హాలు రాత్రి సమయంలో మందు బాబులు అడ్డగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం ఈ సామాజిక వనంలో గత కొన్ని ఏళ్ల నుంచి అంగన్వాడి కేంద్రం నిర్వహిస్తున్నారు. అయితే ఈ ప్రాంగణం సాయంత్రం నిర్మానుష్యంగా ఉండడం గమనించిన మందుబాబులు మద్యం సేవించడానికి అడ్డాగా మార్చుకున్నారు, అంతేకాకుండా గాజు సీసాలను పగలగొడుతూ, రాత్రిపూట ప్రహరీ గోడలు దాటుతూ, దారిన పోయే పాదచారులను ఆటంక పరుస్తూ, వికృతి చేష్టలు చేస్తున్నారు. ఈ బాధను అధిగమించేందుకు స్థానికులు తమ స్వంత ఖర్చుతో, ఇటీవల రెండు రోజుల క్రితం ప్రహరీ గోడను ఎత్తు పెంచడం జరిగింది. దీనిని జీర్ణించుకోలేని త్రాగుబోతులు, ఆ గోడను సైతం బద్దలు కొట్టి, తమ వికృతి కార్యకలాపాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దీనిపై స్థానికులు భయ భ్రాంతులకు గురి అవుతున్నారు. కాబట్టి ఈ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డకట్టు వేయవలసిందిగా పోలీసులను స్థానికులు కోరుతున్నారు.

# 7 నుంచి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

యలమంచిలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో స్థానిక గుర్రప్ప కళ్యాణ మండపంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు కన్వీనర్లతో ఈనెల ఏడో తారీఖు నుండి ప్రారంభం కానున్న మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం మీద సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు నియోజకవర్గ పరిశీలకులు జగన్నాధరావు డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ ఈనెల ఏడో తారీఖు నుండి ప్రారంభమయ్యే మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం గురించి కన్వీనర్లకు వాలంటీర్లకు కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రధానంగా ఇప్పటివరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాల్లో లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రతి ఇంటికి ఎంతవరకు లబ్ది పొందారు అన్నది వివరించాలని సూచించారు. పార్టీ ప్రతి కార్యకర్త ఇప్పటినుంచే ప్రజలతో కలిసి ఉండాలని ప్రభుత్వాన్ని ఇస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఉండాలని సంక్షేమ పథకాలు అందని వారిని గురించి ఆరా తీసి వారికి సంక్షేమ పథకాలు చేరేటట్లు చూడాలని వివరించారు. నియోజవర్గ పరిశీలకులు జగన్నాథం మాట్లాడుతూ 2024 ఎన్నికలకు కార్యకర్తలు దగ్గర నుంచి నాయకులు వరకు అందరూ కష్టపడి పనిచేయాలని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకుని అనుగుణంగా సంక్షేమ పథకాలను అందజేశారని ఆ పథకాలను ప్రతి గడపగడపకు వెళ్లి కార్యకర్తలు వివరించాలని జగనన్న చేసిన సహాయాన్ని వారికి తెలియజేయాలని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన నిలిచే ఎమ్మెల్యే మీకు ఉన్నారని, అధికారుల నుంచి ఎటువంటిదైనా ఇబ్బంది ఏదైతే తక్షణం స్పందించి ఆ సమస్యను పూర్తి చేస్తారని తెలియజేశారు. అనంతరం మాజీ డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ వాలంటీర్లు కార్యకర్తలు కన్వీనర్లు ఈ నెల ఏడో తారీఖు నుండి ప్రారంభమయ్యే మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ప్రతి గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వాళ్లకు వివరించాలని అనంతరం వారి చేత మిస్డ్ కాల్ నెంబర్కు మిస్డ్ కాల్ ఇప్పించాలని, ఆ ఇంటికి వాళ్ళ అనుమతితో డోర్‌కు స్టిక్కర్ అంటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామకుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో యువ నాయకులు సుకుమార్ వర్మ గెలుపుకు ప్రతి కార్యకర్త మనస్ఫూర్తిగా ఈప్పటినుంచే పని చేయాలని అలా పనిచేసినప్పుడే మనం అనుకున్నది సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవిందు, జడ్పీటీసీలు యలమంచిలి జడ్పిటిసి సేనాపతి సంధ్యారామం, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా మూడు మండలాల నుండి ఎంపీపీలు పంచాయితీ సర్పంచులు వార్డు మెంబర్లు వార్డు కౌన్సిలర్లు, కన్వీనర్లు పాల్గొన్నారు.

# పింఛన్లను దారిమళ్లిస్తున్నారు... చర్య తీసుకోండి...

నక్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మండలంలోని పెదతీనార్ల గ్రామంలో తప్పుడు వేలిముద్రలు వేసి కొంతమంది పింఛన్లను ప్రక్కదారి పట్టిస్తూ వాలంటీరుపై చర్య తీసుకోవాలని కోరుతూ ఎండివో దెందుకూరి సీతారామరాజు మంగళవారం ఫిర్యాదు చేశారు. సచివాలయం క్లస్టర్ నందు పని చేస్తున్న కె.దుర్గాప్రసాదు కొంతమందికి పింఛన్లు తప్పుడు మార్గంలో ఇస్తున్నాడని సర్పంచ్ మైలపల్లి శ్రీను, ఎంపిటిసి మేరుగు నాగేశ్వరరావులు ఎండివోకు తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నామని శ్రీను, నాగేశ్వరరావులు అన్నారు.

# అనాధ, దివ్యాంగుల ఆశ్రమంలో ఘనంగా జాన్‌వెస్లీ జన్మదిన వేడుకలు



జగదాంబ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

గోకుల్ సినిమాహాల్ దగ్గర జివిఎంసి వారు నిర్వహిస్తున్న అనాధ, దివ్యాంగుల ఆశ్రమంలో ఎపిఐఐసి స్టేట్ డైరెక్టర్ అనూరాధ ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్‌వెస్లీ జన్నదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వృద్ధులకు దివ్యాంగులకు అల్పాహారం పండ్లు, దుప్పట్లు పంపిణిచేయడం జరిగింది. రీసు అనూరాధ మాట్లాడుతూ జాన్‌వెస్లీ సమాజంపట్ల సేవా తత్పరత కల్గిన వ్యక్తి అని అలాంటి నాయకులని నాయకత్వంలో మేము పనిచేయడం మా అదృష్టమని తెలియజేశారు. అనంతరం జాన్‌వెస్లీ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడం అంటేనే దేవునికి సేవ చేసినట్లు అని ప్రతిమనిషి హృదయంలోను దయ జాలి, కరుణ ప్రేమ ఉంటాయని వాటిని మనం వెలికితీసి ఇతరులకు వాటిని పంచిపెడితేనే మన జీవితానికి ఒకసార్థకత పరమార్థం ఉంటుందన్నారు. ఈ రాష్ట్రమంతా ఆనందంగా ఉండాలని రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సంక్షేమంగా ఉండి అందరూ సమానంగా పేద గొప్ప తారతమ్యం లేకుండా జీవించాలని సిఎం వైయస్‌జగన్మోహన్‌రెడ్డి ఆలోచన విధానమని, అందుకు అనుగుణంగానే ఈ రాష్ట్రంలో ఇప్పటికే రెండు లక్షల కోట్ల రూపాయలను సంక్షేమ పథకాలకు అందించడం జరిగిందని, ఇటువంటి ముఖ్యమంత్రిని మరలా రాబోయేరోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మనం ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ ఎపి డైరెక్టర్ శ్రీకనకల ఈవక్రళింగ కార్పొరేషన్ ఎపిడైరెక్టర్ సనపలర వీంద్రభరత్, విశాఖ సిటీ వైఎస్సార్సీపి సెక్రటరీ ముత్తాబత్తుల రమేష్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అరగుల రాజు పెద్దాడ తేజ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అయ్యన్నను కలిసిన బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



నర్సీపట్నం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

నర్సీపట్నం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం మాజీమంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు వీరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావాడ సత్యనారాయణ, సెక్రెటరీ లోకా లోవరాజు, వైస్ ప్రెసిడెంట్ సూరిబాబు, ట్రెజరీ గోవర్ధన్ గిరి, జాయింట్ సెక్రటరీ వెంకట రమణ, లైబ్రరియన్ గోవింద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ భగీరథరావు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సయ్యద్ వలీ, స్పోర్ట్స్, కల్చులర్ ఎన్.కృష్ణ, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి ఆదిలక్ష్మి రాజీనామా



నర్సీపట్నం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి గుడబండి ఆదిలక్ష్మి రాజీనామా చేశారు. మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ కనకారావుకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. రెండేళ్ల పదవీ కాలం పూర్తి కావడంతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు రాజీనామాలు చేయాల్సి వచ్చింది. నర్సీపట్నం ప్రధాన రహదారి విస్తరణ అంశం ఎజెండాగా మార్చి 29న మున్సిపల్ సమావేశం జరిగిన నేపథ్యంలో వీరు రాజీనామాలు చేయలేదు. మార్చి 29న మున్సిపల్ అత్యవసర సమావేశం ముగియడంతో సోమవారం సాయంత్రం మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి ముందుగా రాజీనామా చేశారు. మంగళవారం ఉదయం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి రాజీనామా చేయడానికి ముందుగా ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్తో చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి ఆమె సోదరుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడబండి నాగేశ్వరరావు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం మున్సిపల్ కార్యాలయానికి వచ్చి కమిషనర్ కనకారావుకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. దీంతో చైర్‌పర్సన్ రాజీనామాపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు గొలుసు నరసింహమూర్తి, వీరమాచినేని జగదీశ్వరి, మాకిరెడ్డి బుల్లిదొర, వైసిపి టౌన్ అధ్యక్షులు ఏకా శివ పాల్గొన్నారు.

## జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి



నర్సీపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఈ నెల 7వ తేదీ నుంచి జరగబోయే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంను విజయవంతం చేయాలని నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి కోరారు. మంగళవారం నర్సీపట్నం మండలం యరకన్నపాలెం గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న పథకాల వలన ఈ రోజు ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. ఈ నెల 7 నుండి ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, మండల సచివాలయం కన్వీనర్ చిన బాబు, సర్పంచ్ నారాయణమ్మ, దుగ్గాడ సర్పంచ్ శ్రీను, కన్వీనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అయ్యన్నను కలిసిన ఎమ్మెల్సీ చిరంజీవిరావు



నర్సీపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడును ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచిన డా.వేపాడ చిరంజీవిరావు మంగళవారం అయ్యన్న నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపించేందుకు నర్సీపట్నం నియోజకవర్గం ప్రజలు, అయ్యన్నపాత్రుడు కుటుంబం ఎంతో కృషి చేసిందని, దీని వల్లే తన గెలుపు సాధ్యమైందన్నారు. తన గెలుపుకు కృషి చేసిన అయ్యన్న కుటుంబీకులకు, నియోజవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే గణేష్‌ను కలిసిన నర్సీపట్నం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



నర్సీపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

నర్సీపట్నం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రావాడ సత్యనారాయణ, సెక్రటరీ లోకా లోవరాజు, వైస్ ప్రెసిడెంట్ సూరిబాబు, ట్రెజరీ గోవర్ధన్ గిరి, జాయింట్ సెక్రటరీ వెంకట రమణ, లైబ్రరియన్ గోవింద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ భగీరథరావు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సయ్యద్ వలీ, స్పోర్ట్స్, కల్చులర్ ఎన్.కృష్ణ, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



మాధవధార, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధి సచివాలయాలు (280, 281, 282, 283,) వార్డు సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో జి.వి.ఎమ్.సి. డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు సమావేశం ఏర్పాటు చేసి గృహ సారధుల ప్రచార సూచికలను సమావేశం ద్వారా తెలియజేస్తూ సచివాలయ కన్వీనర్లకు, గృహ సారధులకు సంబంధించిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భట్ట రాజుల డెవలప్‌మెంట్ డైరెక్టర్ సీడిమోర్ రవికుమార్, ఎ.ఎమ్.సి.డైరెక్టర్ విశాఖ బి.రవికుమార్, వార్డు సీనియర్ నాయకులు అదిరెడ్డి శ్రీనివాసు రొంగలి మౌళి, కర్రి రామిరెడ్డి, కె. మున్నా, పిల్లి నాగరాజు, పల్ల శంకర్, పల్ల చైతన్య, మహిళా నాయకులు చిట్టిబోయిన శ్యామల, రొంగలి పావని, కార్యకర్తలు పాల్గొన్నారు.


## పలు ప్రాంతాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు



మాధవధార, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

విశాఖ కంచరపాలెం జ్ఞానాపురం ఆయా ప్రాంతాల్లో పోలీసులు మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు నాలుగవ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి, కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకేసారి ఒకే గ్యాంగుకు సంబంధించిన ఇద్దరు వ్యక్తులు బైక్‌తో వచ్చి మహిళల మెడలపై బంగారం బంగారు నగలు అపహరించిన నేపథ్యంలో చైన్ స్నాచింగ్ పాల్పడిన ఘటన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్ సిఐ విజయకుమార్ నేతృత్వంలో కంచరపాలెం మెట్టు వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ ఘటన జరిగిన నేపథ్యంలో ద్విచక్ర వాహనాలపై వెళ్లిన వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.


## తురంగలపాలెం గ్రామంలో పొలంబడి



యలమంచిలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

యలమంచిలి మండలం తురంగలపాలెం గ్రామంలో నువ్వు పంట సాగుపై డా.వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో యలమంచిలి వ్యవసాయ సహాయకులు ఏడిఏ రవికుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులతో కలిసి క్షేత్ర పర్యటన చేసి. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వచ్చేందుకు రైతులకు పంటసాగులో ఆశించే పురుగులు, తెగుళ్ళు గుర్తించి మిత్రపురుగులు సంరక్షించి శత్రు పురుగులను గుర్తించి వాటిని నివారించేందుకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు రైతు భరోసా కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులకు యలమంచిలి ఏడిఏ రవిప్రకాష్ అవగాహన కల్పించారు. ఆనంతరం పొలంబడి కార్యక్రమం నిర్వహించి కొన్ని రకాల చార్టులు తయారీ చేయించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఏవో ఉమాదేవి విఏఏలు స్వాతి, దివ్య, రీనా, అనురాధ, లలిత, అరుణ, రైతులు వేంకటరమణ, ఈశ్వరరావు, నాగేశ్వరరావు, ఏఈఓ దేవుడు పాల్గొన్నారు.

## శస్త్ర చికిత్స ప్రసవాలు తగ్గించాలి



పీఎం పాలెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

4న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, ఆదేశానుసారం డా.ఎస్.జీవనరాణి, డిఐఓ ఆధ్వ ర్యంలో గీతం హాస్పిటల్, గాయత్రీ విద్యా పరిషద్ హాస్పి టల్, అనిల్ నీరుకొండ ఎన్ఆర్ఐ హాస్పిటల్, సంగివలస నందు సి-సెక్షన్ ఆడిట్ నిర్వహించారు. ఈ హాస్పిటల్స్ నందు శస్త్ర చికిత్సతో కూడిన ప్రసవాలు తగ్గించాలని తెలిపారు. డా.ఐ.వాణి, గైనకాలజిస్ట్, కెజిహెచ్ డా.శ్రీశ్రీ, గైనకాలజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కెజిహెచ్, ఇద్దరు ఎనస్తీటిస్టు, డా.బి. ఉమావతి, విమెన్ హెల్త్ ఆఫీసర్, మురళీకృష్ణ, గణాంక అధికారి బి.నాగేశ్వరరావు, డెమో వారితో కలిసి సి-సెక్షన్ ఆడిట్ నిర్వహించారు. ఇన్ పేషెంట్ రికార్డ్స్, సి-సెక్షన్ కేస్ షీట్స్ తనిఖీ చేశారు. ఆడిట్ రిపోర్ట్ ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేశారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, శస్త్ర చికిత్స ప్రసవాలు సాధ్యమైనంత వరకు తగ్గించాలని ప్రైవేటు హాస్పిటల్స్ యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భనలో హాస్పిటల్ వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడాదిగా ఉపాధి పనుల్లేవ్ జీవనం సాగేదెలా

### బ్రతుకుతెరువు కోసం ప్రైవేట్ కంపెనీల బాట పడుతున్న గిరిజనం -ఎన్ఆర్ఈజీఎస్ వెబ్‌సైట్లో కనుమరుగైపోయినా జీకేవీధి-1 జాబితా -తక్షణమే అధికారులు స్పందించి జాబితాను పునరుద్ధరణ చేసి పనులు కల్పించాలంటున్న 32 గ్రామాల ప్రజలు



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మండలంలో జీకేవీధి-1 పంచాయితీలో సుమారు ఏడాదిగా ఉపాధి హామీ పనులు లేక పంచాయితీలో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. జీవనం ఎలా సాగించాలంటూ లబోదిబోమంటున్నారు. ఏ దిక్కు తోచక కొంతమంది గిరిజనులు బ్రతుకు తెరువు కోసం ప్రైవేటు కంపెనీల బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే ఎన్ఆర్ఈజీఎస్ వెబ్‌సైట్లో జీకేవీధి-1 ఉపాధి హామీ పథకం జాబితా కనుమరుగైపోయింది. కారణమేమిటో అధికారులు నిగ్గు తేల్చకపోవడంతో జీకేవీధి-1 జాబితా ఇప్పటి వరకు పునరుద్ధరణకు కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం పంటలు ఆశించిన స్థాయిలో పండకపోవడంతో సామాన్యుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ఈ అంశాన్ని పాడేరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చొరవ చూపించి ఉపాధి హామీ పనులు కల్పించుటకు జీకేవీధి-1 జాబితాను మరల ఎన్ఆర్ఈజీఎస్ వెబ్‌సైట్లో పునరుద్ధరణ చర్యలు చేపడతారని 32 గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఏపిఎం రాంప్రసాద్‌ను వివరణ కోరగా సాంకేతిక సమస్యల కారణంగా ఎన్ఆర్ఈజీఎస్ వెబ్‌సైట్‌లో జాబితా తొలగించబడిందని సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి జాబితాకు పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## మహిళలు బాగుండాలన్నదే జగనన్న లక్ష్యం

### ఒక్క జీకేవీధి మండలానికే రూ.3 కోట్లకు పైగా లబ్ధి

### -జికేవీధి వైఎస్సార్ ఆసరా సంబరాల్లో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మహిళలు బాగుండాలన్నదే జగనన్న లక్ష్యమని వారి ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే కష్టసాధ్యమైనా డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తున్నారని పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. మహిళలు బాగుంటేనే సమాజం బాగుంటుందని నమ్మిన వ్యక్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని ఆమె పేర్కొన్నారు. జికెవీధి మండల కేంద్రంలో మంగళవారం మూడో విడత వైఎస్సార్ ఆసరా సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భాగ్యలక్ష్మి ముందుగా మహిళలందరితో తమ ఆడపిల్లలందరినీ ఉన్నత చదువులు చదివిస్తామని, 18ఏళ్లు నిండిన తర్వాతే పెళ్లి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా అక్క చెల్లెమ్మల పేరట ఉన్న రూ.25 వేల కోట్ల రుణాలను నాలుగు దఫాలుగా తీరుస్తానని చెప్పారని ఆ మాట ప్రకారం ఇప్పటివరకు రెండు దఫాలు తీర్చారని ఇప్పుడు మూడోదఫా విడుదల చేశారని చెప్పారు.

**జీకేవీధికే రూ.3కోట్లకుపై వైఎస్సార్ ఆసరా**

జీకే వీధి మండలంలో 291 డ్వాక్రా గ్రూపులకు గాను ఈ మూడు విడతల్లో రూ.3 కోట్లకు పైగా డ్వాక్రా రుణాలను మాఫీ చేయడం జరిగిందని అన్నారు. మూడో విడత కింద రూ.1,04,90000 అందించిన ఘనత జగన్ మోహన్‌రెడ్డి దేనని తెలిపారు. ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివరత్నం, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జైతి రాజులమ్మ, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోతదేముడు, పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్, ఎఎంసి వైస్ చైర్మన్ అరకు యిర్మియ, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందేరి రామకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ పోతురాజు, కృష్ణమూర్తి సర్పంచులు బొబ్బిలి లక్ష్మి, కొర్ర సుభద్ర, సరోజి నాగరాజు, నడిగట్ల రాజు, ఎంపీటీసీలు మాడి రామన్న, పిల్లా సాంబమూర్తి, పసుపులేటి నాగమణి, కొర్ర రాజులమ్మ, పిల్ల సత్యనారాయణ, మొట్టడం సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ విరోజి మూర్తి, మచ్చల మత్స్యరాజు, గెమ్మెలి నాగరాజు, సీనియర్ నాయకుడు అంజి, జోరంగి ప్రసాద్, వంతలఅరుణ్, వనపల రాజేష్ పాల్గొన్నారు.

### చరవాణి సంకేతాలు

## పునరుద్ధరణ చేయండి మహాప్రభో



### పెదవలసలో 15 రోజులుగా సమాచార సంకేతాలు లేక ఇబ్బందులు

గూడెంకొత్తవీధి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మండలంలో పెదవలస గ్రామంలో గత 15 రోజులుగా చరవాణి సంకేతాలు నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎవరికి ఏ సమాచారం చేరవేయాలన్న సంకేతాలు చాలా అవసరమని అధికా రులు స్పందించి వెంటనే తెరవని సంకేతాలు పునరుద్ధరణ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## స్వర్ణ భారతి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

4న ఆశా డే సందర్భంగా స్వర్ణ భారతి పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సందర్శించి ఆశా కార్యకర్తలకు సమీక్ష చేశారు. ఈ సమీక్షలో కిల్కారి మొబైల్ సేవలు గురించి ప్రస్తా విస్తూ, డా.అనిత ద్వారా ప్రతీ గర్భానికి సంబంధించి సమాచారం పంపబడుతుందని ప్రతీ గర్భవతి కిల్కారి యాప్ సేవలు పొందవలెనని తెలిపారు. ప్రతీ ఆరోగ్య కార్యకర్త తమ పరిధిలో నమోదు చేసుకున్న ప్రతీ గర్భవతి విధిగా కిల్కారి సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 4వ నెల నుండి కాన్పు అయిన వారానికి ఒకసారి వాయిస్ మెసేజ్ వస్తుందని (01244588000) తెలిపారు. ఏదైనా కారణం చేత వాయిస్ మెసేజ్ వినలేకపోతే 14423కి కాల్ చేసి వాట్సాప్ ద్వారా వినడానికి అవకాశం ఉందని, ఈ సేవలు పూర్తిగా ఉచితం అని ఈ వాయిస్ మెసేజ్‌లు ద్వారా ముఖ్యంగా 4 అంశాలు (మాతృ ఆరోగ్య సేవలు, శిశు ఆరోగ్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, కుటుంబ నియంత్రణ సేవలు) గురించి సంకేతాలు, సూచనలు డా.అనిత ప్రీ రికార్డెడ్ వాయిస్ మెసేజ్ రూపంలో వస్తుందని తెలిపారు. ఎన్ఎల్ఈపీ సర్వే, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సహకరించాలని తెలిపారు. ఈ ఆశా డే సందర్భంగా ప్రోగ్రాం అధికారులందరిని తమ తమ ఆశా కార్యకర్తలందరికి కిల్కారి యాప్ గురించి, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల గురించి తెలియచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని జయప్రదం చేయండి

### ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు హేమంత్ కుమార్, బాలయ్య




చింతపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మన్యం ఆరాధ్య దైవం, గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవం ఈనెల 17, 18, 19, 20 తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసిందని, ప్రజలు ఈ ఉత్సవాన్ని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దురియా హేమంత్ కుమార్, పోతురాజు బాలయ్యలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం జాతర జరిగే ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రజలు సహకరించాలన్నారు. జాతర మహోత్సవానికి తరలివచ్చే భక్తులు చిన్న పిల్లలను తీసుకు వచ్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నపిల్లలు తప్పిపోయినప్పుడు ఉత్సవ కమిటీకి వెంటనే తెలియజేస్తే ఆ పిల్లల ఆచూకీ తెలిపేందుకు తాము సిద్ధంగా ఉంటామన్నారు. వివిఐపిలు, విఐపిలు ఈ జాతరకు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలందరూ సహకరించి జాతరను విజయవంతం చేయాలన్నారు.

## చెరువును తలపిస్తున్న తహశీల్దార్ కార్యాలయం

### ఎంపీడీవో కార్యాలయం ఎదుట మురుగు కాలువ



చింతపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

గడిచిన కొన్ని రోజుల నుంచి అడప దడప కురుస్తున్న వర్షాలు కారణంగా మండల కేంద్రంలో వర్షపు నీరు ఏరులై పారుతుంది. మంగళవారం కురిసిన వర్షానికి వర్షపు నీరు ఉప్పొంగి మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయంలో వర్షపు నీరు చేరింది. నీరు పోయే మార్గం లేక చిన్న పాటి చెరువును తలపిస్తుంది. మండల పరిషత్ కార్యాలయం ప్రహారి ఆవరణంలో ఉన్న కాలువ చెరువును తలపిస్తుంది. నీరు పోయేందుకు మార్గం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రభలె అవకాశం ఉంటుందని ఈ ప్రాంతీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మురుగునీరు పోయేందుకు మార్గం చూపించాలని పలువురు కోరుతున్నారు.

## కేజీబీవీలో ఖాళీ సీట్లు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం : ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ

పద్మనాభం ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలంలో ఉన్న కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ మంగళవారం తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ ఎమ్.పి.సి.లో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని, బాలికలు కస్తూరిభా పాఠశాలలో చేరాలనుకొనే వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పేద విద్యార్థినులకు బంగారు భవిష్యత్‌ను అందించే కస్తూరిభా పాఠశాలలో దరఖాస్తు పొంది అమ్మాయిల ఉన్నతమైన భవిష్యత్‌కు నాంది పలకాలని తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ గ్రేస్ లిల్లీ విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు చేయాలనుకొనే విద్యార్థినులు ఈ క్రింది వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని దరఖాస్తు చేయుటకు చివరి తేది. 20న ఏప్రిల్ అని తెలిపారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### చింతపల్లిలో వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



చింతపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మహిళలు ఆర్థిక అభివృద్ధే వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో మంగళవారం వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వైఎస్సార్ ఆసరా చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం మహిళలతోనే సాధ్యమని జగనన్న నమ్ముతున్నారని ఆమె అన్నారు. మహిళలను ఆర్థిక అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతోనే వైఎస్సార్ ఆసరా, అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన వంటి పథకాల ద్వారా మహిళల ఖాతాల్లోనికి ప్రభుత్వం నేరుగా సొమ్ములు వేస్తుందని చెప్పారు. ఎంపిడిఒ సీతయ్య, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య ఎంపీపీ కోరాబు అనూష దేవి, రావుల నాగమణి, ఎంపీటీసీ దాసరి వరలక్ష్మి పద్మ, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దురియా పుష్పలత, ఏఎంసీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మ, ఎంపీటీసీ పొట్టిక లోవరాజు, సర్పంచులు వంతల మహేశ్వరి, సమిడి గోపాల్, మండల అధ్యక్షులు మోరి రవి, ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, మండల కన్వీనర్ కురుపా తిరుపతి, సర్పంచ్ సింహాచలం, సీనియర్ నాయకులు గుణబాబు, బోయిన సత్యనారాయణ, బెన్నిబాబు, చెన్న స్వామి, డ్వాక్రా గ్రూపులు మహిళలు పాల్గొన్నారు.

## యాదవ సోదరుల సమస్యల పరిష్కారానికి పాటుపడతాం



వి.ఆర్.పురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

యాదవ సోదరులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని, యాదవ సోదరి, సోదరులు తమ దృష్టికి తీసుకొని వచ్చిన సమస్యల పరిష్కారానికి పాటుపడతామని, ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రం రేఖపల్లి (గొల్లగూడెం) గ్రామంలో యాదవ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ పర్యవేక్షణలో జరిగింది. ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం మండల అధ్యక్షులుగా మోడెం నరేష్, ఉపాధ్యక్షులుగా మాడి ముత్యాలరావు యాదవ్, సహాయ కార్యాదర్శిగా కట్టెబోయిన వినోద్‌కుమార్‌లతో శ్రీనివాస్ యాదవ్ పదవి ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య, ఎస్‌డి సర్ఫరాజ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



భీమునిపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భీమునిపట్నంలో బిఏ ఆర్ట్స్ డిపార్ట్‌మెంట్ వారి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.మంజుల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మహనీయుల జయంతి వేడుకలు జరుపుకోవాలని వాటి వల్ల విద్యార్థుల మానసిక ప్రవర్తన, విద్య పట్ల ఆసక్తి, దేశభక్తి, సమాజసేవ నాయకత్వ లక్షణాలు, కుల మతరహిత సమాజ స్థాపనలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు స్ఫూర్తినిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది అనురమ డా.ఎం.రమణ డా.ఏ.ప్రసాద్, వై.శ్రీనివాసరావు ఉమామహేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ల్యాండ్ పూలింగ్‌పై విచారణ జరపాలి

### పద్మనాభ ఎంపీపీ రాంబాబుకు ఫిర్యాదు



పద్మనాభం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, గంధవరం, అల మండ, నారాయణపురం గ్రామ రైతులు పద్మనాభ ఎంపీపీ కె.రాంబాబుకు ల్యాండ్ పూలింగ్ అవకతవకలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వ పరంగా లబ్ధి వచ్చేటట్లు చేస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూములు కోల్పోయిన రైతులు, పద్మనాభం మాజీ ఎంపీపీ గోపిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అన్నే మా భవిష్యత్తు రూప కల్పనా కార్యక్రమం



భీమునిపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

జీవీఎంసీ 1,2వ వార్డ్ సచివాలయాల ఇన్‌చార్జ్ 1వ వార్డ్ ప్రెసిడెంట్ జగ్గుపిల్ల ప్రసాద్‌ని 2వ వార్డ్ ఆదర్శ నగర్ సచివాలయం-1లో సన్మానం చేశారు. జగన్ అన్నే మా భవిష్యత్తు రూప కల్పనా కార్యక్రమం కన్వీనర్స్, వాలెంటీర్స్, గృహసారథుల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ చిల్ల భాస్కర్ రెడ్డి, వార్డ్ ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, రమా సత్యనారాయణ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సరగడ నాగిరెడ్డి, సీనియర్ నాయకులు బింగి హరి కిరణ్ రెడ్డి, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచు బోయిన వెంకట్రావు, సెక్రటరీ తెడ్లపు అప్పలరాజు మహిళా అధ్యక్షురాలు చిల్ల ప్రమీల, కన్వీనర్స్ భాష, జీరు పద్మ, చేట్ల శ్రీను, ఎస్.సి.సెల్ ప్రెసిడెంట్ శ్రీరామ మూర్తి, నరేంద్ర, శివాంజనేయ రెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలకు సమావేశం



ఆనందపురం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఆశా కార్యకర్తలు సమావేశం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారిణి డా.కె.శైలజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు అందరకీ కిల్కారి ఆప్ శిక్షణ ఇచ్చారు. గర్భిణులను త్వరగా రిజిస్ట్రేషన్, ప్రసవించే వరకు చేయవలసిన తనిఖీలు, పౌష్టిక ఆహారం ప్రసవించిన తర్వాత తల్లులు బిడ్డకి తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. తనిఖీలు, ప్రసవించిన 1 గంటలోపు బిడ్డకు తల్లి పాలు తాగించడం ద్వారా వచ్చే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ కృష్ణవేణి హెల్త్ సూపర్‌వైజర్లు ఐ.గోవిందరావు, కళ్యాణమ్మ, స్వరాజ్యం, గంగాభవాని, ఏఎన్ఎంలు సిహెచ్వోలు హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బూత్ కమిటీలను బలోపేతం చేయాలి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిట్రా శివన్నారాయణ



భీమునిపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

భీమిలి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శక్తి కేంద్ర ప్రముఖ్‌లు, ఆపై స్థాయి నాయకులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిట్రా శివన్నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని పోలింగ్ బూత్‌లను సందర్శించి ప్రతి పోలింగ్ బూత్‌కి 11 మందితో కమిటీలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఏప్రిల్ 6వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ శివ మకుటం, ఎస్‌సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎన్.పి. చక్రవర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దామోదర్ యాధవ్, శ్రీరంగం ధానేస్వరరావు, మత్స్యకార జిల్లా కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ధోని నాగరాజు, జిల్లా అర్గానిక్ సెల్ కన్వీనర్ చిరికి సత్యనారాయణ, మండలాధ్యక్షులు కంటుభుక్త సునీత, బండారు అనిల్ కుమార్, అన్నదేవర సురేంద్ర కుమార్, బస్వన అప్పల నాయుడు, బిజెపి నాయకులు పసుపులేటి శ్రీనివాసరావు, ఎం.ఉదయ భాస్కర్, యెండ అప్పారావు, గొట్టిపల్లి అప్పారావు, కోటగిరి సీతారామ స్వామి, కురుమెల్ల కవిత, తాల్లూరి శరత్ చంద్ర, మహంతి అప్పల రమణ, అనిల్ రాజు, పోలుబోతు విజయ, పెదగాడ విజయ, పాసి అప్పలనాయుడు, పంపాన సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## చిట్టివలస జూట్ కార్మికులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి

### -ఐక్య కార్యచరణ కమిటీ డిమాండ్



భీమునిపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

చిట్టివలస జ్యూట్ మిల్ యాజమాన్యం వారికి, కార్మిక సంఘాలు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు వద్ద, విశాఖపట్నం జేసీఎల్ వద్ద 31 మార్చి నాటికి కార్మికులకు రావలసిన గ్రాడ్యుటీ, పి.ఎఫ్.లు యాజమాన్యం వారు చెల్లిస్తామని అంగీకరించిందని పి.ఎఫ్. అర్హత కలిగిన వారికి, యాజమాన్యం వారు చెల్లించడానికి అంగీకరించింది కానీ, మార్చి నెల పూర్తి అయినప్పటికీ కార్మికులకు ఎటువం టి పెండింగ్ బకాయిలు యాజమాన్యం వారి చెల్లించలేదని ఈ సమస్యలను మరియొక పర్యాయం స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి, జేసీఎల్ దృష్టికి తీసుకొని వెళ్లాలని మంగళవారం చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం ఆఫీసులో సంఘం వైస్ ప్రెసిడెంట్ దల్లి అప్పలరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిజెఎమ్ కాంగ్రెస్ కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ ఎం.ఆది నారాయణరెడ్డి, చిల్ల అదిరెడ్డి, ఎస్.ఈశ్వరరావు, జి.రాము, గిడిజాల రమణ, టి.కూర్మారావు, ఏఐటీ యూసీ నాయకులు అల్లుబాబు రావు, జనరల్ సెక్రెటరీ కొండపు ఈశ్వరరావు, చిల్ల రామ్ పైడి, టిఎన్‌టి యుసి నాయకులు ఎం.దేవుళ్ళు, నరవ రామారావు తదితరులు పాల్గొని చర్చించారు.

## అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ శంకుస్థాపన



**విజయనగరం, ఏప్రిల్4 (ప్రభాత వార్త) :** నగరంలోని వివిధ డివిజన్లలో 55 లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపన చేశారు. మంగళవారం దండుమారమ్మ కోవెల, కామాక్షినగర్, వివేకానంద కాలనీ, చెంచుల కాలనీ తదితర ప్రాంతాలలో రహదారులు, కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌ఛార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, వైసీపీ నాయకులు పిన్నింటి సూర్యనారాయణ మాట్లాడుతూ శంకుస్థాపన వారోత్సవాలలో భాగంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేయడం అభినందనీయమన్నారు. ప్రజల అభ్యర్థన మేరకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఆయన చూపుతున్న కృషి సంతోషదాయకమన్నారు. ప్రజలు మౌలిక సదుపాయాల కల్పనకై అడిగిన ప్రతి అంశాన్ని నెరవేరుస్తూ డివిజన్ల అభివృద్ధికి కృషి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ రేవతిదేవి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**గంట్యాడ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశ పెడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలం లోని కొటారుబిల్లి జంక్షన్‌లో గల కనక దుర్గమ్మ ఆలయం వద్ద మూడవ విడత వైయస్సార్ ఆసరా పథకం పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 17 గ్రూపులకు గాను తొమ్మిది కోట్ల 23 లక్షల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలవేళ ఎడాపెడా వాగ్దానాలు ఇచ్చి మరిచిపోయే నాయకులను గతంలో చూశామని ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా ఆరు నెలల వ్యవధిలోనే అమలు చేసిన ఏకైక ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన సాధ్యమైందని ఏ పని కావాలన్నా మండల కేంద్రాల చుట్టూ జిల్లా కేంద్రాల చుట్టూ తిరగాల్సిన పనిలేదని ఆయన అన్నారు. ప్రస్తుత మన జగనన్న ప్రభుత్వం మహిళా పక్షపాతి అని ఎంపీపీ హైమావతి అన్నారు. మహిళలు ఏ ఒక్కరిపై ఆధారపడకూడదని వారి అభివృద్ధికి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ వైయస్సార్ ఆసరా పథకం ద్వారా డబ్బులు వేస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మన ప్రభుత్వానిదేనని జడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి అన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కి ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వం మనది కాదని చెప్పిన మాట ప్రకారం ప్రతి పనిని చేసిన వైఎస్ఆర్ జగన్ మళ్ళీ 2024లో ముఖ్యమంత్రి అవడం ఖాయమని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జైహింద్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, తహశీల్దార్ ప్రసన్న రాఘవ వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, డ్వాక్రా సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌రైటింగ్‌లో స్టేట్ ఫస్ట్ సాధించిన నందిని



**సాలూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** సాలూరు పట్టణానికి చెందిన కొల్లి నందిని అంతర్జాతీయ హ్యాండ్ రైటింగ్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించినందుకు అభినందనలు వెల్లువెత్తాయి. నందినిని రిటైర్డ్ జడ్జి, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి అభినందించారు. మంగళవారం గుంటూరులోని పెన్షనర్స్ భవన్‌లో అమరావతి నేషనల్ ఒలింపియాడ్ ఫౌండేషన్ ప్రత్యేక అభినందన సభ నిర్వహించింది. ఈ సభలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఒలింపియాడ్, డ్రాయింగ్, క్విజ్, హ్యాండ్ రైటింగ్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. సాలూరు పట్టణంలో రవీంద్రభారతి పాఠశాలలో ఏడవ తరగతికి చదువుతున్న కొల్లి నందిని హ్యాండ్ రైటింగ్ పోటీలలో రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించారు. దీంతో లక్ష్మణరెడ్డి నందినికి ప్రశంసాపత్రంతో పాటుబహుమతిని అందజేసి, అభినందించారు. మున్ముందు మరిన్ని విజయాలను అందిపుచ్చుకోవాలని లక్ష్మణ రెడ్డి ఆకాంక్షించారు.

## జగనన్న మన భవిష్యత్ కార్యక్రమం విజయవంతం



**బాడంగి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మండలంలోని డొంకినవలస, తెంటు వలస, వీరసాగరం, వాడాడ సచివాలయాల్లో జగనన్న మనభవిష్యత్ కార్యక్రమానికి మంగళవారం జడ్పీటీసీ పెద్దింటి రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రజలు కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతూ దానిని అమలు చేస్తోందన్నారు. కన్వీనర్ మరిపె శంకర్ ఆధ్వర్యంలో జగనన్నే మన భవిష్యత్ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో మండల ప్రతినిధి తెంటు మధుసూదనరావు, వైఎస్సార్‌సిపి నాయకులు కండి సురేష్, అదేవిధంగా ఆ నాలుగు సచివాలయాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి పోలింగ్ బూత్‌లే ఆధారం

### – బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట శివన్నారాయణ



**విజయనగరం, ఏప్రిల్4 (ప్రభాత వార్త) :** విజయనగరం భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో పోలింగ్ బూత్ స్వశక్తికరణ అభియాన్ అనే కార్యక్రమాన్ని మంగళవారం 5 మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకట శివన్నారాయణ, రాష్ట్ర బిజెపి ఐటి సెల్ కన్వీనర్ శివ మకుటం, జిల్లా అధ్యక్షులు రెడ్డి పావని, రాష్ట్ర స్వచ్ఛభారత్ కోకన్వీనర్ కుసుమంచి సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివన్నారాయణ మాట్లాడుతూ సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి పోలింగ్ బూత్‌లే ఆధారమన్నారు. జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా సూచనలు మేరకు ప్రతి గ్రామాం, డివిజన్లోనూ పోలింగ్ బూత్ కమిటీలను ఏర్పాటు చేయాలని బిజెపి కార్యకర్తలకు వివరించారు. పార్టీ బలోపేతం అవ్వాలంటే తప్పనిసరిగా పోలింగ్ బూత్ కమిటీలను, మండల కమిటీలను తప్పనిసరిగా వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ అధ్యక్షులు ఇమంది సుధీర్, గోపాలకృష్ణ, గిరిబాబు, కంది సీతారాం, గ్రంధి కృష్ణమూర్తి, కె.శెట్టిబాబు, ఆధిల్, రాజ్ కుమార్ హిరావత్, రిక్కా పైడిరాజు, సోము మహేష్, కాళ్ల నారాయణ రావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అక్రమ అరెస్టు తగదు

### – డీసీసీ చైర్మన్ సరగడ రమేష్ కుమార్



**శృంగవరపుకోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** రాహుల్ గాంధీ అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని డీసీసీ చైర్మన్ సరగడ రమేష్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్.కోటలోని దేవిబొమ్మ జంక్షన్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం వద్ద సత్యాగ్రహ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీసీసీ చైర్మన్ రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసేందుకు బిజేపి పార్టీ ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ పార్టీని నేరుగా ఎదుర్కోలేక రాహుల్ గాంధీపై కక్షసాధింపులు దిగుతున్నారని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీపై పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం అన్యాయమన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బెదిరింపులుకు బయపడేది లేదని తెలిపారు. బిజేపి ప్రభుత్వ అవినీతి, అక్రమ పాలనకు స్వస్తి పలికే రోజులు దగ్గర పడ్డాయని ఆయన తెలిపారు.రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ లను ఖండిస్తూ జిల్లా వ్యాప్తంగా సత్యాగ్రహ కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పూడిశ్రీనువాసరావు,ఎస్.కోట కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.బంగారునాయుడు,చీమల అచ్చిబాబు, మణిబాబు, నానాజీ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయం

### – ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు – మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మహిళల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళ వారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని డ్వాక్రా మహిళలకు ఆసరా పథకం కింద 7.83 కోట్ల సున్నా వడ్డీ చెక్కులను ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎంపీపీ అంబళ్ల సుధారాణి అధ్యక్షతన జరిగిన సభలో ఎంఎల్ఎ బడ్డుకొండ మాట్లాడుతూ ముందుగా ఇచ్చిన మాట ప్రకారం సిఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో డ్వాక్రా మహిళ లందరికీ సున్నా వడ్డీ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేశారని అన్నారు. మూడు సంవత్సరాలుగా సున్నా వడ్డీ చెక్కులను ఇస్తున్నామని, ఇది శుభపరిణామమని అన్నారు. మహిళా మణులు గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వ పాలనకు తేడా తెలుసుకోవాలని బడ్డుకొండ సూచించారు.కేవలం మహిళకు ఆసరాతో పాటుచేయూత, అమ్మఒడి తదితర పథకాలు అమలు చేస్తున్న సిఎం జగన్మోహనరెడ్డిదేనన్నారు. జగన్ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని ఆయన కోరారు. సిఎం జగన్మోహనరెడ్డి పాలన మిగిలిన సిఎంలకు ఆదర్శమన్నారు. ఈ తరహా సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడంలేదని , ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణితో పాటు దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు,మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కె.వి.రమణరాజు, ఇఓపిఆర్‌డి హెచ్.భానోజిరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు పతివాడ రమణమ్మ, వెలుగు రుణాల విభాగం డిపిఎం బంగారమ్మ, ఏరియా కోఆర్డినేటర్ సీతారామయ్య, ఎపిఎంలు లోపింటి సత్యనారాయణ, విజయలక్ష్మి, గురుమూర్తి, సిసిలు సత్యవతి, విజయలక్ష్మి, అప్పలనాయుడు, సత్యనారాయణ, శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది పైడిరాజు, లక్ష్మి, గ్రామైఖ్య సంఘాల అధ్యక్షురాళ్లు, విఓఏలు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వేలాది మంది డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## పైథాన్ ప్రోగ్రామింగ్ శిక్షణతో మేలైన ఉద్యోగాలు




**గరివిడి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** కంప్యూటర్ లాంగ్వేజ్‌లో పైథాన్ ప్రోగ్రా మింగ్ ప్రధాన భూమిక పోషిస్తుందని ప్రతీ విద్యార్థి పైథాన్ ప్రోగ్రామింగ్‌లో నిష్ణాతులు కావాలని స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ కోరారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో 14 రోజులు పాటు జరిగిన పైథాన్ ప్రోగ్రామింగ్‌పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం జరిగింది. శిక్షణ ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాషువా జయప్రసాద్ ఉపన్యసిస్తూ విద్యార్థులు ఉద్యోగాలు పొందేందుకు పైథాన్ ప్రోగ్రామింగ్‌లో పట్టు సాధించాలన్నారు. ప్రతీ విద్యార్థి ప్రాజెక్టు రూపకల్పనకు వ్యయం, సమయం తక్కువగా ఉన్న నేపథ్యంలో పైథాన్ ప్రోగ్రామింగ్ శిక్షణ పొందాలన్నారు. మెరుగైన ఉద్యోగాలు, మేలైన వేతనాలు పొందేందుకు సాంకేతిక శిక్షణ పట్ల ప్రతీ విద్యార్థి ఉత్సుకత ప్రదర్శించాలన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వి.రమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్, హెచ్.అండ్.బి.ఎస్. విభాగాధిపతి జె.అప్పలనాయుడు వివిధ విభాగాధిపతులు పాల్గొని సాంకేతిక శిక్షణ, ప్రయోజనాలపై వివరించారు. 14 రోజులు పాటు శిక్షణ పొందిన విద్యార్థులు సందేహాలు నివృత్తి చేసుకున్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన డిపిఓ



**దత్తిరాజేరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మండలంలోని వంగర వి.కృష్ణాపురం గ్రామ సచివాలయాలను జిల్లా పంచాయతీ అధికారి నిర్మాలాదేవి మంగళవారం సందర్శించారు. ముందుగా సిబ్బంది హాజరు, సచివాలయ సేవలపై ఆరాతీశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ప్రజల సమస్యలను రికార్డులో రాసి 48 గంటల్లోగా పరిష్కారం చేయాలని సిబ్బందికి తెలిపారు. సిబ్బంది పనితీరు బాగుందని సంతృప్తి చెందారు. కోమటిపల్లిలో చెత్త సంపద కేంద్రాన్ని తనిఖీ చేసి సంతృప్తి చెందారు. చెత్త సంపద కేంద్రం చుట్టూ మొక్కలు నాటాలని కేంద్రానికి విద్యుత్‌మీటరు పెట్టించాలని చుట్టూ ప్రహారీగోడ కట్టించాలని, మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసి తడిచెత్త పొడిచెత్తను వేరుచేసి ఆ కుండీల్లో వేయాలని, అవి గెత్తంలా తయారుచేసి భూమి మీదకు వాడుకోవచ్చన్నారు. దానివల్ల పంచాయితీకి ఆదాయం లభిస్తోందన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ వాణిశ్రీ, పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణ, వంగర సర్పంచ్ అప్పలనాయుడు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## వన్‌ధన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి విష్ణు చరణ్



**కురుపాం, ఎప్రిల్ 4 ప్రభాతవార్త :** వన్‌ధన్ వికాస్ కేంద్రాలు (వి.డి.వి.కె)ను సద్వినియోగం చేసుకోవాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ అన్నారు. కురుపాం మండలం మొండెంఖల్లు, తిత్తిరి, గుజ్జివాయి గ్రామాల్లో విడివికెలను ప్రాజెక్టు అధికారి మంగళవారం పరిశీలించారు. వి.డి.వి.కెలలో అటవీ ఫలసాయాలను విలువ ఆధారిత జోడించి విక్రయించాలని ఆయన సూచించారు. కొండచీపుర్లు, వివిధ రకాల పంటలు కేవలం గిరిజన ప్రాంతాల్లో మాత్రమే లభ్యమవుతాయని పేర్కొన్నారు. సహజ సిద్దంగా పండుతాయని వాటికి విలువ ఆధారిత జోడించడం వల్ల మెరుగైన ఆదాయం లభిస్తుందని ఆయన చెప్పారు. వి.డి.వి.కె సభ్యులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. మార్కెట్ లో ఉత్పత్తులు, ధరలు, డిజైన్లు పరిశీలించి అందుకు అనుగుణంగా ఉత్పాదకాలు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గిరిజన ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్ ఏపిడి వై. సత్యం నాయుడు, ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కిడి పాఠశాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మండలంలోని కుక్కిడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల లోని విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. అలాగే విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి జవాబులను రప్పించారుప్రతి విద్యార్థి రోజు బడికి రావాలని ఆయన సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు మెరుగైన విద్యను ప్రణాళిక బద్ధంగా అందించాలని సబ్ కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.అలాగే మధ్యాహ్న భోజనం పై ఆరా తీశారు. శుభ్రతను పాటించాలని సూచించారు. ఈ సందర్శనలో సబ్ కలెక్టర్ వెంట గుమ్మలక్ష్మీపురం డిప్యూటీ తహశీల్దార్ రాజేంద్ర ఉన్నారు.

## క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలి



**బొండపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** క్షేత్రస్థాయిలో సిబ్బంది సమన్వయంతో పని చేయాలని అప్పగించి మంచి ఫలితాలను అందుకోవడం జరుగుతుందని ఎంపిపి చల్లచలంనాయుడు కోరారు. మంగళవారం స్థానిక మండలపరిషత్ సమావేశ భవనంలో సఖీపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఎంపిడిఒ ఎ.వేదవతి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ఎంపిపి చల్లచలంనాయుడు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ సమిష్టిగా పని చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు ప్రతీ ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారులు సత్యనారాయణ, కల్పవల్లి, ఆర్ఐ, అంగన్వాడీ, ఎ.ఎన్ంలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
బుధవారం, 05 ఏప్రిల్ 2023

### అక్క చెల్లెమ్మలకు అండగా ఉండేది

## వైసీపీ ప్రభుత్వం మాత్రమే!



**మక్కువ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళా సాధికారతకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం రాజన్నదొర, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మక్కువ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మూడవ విడత వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం రాజన్నదొర, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మహిళలు అభివృద్ధి చెందాలన్నదే మక్కువ మండలంలో మొత్తం 897 మహిళసంఘాలకు గాను 1032 మందికి మొత్తం 3.87 లక్షల లబ్ది చేకూరిందని అన్నారు.గత ప్రభుత్వంలో లాగా మాటలు చెప్పి పబ్బం గడుపుకునే ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం కాదని పాదయాత్రలో ఇచ్చిన హామీల ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు సకాలంలో అందిస్తున్నామని, గత ప్రభుత్వంలో లాగా మన ప్రభుత్వ మాటల ప్రభుత్వం కాదని ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో అనేక అభివృద్ధి మన హయాంలోనే జరిగిందని మండల కేంద్రంలో రోడ్ల విస్తరణ విషయం కూడా ప్రస్తావించి 3 కోట్లు నిధి ఉన్నప్పటికీ 11 కోట్ల అవసరం ఉందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ మోహన రెడ్డితో చర్చించగా సానుకూలంగా స్పందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మావుడి రంగునాయుడు, ఎంపీపీ మర్రి పారమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### జనసేన ఆధ్వర్యంలో

## అన్నప్రసాదం, మజ్జిగ పంపిణీ





**విజయనగరంటౌన్, ఏప్రిల్4 (ప్రభాత వార్త) :** గాజులరేగ గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి 70వ వార్షికోత్సవం సందర్భంగా జనసేన యువత ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ, మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి, జనసేన నాయకులు గురాన అయ్యలు పాల్గొన్నారు. ముందుగా ముత్యాలమ్మవారి కోవెలలో, పైడితల్లమ్మ సన్నిధిలో అమ్మవార్లని దర్శనం చేసుకుని అనంతరం ప్రసాద వితరణ, మజ్జిగ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా యశస్వి, గురాన అయ్యలు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ప్రసాద వితరణ, మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్ఫూర్తితో జనసైనికులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్పొరేట్ అభ్యర్థులు, జనసేన సీనియర్ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, మెగా అభిమానులు పాల్గొన్నారు.

## సచివాలయ కన్వీనర్ల పర్యవేక్షణలో పింఛన్లు పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** ఔమండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గల వార్డుల్లోని కొత్తగా నియమితులైన సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల పర్యవేక్షణలో వాలంటీర్లతో కలిసి మంగళవారం ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ మేరకు మండల కేంద్రమైన గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట గ్రామపంచాయతీలో కన్వీనర్లు గృహ సారథులు వాలంటీర్లతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం గ్రామ వార్డు పరిధిలో గల అర్హులైన పింఛన్ దార్లకు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పార్టీలు అతీతంగా లబ్ధిదారులకు పింఛన్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని కన్వీనర్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్విన్‌పేట గ్రామ సర్పంచ్, సచివాలయ కన్వీనర్ ఆర్.ఎస్.చైతన్య స్రవంతి, కన్వీనర్లు సూర్య ప్రకాష్, బి.అగ్గన్న, ఎ.సంగమేశ్వరరావు, బి.చంద్రమ్మ, అన్ని వార్డుల గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొనగా గుమ్మలక్ష్మీపురం గ్రామపంచాయతీలో గల సచివాలయ కన్వీనర్లు రెడ్డి రాజేశ్వరి, వెంకట్రావు, జి.కృష్ణారావు, గృహసారథులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం



**శృంగవరపుకోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మండలంలోని ధర్మవరం గ్రామంలో కాపుగంటి సరస్వతి రేకులషెడ్డు ఇంటిలో మంగళవారం షార్క్ సర్క్యూట్ సంభవించింది. ఈ సంఘటన గురించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో గ్రామానికి చెందిన సరస్వతి తన ఇంట్లో వంట చేస్తున్న సమయంలో రేకులషెడ్‌లో ఉన్న ఫ్రీజ్ వద్ద షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చేలరేగి ఫ్రీజ్‌కు అంటుకున్నాయని అదేసమయంలో ఫ్రీజ్ వెనుకభాగంలో వున్న సిలిండర్ పేలిందన్నారు. మంటలు వ్యాపించి చీరలకు అంటుకోవడంతో ఇంట్లో ఉండిపోయిన తన తల్లిని కుమారుడు నాగరాజు లోపలకి వెళ్లి బయటకు తీసుకోచ్చేయడంతో ప్రాణపాయం తప్పింది. ఇదే సమయంలో నాగరాజు చేతులు స్వల్పంగా కాలిపోయాయి. ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## భూముల రీసర్వేపై రంగాపురంలో గ్రామసభ



**ఎల్.కోట, ఏప్రిల్4 (ప్రభాత వార్త) :** మండలంలోని రంగాపురం గ్రామ పంచాయతీ కూర్మవరం గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా చేపడుతున్న భూముల రీసర్వేకు సంబంధించి మంగళవారం తహశీల్దార్ కె.రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిధిగా ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల హక్కుల విషయంలో అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సీఎం జగన్మోహన్‌రెడ్డి భూ యజమానులకు, రైతుల సమస్యలకు శశ్వత పరిస్కారం చూపేందుకు రీసర్వేను నిర్వహిస్తున్నారన్నారు. కనుక ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తహశీల్దార్ కె.రామకృష్ణ మాట్లాడుతూ భూముల రీసర్వే అధునాతన డ్రోన్స్‌తో మ్యాప్ ఆధారంగా సమగ్రంగా జరుగుతుందని, అందరూ సర్వేకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆవాల శ్యామల, సర్పంచ్ జయలక్ష్మి, విఆర్‌ఓ రాము, సర్వేయర్ రామ, డిటి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

## ఎంపీపీ రామారావు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 104 వాహనం అందిస్తున్న వైద్య సేవలకు సంబంధించి పంచాయతీల పరిధి లోనీ మధుర గ్రామాలలో వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎంపీపీ రామారావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. సర్వసభ్య సమావేశంలో పలువురు సభ్యులు తెలియజేసిన సమస్యలు పరిష్కారముకై అధికారులు చోరవచూపాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు గ్రామాలకు సంబంధించిన సమస్యలు తెలియజేసిన అనంతరం వీలైనంత త్వరలో పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాల్సి న ఉందన్నారు. ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు తోపాటు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి. సత్యనారాయణ (సత్తిబాబు) వైద్యాధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై వైద్యాధికారి సమాధానం ఇస్తూ సభ్యులు తెలియజేసిన సమస్యను ఉన్నతాధికారులదృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించనున్నామని సమాధానం ఇచ్చారు. వల్లరిగుడబ, రావుపల్లి, చిలకాం తదితర గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కరించేందుకు త్వరితగతిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రామారావుతోపాటు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి. సత్యనారాయణ(సత్తిబాబు)అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై ఆర్డబ్ల్యూఎస్ జెఈ గౌరీశంకరరావు మాట్లాడుతూ ఆ గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు అయ్యాయని సమాధానం ఇచ్చారు. రావివలస గ్రామంలో ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా కాలువలు నిర్మాణం చేపట్టాలని ఈ కాలువలు నిర్మాణం చేపట్టకపోవడం వల్ల పూడికలు ఎక్కువగా పేరుకుపోతున్నాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయమును పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకొచ్చినప్పటికీ చర్యలు శూన్యమని ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) అన్నారు. ఈ సమస్యపై అధికారులు సమాధానం ఇవ్వాలని పట్టుబట్టారు. ఈ సమస్యపై మండల ఉపాధి హామీపథకం ఏపీవో టంకాల రామకృష్ణనాయుడు మాట్లాడుతూ గ్రామపంచాయతీ తీర్మానం ఇచ్చిన అనంతరం ఉపాధి హామీ పథకం నిధులతో పూడికలు తొలగించనున్నామని సమాధానం ఇచ్చారు. మండలంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ కొరవడిందని అసలు ఎందుకు అంగన్వాడి కేంద్రాలను పరిశీలించడం లేదని నాగూరు ఎంపిటిసి సభ్యుడు ద్వారపు రెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) ప్రశ్నించారు. ఈ సమావేశంలో స్థానిక ఎంపీడీవో జి.పైడితల్లి, ఐసిడిఎస్ పిఓ సుగుణకుమారి, ఉప ఎంపీపీల భర్తలు, లక్ష్మి, నేరేడుబిల్లి లక్ష్మి, మండల తహశీల్దార్ అజురఫీ జాన్, జెఇ లుబొంగు తిరుపతిరావు, ఎం.డి.ఫరూక్, వైయస్సార్ క్రాంతి పథకం ఏపీఎం పెదిరెడ్ల అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆటిజం దినోత్సవం



**బాడంగి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం త్రినాథ రావు ఆధ్వర్యంలో ప్రపంచ ఆటిజం దినోత్సవం ఘనంగా మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఏప్రిల్ 2న (ఆదివారం) 'ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం' ప్రపంచ వ్యాప్తంగా జరుగుతుందని సెలవు కారణంగా మంగళవారం నిర్వహించడం జరిగిందని ప్రతి ఒక్కరూ వైకల్యం రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దివ్యాంగులపై అవగాహన కలిగి ఉండాలని మా పాఠశాలలో దివ్యాంగులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని ప్రభుత్వం కూడా మంచి సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు మాట్లాడుతూ ఆటిజంను లక్షణాలు ఏమనగా పేరు పెట్టి పిలిస్తే పలకరు. అమ్మ ఎక్కడుందని అడిగితే చూపించరు. ఇతర పిల్లలతో ఆడుకోరు. కొందరు ఒక చోట కుదురుగా కూర్చోరు. అక్షరాలను రాయడానికి కూడా ఏళ్లు పడుతుంటుందని వివరించారు. అనేక మానసిక, ప్రవర్తనా సమస్యలు అధికంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, త్రినాద్, సత్యన్నారాయణ, సింహాచలం, చిన్నారావు, పట్నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్త జిల్లా ఏర్పడినా... వీరఘట్టం అభివృద్ధి సున్నా



**వీరఘట్టం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడి ఏడాది పూర్తి కావచ్చినా వీరఘట్టం మండలంలో మాత్రం అభివృద్ధి సున్నానేనని జనసేన పార్టీ నాయకులు మత్స్య పుండరీకం అన్నారు. మంగళవారం ఆయన విలేకరులకు ప్రతికా ప్రకటన విడుదల చేశారు. మండల కేంద్రం వీరఘట్టంలో ఆర్టిసి బస్టాండ్ లేదు. ప్రయాణీకులు వర్షానికి తడిచి మండు టెండలో బస్సుల కోసం నిరీక్షించ వల్సిందేనని అన్నారు. రైతు బజారు జాడే లేదు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి భవన సదుపాయాలు లేక ఇరుకు గదుల్లోనే విద్యాభ్యాసం చేయాల్సి వస్తుంది. వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రస్తుతం ఆ ఊసే లేదు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తామని ఊకదంపుడు ప్రసంగాలిచ్చారు. ప్రస్తుతం దాని సంగతే మరిచారు. మండలంలోని మైదాన ప్రాంతంతో పాటు గిరిజన ప్రాంతాల్లో గుక్కెడు తాగునీరు లేక పడరాని పాట్లు పడుతున్నారని పుండరీకం అన్నారు. ఇంటింటికి నీటి కుళాయి పథకాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించిన వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కిమ్మి-రుషింగి గ్రామాల మధ్య నాగావళి నదిపై వంతెన నిర్మాణం పూర్తయినప్పటికీ రహదారులు నిర్మాణంలో జాప్యం ఎందు కోనని ఆయన ప్రశ్నించారు. మండలంలో అనేక గ్రామాల్లో జగనన్న ఇళ్ల నిర్మాణాలు జరగకపోవడంతో పేదవాడి ఇళ్ల కలగానే మిగిలి పోయిందన్నారు. ప్రస్తుతం వైఎస్సార్ ప్రభుత్వం శిలాఫలకాలకే పరిమితం అయ్యిందని ఎద్దేవా చేశారు. వీరఘట్టం మండల రైతాంగానికి ఎంతో జీవనాధారమైన నాగావళి ఎడమ కాలువ పనులు పూర్తయ్యేదెపుడా అని అన్నదాతలు ఎదురు చూపులే మిగిలాయని ఆయన అన్నారు. వైకాపా ప్రభుత్వం అన్నింటా విఫలమైందని పుండరీకం అన్నారు.

# భార్య మృతికి కారణమైన భర్తకు ఐదేళ్ల జైలుశిక్ష



**సాలూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** సాలూరు పట్టణానికి చెందిన వ్యక్తి తన భార్య మృతికి కారణమైనందున ఐదేళ్ల జైలు శిక్ష కోర్టు విధించిందని టౌన్ సిఐ శ్రీనివాసరావు స్థానిక విలేకరులకు తెలిపారు. మంగళవారం ఆయన తెలియజేసిన వివరాలు ఇలాఉన్నాయి. స్థానిక పెద్దహరిజనపేటకు చెందిన యజ్జల రాజు (20) అలియాస్ ఈశ్వరరావు తన భార్య చావుకు ప్రేరేపించడంతో 2016 సంవత్సరంలో టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. ఆ కేసులో ముద్దాయిగా రుజువైనందున బొబ్బిలి కోర్టు వారు యజ్జల రాజుకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఇంకా 3 వేల రూపాయలు జరిమానా విధించారని సిఐ శ్రీనివాసరావు తెలియజేశారు.

# నేనే పోటీ చేస్తాను... నేనే గెలుస్తాను!

## – ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



**బొబ్బిలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ తరపున నేనే పోటీ చేసి గెలుస్తానని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సవాల్ విసిరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నియోజికవర్గంలో అబివృద్ధి చేసింది తమ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేసే నైజం నాది కాదన్నారు. పార్టీలో 175 స్థానాలకు పోటీ చేసి అందరూ గెలవాలని ఆయన ఇటీవల జరిగిన పార్టీ సమావేశాల్లో కోరారన్నారు. ఆయన ఆకాంక్షకు అనుగుణంగా పని చేసి ప్రజల ఆశీర్వదాలు పొందుతామన్నారు. బొబ్బిలి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బేబినాయన వ్యక్తగత ఆరోపణలు మాని అభివృద్ధికి సలహాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, కౌన్సిలర్లు చోడిగంజి రమేష్‌నాయడు, రెడ్డి దామోదరరావు తదిరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌భవన్‌లో సర్కిల్ వార్షికోత్సవ వేడుకలు



**విజయనగరం రూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఈపీడీసీఎల్) విజయనగరం సర్కిల్ కార్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్ఈ నాగేశ్వరరావు, డిఈఓ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు సిబ్బంది ఈపీడీసీఎల్ విజయనగరం సర్కిల్ 33వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎస్ఈ కేక్‌కట్ చేశారు. ఇదే సమయంలో విద్యుత్‌భవన్ ప్రాంగణంలో ఎస్ఈ నాగేశ్వర రావుతో పాటు అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైఎస్సార్ విద్యుత్ ఉద్యోగుల సంఘ నాయకులు బి.కె.వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



**శృంగవరపుకోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** పట్టణంలోని జలగలబంధ వద్ద సోమవారం రాత్రి ఎస్.కోట నుంచి బొడ్డవర వెళుతున్న తండ్రి,కొడుకులకు జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్రంగా గాయపడిన తండ్రి కుంచు చిన్నయ్య చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎస్.కోట నుంచి మోటారు బైక్‌పై బొడ్డవర వైపు వెళుతున్న తండ్రి కొడుకులు పట్టణంలోని జలగలబంద వద్ద సిమెంట్ పైపులను ఢీకొన్న ఘటనలో ఇరువురికి గాయాలు కాగా తండ్రి చిన్నయ్య తలకు తీవ్ర గాయం కావడంతో ఆయనను విజయనగరం జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. అక్కడ చిన్నయ్య ఆరోగ్య పరిస్థితి విషమించడంతో జిల్లా ఆసుపత్రి నుంచి విశాఖ కేజీహెచ్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడని ఎస్ఐ తెలిపారు.

# ఎస్.టి.కొత్తవలస గ్రామాన్ని రికార్డులో చేర్చాలి



**దత్తిరాజేరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మండలంలో ఎస్ టి కొత్తవలస గ్రామాన్ని రికార్డులో చేర్చాలని జిల్లా గిరిజన సంక్షేమ, శాఖాధికారి చంద్రశేఖర్ అన్నారు. గిరిజనలు మా గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పించాలని కోరారు. సుమారు 100 కుటుంబాలు నివసిస్తున్నామని ప్రభుత్వం వారు మాకు ఎటువంటి సదుపాయాల కల్పించడం లేదని అత్యవసరంగా పిల్లలకు చదువుకోవడానికి అంగన్వాడి కేంద్రంగాని, స్కూల్‌గాని ఏర్పాటు చేయాలని, తాగడానికి నీరు లేక వర్షం ద్వారా వచ్చే నీరే ఆధారమన్నారు. గ్రామానికి కనీసం మౌలిక సదుపాయాలు అయినా రోడ్డు విద్యుత్ కాలువ వంటి సదుపాయాలు లేవన్నారు. గ్రామాన్ని షికారుగంజి పంచాయతీలో కలపాలని, రేషన్ కార్డు ఆధార్ కార్డు వంటి ప్రభుత్వ సేవలను మాకు కల్పించాలన్నారు. గత 15 సంవత్సరాల నుండి ఇక్కడ ఉంటున్న మాకు గుర్తింపు లేకపోవడంతో ఫారెస్ట్ అధికారులు మేము సాగు చేసుకుంటున్న భూముల్లో మొక్కలు పెంచుతామంటున్నారు. అలాగే మా దగ్గర ఉన్న కత్తులు గొడ్డళ్లు లాక్కుంటున్నారని అడవిపై ఆధారపడి బతకడం తప్ప వేరే విధంగా జీవించడం తెలియదని, కాబట్టి ఫారెస్ట్ అధికారులు వేధింపులు నుండి విముక్తి కలిగిస్తారని అధికారులను కోరుతున్నామన్నారు.

# ట్యాబ్‌లను పూర్తిస్థాయిలో వినియోగించాలి : కలెక్టర్



**నెల్లిమర్ల, ఏప్రిల్4 (ప్రభాత వార్త):** ఎంతో విలువైన కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా అందజేసిందని, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించేలా చూడాలని ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశించారు. మండలంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులతో మాట్లాడారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను తనిఖీ చేశారు. వాటి వినియోగం, సబ్జెక్టు టెస్టుల నిర్వహణ, టెస్టుల్లో వచ్చిన మార్కులపై ఆరా తీశారు.

# ఏపీఎస్ఆర్టీసీ లాజిస్టిక్ సేవలను వినియోగించుకోవాలి

## – జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.హెచ్.రవికుమార్




**విజయనగరం, ఏప్రిల్4 (ప్రభాత వార్త) :** ఏపీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.హెచ్.రవికుమార్ అన్నారు. మంగళవారం ఆర్ఎం ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారులు తమ పార్శిల్స్ ను ఇంటి వద్దే ఆన్‌లైన్ ద్వారా ఎక్కడికైనా డోర్ డెలివరీ సౌకర్యాలను పొందవచ్చన్నారు. ఈ సేవలు ద్వారా 50 కేజీల పార్శిల్స్ ను శ్రీకాకుళం, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, విజయవాడ పట్టణాలకు తక్కువ ధరకే డెలివరీ సౌలభ్యాన్ని పొందవచ్చన్నారు. ఇందుకోసం షిప్ మంత్రా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. www.Shipmantra.com లేదా www.apsrtclogistics.in ద్వారా డోర్ డెలివరీ, పికప్‌ను పొందవచ్చన్నారు. షిప్ మంత్ర మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ మాట్లాడుతూ మనం బుక్ చేసిన ఆర్డర్‌ను ఫాస్ట్‌గా ఎలా చేర్చాలో డెమో ద్వారా స్టెప్ బైస్టెప్ ఆన్‌లైన్‌లో చేసి చూపించారు. అనంతరం బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జోన్ కమర్షియల్ సీటీఎం కె.శ్రీనివాసరావు, జిల్లా ప్రజా రవాణాధికారి కె.శ్రీనివాసరావు, ఎన్ఈసీ రీజియన్ కమర్షియల్ దివ్య, డిపో మేనేజర్ జె.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

### పటువర్ధనం సర్పంచ్ అధికారాలను

# ఎందుచేత నిలుపు చేశారు?

## – సర్పంచ్ నల్ల సూర్యం ఆవేదన





**వంగర, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** సర్పంచ్ అధికారాలను ఏకారణంతో నిలుపుదల చేశారో చెప్పాలని పటువర్ధనం సర్పంచ్ నల్ల సూర్యం సంబంధిత అధికారులను ప్రశ్నించారు. తాను తెలుగుదేశం పార్టీ సానుభూతి పరురాలు కావటం వల్లనే నా సర్పంచ్ అధికారాలను, కావాలని సంబందిత అధికారులు నిలుపుదల చేశారని ఆమె సంబందిత అధికారులుపై మండి పడ్డారు. దీనివల్ల మద్దువలస నిర్వాసిత గ్రామ పంచాయతీలో కనీస సౌకర్యాలు కూడా పూర్తిగా నిలిచి పోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పటువర్ధనం గ్రామమంతా మురుగునీటితో కాలువలు లేక గ్రామమంతా కంపుకొడుతోందని ఆమె సంబందిత అధికారులపై ధ్వజమెత్తారు. పటువర్ధనం గ్రామపంచాయతీలో 14, 15 ఆర్థిక సంఘం నిధులు 20 లక్షల రూపాయలు వరకూ గత కొన్నాళ్లుగా మురిగిపోతున్నాయని, వాటిని ఖర్చు చేయటానికి అనుమతివ్వాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి నిధులు రూపాయికూడా ఖర్చుచేసే అధికారం లేకుండా చేసేటప్పుడు, ఆ గ్రామ పంచాయతీకి ఎన్నికలు జరపడ మన్నదిదేనికని జిల్లా ఉన్నతాధికారుల, ఈ విషయాన్ని తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. పంచాయతీ నిధులను వాడుకోకుండా చేసినపుడు నిర్వాసిత గ్రామమైనటువంటి పటువర్ధనం గ్రామానికి కనీస సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వ నిదులివ్వాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. ఇటు ప్రభుత్వ నిదులు కేటాయించక, అటు పంచాయతీ నిదులను ఖర్చు చేయకపోతే, ఆగ్రామంలో ప్రజలు నివసించేదెలానని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు పంచాయతీ నిధులను గ్రామాభివృద్ధికి వినియోగించకుండా, చేసి,అటు ప్రభుత్వ నిదులు కేటాయింపులు చేయనపుడు, ఈ నిర్వాసిత గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను తీర్చక పోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# అక్రిడేషన్ జీవోలో నిబంధనలు మార్చాలి

## – కలెక్టర్‌కు ఏపీయూడబ్ల్యూజే వినతి



**విజయనగరంటౌన్, ఏప్రిల్4 (ప్రభాత వార్త) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార శాఖ తరపున విడుదల చేసిన అక్రిడిటేషన్ల జీవోలో పలు అంశాలలో మార్పులు కోరుతూ, ముఖ్యంగా ఈ జీవోలో అతి పెద్దదైన ఏపీయూడబ్ల్యూజే వంటి పాత్రికేయ సంఘానికి ప్రాతినిధ్యం లేకుండా చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం కలెక్టర్ ఎ.సూర్యకుమారికి సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. పూర్తిస్థాయి కాలపరిమితితో అక్రిడిటేషన్లు అందజేయాలని, చిన్న పత్రికలకు ప్రతి మండలంలో వంద పత్రిక సర్క్యులేషన్ ఉండాలన్న నిబంధనను తొలగించాలని, అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో కొత్త కమిటీలు ఏర్పాటు ఆలస్యం అవుతుందని, అందువలన జూన్ వరకు అక్రిడిటేషన్ల గడుపు పొడిగించాలని వినతిపత్రంలో కోరారు. కొత్త జీవోలో అసంబద్ధ నిబంధనలను తొలగించి ఏపీ ఫైబర్‌లో టెలికాస్ట్ అవుతున్న ఛానెళ్ల విలేకరులకు, నిబంధనల మేరకు రిజిస్టర్ అయిన ఎలక్ట్రానిక్ మీడియాను కూడా గుర్తించి అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని ఈ వినతిపత్రంలో కోరారు. సంఘ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిమిలి అచ్యుతరావు, రాష్ట్ర కార్యదర్శి శివప్రసాద్, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం.ఎస్.ఎన్.రాజు, జిల్లా కార్యదర్శి పంచాది అప్పారావు, సీనియర్ నాయకులు ఎలిశెట్టి సురేష్, టి.రాధాకృష్ణ, మహాపాత్రో, వై.సుబ్బయ్య పంతులు, చక్రవర్తి, భరత్, గొట్టాపు త్రినాధ్, నాగరాజు, రవి, శర్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ వినతిపత్రాన్ని ప్రభుత్వానికి పంపుతామని కలెక్టర్ సూర్యకుమారి తెలిపారు.

**ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీకి కలెక్టర్ హామీ :**

విజయనగరం జిల్లాలోని ప్రైవేటు స్కూళ్లు, కళాశాలల్లో పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ సౌకర్యం కల్పించేందుకు కలెక్టర్ ఎ.సూర్యకుమారి హామీ ఇచ్చారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరపున మంగళవారం ఈమేరకు ప్రత్యేక వినతి పత్రాన్ని సమర్పించగా కలెక్టర్ స్పందించారు. జిల్లాలో పాత్రికేయుల పిల్లల వివరాలతో కూడిన జాబితాను అందజేస్తే సంబంధిత ప్రైవేటు యాజమాన్యాలతో మాట్లాడి గతంలో ఇచ్చినట్లే 50 శాతం ఫీజు రాయితీని కల్పించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈమేరకు తగు జాబితా రూపకల్పన చేస్తామని యూనియన్ నాయకులు తెలిపారు. జిల్లాలో ఇటువంటి ఫీజు రాయితీ కావలసిన పాత్రికేయులు తమ పూర్తి వివరాలు, పిల్లల విద్యా వివరాలు, విద్యా సంస్థల వివరాలను అందజేయడానికి గాను 9705346345 (గొట్టాపు త్రినాధరావు) 94941 65730 (వై.సుబ్బయ్య పంతులు)తో సంప్రదించాలని సంఘ రాష్ట్ర కార్యదర్శి శివప్రసాద్, జిల్లా కార్యదర్శి పంచాది అప్పారావు కోరారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

## – ఎమ్మెల్యేలు కడుబండి, బొత్స



**శృంగవరపుకోట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎనలేని కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య తెలిపారు. మంగళవారం జామి ఎల్లారమ్మ ఆలయ ప్రాంగణంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడుబండి, బొత్సలు ముఖ్య అతిథిలుగా పాల్గొని అనంతరం మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రాభివృద్ధితో పాటు అన్ని రంగాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి సీఎం జగన్ అధిక ప్రాధాన్యత కల్పించారన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్లీ వైసీపీపార్టీ విజయం సాధిస్తుందని సీఎంగా జగనన్నే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జామి ఎంపీపీ అరుణ, జడ్పీటీసీ గొర్లె సరయు, మండల పార్టీ వైసీపీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్ పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించాలి

## – పలు గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించిన వైసీపీ నాయకులు



**ఎల్.కోట, ఏప్రిల్4 (ప్రభాత వార్త) :** మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జడ్పిటిసి తూర్పాటి వరలక్ష్మి, జెసిఎస్ మండల ఇన్‌ఛార్జి యడ్ల కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. మండలంలోని కల్లేపల్లి, రేగ, మల్లివీడు, తామరపల్లి, గేదెలవాని పాలెం, గనివాడ సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులతో సమావేశాలు నిర్వహించి ప్రచారసామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ ఏప్రిల్ 7వ తేదీ నుంచి సచివాలయాల పరిధిలో ఇంటి ఇంటికి వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటి వద్ద సుమారు 15 నుండి 20 నిమిషాలు పాటు గడిపి ప్రచార సందేశాన్ని వివరించి వారి మద్దతు కోరాలన్నారు. గత ప్రభుత్వం కంటే వైసీపీ ప్రభుత్వ పాలనలో రానున్న రోజుల్లో ఇప్పటి కంటే ప్రజలకు మరింత మంచిజరుగుతుందనే కరపత్రాన్ని చదివి, దానిని ఆయా ఇంటి వారికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గడచిన నాలుగేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వ అధినేత సీఎం జగన్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని అమలు చేసిన సంక్షేమ పథకాలను గడపగడకు తీసుకువెళ్లి ప్రజలకు వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మేలును ప్రతి ఇంటి వారిని అడిగి తెలుసుకొని వారు చెప్పే సమస్యలను వినాలన్నారు. జగనన్న పాలనకు మద్దతు తెలిపేందుకు 8296082960 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఇంటి యజమానికి అభ్యర్థించాలన్నారు. ఏప్రిల్ 7వ తేదీ నుండి జరిగే సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు ద్వారా డోర్ టు డోర్ ప్రచారాన్ని మండల ఇన్‌ఛార్జ్‌లు పర్యవేక్షిస్తామన్నారు. కనుక ప్రతి ఒక్కరు పార్టీ గెలుపునకు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# రాజాం బార్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా మంజుల

**రాజాం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** రాజాం కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షురాలుగా సీనియర్ న్యాయవాది బి.మంజుల ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.రమణమూర్తి, ఎన్నికల అధికారి బి.పోలవరం వ్యవహరించారు.ఆమె ఎంపిక పట్ల సీనియర్ న్యాయవాదులు, మిగతా సిబ్బంది అభినందలు తెలిపారు.

# ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం



**దత్తిరాజేరు, ఏప్రిల్4 (ప్రభాత వార్త) :** కె.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు వి.సంతోషి రూప, స్రవంతి ఆధ్వర్యంలో ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలతో ఆరోగ్య కార్యక్రమాలు పట్ల సమీక్ష జరిపారు. వ్యాధినిరోధక టీకాలు, గర్భిణీల నమోదు, టీబీ, లెప్రసీ వంటి కార్యక్రమాల గురించి వివరించారు. ప్రజలకు మరింత ఎక్కువ సేవలు అందించాలని కోరారు. కిలారి యాప్ మొబైల్ అకాడమీ శిక్షణ గురించి తెలియజేసారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ డి.వి.గిరిబాబు హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, హెచ్ఎస్ కె.రత్నం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం ఏప్రిల్ 4, ప్రభాతవార్త



స్థానిక చిన్న వాల్తేరులోని శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మంగళవారం దర్శించుకున్నారు అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాల సందర్భంగా ఆయన పోలమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, వేద పండితులు మంత్రి అమర్నాథ్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి అమర్నాథ్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మంత్రి అమర్నాథ్‌ను వేదపండితులు ఆశీర్వదించి ప్రసాదం వస్త్రాలను బహుకరించారు. మంత్రి అమర్నాథ్‌తో పాటు విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ పీవీ సురేష్ వేధింపులపై సీపీ, జీవీఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు




విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

స్థానిక 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ తన దుకాణం వద్దకు వచ్చి వేధిస్తున్నారని అతనిపై సీపీ జీవీఎంసీ కమిషనర్లకు ఫిర్యాదు చేసినట్టే మల్కాపురం ప్రాంతానికి చెందిన ములగాడ కనకరాజు తెలిపారు. ఈమేరకు మంగళవారం డాబాగార్డెన్స్ వీజెఎఫ్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా 60వ వార్డు శ్రీహరిపురం, గాంధీ మార్కెట్ చింత చెట్టు దగ్గర చెప్పులు, బ్యాగులు కట్టుకుని జీవనం సాగిస్తున్నానని తెలిపారు. చెట్టు దగ్గర ఎండకు అడ్డుగా జై.భీమ్ బ్యాగ్ వర్క్స్ అని ఒక బ్యానర్ పెట్టుకున్నానని బ్యానర్ పై ఒకవైపు బీఆర్ అంబేద్కర్‌ఫోటో మరో వైపు బాబు జగజీవన్ రావు ఫోటోలు వేయించానన్నారు. స్థానిక వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్, షాపు దగ్గరికి అనేకసార్లు ఎన్నికలు ప్రక్రియలో భాగంగా వచ్చి కూర్చునేవారని గుర్తు చేశారు. అయితే తాను పెట్టిన బ్యానర్‌లో సురేష్ ఫోటో ఎందుకు వేయించలేదని అతిని ఫోటో ఉన్న బ్యానర్ పెట్టకపోతే షాప్ తీయించి వేస్తానని బెదిరించారని ఆయన ఆరోపించారు. ఈ తరుణంలో గతనెల 29న రాత్రి షాప్ తొలగించమని ఎటు వంటి నోటీసు ఇవ్వకుండా సచివాలయం సిబ్బంది చెప్పడమే కాకుండా వ్యక్తులు ప్రైవేట ప్రాక్టీస్‌తో వచ్చి తాను కట్టుకున్న సరదా తొలగించారని తెలిపారు. షాపుల దగ్గర డబ్బులు వసూలు చేయడం అక్రమ దందా కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దళితడు అయిన తనకి తన కుటుంబానికి కార్పొరేటర్ పివి సురేష్ నుంచి రక్షణ కల్పించి న్యాయం చేయలని సదరు విషయమై పోలీస్ కమిషనర్ జీవీఎంసీ కమిషనర్‌కి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కాకర రమణ అరుంధతి సేవా సంఘం అధ్యక్షులు కుటుంబరావు, జై భీమ్ మయూత్ ప్రధాన కార్యదర్శి అనపర్తి సైదా సుదర్శన్, సహాయ కార్యదర్శి ఎం త్రినాథ్, బడుగు బీమ్‌జీ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పోలమాంబ అమ్మవారి మహోత్సవం

### అమ్మవారిని దర్శించుకున్న మేయర్ దంపతులు



ఆరిలోవ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

14 గ్రామాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి చూపులు నగర ప్రజల పై ఉండాలని వేడుకున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తూర్పు నియోజకవర్గం పరిధిలోగల ఉన్న పలు ఆలయాలకు వెళ్ళి అమ్మవారిని మేయర్ దంపతులు దర్శించుకున్నారు. స్థానిక 12వ వార్డు పెదగదిలి గ్రామంలో వెలిసిన పోలమాంబ అమ్మవారి జాతర మహోత్సవం ఆలయ చైర మ్‌న్ బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేయర్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రేత్యక పూజల్లో పాల్గొన్ని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు పెదగదిలి గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, జాతర మహోత్సవం విజయవంతంగా జరిపిస్తున్నందుకు ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యక కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్‌సీఎల్ జిగ్సాకి దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ప్రముఖ ఎడ్యుటెక్ కంపెనీ హెచ్‌సీఎల్ భారత దేశపు ప్రీమియర్ క్రిటికల్ రీజనింగ్ ప్లాట్‌ఫామ్ హెచ్‌సీఎల్ జిగ్సా 4వ ఎడిషన్ కోసం దరఖాస్తులు తెరిచామని వెల్లడించారు. అగ్రగామి ప్రాబ్లమ్ సాల్వర్స్ కమ్యూనిటీ ని నిర్మించే లక్ష్యంతో ప్రతినిధి వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా విజేతలకు మల్టీ లేయర్ ఇవాల్యుయేషన్ ప్రక్రయతో బహుమతులు అందజేస్తామన్నారు. కాన్సెప్ట్ వల్ థంకింగ్ వాస్తవ ప్రపంచపు సమస్యలు సవాళ్ల పై దృష్టి సారించడంతో పాటు పాఠశాల విద్యార్థులను గ్రేడ్ 6నుంచి 9 వరకూ అత్యంత కీలకమైన క్రిటికల్ థంకింగ్ కమ్యూనికేషన్‌లో పరిశీలిస్తుందని ఆసక్తి గలిగిన విద్యార్థులు లేదా పాఠశాలలు హెచ్‌సీఎల్ జిగ్సా వద్ద జూలై 31 2023 లోపుగా నమోదు చేసుకుని పోటీలో పాల్గొనవచ్చునన్నారు. 12 లక్షల రూపాయలను విజేతలకు బహుమతులుగా అందజేస్తామని దీనితో పాటు హెచ్‌సీఎల్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ వద్ద అభ్యసించే అవకాశము లభిస్తుందన్నారు.

## ఘనంగా జాన్‌వెస్లీ జన్మదిన వేడుకలు

### వివేకానంద సంస్థలో అన్నదానం



జగదాంబ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ క్రిస్టియణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ జాన్‌వెస్లీ జన్మదినోత్సవం సందర్భంగా కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సనపల రవీంద్రభరత్ ఆధ్వర్యంలో స్వామివివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వద్ద ముఖ్యఅతిధిగా మాజరైన స్థానిక ఎమ్మెల్యే వాసుపల్లిగణేష్‌కుమార్ చేతుల మీదుగా వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీతో పాటు సుమారు 300 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కమిట్మెంట్‌తో పార్టీకి పనిచేసే నాయకులలో జాన్‌వెస్లీ ముందు ఉంటారని, అందుకే ఆయనంటే అభిమానంగా ఉంటామని ఈ పుట్టినరోజు వేడుకలకు హాజరై కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. జాన్‌వెస్లీ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను మూడురోజుల ముందునుంచే తన అభిమానులు చాలా సేవా కార్యక్రమాలతో చేస్తున్నందుకు ఎప్పుడూ రుణపడి ఉంటానని వైయస్‌జగన్మోహన్‌రెడ్డి అడుగుజాడల్లోనే ఎప్పుడు పార్టీకి విధేయుడు గానే మెలుగుతానని అందుకు అనుగుణంగానే సేవా కార్యక్రమాలు ఎప్పుడు ముందుంటానని అన్నారు. స్వామివివేకానంద సేవా సంస్థ ఎప్పుడూ మంచి కార్యక్రమాల్ని చేస్తుందని, ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన రవీంద్రభరత్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అనూరాధ, యువజన విభాగం రాష్ట్రకార్యదర్శి ఎం.రమేష్, యువనాయకులుకంటిముచ్చుసాగర్, కందుల అమర్నాథ్,సిహెచ్‌నూకరాజు, సిహెచ్ ఈశ్వరరావు, సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు, జాన్‌వెస్లీ అభిమానులు పాల్గొన్నారు.

## నేడు బాబూ జగజ్జీవన్‌రామ్ 116వ జయంతి

జగదాంబ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



భారత ఉపరాష్ట్రపతి, రాజకీయ దురంధరుడు, నిమ్నజాతులకు రాజ్యాంగపరంగా రాయితీలు అమలుచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబుజగజ్జీవన్‌రామ్ 116వ జయంతి కార్యక్రమాన్ని డాబాగార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రం కాన్ఫరెన్స్ హాల్లో ఉదయం 5వ తేదీ ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్టు రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్, విశాఖపట్నం జిల్లాకోర్టుఎస్సీ,ఎస్టీ న్యాయవాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు వాగుపల్లిచిన్నారావు, ప్రధానకార్యదర్శి దేవుడు తెలిపారు. ఆ సభలో పలువురు ప్రముఖులు ప్రసంగిస్తారన్నారు. కావున ఎస్సీ, ఎస్టీ న్యాయవాదులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## గీతం అధ్యాపకులకు కురసెర వర్క్‌షాప్


రుషికొండ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త




ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల నిపుణనుల వివిధ కోర్సులపై రూపొందించిన ఆన్‌లైన్ శిక్షణ మాధ్యమం కురసెరలో నేర్చుకున్న అంశాలను గీతం విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న కోర్సులలో ఏ విధంగా అనుసంధానం చేయవచ్చు అనే అంశంపై విశ్వవిద్యాలయ అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జివి ఆర్ శర్మ తెలిపారు. ఇప్పటికే గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో దీనిపై వర్క్‌షాప్ లను నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. కురసెర తో గీతంకు గల అవగాహన ఒప్పందం ద్వారా అధ్యాపకులకు, విద్యార్థులకు దాదాపు 3వేల ఆన్‌లైన్ కోర్సులను అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కోర్సుల ద్వారా వృత్తి నైపుణ్యాలను ఏ విధంగా మెరుగుపరుచుకోవచ్చో విద్యార్థులకు తెలియజేస్తామన్నారు. కాగా దీనిపై మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో గీతం అకడమిక ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్ డాక్టర్ మంజులరావు, డాక్టర్ సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలమాంబ అమ్మవారి జాతర

ఆరిలోవ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డు సంజయ్‌గాంధీకాలనీలో శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారి జాతర ఆలయ ధర్మకర్త కంచుమూర్తి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. వేకువజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. పసుపు, కుంకుమ, చీర అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. విఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల వెంకటరావు, వార్డు కార్పొరేటర్ ఉమ్మడి స్వాతిదాసులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పూలదండలతో వాళ్ళకు ఘనస్వాగతం పలికారు. సాయంత్రం ఆలయ ప్రాంగణం వద్ద నిర్వహించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆరిలోవ పోలీసులు ఆలయం వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు.

## అనాధ గృహానికి పారిశుధ్య కిట్లు పంపిణీ



ఆరిలోవ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

ఇందిరానగర్‌లో ఉన్న ఆనందమార్గ అనాధగృహంలో పిల్లలకు 'గేవ్ అండ్ సేవ్ మెని' టీమ్ పౌష్టకాహారం, పరిసరాలు పరిశుభ్రతపై మంగళవారం అవగాహన కల్పించి పారిశుధ్యానికి అవసరమైన ఆధునిక కిట్లు అందజేశారు. నగరంలో ఆసుపత్రిలో పేద రోగులకు ఆర్థిక సహాయం అందించడం, ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన పేద రోగులకు నిత్యవసర వస్తువులు అందించడం, రక్తదానం, ఆనాధ గృహాలకు సామాగ్రిని సమకూర్చడంతో పాటు చిన్నపిల్లల్లో పలు విషయాల్లో చైతన్యాన్ని కలిగిస్తున్నారు. అనాధ గృహాల్లో పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని పొందడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు, పోషకాహారం గురించి వివరిస్తూ వాటికి సంబంధించిన కొన్ని కిట్లు పంపిణీ చేస్తున్నారు.

## కరకచెట్టు పోలమాంబ ఉత్సవాల్లో పిల్లలకు పాల సరఫరా

### ప్రారంభించిన ఎస్సీపిసిఆర్ సభ్యుడు సీతారాం

జగదాంబ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



కరకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ ప్రాంగణంలో క్యూలైన్లలో దర్శనానికి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో వచ్చే చంటిపిల్లల సౌకర్యార్థం ఆలయ అధికారులు ఏర్పాటు చేసిన చంటి పిల్లలకు వేడిపాలు, బిస్కెట్లు పంపిణీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం చేతుల మీదుగా ప్రాంభించారు. ఇటీవల రా ష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా సూచించినట్టు క్యూలైన్లలో తల్లిపాలు అందించే ప్రత్యేక గదులు, మెడికల్‌క్యాంప్‌లో పిల్లల వైద్య నిపుణులు ఏర్పాటు ప్రతే యక అంబులెన్స్, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక క్యూలైన్ల ద్వారా ప్రవేశంపై నిశితంగా పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణకమిషన్ సూచనల మేరకు పిల్లలకు ఉపయుక్తమైన ఏర్పాట్లు చసిన దేవస్థానం పాలక మండలి చైర్మన్ పి.శంకర్రెడ్డి, కార్యనిర్వహణ అధికారి సురేష్‌బాబా, పాలకమండలి సభ్యులకు కమిషన్ తరపున సీతారాం కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా డా.బిఆర్ అంబేడ్కర్ వివాహ దినోత్సవం

### పేదమహిళలకు చీరలు పంపిణీ

జగదాంబ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



నగర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తూరి వెంకటరావు ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ వివాహ దినోత్సవం (ఆనాడు 4.4 1908)ను ఘనంగా నిర్వహించారు. పేదబడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆలోచనలు, ఆశయాలు అందరికి ఆచరణయోగ్యం అని ఆంధ్రా యూనివర్శిటి లా కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ వివల్ వియలక్ష్మి పేర్కొన్నారు. ఇప్పటి వరకు బాబాసాహెబ్ అంబేడ్కర్ జన్మదినం, వర్ధంతులు మాత్రమే అందరికి తెల్సునని, ఆయన వివాహ దినోత్సవం ఎవ్వరికి తెలియదని, అటువంటి కార్య క్రమాన్ని ఏర్పాటు చేసిన కస్తూరి వెంకటరావును అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గొంప గోవింద్‌రాజు, రాష్ట్ర కాంగ్రెస్ అధికారప్రతినిధి, సుప్రీంకోర్టు న్యాయవాది వజ్జిపర్తి శ్రీనివాసరావు, 30వ వార్డు ప్రెసిడెంట్ మాడుగుల సత్యనారాయణ, 37వ వార్డు కాకార అప్పారావు, మూల వెంకటరావు,రుత్తల శ్రీరామమూర్తి, గాధం మహేష్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేవిబి, ఎస్‌బిఐ లైఫ్‌తో భాగస్వామ్యం

విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

కరూర్ వైశ్యా బ్యాంక్ ఎస్బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్‌తో తమ బీమా పథకాలను బ్యాంకు శాఖల ద్వారా మార్కెట్ చేయడానికి ఒక ఏర్పాటును కుదుర్చుకుంది ఇటీవల చెన్నైలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. అర్బన్, సెమీ అర్బన్ రూరల్ లోకేషన్‌లతో బలమైన ఉనికిని కలిగి బ్యాంక్ దక్షిణాదిలో ఒక ప్రదాన బా ్యంకు. భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన బీమా కంపెనీలలో ఒకటైన ఎ యస్ బీ ఐ లైఫ్ ఇన్సూరెన్స్ తన పథకాలను మార్కెట్ చేయడానికి బ్యాంక్ బలాన్ని ఉపయోగించుకుంటుంది. కరూర్ వైశ్యాబ్యాంక్ ఎండి బి రమేష్‌బాబు ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ హెడ్ మహేష్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా తమ వినియెగదారులకి ఎంతో మేలు జరగుతుంది అన్నారు.

## శ్రీపోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ గౌతమిశాలి



అనకాపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమిశాలి విశాఖపట్నం, కైలాసగిరి ఆర్మ్‌డ్ రిజర్వ్ మైదానంలో ఉన్న పోలమాంబ అమ్మవారిని రాజరాజేశ్వరి దేవిని దర్శించుకున్నారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ దేవాలయం వార్షిక పండుగకు ఆహ్వానం మేరకు పూర్ణకుంభంతో జిల్లా ఎస్పీని ఆహ్వానం పలికిన ఆర్మ్‌డ్ రిజర్వ్‌డిఎస్పీ పి.నాగేశ ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అనంతరం పోలమాంబ అమ్మవారి తీర్థప్రసాదాలను జిల్లా ఎస్పీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, సతీష్, ఎంటిఐలు నాయుడు, ఆదినారాయణ తదితరఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మవారిని దర్శించుకున్న నగర మేయర్ దంపతులు

విశాఖపట్నం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



గ్రామాల ఆరాధ్యాదైవం శ్రీకరకచెట్టు అమ్మవారి చల్లని చూపులు నగర ప్రజలపై ఉండాలని వేడుకన్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. మంగళవారం నగర మేయర్ దంపతులు కనకమాంబ పోలమాంబ వార్షిక మహోత్సవం సందర్భంగా పెదవాల్తేరు లోని కరకచెట్టు పోలమాంబ అమ్మవారు దేవాలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సురేష్‌బాబా, చైర్మన్ పి శంకరెడ్డి, ఆలయ పూజారులు మేయర్‌దంపతులకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం తీర్థప్రసాదాల తోపాటు అమ్మవారి చిత్రపట జ్ఞాపకను మేయర్ దంపతులకు అందించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ భక్తుల కోర్కులు తీర్చే కల్పవల్లి పెదవాల్తేరు కరకచెట్టు అమ్మవారి ఆమె చూపలు నగర ప్రజలపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. దేవాదాయ శాఖ అన్ని ఏర్పాట్లు ఘనంగా చేసిందని భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ధర ్మకర్త మండలి సభ్యులు అన్ని విభాగాల అధికారులనుసమన్వం చేసుకొని పనిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పోలీస్ శాఖ పోలీస్ జీవీఎంసీ సంయుక్తంగా ట్రాఫిక్ నియంత్రణలోనూ పారిశుద్ధ్యం తాగునీటి సమస్య రాకుండా చూసిందన్నారుజ ఈకార్యక్రమంలో ధర్మకర్తలు మంగరాజు, నైటమ్మ, కృష్ణమోహన్, నాగమణి, భారతి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవిందా తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో మహిళా టెక్ మేకర్స్ సమావేశం



రుషికొండ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా వివిధ రంగాలకు చెందిన మహిళా టెక మేకర్స్ మంగళవారం సమావేశం అయ్యారు. విశాఖతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల నుంచి 350మంది మహిళా ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. మహిళా టెక్ మేకర్స్ విశాఖ ప్రతినిధి పి ఉషారమణి, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) ప్రొఫెసర్ ప్రభావతి స్కూల్ ఆఫ్ ఫిజియోథెరపి డైరెక్టర్ మాధురికాశీ, ప్రముఖ కేన్సర్ పరిశోధకుడు డాక్టర్ మళ్ళ రామారావు, బ్రెయిన్ మేజ్ సంస్థ వ్యవస్థాపకుడు వి ప్రద్యుమ్న తదితరులు పాల్గొనిమహిళలకు సంబంధించి శారీరక మానసిక ఆరోగ్యం రొమ్ముకేన్సర్ వివిధ రకాల వత్తిడులను ఎదుర్కొనే విధానాలు తదితర అంశాలపై చర్చించారు.

## పింఛన్ల పంపిణీ

గాజువాక, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



జీవీఎంసీ 72వ వార్డు కర్ణవానిపాలెం సచివాలయం పరిధిలో వార్డు వైసీపీ ఇంచార్జి సిరట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల



దేవన్‌రెడ్డి హాజరయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అర్హులైన వారంతా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు నాయకులు మధుసూధన్‌రెడ్డి, వాసవి నాయుడు, మధు, ధనలక్ష్మి, ఆదిలక్ష్మి, నాగమణి, కార్యకర్తలు, జీవీఎంసీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పన్నుల భారంతో ప్రజలు సతమతమవుతున్నారు :తోట రత్నం

గాజువాక, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



పన్నుల భారంతో ప్రజలు సతమతమవుతున్నారని విశాఖ టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు తోట రత్నం అన్నారు. రైతు నేస్తం, ఆసరా వంటి పథకాలు సక్రమంగా జరగడం లేదని వంద మందిలో 10నుంచి 15మందికి మాత్రమే అందుతున్నాయని రాష్ట్రంలో ఎవరూ కూడా జగనన్న పాలనతో విసిగిపోయి ఉన్నారన్నారు. రాష్ట్రంలో పాలన ఎంత అధ్వానంగా ఉందో తెలుస్తుందని ప్రజల పై పన్నుల భారం ఎంత గానో పడుతున్నాయన్నారు. కార్యక్రమంలో వీరుబాబు, నూకరాజు, పూర్ణ, వరలక్ష్మి, కుమారి, శ్యామల, రాణి, మణి, భవాని, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో వ్యాసరచన పోటీలు

గాజువాక, ఏప్రిల్ 4, ప్రభాతవార్త



షీలానగర్ అయ్యప్ప ఆలయంలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శ్రీమణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో సుమారు 3వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి జీవిత చరిత్ర అనే అంశం పై వ్యాసరచన పోటీలు జరిగాయి. విజేతలైన విద్యార్థులకు బుధవారం స్వామి వారి జన్మదినం సందర్భంగా బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చరపాక నాగార్జునరాజు, నంబారు రాజు, బొడ్డు చినఅప్పలస్వామి, శీలంశెట్టి విశ్వేశ్వరరావు, నూకునాయుడు, అప్పలరాజు, భద్రాచలం, మారాడని శ్రీనివాసరావు, జాక్క కొండలరావు పాల్గొన్నారు.

## పెద్దమనసుతో పేదలను ఆదుకుంటున్న సర్వహిత ట్రస్టు



అగనంపూడి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

కొత్త రాసాలమ్మ కాలనీలో నివసిస్తున్న ముగ్గురు నిరుపేదలు వృద్ధాప్యంతో బాధ పడుతున్న సర్వహిత చారిట బుల్‌ట్రస్టు ఫింఛనుదార్లుకు ఉక్కు అధికారి, ట్రస్టు డైరెక్టర్ ఎం.ఉమామహేశ్వరరావు ఆర్థికసహాయంతో ముగ్గురికి నెలకు సరిపడా నిత్యావసరాలతో పాటు రూ.1000లు నగదు, కొత్త వస్త్రాలు కూడా అందజేశారు. విశాఖ ఉక్కు అధికారిగా విధుల్లో కూడా ఉత్తమ సేవలందిస్తూ సమాజంలో కూడా నిత్యం పేదలకు ఏదో ఒకసేవ చేయడంతోపాటు తన సొంతనిధులు వెచ్చించి స్వచ్ఛంద సేవల్లో కూడా పాలుపంచుకోవడం ఉమామహేశ్వరరావు సేవలను ఈ సందర్భంగా ట్రస్టు రపతినిధులు అభినందించారు. ఈ పంపిణి కార్యక్రమంలో ట్రస్టు వ్యవస్థాపకుడు గుడేసుశీల, గజేంద్రరావు, ప్రధానసలహాదారు పట్టా రామఅప్పారావు, ప్రధాన కార్యదర్శి శీరంశెట్టి గోవిందరావు, ట్రస్టు ప్రతినిధులు కడిమి హనుమంతరావు, పొనగంటి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

10th page©©©:Layout 1 05/04/23 1:19 AM Page 1



## 7 నుండి జగనన్న నువ్వే మా నమ్మకం

### జగనన్న నువ్వే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభం



పద్మనాభం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలంలో ఉన్న వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో ఈనెల 7 నుండి జగనన్న నీవే మా నమ్మకం జగనన్న నీవే మా భవిష్యత్తు కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సమావేశానికి విచ్చే సిన పద్మనాభం మండలంలోని వైఎస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయం కన్వీనర్ గృహ సారదలకు కార్య క్రమం ఉద్దేశించి ఎంపీపీ రాంబాబు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలను అనుసరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. పద్మనాభ జడ్పిటిసి సుంకర గిరిబాబు పలువురు సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

## మాజీ కె.ఎస్.ఆర్.ఆశయ సాధనకు కృషి చేద్దాం :మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

### 51వ జయంతి పురస్కరించుకొని కిడారి ఘననివాళి



పాడేరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అరకు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు జయంతి సందర్భంగా పాడేరు కేఎస్ఆర్ ఘాట్ వద్దకు తనయుడు, మాజీ మంత్రికిడారి శ్రావణ్ కుమార్ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కుటుంబ సభ్యులతో వెళ్లి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం జై కిడారి అమర్ రహె అమర్ రహే కిడారి సర్వేశ్వరరావు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అరకు ఇన్‌చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ అరకు నియోజకవర్గంలో అభివృద్ధి చేయడానికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయే నాయకుడు కిడారి సర్వేశ్వరరావు అన్నారు. గిరిజన ప్రాంతాన్ని అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, టీడీపీ నాయ కులు అచ్చిబాబు, మురళి, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## అరకు మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు ఘన నివాళి



పాడేరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అరకుమాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావు 51వ జయంతి పుర స్కరించుకొని పాడేరు కేఎస్ఆర్ ఘాట్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు పూలదండ సమాధి వద్ద ఉంచి నివాళి అర్పించారు. కిడారికి నివాళులు అర్పించిన వారిలో అడ్డుమండ ఎంపిటిసి శెట్టి మహేష్, టిడిపి నాయకులు సమిరెడ్డి నాగ అబ్బాయి, డుంబరి విశ్వనాథం, పప్పు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో భారీ వర్షం

పాడేరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

పాడేరు పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో పాడేరు పట్టణంలో ఉన్న డ్రైనేజీలు, రహదార్లపై నుంచి వర్షం నీరు ప్రవహించింది. భారీ వర్షంతో పాడేరు పట్టణం చల్లబడింది. సుమారు గంట వరకూ కురిసిన ఈ వర్షంతో ప్రజలు ఊరట చెందారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికే వైఎస్సార్ ఆసరా

### ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే ధనలక్ష్మి

### -ఎమ్మెల్యేను అడ్డగించిన గిరిజన సంఘాలు



కూనవరం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

మహిళలకి లబ్ధి చేకూరే పథకాలు జగనన్న ప్రభుత్వం అమలు చేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు అదనంగా ఎన్నో సంక్షేమ పథకాలు ఈ ప్రభుత్వం అందిస్తుందని రంపచోడవరం శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మంగళవారం కూనవరం మండలం కోతుల గుట్ట వద్ద మూడవ విడత వైఎస్సార్ ఆసరా పంపిణీ సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. కూనవరం మండ లంలో నాలుగు కోట్ల అప్పు ఉండేదని, మూడు సంవత్సరాలుగా మూడు కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందని, ఇక నాలుగవ సంవత్సరం కోటి రూపాయల రుణమాఫీ చేయడం జరుగు తుందని ఆమె అన్నారు. నియోజకవర్గంలో రూ.80 కోట్ల డ్వాక్రా రుణమాఫీ అమలు చేసిన ముఖ్య మంత్రి జగనన్న అని కొనియాడారు. ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్ బిచ్చుడి మురళి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయ కులు ఆవుల మరి యాదాస్, జడ్పిటిసి గుజ్జా విజయ, ఎంపీపీ పాయం రంగమ్మ, ఎంపీటీసీ అనంత లక్ష్మి, మండల కార్య దర్శి ఆల్లూరి కోటయ్య, మేరీ కార్పొరేషన్ డైరెక్టర్ దీకొండ గంగాధరరావు, వెలుగు ఏపీఎం సిబ్బంది, డ్వాక్రా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను అడ్డంగించిన గిరిజన సంఘాలు..**

బోయ, వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న తీర్మానాన్ని రద్దు చేయాలని ఆదివాసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిని అడ్డగించారు. రోడ్డుపై గిరిజనులు బైఠాయించి అడ్డు కోవడం జరిగింది. గిరిజన సంఘాల నాయకులు, ఎమ్మెల్యే ధనలక్ష్మి మధ్య కొంతసేపు వాగ్వాదాలు జరిగాయి. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా పోలీసులు అక్కడ గట్టి బందోబస్తు నిర్వహించారు.

## 6 కేజీల గంజాయి పట్టివేత



మోతుగూడెం/చింతూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

చింతూరు పోలీసులు మంగళవారం పోలీస్ స్టేషన్ ఎదురుగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తులను పట్టుకున్నారు. వాహనంపై తీసుకెళుతున్న ఆరు కేజీల గంజాయిని కనుగొన్నారు. ముద్దాయిల గురించి ఎస్ఐ శ్రీనివాస్ వివరిస్తూ కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన కోట జగదీష్, పశ్చిమగోదావరి జిల్లా పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామానికి చెందిన కాకి గౌతమ్ జోష్ పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకి చెందిన కాకర్ల పద్మభూషణ్ అనే వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారు ప్రయాణించే ద్విచక్ర వాహనం 6 కేజీల గంజాయిని, ఒక సెల్ ఫోనును సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వీరికి గంజాయి విక్రయించిన ఒక వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. ముద్దాయిలు దారకొండ నుండి విజయవాడ గంజాయి తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. వీరిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

## ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



అరకులోయ, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

అరకులోయ ఏరియా ఆసుపత్రిలో మంగళ వారం స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, దివంగత నేత కిడారి సర్వేశ్వరరావు 51వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం టీఎన్ఎస్ సెల్ అధ్యక్షులు రత్నరాజు నేతృత్వంలో తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యామ్ ఆధ్వర్యంలో రోగులకు రొట్టెలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రత్నరాజు, కిల్లో శ్యాం మాట్లాడుతూ దివంగత నేత 51వ జయంతి సందర్భంగా ఆసుపత్రి లో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు మన మధ్యలో లేనప్పటికీ, ఆయన అడుగుజాడల్లోనే తెలుగు తమ్ముళ్లకి ఆదర్శనీయుడని, ఎంతోమందికి ఆయన స్ఫూర్తిదాయకమని అన్నారు. కిడారి హయంలో నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు జరిగా యన్నారు. కాగా తమ ప్రియ నాయకుడు, దివంగత నేత కిడారి సర్వేశ్వరరావు తనయుడు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతున్నట్లు చెప్పారు. ఈ కార్య క్రమంలో టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిల్లో సాయిరాం, గుండన్న, తిరుపతి పాల్గొన్నారు.

## కోమల్లపూడిలో పట్టపగలు చోరీ

### 13 తులాల బంగారం 36 తులాల వెండి, నగదు మాయం



మాడుగుల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

బుచ్చయ్య పేట మండలం కోమలపూడి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం చోరీ జరిగింది. 13తులాల బంగారంతో పాటు 18,500 వేలు నగదు చోరీకి గురయ్యాయి. ఈ మేరకు బుచ్చయ్య పేట ఎస్ఐ కుమార్ స్వామి అందించిన సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పాము రాము ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఆయనకి అత్తవారి ఇంటి దగ్గర వ్యవసాయం ఉండడంతో రాము అతని భార్య మంగళవారం ఉదయం వ్యవసాయ పనులు నిమిత్తం గారెలు వెళ్లిపోయారు. వారు ఇంటి దగ్గర లేని సమయం చూసి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి అలమరలో ఉన్న ఇంటి తాళం తీసి లోపలకు ప్రవేశించి బీరువాలో ఉన్న ముడుపుచ్చిన తులాల తాడు నక్లీస్ ముదుతలలు చెవి రింగులు తులం ఎత్తు గొలుసులు తులం చైను రెండు తులాలు ఉంగరం తులం బొట్టు తులం మొత్తం 13 తులాల బంగారం 18 తులాల వెండి పట్టీలు మొత్తం 36 తులాల వెండి 18500 నగదు చోరీకి గురయ్యాయి. రాము కుమారుడు స్కూల్ నుంచి ఒంటిగంట సమయంలో ఇంటికి వచ్చే చూసే సరికి ఇంటి తలుపులు తీసి బీరువాలో బట్టలు బయట ఉండటం గమనించి వెంటనే తండ్రి రాముకి ఫోన్ చేయగా రాము హుటాహుటిన వచ్చి ఇంట్లో దొంగలు పడ్డారని గుర్తించారు. స్థానిక ఎస్సై కుమారస్వామికి సమాచారం అందించడంతో ఎస్సై తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీమ్ కూడా సంఘటన స్థలం చేరుకుని పరిశీలించారు.

## స్వర్గీయ కిడారి ఆశయ సాధనకు కృషి చేద్దాం : మాజీ మంత్రి కిడారి

### ఘనంగా 51వ జయంతి వేడుక



అరకులోయ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే, తన తండ్రి కిడారి సర్వేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. మంగళవారం స్థానిక ప్రైవేటు అతిథి గృహం వద్ద టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇన్ చార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కిడారి సర్వేశ్వరరావు 51వ జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ అరకు నియోజకవర్గంను అభివృద్ధి చేయడానికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు భవిష్యత్, తరాలకు గుర్తుండిపోయే నాయకుడు కిడారి సర్వేశ్వరావని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు సివేరి అబ్రహం మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు మన మధ్యలో లేరన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. దివంగత నేతలు కిడారి సర్వేశ్వరరావు, తన తండ్రి సివేరి సోమలు మన్య ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని చెప్పారు. అంతకు ముందు స్వర్గీయ కిడారి సర్వేశ్వర రావు చిత్రపటానికి మాజీమంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌తో పాటు, పార్టీ ప్రముఖులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలుగు యువత నాయకుడు కిల్లో శ్యాం, స్థానిక సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, శెట్టి బాబురావు, దారెల సర్పంచ్ పాండురంగ స్వామి, హుకుంపేట మండల అధ్యక్షులు కొర్రా తులసీ రావు, అనంతగిరి మండల అధ్యక్షులు బుజ్జి బాబు, పెదబయలు ప్రధాన కార్యదర్శి వంతాల నాగేశ్వరరావు, డుంబ్రిగుడ మండల అధ్యక్షులు తుడము సుబ్బా రావు, పెదబయలు మాజీ ఎంపీపీ వి కొండయ్య, మాజీ జడ్పీటీసీ కూన రమేష్,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనై జర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ బాకూరు వెంకటరమణ రాజు, పైడిరాజు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, తామర్ల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు, తేడబారికి ఆనంద్, ద్రౌపతి, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కమిడి సుబ్బారావు, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శులు ఎన్ సుందరరావు, నారంజి ప్రసాద్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రమేష్, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, రైతు సంఘం అధ్యక్షులు కూడా భూషణం రావు, టిఆన్‌టియుసి ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ కో ఆపరేటివ్ డైరెక్టర్ భాస్కర్ రావు, మాజీ సర్పంచులు చటారి వెంకటరాజు, కొర్రా ఆనంద్, టీడీపీ సీనియర్ నాయ కులు, రెహమాన్, దొన్ను, కామేశ్వరారావు, టీడీపీ మహిళా నాయకులు సాగర, సత్యవతి, సివేరి ఇచ్చావతి, చిన్ని తదితరులు టీడీపీ నాయకులు అభిమానూలు పాల్గొన్నారు.

## ఘనంగా చెట్టి వినయ్ పుట్టినరోజు వేడుకలు



అరకులోయ ఏప్రిల్ 4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ నియోజకవర్గ పరిధిలో మంగళ వారం వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తనయుడు చెట్టి వినయ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా అరకులోయ నియోజకవర్గం ఆరు మండలాల్లో వైసిపి యువజన నాయ కులు, పార్టీ ఇతర నాయకులు, అభిమానులు కార్యకర్తలు యువ నాయకుడు చెట్టి వినయ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకొని తమ శుభాకాంక్షలు తెలిపారు. 32వ సంవత్సరంలో అడుగుపెట్టిన చెట్టి వినయ్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి, ఉన్నత స్థానంలో నిలవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. కాగా అరకులోయ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో వైసిపి నాయకులు లబుడు బారికి కిరణ్ కుమార్, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పాడి రమేష్, ఎల్బీ భీమరాజు, పద్మశాలి చేనేత విభాగం (బిసి) అల్లూరి జిల్లా అధ్యక్షులు గెద్దం నరసింగ రావు, అల్లూరి జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ మొస్య రంజిత్ కుమార్, కోటి, పార్టీ నాయకులు ఎం.బాలరాజు, సోమేశ్వరరావు, పంచాడి తిరుపతి, జన్ని నరసింహా మూర్తి, జన్ని అర్జున్, గురుమూర్తి, కృష్ణ, గణేష్, జగన్, రాము, అజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి మునిసిపాలిటీని సందర్శించిన రీజినల్ డైరెక్టర్ నాగరాజు



యలమంచిలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ మంగళవారం మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ నాగ రాజు సందర్శించారు. ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ వీరయ్య శానిటేషన్ అధి కారి శ్రీనివాస్‌తో సమావేశమయ్యారు. గత నెలలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా ఇద్దరు కౌన్సిలర్లు కలిసి గతంలో పంపిణీ చేసిన డస్ట్ బిన్‌లు వ్యవహారంపై విచారణ చేపట్టాలని కోరుతూ కమి షనర్‌కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫిర్యాదు మేరకు మంగళవారం రీజనల్ డైరెక్టర్ నాగరాజు సంబంధిత అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీజనల్ డైరెక్టర్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలుసుకొని మున్సిపల్ వైస్ చైర్మన్‌లు గుప్తా బెజవాడ నాగేశ్వరరావులు మరోసారి ఇదే వ్యవహారం గురించి ఆర్‌డికి ఫిర్యాదు చేశారు. మున్సి పాలిటీలో తడి-పొడి చెత్త ప్రమాదకరమైన చెత్త డస్టర్ బిన్నులు ప్రజలకు సక్రమంగా పంపిణీ చేశారా లేదా తదితర అంశాల గురించి ఉన్నతాధికారులు లోతుగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం

### పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు



మాడుగుల, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

కే.కోటపాడు మండలం గొల్లలపాలెం గ్రామంలో శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండుగ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ ఉత్సవానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొని అమ్మవారిని దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా డిప్యూటీ సీఎం వీక్షించారు. తదుపరి కమిటీ సభ్యులు ఉప ముఖ్యమంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జగన్ మోహన్ స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.


## పైడితల్లమ్మ పండుగకు పైల విరాళం



మాడుగుల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల.కె.కోటపాడు మండలం కింతాడ పంచాయితీ గొల్లలపాలెంలో పైడితల్లి అమ్మవారు పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాడుగుల నియోజకవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కోలాటంను తిలికించారు. పండుగ నిమిత్తం రూ.15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ తోపాటు మాజీ సర్పంచ్ బండారు నర సింహనాయుడు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కన్నూరు సూర్యనారాయణ, బొట్టా కోనారి, బొట్టా వెంకట్రావు, గంట శ్రీను, పల్లా రాజబాబు, జోగ దేముళ్ళు, బొట్టా సింహాద్రి, బొట్టా ముత్యాలు నాయుడు, బొట్టా అప్పలనాయుడు, పీతల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధే ముఖ్యమంత్రి ఆశయం : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మహిళల అధిక అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆఫీసుగా పాలన ముందుకు సాగుతుందని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. మంగళవారం రోలుగుంట మండలంలో వైఎస్సార్ ఆసరా మూడో విడత ఆసరా లబ్ధిదారుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సభకు వైఎస్ఆర్ ఆసరా లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అక్క చెల్లెమ్మలు మాట్లాడుతూ రోలుగుంట మండలానికి రుణమాఫీ చేసినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. వైఎస్ ఆర్సిపి నాయకులు, డ్వాక్రా మహిళలు అధికారులు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## యువత చెడు మార్గాలు పట్టవద్దు



చోడవరం, ఏప్రిల్4 ప్రభాతవార్త

యువత చెడు మార్గంలో తిరిగి వ్యసనాలకు అలవాటయితే వారి జీవితాలు నాశనం అవుతాయని, చదువు అలవాట్లకు దూరంగా ఉంటే వారి భవిష్యత్తు బంగారులా ఉంటుందని చోడవరం ఎస్ఐ బి.అప్పలనాయుడు అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని గవరవరం గ్రామంలో ఎస్సై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అప్పలనాయుడు మాట్లాడుతూ యువత జాగ్రత్తగా లేకపోతే చెడు త్వరగా ఆకర్షిస్తుందని దానివలన విలువైన జీవితాలు, భవిష్యత్తు నాశనం అవుతుందని పేర్కొన్నారు. భూమి తగదాలకు దూరంగా ఉండాలని ఎంత సహనంగా ఉంటామో అంత భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పతివాడ అప్పారావు, గుమ్మాల ముత్యాల నాయుడు పలువులు యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా సదస్య మహోత్సవం



మాడుగుల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

శ్రీరామనవమి మున్సిపల్‌లో భాగంగా ఆరవ రోజేనా మంగళవారం సదస్య మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పార్థసారథి స్వామి వారి ఆలయంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి సదస్య మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానికులైన శ్రీనాథు రమేష్, శ్రీనాథు రవి దంపతుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేకమంది భక్తులు పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రోత్సాహకులను సత్కరించి పండిత ఆశీర్వచనం అందజేశారు. బుధవారం స్వామి వారి తోటోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆలయ అర్చకులు నున్న శ్రీనివాసాచార్యులు, బుల్లిబాబు ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధానం చేయాలి: ఎంపీడీవో

### సచివాలయంలో అభివృద్ధి పనులపై సమీక్ష



నక్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రతీ ఒక్క ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధానం చేయాలని స్థానిక ఎంపీడీవో డి.సీతారామరాజు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ సందర్శన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన మండల పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి విస్తరణ అధికారి (ఈఓపీఆర్డి) పీ.వెంకటనారాయణతో కలసి మండలంలోని డిఎల్ పురం సచివాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో సీతారామరాజు పంచాయతీ కార్యదర్శి సహా సచివాలయ సిబ్బందితో ఆ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుతెన్నులు, ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధానం, ఆయుష్మాన్ భవ కార్డుల ఈకేవైసీ ప్రక్రియ తదితర కీలక అంశాల గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రధానంగా అన్ని పంచాయతీలలో ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధానం కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబానికి విధిగా ఆయుష్మాన్ భవ కార్డుల ఈకేవైసీ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. సచివాలయంలో ఈ సర్వీస్‌ల పనితీరును పరివేక్షించిన మీదట ఆయా సర్వీసులకు సంబంధించి దరఖాస్తుదారుల నుంచి వచ్చే నగదు జమ విధి విధానాలను పరిశీలించారు. నైపుణ్యాభివృద్ధి యాప్ డౌన్లోడ్ తదితర సాంకేతిక పరమైన అంశాల గురించి పంచాయతీ కార్యదర్శితో చర్చించారు. అలాగే పంచాయతీలో శత శాతం పన్నుల వసూలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టడం ద్వారా అన్ని వీధులను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామస్తుల నుంచి స్పందనలో వచ్చిన విజ్ఞప్తులను పెండింగ్ అనే సమస్య రానీయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. తాగునీటి సరఫరా, గ్రామాల్లో విద్యుద్దీకరణ తదితర ప్రధాన అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు వీలుగా పూర్తి స్థాయిలో పరివేక్షణ చేపట్టాలని ఎంపీడీవో సీతారామరాజు సచివాలయ సిబ్బందికి సూచనలు సలహాలను అందజేశారు. ఈ పంచాయితీ కార్యదర్శి సహా సచివాలయ సాంకేతిక, సంక్షేమ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవన నిర్మాణం త్వరితగతిన చేపట్టాలి : ఎంపీడీవో

### -బంగారమ్మపేట సచివాలయంలో అభివృద్ధి పనులపై సమీక్ష



నక్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

గ్రామంలో అభివృద్ధిలో ఉన్న అంగన్వాడీ కేంద్ర భవనం నిర్మాణం పనులు త్వరితగతిన చేపట్టాలని స్థానిక ఎంపీడీవో డి.సీతారామరాజు సచివాలయ సాంకేతిక సహాయ సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ సందర్శన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన మండల పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి విస్తరణ అధికారి (ఈఓపీఆర్డి) పీ.వెంకటనారాయణతో కలసి మండలంలోని బంగారమ్మపేట సచివాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో సీతారామరాజు ప్రజా ప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శి సహా సచివాలయ సిబ్బందితో ఆ గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనం సహా అమలు జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుతెన్నులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధానం, ఆయుష్మాన్ భవ కార్డుల ఈకేవైసీ ప్రక్రియ తదితర కీలక అంశాల గురించి సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో సీతారామరాజు, ఈఓపిఆర్డి వెంకట నారాయణలు సమీక్షించారు. ప్రధానంగా అన్ని పంచాయితీలలో ఓటర్ కార్డుతో ఆధార్ అనుసంధానం కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబానికి విధిగా ఆయుష్మాన్ భవ కార్డుల ఈకేవైసీ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. సచివాలయంలో ఈ సర్వీస్‌ల పనితీరును పరివేక్షించిన మీదట ఆయా సర్వీసులకు సంబంధించి దరఖాస్తుదారుల నుంచి వచ్చే నగదు జమ విధి విధానాలను పరిశీలించారు. నైపుణ్యాభివృద్ధి యాప్ డౌన్లోడ్ తదితర సాంకేతిక పరమైన అంశాల గురించి పంచాయితీ కార్యదర్శితో చర్చించారు. అలాగే పంచాయితీలో శత శాతం పన్నుల వసూలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టడం ద్వారా అన్ని వీధులను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామస్తుల నుంచి స్పందనలో వచ్చిన విజ్ఞప్తులను పెండింగ్ అనే సమస్య రానీయకుండా వెంటనే పరిష్కరించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. ఇంకా గ్రామంలో తాగునీటి సరఫరా, విద్యుదీకరణ తదితర ప్రధాన అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు వీలుగా పూర్తి స్థాయిలో పరివేక్షణ చేపట్టాలని ఎంపీడీవో సీతారామరాజు సచివాలయ సిబ్బందికి సూచనలు, సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ పంచాయితీ కార్యదర్శి సహా సచివాలయ సాంకేతిక, సంక్షేమ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంపద కేంద్రాల పనితీరు భేష్‌గా ఉండాలి : ఎంపీడీవో

### బంగారమ్మ పేటలో సంపద కేంద్రం పరిశీలించిన అధికారులు



నక్కపల్లి, ఏప్రిల్ 4, ప్రభాతవార్త

గ్రామాలలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల పనితీరు ఉత్తమంగా ఉండాలని స్థానిక ఎంపీడీవో డి.సీతారామరాజు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ సందర్శన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు ఆయన మండల పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి విస్తరణ అధికారి (ఈఓపిఆర్డి) పీ.వెంకటనారాయణతో కలిసి మండలంలోని బంగారంపేట సచివాలయంలో అమలు జరుగుతున్న అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆ గ్రామంలో నిర్మాణంలో ఉన్న చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడి షెడ్ వద్ద అమలు జరుగుతున్న నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించిన మీదట సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సీతారామరాజు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే పారిశుధ్య పనుల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా వీధుల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు సంపద తయారీ కేంద్రాలకు తరలించడం ద్వారా అవసరం మేరకు సంపదను తయారు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సాంకేతిక, సంక్షేమ సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు పింఛన్ పంపిణీ



నక్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మండలంలోని దేవవరం గ్రామంలో డప్పు కళాకారులకు మంజూరైన పింఛన్‌లను మంగళవారం పంపిణీ చేశారు. సచివాలయం వద్ద కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సర్పంచ్ గొర్ల రాఘవకు మారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నర్సింహమూర్తి మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందంటే అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే నన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దండు బలరాంరాజు, ఉపసర్పంచ్ చంటిరాజు వైకాపా నాయకులు అంగరాజు రాము, యలమంచిలి సూరిసత్తియ్యలు ఉన్నారు.

## త్వరగా కోలుకోవాలి

### కొప్పిశెట్టికి చంద్రబాబు ఫోన్


నక్కపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

గుండెకు సంబంధించిన ఎడమ కాలుకు ఒకే రక్తనాళాలు,ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ మండల శాఖ అధ్యక్షులు సీనియర్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్‌ని టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఫోన్‌లో పరామర్శించారు. త్వదితగతంగా కోల్కోవాలని, పార్టీకి నీలాంటి యువకులు ఉండాలని, అనితమ్మ చెప్పారని వెంకటేష్‌తో బాబు అన్నారని తెలిసింది.

05-04Pg5:Layout 1 4/5/23 12:32 AM Page 1



# జడ్జీల కొరతవల్లనే కోర్టుల్లో పెరుగుతున్న పెండింగ్ కేసులు
## ఇండియా జస్టిస్ 2022 నివేదిక స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** దేశంలోని వివిధ కోర్టుల్లో న్యాయమూర్తుల సంఖ్య కేసులకు అనుగుణంగా లేకపోవడంవల్లనే దఖలయిన వ్యాజ్యాలు పెండింగ్‌లో పేరుకుపోతున్నట్లు తెలుస్తోంది. ఇండియా జస్టిస్ రిపోర్టులో కొన్ని కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. మంజూరయిన పోస్టులు భర్తీకాక జడ్జిపోస్టులు ఖాళీలవల్లనే కేసుల పెండింగ్ పెరుగుతున్నట్లు తేలింది. 2022 డిసెంబరునాటికి మంజూరయిన పోస్టులు 1108 మంది వరకూ హైకోర్టుల్లో ఉండాల్సి ఉంటే ప్రస్తుతం 778 మంది మాత్రమే హైకోర్టుల్లో పని చేస్తున్నారు. ఇక దేశవ్యాప్తంగా సబార్డినేట్ కోర్టుల్లో 24,631 మంది న్యాయమూర్తుల పోస్టులకు అనుమతులుంటే 19,288 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అందువల్లనే కేసులు పెండింగ్ పెరిగిపోతున్నట్లు తేలింది. ఎక్కువ రాష్ట్రాల్లో ఐదేళ్లకుమించి జడ్జిల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మరి కొన్నింట ఐదేళలోపుగా భర్తీకాని రాష్ట్రాలుకూడా ఉన్నాయని నివేదికలో వెల్లడి అయింది. హైకోర్టుస్థాయిలో ఉత్తరప్రదేశ్‌లో అత్యధికకేసులు పెండింగ్‌లో ఉన్నాయి. 11.34 సంవత్సరాలనుంచి కేసులు పెండింగ్‌లో ఉంటే బెంగాల్‌లో 9.9 ఏళ్లనుంచి పెండింగ్‌లో ఉంటున్నాయి. హైకోర్టుల్లో అతితక్కువకాలం కేసులు పెండింగ్‌లో ఉన్న రాష్ట్రం త్రిపుర ఒక్కటే చేదాదికిమించి కకేసులుపెండింగ్‌లో లేవు. సిక్కింలో 1.9 ఏళ్ల మేఘాలయలో 2.1 ఏళ్ల పెండింగ్‌లో ఉంటున్నట్లు ఐజెఆర్‌నివేదిక వెల్లడించింది. అలాగే ఒక్కో న్యాయమూర్తి సగటున విచారించాల్సిన కేసులు కూడా పెరుగుతున్నాయి. 22 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లోకూడా ఇదే పరిస్థితి నెలకొంది. 2018:19నుంచి 2022వరకూ చూస్తే జాతీయ సగటు ఆరు శాతం పాయింట్లు మెరుగుపడ్డాయి. 88.5 శాతం నుంచి 94.6 శాతంగా హైకోర్టుల్లో ఉంది. దిగువకోర్టుల్లో 3.6 పాయింట్లు తక్కువ ఉన్నాయి. 93శాతంనుంచి 89.4శాతానికి మెరుగుపడింది. త్రిపురలో జిల్లాకోర్టుల్లో వందశాతం లక్ష్యాలుసాధించింది. 2018:19లో నాలుగు హై కోర్టులు మాత్రమే కేస్‌క్లియరెన్స్ రేట్‌లో నూరుశాతం లక్ష్యాలతో ఉన్నాయి. అదే 2022లో 12 హై కోర్టులకు పెరిగింది. కేరళ, ఒడిశా రాష్ట్రాల్లో అత్య ధిక క్లియరెన్స్ రేటింగ్‌తో ఉన్నాయి. 156 శాతం, 131శాతం ఈరాష్ట్రాల్లో కేసుల క్లియరెన్స్ ఉంది. రాజస్థాన్ 65శాతం, బాంబే 72శాతం కేసుల క్లియరెన్స్‌తో తక్కువ రేటింగ్‌లో ఉన్నాయి. అలాగే కోర్టు ల్లో కొత్త జడ్జిలు వచ్చినా తగినంత విస్తీర్ణం కూడా లేదు. భవ నాల సమస్యకూడా వెంటాడుతోంది. 20 22లో 24,631 మంది మంజూరయిన న్యాయమూర్తులకు 21,014 కోర్టుహాళ్లు ఉన్నాయి. 14.7శాతం కొరత ఉంది. ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, ఉత్తరా ఖండ్‌లలో ముగ్గురు న్యాయమూర్తులకు కోర్టుహాళ్లే లేవు. కేవలం నాలుగు రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలితప్రాంతాల్లో మాత్రమే న్యా య మూర్తుల సంఖ్యకు సరిపడా కోర్టుహాళ్లు ఉన్నాయి.

# ఇంతకీ ఆ 20వేల కోట్ల పెట్టుబడులు ఎవరివి?
## మరోసారి గళం విప్పిన ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** ఆదాని కంపెనీల్లో 20 వేల కోట్లు ఎవరు పెట్టుబడిపెట్టారని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ మరోసారి ప్రశ్నించారు. డొల్లకంపెనీల సాయంతో ఆదానిగ్రూప్‌కంపెనీల్లో పెట్టుబడులు ఎవరుపెట్టారో ప్రధానిమోడీ స్పష్టంచేయాలని, తన వాణిజ్యమిత్రుడికి సహకరించడంవల్లనే ప్రధాని నోరుమెదపలేకపోతున్నారని ధ్వజమెత్తారు. అంతేకాకుండా గౌతమ్ ఆదానికి ప్రధానిమోడీకి ఉన్న సంబంధాలు వెల్లడించాలని పట్టుబట్టారు. పార్లమెంటులో తాను ఒకే ఒక్కప్రశ్నవేసానని, 20 వేల కోట్లు డొల్లకంపెనీల్లో ఎవరుపెట్టుబడులుపెట్టారని ప్రశ్నించానని, ఆయన ఇంతమొత్తం సమీకరించలేరని ఆయన మౌలి కవసరుల వ్యాపారానికి వచ్చారని, ఈ సొమ్ములు ఎక్కడినుంచి వచ్చాయి. ఎవరిసొమ్ము ఈ పెట్టుబడులు అని ప్రశ్నించినా సమాధానం రాలేదన్నారు. ఈకంపెనీలు ఇపుడు రక్షణరంగంలోపనిచేస్తున్నాయని, ఒక చైనా దేశీయుడికి కూడా ఇందులోప్రమేయం ఉందని, ఈ చైనీయుడు ఎవరని ఎవ్వరూ ఎందుకు ప్రశ్నించడంలేదని రాహుల్ పేర్కొన్నారు. ఒక ప్రైవేటు విమానంలో ఆదానితో రిలాక్స్ అవుతున్న ఫోటోలను కూడా రాహుల్‌పార్లమెంటులోప్రదర్శించారు. ఎయిర్‌పోర్టులు, రక్షణరంగంపరంగా శ్రీలంక బంగ్లాదేశ్‌లలో చేసిన ప్రకటనలు కూడా ఆయన గుర్తుచేసారు. ఆస్ట్రేలియాలో స్టేట్‌బ్యాంకు ఛైర్మన్‌తో కలిసి ఉన్న ఫోటోలు ప్రదర్శించారు. ఈ ప్రశ్నలు వేసిన వెంటనే తన వ్యాఖ్యలను పార్లమెంటు రికార్డులనుంచి తొలగించారని, మైకులు బంద్‌చేసారన్నారు. స్పీకర్‌కు తాను ఇదే విషయమై లేఖను కూడా రాసానని, రక్షణరంగం, ఎయిర్‌పోర్టులపై వచ్చిన ప్రెస్ క్లిప్పింగ్‌లతో పంపించానని, ఇందుకు ఆధారంగా ఉన్న పత్రాలు, న్యాయపరమైన పత్రాలను కూడాప్రస్తావించానన్నారు. తన ప్రసంగానికి ఇవేమూలం అని కూడా స్పష్టంచేసానని, నేనేమీ సొంతంగా ఈ ప్రసంగంచేయలేదని, సుదీర్ఘంగా జరిపిన సమీకరణ తర్వాతనే సాధించినట్లు తెలిపారు. లండన్‌లో భారత ప్రజాస్వామ్యంపై వ్యాఖ్యలుచేసి కించపరిచానని బిజెపి ఎంపిలు ఆరోపించారని, ఇదేవిషయమై ఒక ఎంపిగా పార్లమెంటులో తన వివరణ ఇచ్చే హక్కు తనకు ఉందని లేఖరాసానని అయినా కూడ ఆసమాధానం లేదని అన్నారు. స్పీకర్ ఛాంబర్‌కు కూడా వెళ్లానని, వివరంగా చెప్పినతర్వాత స్పీకర్ చిరునవ్వు నవ్వి తాను అనుమతించలేనని చెప్పారన్నారు. ఆదాని డొల్లకంపెనీలకు వెళ్లిన 20 వేల కోట్లు ఎవరివన్న ప్రశ్నలపై ప్రధాని మోడీని రక్షించేందుకు ఇదంతా కుట్ర పూరితంగా ఆడుతున్న నాటకమని రాహుల్ ధ్వజమెత్తారు.

# ప్రపంచదేశాల్లో 68.41 కోట్ల వైరస్ బాధితులు
## 68.32 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఏప్రిల్ 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.41 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 68.32 లక్షలమందిచనిపోయారు. మరో 39,904 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.72కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.01 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.31 లక్షలమంది చనిపోయారు. మరో 6422 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.17 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.57 కోట్లకుపైగా కరోనా కేసులు వెలుగులోకిరాగా 16.22 లక్షలమందిచనిపోయారు. మరో 7150 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.77 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.53 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.41 లక్షలమందిచనిపోయారు. మరో 15,551 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,70,903 మందిపరిస్థితి మరింత విషమించింది. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లకుపైగా బాధితులువెలుగులోకిరాగా వారిలో ఇప్పటివరకూ 2,58,664 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,72,498 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికి కరోనాసోకి వారిలో 26,715 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,52,651 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# ఆపదలో ఉన్న వారికి సేవ చేయాలి
## ప్రపంచ దేశాలకు ప్రధాని మోడీ పిలుపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** విపత్తులను తట్టుకోగలిగే మౌలిక సదుపాయాలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని తప్పనిసరిగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. రవాణా మౌలిక సదుపాయాలు ఎంత ముఖ్యమైనవో సామాజిక, డిజిటల్ మౌలిక సదుపాయాలు కూడా అంతే ముఖ్యమైనవంటూ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. విపత్తు తట్టుకునే మౌలిక సదుపాయాలపై కూటమి కోసం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సులో ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. ప్రకృతి వైపరీత్యాలను, వాటిని ఎలా ఉత్తమంగా నిర్వహించవచ్చు అనే విషయాల గురించి ప్రధాని మోడీ ఈ సందర్భంగా పలు సూచనలను చేశారు. ప్రధాని మోడీ మాట్లాడుతూ, మిత్రులారా, ప్రతి దేశం ఇటీవల కాలంలో వివిధ రకాల విపత్తులను ఎదుర్కొంటుంది. విపత్తులను తట్టుకోగలిగే మౌలిక సదుపాయాలకు సంబంధించిన స్థానిక పరిజ్ఞానాన్ని సమాజం తప్పనిసరిగా అభివృద్ధి చేయాలి. మౌలిక సదుపాయాలను ఆధునీకరించేటప్పుడు అటువంటి పరిజ్ఞానాన్ని తెలివిగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది. స్థానిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక సాంకేతికతలు స్థితిస్థాపకతకు, నిర్వహణకు గొప్పవిగా ఉంటాయి అని ప్రధాని మోడీ అన్నారు. విపత్తు నిర్వహణ వేదిక ప్రాముఖ్యత గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ, కేవలం నాలుగు సంవత్సరాలలో 40 దేశాలు సిడిఆర్‌ఐలో భాగమయ్యాయి. గ్లోబల్ నార్త్, గ్లోబల్ సౌత్, చిన్న, పెద్ద దేశాలు దీని ద్వారా ఏకతాటిపైకి రావడంతో ప్రాధాన్యతలను గుర్తుంచుకోవాలి. ఈ సంవత్సరం థీమ్ స్థితిస్థాపకత, సమగ్ర మౌలిక సదుపాయాలను అందించడం. ఆపద సమయంలో కూడా మౌలిక సదుపాయాలు ఎవరినీ వదిలిపెట్టకుండా ప్రజలకు సేవ చేయాలి. ఇంకా, మౌలిక సదుపాయాలపై సమగ్ర దృక్పథం అవసరం. రవాణా మౌలిక సదుపాయాలతో పాటు సామాజిక, డిజిటల్ మౌలిక సదుపాయాలు కూడా ముఖ్యమైనవి ని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు.

# మోడీని గెలిపించింది డిగ్రీ కాదు:
## ఎన్సిపి నేత అజిత్ పవార్ ఆసక్తికర వ్యాఖ్యలు



**ముంబై, ఏప్రిల్ 4:** ప్రధాని మోడీ డిగ్రీపై ఆమ్ ఆద్మీ పార్టీ వ్యక్తం చేస్తోన్న అనుమానాలను ఎన్సీపీ నేత అజిత్ పవార్ తప్పుపట్టారు. మంత్రుల డిగ్రీల గురించి ప్రశ్నించడం సరికాదని, ఆ మంత్రి ప్రజల కోసం ఏం చేశాడనేది చూడాలని సూచించారు. 2014లో ప్రజలు మోడీ డిగ్రీలు చూసి ఆయనకు ఓటేశారా? అప్పటికే ఆయనకున్న ప్రజాకర్షణే గెలిపించింది. నాటి నుంచి తొమ్మిదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్నారు. ఈ సమయంలో ఆయన డిగ్రీ గురించి ప్రశ్నించడం సరికాదు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి అంశాల్లో ఆయన్ను మనం ప్రశ్నించాలి. డిగ్రీ అనేది ఇక్కడ ముఖ్యం కాదు. ఆయన డిగ్రీపై స్పష్టత వస్తే, ద్రవ్యోల్బణం తగ్గిపోతుందా? ప్రజలకు ఉద్యోగాలు వస్తాయా? అని పవార్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో భాగంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. మోడీ డిగ్రీకి సంబంధించిన సమాచారాన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు అందించాలంటూ గుజరాత్ యూనివర్సిటీని ఆదేశిస్తూ ఏడేళ్ల క్రితం కేంద్ర సమాచార కమిషన్ ఇచ్చిన ఆదేశాలను గుజరాత్ హైకోర్టు కొట్టేసిన విషయం విదితమే. అయితే ఆ తీర్పుతో మోడీ విద్యార్హత విషయంలో మరంత అనుమానం పెరిగిందని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. మోడీ విద్యావంతుడైతే పెద్ద నోట్ల రద్దు వంటి నిర్ణయాలు తీసుకుని ఉండకపోయేవారన్నారు. ఈ విమర్శలను బిజెపి తిప్పికొడుతోంది. తన ప్రభుత్వ అవినీతిని దర్యాప్తు సంస్థలు క్రమంగా రుజువులతో వెలికితీస్తున్న నేపథ్యంలో కేజ్రీవాల్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నట్లు ఉందని బిజెపి ఆక్షేపించింది.

# భారత్ అడ్డాలో చైనా పాగా!



**చైనా, ఏప్రిల్ 4:** భారత్‌తో సత్సంబంధాల కోసం పశ్చిమ దేశాలు ఉవ్విళ్లూరుతున్న ప్రధాన కారణాల్లో హిందూ మహా సముద్రం ఒకటి. భౌగోళికంగా ఈ సముద్రంలో భారత్ అత్యంత వ్యూహాత్మక స్థానంలో ఉంది. దీనిలో పసిఫిక్-హిందూ మహాసముద్రాల్లోకి పరస్పరం ప్రయాణించేందుకు ఉన్న షార్ట్‌కట్ మార్గమైన మలక్కా జలసంధి ఇక్కడే ఉంది. దీని నుంచి యేటా 90వేల నౌకలు ప్రయాణిస్తాయి. వీటిల్లో సుమారు 9.4 బిలియన్ టన్నుల సరుకులు రవాణా అవుతాయి. ప్రపంచ వాణిజ్యంలో 40శాతం ఇక్కడి నుంచే జరుగుతోంది. దీనికి కొన్ని కిలోమీటర్ల దూరంలోనే భారత్‌కు చెందిన అండమాన్ దీవులు ఉన్నాయి. ఇక్కడ భారత త్రివిధ దళాల సంయుక్త కమాండ్ ఉంది. బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్ అంచనాల ప్రకారం భారత్ అభివృద్ధిని అత్యంత వేగవంతం చేసే శక్తి ఈ సముద్రానికి ఉంది. ఇది మన పొరుగు దేశం చైనాకు తలనొప్పిగా మారింది. ఇక్కడ భారత్ శక్తిని దెబ్బతీసేలా వ్యూహాలకు పదును పెడుతోంది. దక్షిణ చైనా సముద్రం, హిందూ మహాసముద్రంలోని 33 కీలక ప్రదేశాల వద్దకు ఇక నుంచి క్రమం తప్పకుండా చైనాసర్వే నౌకలను పంపించాలని డ్రాగన్ నిర్ణయించింది. ఈ విషయాన్ని నేషనల్ నేచురల్ సైన్స్ ఫౌండేషన్ ఆఫ్ చైనా అధికారికంగా ప్రకటించింది. వీటిల్లో ఆరు సర్వేపాయింట్లు పసిఫిక్ సముద్రంలోని అమెరికా సైనిక స్థావరాల సమీపంలో ఉన్నాయి. చైనాను కట్టడి చేయడానికి పసిఫిక్‌లో అమెరికా ఏర్పాటు చేసుకొన్న సైనిక స్థావరాలు ఇవి. చైనా సర్వే నౌకలు ప్రయాణించనున్న మార్గాల్లో, తైవాన్-ఫిలిప్పీన్స్ మధ్యలోని లోతైన ప్రదేశం కూడా ఉంది. ఇది జలాంతర్గాముల ప్రయాణానికి అత్యంత కీలకమైన మార్గం. హిందూ మహా సముద్రంలో కూడా చైనాను కట్టడి చేయడానికి అమెరికా పలు స్థావరాలు ఏర్పాటు చేసుకోవాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని చైనా ఈ సముద్రంలో కూడా అడుగుపెట్టింది. చైనా నిర్ణయించిన సర్వే పాయింట్లలో రెండు భారత్ సమీపంలోనూ ఉన్నాయి. దాదాపు ప్రతి నెలా ఈ పాయింట్ల వద్దకు చైనా నౌకలు రావచ్చు. అవి ఏం సర్వేలు చేస్తాయో మాత్రం వెల్లడించలేదు. భారత్ గత కొన్నేళ్లుగా బంగాళాఖాతంలో పలు క్షిపణులను పరీక్షిస్తోంది. తాజాగా చైనా ప్రకటించిన సర్వే పాయింట్లు, క్షిపణి పరీక్షల రేంజిలో ఉన్నాయి. అంటే భారత్‌చేపట్టే పరీక్షలను విశ్లేషించడానికి డ్రాగన్‌కు అవకాశం లభించనుంది. గతేడాది డిసెంబర్‌లో భారత్ ఒడిశాలోని అబ్దుల్ కలామ్ ద్వీపం నుంచి 5000 కిలోమీటర్ల రేంజి అగ్ని-5 పరీక్షను నిర్వహించే నోటమ్ జారీచేసిన సమయంలో చైనా సర్వే నౌక యువాన్‌వాంగ్-5 హిందూ మహాసముద్రంలోకి వచ్చింది. అగ్ని-5 తొలి యూజర్ ట్రయల్. ఈ క్షిపణి పరిధిలోకి చైనా ఉత్తర ప్రాంతాలు కూడా వస్తాయి. ఇంత ముఖ్యమైన పరీక్ష సమయంలో చైనా నౌక శ్రీలంకలోని హంబన్‌టోట రేవు వద్ద ఉండడం భారత్-శ్రీలంక మధ్య దౌత్య వివాదానికి కారణమైంది. అంతకుముందు నెలలో కూడా అగ్ని-3 క్షిపణి పరీక్షకు నిర్ణయించిన తేదీల్లో చైనా నౌక యువాన్‌వాంగ్-6 హిందూ మహాసముద్రంలో ఉంది. దీంతో అప్పట్లో పరీక్ష తేదీలను మార్చారు. ప్రపంచంలో మరే దేశం వద్దా లేనంత స్థాయిలో చైనా దగ్గరర 60 సర్వే నౌకలు ఉన్నాయి. కాకపోతే ఈ నౌకలు చేపట్టే మిషన్లలో ఎటువంటి పారదర్శకత ఉండదు. పైకి సర్వే నౌకలని చెబుతున్నా, ఇవి నిఘా కార్యక్రమాలు నిర్వహిస్తాయి.

చాలా సర్వే నౌకలు చైనా పిఎల్ఎ స్ట్రాటజిక్ సపోర్ట్ ఫోర్స్ పరిధిలో పనిచేస్తాయనే ఆరోపణలు ఉన్నాయి. భారత్‌కు వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన అండమాన్ దీవుల సమీపంలోకి చైనా సైనిక పరికరాలు చేరుతున్నాయి.

ఈ దీవులకు అత్యంత సమీపంలోని మయన్మార్‌కు చెందిన కోకో దీవుల్లోకి సైనిక పరికరాల ఆధునికీకరణ జరుగుతున్నట్లు ఉపగ్రహ చిత్రాలు వెల్లడిస్తున్నాయి. కోకాదీవులను లైజనింగ్ పోస్ట్‌గా చైనా వాడుకుంటోందనే అనుమానాలు ఉన్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 3036, మృతి ఏడుగురు
## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,29,284

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 3036 కేసులు నమోద య్యాయి. మృతి ఏడుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,29,284కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,77,204 మంది కోలుకోగా 21,179 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,901కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,45,590కి చేరగా, 79,93,613 మంది వరకు కోలుకున్నారు.

# అరుణాచల్‌లో 11 ప్రాంతాలకు చైనా పేర్లు
## తీవ్రంగా వ్యతిరేకించిన భారత్




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని 11 ప్రాంతాలపేర్లను చైనా మార్చివేయడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. చైనా ఇప్పటికీ అరుణాచల్‌ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్‌గా పేర్కొంటూ ఈప్రాంతం మాదేనని వాదిస్తున్న సంగతి తెలిసిందే. భారత్ తొలినుంచి కూడా అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమేనని విదేశీ జోక్యం ఎంతమాత్రం సహించేదిలేదని స్పష్టంచేసింది. మంగళవారం విదేశాంగశాఖప్రతినిధి అరిందమ్ బాగ్చి మాట్లాడుతూ పేర్లను మార్చినంతమాత్రాన వాస్తవాలను మార్చలేరని అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమేనని పేర్కొన్నారు. చైనా ఇలా వ్యవహరించడం ఇదేమీ కొత్తకాదని, నిర్మొహమాటంగా వ్యతిరేకించామని చెప్పారు. చైనా అరుణాచల్‌ప్రదేశ్‌లోని 11 ప్రాంతాలకు పేర్లను పేర్కొంటూ మూడోసెట్ విడుదలచేసింది. ఈప్రాంతం మొత్తం టిబెట్‌లోని దక్షిణప్రాంతం జంగ్నన్‌గా పేర్కొంది. చైనా పౌర వ్యవహారాలశాఖ ఇందుకు సంబంధించి చైనాభాషలో పేర్లు విడుదలచేసింది. టిబెటన్, పిన్యిన్ అక్షరాలతో ఉన్న పేర్లు భగోళిక పేర్లను చైనా కేబినెట్ ఆమోదించినట్లు వెల్లడించింది. రెండు ప్రాంతాలపేర్లు, రెండు నివాసిత ప్రాంతాలు, ఐదు పర్వతశ్రేణులు, రెండు నదులు రెండు పరిపాలనా జిల్లాల సబ్‌డివిజన్‌ప్రాంతాలను చైనా తమవిగ ఆపేర్కొంటున్నది. మొదటి బ్యాచ్‌లో ఆరు ప్రాంతాలను తమవిగా పేర్కొంటూ 2017లో జాబితా విడుదలచేస్తే రెండో జాబితా 15 ప్రాంతాలను పేర్కొంటూ 2021లో విడుదలచేసింది. ఆదివారం 11 ప్రాంతాల అధికారిక పేర్లను మంత్రిత్వశాఖ విడుదలచేసింది. గతంలో కూడా భారత్ ఇదేవిధంగా చైనా పేర్లను తీవ్రంగా వ్యతిరేకించి భారత్ తిరస్కరించింది. భూటాన్‌రాజు భారత్‌లో పర్యటిస్తున్న తరుణంలోనే చైనా ఇలా ప్రాంతాలపేర్లుప్రకటించడం కావాలనే చేసిందన్న అంచనాలున్నాయి. చైనా భూటాన్‌లు కూడా ఇటీవలే వారి సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న 500 కిలోమీటర్ల సరిహద్దు సమస్యపై చర్చలుజరుపుతున్నాయి. థింపు ప్రాంతం తమదేనని చైనా ఇప్పటికీ వాదిస్తోంది. భారత్ భూటాన్ సంబంధాలను ప్రభావితంచేసేవిధంగా ఇపుడు చైనా వ్యవహరిస్తోంది.

# పెళ్లి కానుకలో హోమ్ థియేటర్ బాంబ్?
## ఆన్ చేయడంతో పేలుడు - పెళ్లి కొడుకు సహా ఇద్దరు మృతి



**ఛత్తీస్‌గఢ్, ఏప్రిల్ 4:** రెండు రోజుల క్రితం పెళ్లి ఘనంగా జరిగింది. ఏమేం కానుకలు వచ్చాయోనని కుటుంబసభ్యులంతా కలిసి గిఫ్ట్ ప్యాక్‌లను విప్పి చూస్తున్నారు. ఇంతలో హోమ్ థియేటర్ కనిపించింది. ఎలా పని చేస్తుందో చూద్దామని అనుకున్నారు. దాని సెట్ చేసి, ఆన్ చేయగానే పెద్ద శబ్దంతో పేలిపోయింది. ఈ ఘటనలో పెళ్లి కొడుకు, అతడి సోదరుడు చనిపోయాడు. ఛత్తీస్‌గఢ్‌లోని కబీర్‌ధామ్ జిల్లా చమరి గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. చమరి గ్రామానికి చెందిన యువకుడు హేమేంద్ర మేరవి, అంజానా గ్రామానికి చెందిన యువతికి శనివారం అంగరంగ వైభవంగా పెళ్లి జరిగింది. బంధుమిత్రులు రకరకాల కానుకలు సమర్పించారు. అయితే సోమవారం ఉదయం కుటుంబసభ్యులంతా కలిసి పెళ్లి గిఫ్టులను ఓపెన్ చేస్తూ సంతోషంగా ఉన్నారు. అంతా సందడిగా ఉంది. కానీ హోమ్ థియేటర్ పేలడంతో ఒక్క క్షణంలో పరిస్థితి మారిపోయింది. పేలుడు ధాటికి ఇంటి పైకప్పు, గోడలు మొత్తం కూలిపోయాయి. హేమేంద్ర ఘటనా స్థలిలోనే చనిపోయాడు. అతడి సోదరుడు రాజ్‌కుమార్‌తో పాటు మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ రాజ్‌కుమార్ చనిపోయాడు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డ వారిలో ఏడాదిన్నర చిన్నారి కూడా ఉన్నాడు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హోమ్ థియేటర్ ప్రమాదవశాత్తు పేలిందా? లేక ఇందులో ఏదైనా కుట్ర దాగి ఉందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తపాకు గన్ పౌడర్ వాసన వచ్చిందని, స్పీకర్లలో పేలుడు పదార్థాలను ఉంచారని కుటుంబసభ్యులు చెప్పారు. స్పీకర్ బాక్సుల్లో పేలుడ ు పదార్థాలను కూడా పోలీసులు గుర్తించారు. అయితే ఫోరెన్సిక్ రిపోర్టు రాకముందే స్పందించేందుకు పోలీసులు నిరాకరిస్తున్నారు. కొన్ని పేటుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాం.

# ఆంగ్లంలో మాట్లాడితే రూ.89 లక్షల జరిమానా!




**రోమ్, ఏప్రిల్ 4:** అధికారిక వ్యవహారాల్లో ఆంగ్ల భాషను పూర్తిగా నిషేధించే దిశగా ఇటలీ అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ నేతృత్వంలోని బ్రదర్స్ ఆఫ్ ఇటలీ పార్టీ తీసుకొచ్చింది. ఇది చట్టంగా అమలులోకి వస్తే అధికారిక కార్యకలాపాలన్నీ ఇటలీ భాషలోనే కొనసాగించాలి. ఆంగ్లంగానీ ఇతర భాషల్ని గానీ అధికారిక కార్యకలాపాల్లో వినియోగిస్తే లక్ష యూరోల(సుమారు రూ.89 లక్షలు) వరకూ జరిమానా విధిస్తారు. ఈ బిల్లుకు ప్రధాని మద్దతు తెలిపారు. అయితే, దీనిపై ఇంకా పార్లమెంట్‌లో చర్చ జరగలేదు. విదేశీ భాషల వాడకం వల్ల తమ మాతృభాష ఇటాలియన్ అంతరించిపోయే ప్రమాదమున్నదని ఆ బిల్లులో పేర్కొన్నారు. కొత్త బిల్లు ప్రకారం ప్రభుత్వ అధికారులకు ఇటాలియన్ భాషపై పట్టుండాలి. రాయడం, చదవడం రావాలి. అన్ని కార్యాలయాల్లో విదేశీయులతో మాట్లాడేటపుడు ప్రాథమిక భాషగా ఇటాలియన్‌ను ఉపయోగించాలి. దేశంలో వస్తు, సేవల ప్రచారం కోసం ఇటాలియన్ భాష తప్పనిసరి. ఈ నిబంధనలను అతిక్రమిస్తే ఐదువేల యూరోల నుంచి లక్ష యూరోల వరకూ జరిమానా విధించే వీలుంది.

# హింస చెలరేగిన ప్రాంతాల్లో పశ్చిమ బెంగాల్ గవర్నర్ పర్యటన



**కోల్‌కతా, ఏప్రిల్ 4:** శ్రీరామనవమి సందర్భంగా హింసాకాండ జరిగిన ప్రాంతాల్లో పశ్చిమబెంగాల్ గవర్నర్ డాక్టర్ సివి ఆనంద్‌బోస్ పర్యటించారు. హుగ్లీ జిల్లాలోని రిష్ర, సేరంపూర్‌లలో పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పరిస్థితిని అదుపు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తాయన్నారు. హింసాత్మక చర్యలకు పాల్పడిన వారిపై దర్యాప్తు సంస్థలు కఠిన చర్యలు తీసుకుంటాయని చెప్పారు. దుండగులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి అనుమతించబోమన్నారు. మూకుమ్మడి దాడులను నిరోధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, మీడియా, ప్రజలు చేతులు కలుపుతాయన్నారు. అన్ని దర్యాప్తు సంస్థలు కఠిన చర్యలు తీసుకుంటాయన్నారు. బెంగాల్ చాలా కాలం నుంచి ఇబ్బందులు పడుతోందని, దీనికి తెర దించుతామని చెప్పారు. పోలీసు ఉన్నతాధికారులతోనూ, స్థానికులతోనూ మాట్లాడిన గవర్నర్ ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. జి20 సమావేశంలో పాల్గొనేందుకు డార్జిలింగ్ వెళ్లిన గవర్నర్ అక్కడి నుండి నేరుగా కోల్‌కతా విమానాశ్రయానికి వచ్చారు. విమానాశ్రయం విమానాశ్రయం నుంచి నేరుగా హుగ్లీ జిల్లాలోని రిష్రాకు చేరుకున్నారు. హింసాత్మక సంఘటనలు జరిగిన రైల్వే గేట్ నెం.4కు వెళ్లారు. రిష్రాలో శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా ఘర్షణలు జరిగాయి. ఈ శోభాయాత్రలో బిజెపి జాతీయ ఉపాధ్యాక్షుడు దిలీప్ ఘోష్, బిజెపి ఎమ్మెల్యే బిమన్ ఘోష్ పాల్గొన్నారు. ఈ ఘర్షణల్లో బిమన్ గాయపడి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సెరంపూర్‌లో కూడా ఘర్షణలు జరిగాయి. ఈ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. సెక్షన్ 144 అమలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బీహార్, పశ్చిమబెంగాల్‌లో ఇటీవల జరిగిన అల్లర్లు, హింసాకాండ వెనుక బిజెపి కుట్ర ఉందని శివసేన నేత సంజయ్‌రౌత్ ఆరోపించారు. బిజెపి బలహీనంగా ఉన్న ప్రాంతాల్లోనే అల్లర్లు చెలరేగాయని చెప్పారు.

# నాటో కూటమిలోకి ఫిన్లాండ్



**బ్రస్సెల్స్, ఏప్రిల్ 4:** నాటో కూటమిలోకి 31వ సభ్యదేశంగా ఫిన్లాండ్ చేరింది. ఈ విషయాన్ని కూటమి సెక్రటరీ జనరల్ జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ అధికారికంగా ప్రకటించారు. ఫిన్లాండ్ చేరికకు తొలుత అభ్యంతరం చెప్పిన తుర్కియే, తర్వాత సుముఖత వ్యక్తం చేయడంతో ఈ ఐరోపా దేశానికి మార్గం సుగమమైంది. ఉక్రెయిన్‌పై రష్యా ప్రత్యేక సైనిక చర్య అనంతరం భవిష్యత్తులో తమపైనా దాడులు జరగొచ్చన్న భయంతో ఫిన్లాండ్, స్వీడన్‌లు నాటోలో చేరేందుకు దరఖాస్తులు చేసుకున్నాయి. స్వీడన్ సభ్యత్వ ప్రక్రియ కూడా రానున్న నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని ఓ కేఫ్‌లో సైనిక బ్లాగర్ తతార్స్కీపై జరిగిన బాంబు దాడి వెనుక ఉక్రెయిన్ హస్తం ఉందని రష్యా ఆరోపించింది. దీన్ని ఉగ్రవాద చర్యగా పేర్కొంది. దాడిలో క్రెమ్లిన్‌కు అనుకూలంగా సైన్యంపై విశ్లేషణలు చేసే 40 ఏళ్ల తతార్స్కీ మృతి చెందారు. మరో 30 మందికి గాయాలయ్యాయి. రష్యా ఆరోపణలను ఉక్రెయిన్ ఖండించింది. మరోవైపు బాంబు పేలుడుకు కారణమైన నిందితురాలిని రష్యా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆమె పేరు దార్యా త్రోపోవా అని తెలిపారు. తతార్స్కీకి దార్యా ఓ బాంబు ఉన్న ఓ బొమ్మను బహుమతిగా ఇచ్చిందని, అది పేలడంతోనే బ్లాగర్ మృతి చెందారని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని దార్యా ధృవీకరించిందని, అయితే ఆ బొమ్మను తనకు ఎవరు ఇచ్చారన్న విషయాన్ని తర్వాత వెల్లడిస్తానని ఆమె పేర్కొందని చెప్పారు.

# బ్రిటిష్ పాకిస్థానీలపై బ్రిటన్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు



లండన్, ఏప్రిల్ 4: బ్రిటిష్ హోం సెక్రటరీ సువెల్లా బ్రేవర్మన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పాకిస్తానీ పురుషులు ఇంగ్లీష్ అమ్మాయిలపై అత్యాచారాలు చేస్తున్నారని ఆరోపించారు. బాలికలపై లైంగిక దాడులు చేస్తున్న గ్రూమింగ్ గ్యాంగ్స్ ఆగడాలు పెరిగిపోయాయని, ఇందులో బ్రిటిష్ పాకిస్తానీ పురుషులు కూడా ఉన్నారని చెప్పారు.

పిల్లలపై లైంగిక వేధింపులను అంతం చేయడానికి కొత్త ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇంగ్లీష్ బాలికలను వెంబడించడం, అత్యాచారం చేయడం, మత్తు పదార్థాలు ఇవ్వడం, హాని చేయడం వంటి వాటికి పాల్పడే గ్రూమింగ్ గ్యాంగ్‌లలో సభ్యులుగా బ్రిటిష్ పాకిస్తానీ పురుషులు ఉంటున్నారు అని చెప్పారు. స్కైన్యూస్ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. తన వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వచ్చినా ఆమె వెనక్కి తగ్గలేదు. ఇంగ్లీష్ అమ్మాయిలు టార్గెట్ అవుతున్నారు. లైంగిక దాడికి గురవుతున్నారు. ఇందులో బ్రిటిస్ పాకిస్తానీ ముఠాల హస్తం ఉంది అని ఆరోపించారు.

బ్రిటిష్ పాకిస్థానీ మగవారు బ్రిటిష్ విలువలకు పూర్తిగా విరుద్ధమైన సాంస్కృతిక విలువలను కలిగి ఉంటారు. స్త్రీలను అవమానకర రీతిలో చూస్తారు. హేయమైన విధానాలను అనుసరిస్తారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# మెగాస్టార్‌తో స్టార్ దిగ్గజాలు

మెగాస్టార్ చిరంజీవి తాజాగా భోళాశంకర్ చిత్రంలో నటిస్తున్నారు. ఈచిత్రానికి మెహర్ రమేష్ దర్శకత్వం వహిస్తున్నారు. తమన్నా హీరోయ ఇన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో కీర్తి సురేష్ మెగాస్టార్‌కు సోదరిగా కన్పించనుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏకేఎంటర్‌టైన్‌మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ సంయుక్తంగా భారీగా ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాయి.. అన్ని కార్యక్ర



మాలను పూర్తిచేసి ఈచిత్రాన్ని ఈ ఏడాది ఆగస్టు 11న విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మొదటి నుంచి టాలెంట్‌ను ప్రోత్సహించే చిరంజీవి తనకు ఎంతో ఇష్టమైన డాన్సర్ ప్రభుదేవా టాటెంట్ గురించి పలు సందర్భాల్లో ప్రస్తావించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనతో కలిసి ఓ పిక్ దిగారు మెగాస్టార్ విషయం ఏంటంటే మంగళవారం ప్రభుదేవా పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు స్పెషల్‌గా తన సోషల్‌మీడియా అకౌంట్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసిన దర్శకుడు మెహర్ రమష్, తనతోపాటు మెగాస్టార్, ప్రభుదేవా కలిసి దిగిన ఫొటోను పోస్ట్‌చేశారు. ఈ ఫొటోఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.


# జీవితకాల జ్ఞాపకం: 'మీటర్' భామ స్పందన



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తాజా చిత్రం 'మీటర్'మూవీతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు. ఈచిత్రానికి రమేష్ కదూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఏప్రిల్ 7న విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రంతో టాలీవుడ్‌లోకి నటి అతుల్య ఎంట్రీ ఇవ్వబోతోంది.. తాజాగా ఆమె మెగాస్టార్ చిరంజీవిని కలిశారు.. తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్ ద్వారా ఫొటోలను షేర్ చేసింది.. ఇది కాస్తా ఇపుడు వైరల్ అయ్యింది.. అత్యంత సంతోకరమైన క్షణం మీటర్‌సమయంలో జరిగింది.. నన్నుఆశీర్వదించినందుకు, పాజిటిక్ వర్బ్స్‌తో చిరంజీవికి ధన్యవాదాలు అని పేర్కొంది. ఇది నాకు జీవితకాల జ్ఞాపకం అని పేర్కొంది. ఈసినిమాలో పవన్, పోసాని, సప్తగిరి తదితరులు నటిస్తున్నారు.. చిరంజీవి (చెర్రీ), హేమలత ఈచిత్రాన్ని నిర్మించారు. మైత్ర మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ సమర్పిస్తున్నారు.

# 'బలగం'కు మోహన్‌బాబు అభినందన

ప్రముఖ కమెడియన్ వేణు దర్శకత్వంలో విడుదలైన చిత్రం 'బలగం'.. ఎలాంటి అంచనాలు లేకుండా ఒక చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీసు వద్ద కాసుల వరషం కురిపస్తోంది.. విడుదలైన రోజు నుంచి పాజిటివ్‌టాక్‌తో ప్రేక్షకుల ఆదరణ పొందింది. అంతేకాన్ని కొన్ని అవార్డుల



ను కూడ సొంతం చేసుకుంది.. తాజాగా ఈచిత్రాన్ని ప్రముఖ నటుడు మోహన్‌బాబు, ఆయన తనయుడు హీరో మంచు విష్ణు వీక్షించారు.. అద్భుతంగా ఉందని అభినందనలుతెలిపారు. చిత్రంలో నటించిన నటీనటులను , దర్శకుడు వేణును ఈసందర్భంగా అభినందించారు.

# సెన్సార్ కార్యక్రమాల్లో 'సూర్యాపేట జంక్షన్'

ఈశ్వర్ నయన సర్వర్ జంటగా ముఖ్యపాత్రలో అభిమన్యసింగ్ ఐటమ్‌సాంగ్‌లో పూజా నటిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఇప్పటికే ఈచిత్రం ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ టీజర్, ఐటమ్ నంబర్ మ్యాచింగ్ లిరికల్ సాంగ్ విడుదలయ్యాయి.. వాటికి మీడియాలోప్రేక్షకుల్లో మంచి స్పందన వచ్చింది.. త్వరలో ట్రైలర్‌ను రిలీజ్ చేయబోతు న్నామని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, వారంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఏప్రిల్ నెలాఖరులోనే విడుదల చేయనున్నామని తెలిపారు.. కాగా మ్యాచింగ్ మ్యాచింగ్ ఐటమ్ సాంగ్ సోషల్ మీడియాలో మేం అనౌన్స్ చేసిన రీల్స్ కాంటెస్ట్‌కి మంచి స్పందన వచ్చిందని, ఈ కాంటెస్ట్ విన్నర్‌ను త్వరలో ప్రకటిస్తామని ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నగదు బహుమతి అందిస్తామని తెలిపారు. విజేతకు రూ.లక్ష, మరో పదిమందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు, మరో 10 మందికి రూ.వేలు ఇవ్వనున్నామన్నారు. ఈ కాంటెస్ట్‌లో ఏప్రిల్ 25వరకు పాల్గొనవచ్చన్నారు.



## 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' లో చెర్రీ స్పెషల్ అప్పియరెన్స్

బాలీవుడ్ బాయిజాన్ సల్మాన్‌ఖాన్ సినిమా 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' లో మెగాపవర్‌స్టార్ స్పెషల్ అప్పియరెన్స్ ఇస్తారన్నప్పటి నుంచి అభిమానుల

# వెండితెరపై మర్చిపోలేని క్షణాలు: రామ్‌చరణ్



అంచనాలు మామూలుగా లేవు.. పాటను ఎపుడెపుడు చూద్దామా అని ఆతృతగా వెయిట్ చేస్తున్నారు. ఆ అంచనాలన్నింటినీ ఒక స్టెప్‌తో ఒక్క సాంగ్‌తో బీట్ చేసేలా మన ముందుకు తీసుకొచ్చింది యూనిట్... బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్, విక్టరీ వెంకటేష్, పూజా హెగ్డే కలిసి డాన్స్ చేసిన ఈ పాట అభిమా నులను, ప్రేక్షకులను ఉర్రూతలూగించేలా ఉంది. ఇందులో రామ్‌చరణ్ ఎంట్రీ ఇచ్చిన తీరు, ఆయన ఎనర్జీ పాటకు మరింత అందాన్ని తెచ్చిపెట్టింది.. మెరిసిపోయేలా పసుపుచొక్కా, తెలుగు లుంగీలో రామ్‌చరణ్ స్టైలిష్ ఎంట్రీ , ఆయన రిల్ లైఫ్ ఫ్రెండ్ సల్మాన్‌ఖాన్, టాలీవుడ్ స్టార్ వెంకీతో చేసిన డాన్స్ వావ్ అన్పిస్తోంది. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ వేసిన స్టెప్పులు అదిరిపోయేలా ఉన్నా యి. ఏంటమ్మా..పాటలో ముగ్గురు హీరోలు పక్కపక్కన షేక్ చేసే స్టెప్పు లేస్తుంటే చూడటానికి రెండు కళ్లు సరిపో వట్లేదని అభి మానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా వెండి తెరపై మర్చిపోలేని క్షణాల్లో ఇవి కూడ ఉన్నాయంటూ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ చేసిన ట్వీట్ వైరల్ అవుతోంది.. లవ్ యూ బాయ్ అంటూ సల్మాన్‌పై తనకున్న ప్రేమను ఈ ట్వీట్‌లో ఆయన ప్రస్తావించారు.. ఇద్దరు లెజెండ్స్‌తో స్టెప్పు లేయటం మర్చిపోలేని అనుభూతి అంటూ రామ్‌చరణ్ పేర్కొన్నారు. కాగా ఈద్ కానుకగాఈచిత్రం విడుదల కానుంది..



అందాల భామ మృణాల్ ఠాకూర్ స్టార్ హీరో హృతిక్ రోషన్ 'సూపర్ 30'తో ప్రేక్షకులకు పరిచయమైంది. ఆ తర్వాత ఆమె తెలుగు హిట్ జర్సీ హిందీ రీమేక్‌లో కన్పించింది.. ఆమె టాలీవుడ్ డెబ్యూ మూవీ 'సీతారామం'తోనే స్టార్‌డమ్‌ను సొంతం



## 'సీతారామం' బ్యూటీ ఫొటోలు వైరల్

చేసుకుంది..ఈచిత్రంలో ఆమె ఎంతో అందంగా కన్పిం చింది.. ఇపుడు తన నటన తో చాలా మంది హృద యాలను గెలుచుకుంది.. ఇపుడు కాస్త గ్లామర్ డోస్ పెంచింది.. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో కొన్ని ఫొటోలను షేర్ చేసింది.. అందులో బికినీ ధరించి ఉన్న ఫొటోలు కూడ ఉన్నారు. అల్ట్రా హాట్‌గా కన్పిస్తుందనే కామెంట్లు వస్తున్నాయి.. ఇవి ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.. కెరీర్ విషయానికొస్తే ఈ శుక్రవారం విడుదల కానున్న 'గుమ్రాలో' లో కన్పించ నుంది.. శౌర్యువ్ దర్శకత్వంలో నాని 30వ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది.

# విక్రమ్ 'జాన్‌విక్'



స్టార్‌హీరో విక్రమ్ నటించిన తాజా భారీపాన్‌ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్2 రిలీజ్‌తో సిద్ధంగా ఉన్నారు. తదుపరి తన చిత్ర దర్శకుడు పా రంజిత్‌తో 'తంగలాన్' సినిమా షూట్‌కు సిద్ధంగా ఉన్నారు. ఇపుడు ఆయన ఈ రెండు సినిమాల పనుల్లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం తంగలాన్ మేకోవర్‌లోనే ఆయన ఉన్నారు. తాజాగా ఇదే లుక్ హాలీవుడ్ సెన్సేషనల్ ఫ్రాంచైజ్ క్యారెక్టర్ 'జాన్‌విక్' లాక్ అయిన మారిపోయి కొన్ని ఫొటోలు షేర్ చేశారు.. వీటిలో తాను సూపర్‌స్టైలిష్‌గా కన్పిస్తూ అలరించారు,.ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి..

**టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా తెరకెక్కిన చిత్రం 'మీటర్'.. నూతన దర్శకుడు రమేష్ కదూరి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మిస్తోంది.. నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో అతుల్య రవి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఏప్రిల్ 7న ఈచిత్రం విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్మాత చెర్రీ మీడియాతో మాట్లాడారు.**



# 'మీటర్' స్ట్రాంగ్ కంటెంట్

**బాక్సాఫీసుకి ఏ రేంజ్ 'మీటర్' సెట్ చేశారు?**

టీజర్, ట్రైలర్ చూసే ఉంటారు. వంద మీద స్టార్ అవుతుందని చెబుతున్నాం సినిమా బాగా వచ్చింది.. కాబట్టి చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం.. మీటర్ హై స్పీడ్‌లో ఉంటుంది.

**ఇంతకుముందు మీరు కొంచెం ప్రయోగాత్మక చిత్రాలు చేశారు కదా?**

అవునండి... గోపీచంద్ గారితో ఒక్కడున్నాడు చేశాం. ఇది ప్రయోగాత్మక చిత్రం మత్తు వదలరా.. హ్యాపీబర్త్‌డే చిత్రాలు కూడ ప్రయోగాత్మక చిత్రాలే.. తొలిసారి కమర్షియల్ ఎంటర్‌టైనర్ ఫార్మెట్‌లోకి వెళితే బావుంటుందని మీటర్ చేశాం.. కమర్షియల్ ఎంటర్‌టైనర్ అంటే సాంగ్స్ ఫైట్స్ కామెడీ అన్నీ ఉన్నప్పటికీ బలమైన కథ ఉండాలి... అలాంటి బలమైన కథ మీటర్‌కు కుదిరింది... రమేష్ చాలా మంచి కథతో వచ్చాడు.. కంటెంట్ పరంగా మీటర్ చాలా స్ట్రాంగ్ ఉంటుంది.. మంచి కథని ప్రయోగాత్మకంగా చెప్పొచ్చు.. కమర్షియల్‌గా కూడ ప్రజెంట్ చేయొచ్చు.. దర్శకుడు రమేష్, బాబీ, గోపీచంద్ మలినేని దగ్గరోపనిచేశాడు. కాబట్టి ఆ స్టయిల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది.

**కిరణ్ అబ్బవరం ఎలా చేశారు?**

ఏపాత్రనైనా చేసే యీజ్ ఉన్న నటుడు కిరణ్ అబ్బవరం. ఇప్పటికే చాలా సినిమాలు చేశారు.. ఈపాత్ర కూడ ఆయనకి సరిగ్గా నప్పింది.. మేనరిజం ఎనర్జీ స్టయిల్, ఇలా దర్శకుడు ఏం అనుకున్నాడో దాన్ని కిరణ్ అద్భుతంగా చేశాడు..

**మీ కొత్త ప్రాజెక్టులు?**

రితేష్ రానాతో ఒక ప్రాజెక్టు ఉంది. ఓ కొత్త దర్శకుడితో మరో సినిమా ఉంటుంది

రవితేజ తాజా చిత్రం 'రావణాసుర' సమ్మర్ స్పెషల్‌గా ఈనెల 7న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్ వర్క్స్ పతాకాలపై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు. హీరో సుశాంత్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈనేపథ్యంలో దర్శకుడు సుధీర్‌వర్మ ఈచిత్రం విశేషాలను మీడియాతో పంచుకున్నారు.



# సర్‌ప్రైజ్, షాక్, థ్రిల్ ఎలిమెంట్స్

**'రావణాసుర' ఎలా ఉండబోతుంది?**

సూపర్ ఎక్సయిటెడ్‌గా ఉంటుంది.. సినిమాలో థ్రిల్స్, షాకింగ్ ఎలి మెంట్స్ ప్రధానంగా ఉంటాయి.. అందులో ఏది రివీల్ చేసినా సిని మా చూసినపుడు ఆ థ్రిల్ ఉండదు. ప్రేక్షకుడికి థ్రిల్లింగ్ అనుభూతిని ఇవ్వటానికి దాన్ని హోల్డ్ చేస్తున్నాం.

**రవితేజతో థ్రిల్లర్ జోనర్ సినిమా చేయాలని ఆలోచన ఎలా వచ్చింది?**

రవితేజగారికి పలానా జోనర్ సినిమా చేయాలని ముందుగా ఏమీ అనుకోలేదు. అయితే శ్రీకాంత్ కథ చెప్పినపుడు రవితేజగారికి నచ్చి, నేనైతే బావుటుందని నా దగ్గరకి పంపారు.. కథ విన్నపుడు నాకు ఎక్సయిటింగ్‌గా అన్పించింది.. ఇలాంటి థ్రిల్లర్‌ని ఓ పెద్దహీరో చేయటం ఇంకా ఎక్సయి టింగ్‌గా ఉంది.. రావణాసుర వందశాతం కొత్త జోనర్‌మూవీ. ఇలాంటి కథ.. ఇప్పటి వరకు తెలుగులోరాలేదు.. సినిమాపై చాలా నమ్మకంగా ఉన్నాం.

**తెలుగు సినిమాల్లో ఒక హ్యాపీ ఎండింగ్, హీరో పాజిటివ్ షేడ్ ఉంటుంది కదా..కానీ ఇందులో మీకు ఫ్లిప్ చేసినట్టుగా ఉన్నారు?**

మీరు మళ్లీ కథలోకి వెళ్తున్నారు.. మీరు అన్నట్టుఆ ఆ ఫ్లిప్ ఏంటో మీరు వందశాతం తృప్తి పడతారు. సినిమా చూసిన తర్వాత మన సెన్సిబిలిటీస్ మిస్ అయిన ఫీలింగ్ మీకు రాదని నా నమ్మకం.

**రావణాసుర పాత్ర మణిరత్నం 'రావణ్'ను గుర్తుచేస్తుంది?**

మణిరత్నంగారు ఎగ్జాట్‌గా రామాయణం తీశారు. అయితే ఇందులో నా పేరు పాత్రకి రావణాసుర పేరు సరిగ్గా నప్పుతుంది.. అలా అని నేను రామాయంలోకి వెళ్లలేదు. అయితే రావణాసుర అనే పేరు పెట్టిన తర్వాత దానికి తగ్గట్టు కొన్ని డైలాగులు యాప్ట్ అయ్యాయి. కొన్ని వాడుకున్నాం తప్ప రామాయణంతో సంబంధం లేదు.

**రవితేజ పెర్ఫామెన్స్ గురించి?**

రవితేజగారి పెర్ఫామెన్స గురించి మనందరికీ తెలుసు..నా విజన్‌కు బెటర్‌గానే ఆయన పెర్ఫామెన్స్ చేస్తారు. ఇది కంప్లీట్ రవితేజగారి సినిమా.. పెర్ఫామెన్స్ వారీగా ఆయన సినిమాల్లో టాప్3లో ఉంటుంది

**మీరు ఎక్కువగా థ్రిల్లర్స్ చేయటానికి కారణం?**

నాకు క్రైమ్ జోనర్ మీద సినిమా రన్ చేయటం ఇష్టం.. నాకుహోల్డింగ్ పాయింట్ కావాలి.. తర్వాత ఏం జరుగుతుందని ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురుచూసేలా చేయటం నాకు బాగా ఇష్టం.

**పవన్‌కల్యాణ్‌తో సినిమా గురించి చెప్పండి?**

అది త్రివిక్రమ్‌గారి కథతో ఉంటుంది.. అయితే అది ఎపుడు ఏంటి అనేది త్వరలో తెలుస్తుంది.

# బేబీ సాంగ్‌పై ప్రశంసల జల్లు

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్కేఎన్‌నిర్మాణంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ ప్రధానపాత్రలో నటించిన చిత్రం బేబీ.. ఈచిత్రం నుంచి గతంలో విడుదల చేసిన ఫస్ట్‌లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. తాజాగా సెకండ్ రిలీజ్ సాంగ్‌ను విడుదలచేశారు.. విడుదలైన వెంటనే ఆడియెన్స్ నుంచి అద్భుతమైన స్పందన



వచ్చింది.. ఎఫ్‌హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో నాటి, నేటి సంగీత దర్శకులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.. ఈసందర్భంగా ఈపాటను పాడిన ఆర్య దయాళ్ మాట్లాడుతూ, ఈ పాటను రికార్డింగ్ చేస్తున్నపుడు చాలా చాలెంజింగ్‌గా ఉంది.. పాటలో చాలా స్వరాలు ఉన్నాయి.. కార్యక్రమంలో సీనియర్ సంగీత దర్శకులు రాజ్‌కోటి, ఆర్పీపట్నాయక్, ఎంఎం శ్రీలేఖ, బీమ్స్ మార్క్‌కే రాబిన్, ప్రశాంత్ ఆర్ విహారి, చైతన్ భరద్వాజ్, కమ్రాన్‌తో పాటు పలువురు సంగీత దర్శకులు మాట్లాడారు. కార్యక్రమంలో దర్శకుడు మారుతి, చిత్ర దర్శకుడు సాయి రాకేష్, గీత రచయిత కళ్యాణ్‌చక్రవర్తి, సంగీత దర్శకుడు విజయ్, హీరోయిన్ వైష్ణవిచైతన్య, నిర్మాత ఎస్కేఎన్ తదితరులు మాట్లాడారు.

## మంచినీరు సరఫరాపై సమీక్ష

సోంపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



సోంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ దాసు మాట్లాడుతూ వేసవికాలంలో మండలంలో ఉండే ప్రతి గ్రామానికి మంచినీరు అందజేయాలని అలానే గ్రామంలో ఉండే బోర్స్ మరమ్మతు చేయించి ప్రజలకు ఉపయోగపడేటట్లు చేయాలని, మంచినీరు ప్రతిరోజు కుళాయి ద్వారా నీటిని విడుదల చేయాలని సూచించారు. జగనన్న కాలనీకి ముఖ ద్వారమును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసుతో పాటు ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, హౌసింగ్ డీఈ రామకృష్ణ, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ ప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ అబ్బాస్, కంచిలి ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ ప్రసాద్, మండలంలో గల ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

గార, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందిననాడే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మంగళవారం కళింగప ట్నంలో జరిగిన ఆసరా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపిపి గొండు రఘురాం అధ్యక్షతన జరి గిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మో హన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన నవరత్నాల హామీలు నెరవేర్చిన ఘనత జగన్‌దేనని అన్నారు. ఈనాడు ప్రతి పని ఇంటి వద్దకు వచ్చి అందించే వలంటీర్ వ్యవస్థ ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈనాడు అన్ని ప్రభుత్వ పథకాలు మహిళల పేరు ఇవ్వడం కుటుంబం చక్కబడుతుందని అన్నారు. ఈనాడు కడుపులో పుట్టిన బిడ్డ నుంచి ఆ బిడ్డ విద్యావంతుడైనంత వరకు జగనన్న బాధ్యత తీసుకున్నారని రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని అన్నారు. అలాగే మత్స్యకారులకు భరోసా ఇచ్చిందని అన్నారు. కార్యక్రమంలో కిల్లి కృపారాణి, బొడ్డేపల్లి పద్మజ, గొండు కృష్ణమూర్తి, పీస శ్రీహరి, పీస గోపి, సర్పంచ్‌లు తమ్మినేని మౌనిక, బుద్దా లలితా యర్రన్న, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అల్లిమెరక ప్రాథమిక పాఠశాల ఉత్తమ అభ్యసన కేంద్రం

మందస, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



మండలంలో అల్లిమెరక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల యందు ఉపాధ్యాయుల హాజరు పట్టికను, మధ్యాహ్న భోజనం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అల్లిమెరక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం ఒక ఉద్యానవనంలా ఉందని కొనియాడారు. విద్యార్థులు యొక్క వర్క్‌బుక్‌లను మరియు హోంవర్క్ డైరీలను పరిశీలించి చేతిరాత చక్కగా ఉందని విద్యార్థులకు ప్రశంసలు కురిపించారు. బడితోటను సందర్శించి బడి తోటలో గల కూరగాయలు మరియు మొక్కల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 114 రకాల మొక్కలను చూసి మండల విద్యాశా ఖాధికారి లక్ష్మణరావు ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీహర్ష, ఉపాధ్యాయులను కొనియాడారు. మండలంలో అల్లిమెరక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉత్తమ అభ్యసన కేంద్రంగా ఉందని తెలియజేశారు. నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్న ఎంఇఒ లక్ష్మణరావు ప్రాథమిక విద్య అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారని స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. పాఠశాలలో పండే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో ఉపయోగిస్తున్నారు. పాఠశాల పనితీరు పట్ల ఎంఇఒ పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా లక్ష్మణరావు, డిమిరియా, విజీపురం, జిల్లుండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14న నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్

మందస, ఏప్రిల్ 14 ప్రభాతవార్త



మండలంలో హరిపురం గ్రామంలో ప్రముఖ ప్రైవేటు పాఠశాల విజేత పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జవహర్ నవోదయ విద్యాలయ మోడల్ గ్రాండ్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నామని విజేత స్కూల్ కరస్పాండెంట్ సార మాధవరావు తెలిపారు. అదే విధంగా 13వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోపు విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. విజయం సాధించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు ప్రైజ్‌మనీతో పాటు షీల్డ్‌ను బహుకరిస్తారని తెలియజేశారు. తర్వాత వచ్చే 10 స్థానాలకు కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని మాధవరావు తెలిపారు. ఈ నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్ రాయడానికి ప్రవేశ రుసుంగా 30 రూపాయలను చెల్లించాలని మాధవరావు తెలిపారు. ప్రతి సంవత్సరం విజేత స్కూల్ నుంచి సుమారు పది మంది విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయ వెన్నెలవలస, కోరుకొండ సైనిక్ స్కూల్‌కి ఎంపిక అవుతున్నారని పాఠశాల యాజమాన్యంతో పాటుతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మోడల్ గ్రాండ్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు 8074741726, 9959178746 ఫోన్ నెంబర్లుకు సంప్రదించాలని కరస్పాండెంట్ మాధవరావు తెలిపారు.

## డ్రాపౌట్ టీకా పూర్తి చేయండి

హిరమండలం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

డ్రాపౌట్ టీకా పూర్తి చేయాలని హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కే ంద్ర వైద్యాధికారి డాక్టర్ సిహెచ్.సాయిగీత అన్నారు. హిరమండలం పిహెచ్‌సిలో ఆశాడే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సాయిగీత మాట్లాడుతూ ఎస్‌డిజి సర్వే, లెఫ్ట్ అవుట్ మరియు డ్రాపౌట్ టీకా పూర్తి చేయాలని ఆదేశించారు. 10 నుంచి 19 సంవత్సరాల యుక్తవయస్సులో ఉన్న బాలికల హెచ్‌బి పరీక్షలు 100 శాతం పూర్తి చేయాలని గర్భిణీ స్త్రీలకు ఐరన్ మరియు కాల్షియం సప్లిమెంట్స్, ఎన్‌సిసిడి సర్వే, జ్వరం, సర్వే, కిల్కారీ యాప్, ఇఆషా యాప్ రోజువారి లాగిన్, ఐరన్ సిరప్ 6 నెలల నుంచి 2 సంవత్సరాల పిల్లలు, పింక్ ఐరన్ మాత్రలు అంగన్వాడీ కేంద్రాలు, 5 సంవత్సరాలు పైడిన పిల్లలకు బ్లూ ఐరన్ మాత్రలు, ఆరోగ్యశ్రీ డాశ్చార్జ్ కేసు ఫాలోఅప్‌లు, హైరిస్క్ గర్భిణీ స్త్రీల జనన ప్రణాళిక మరియు రవాణా సౌకర్యాలు, రక్తహీనత పర్యవేక్షణ సాధనం, పైవిషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాబ్‌కార్డులు ఉన్న వేతనదారులను పూర్తిగా పనిలోకి తీసుకోవాలి

హిరమండలం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

జాబ్‌కార్డులో ఉన్న ప్రతీ ఒక్క వేతనదారులను ఉపాధి పనిలోకి తీసుకోవాలని ఎపిడి పి.రాధ అన్నారు. మంగళవారం హిరమండలం మండలం క్లస్టర్ నందు ఎపిడి రాధ ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ 2022-23 ఆర్థిక సంవత్సరం పూర్తయినా ప్రగతి వివరాలు చెప్పారు. అలాగే ఈ 2023-24 కొత్త ఆర్థిక సంవత్సరంలో చేయబోయే పనులు యాక్టివ్ జాబ్‌కార్డు లో ఉన్న వేతనదారులను పూర్తిగా పనిలోకి తీసుకుని రావాలని, రోజువారీ కూలీ 230రూపాయలకు తక్కువ లేకుండా పని చేయించాలని, 100 రోజులు పని కుటుంబాలను జులై నెలాఖరుకు టార్గెట్ ప్రకారం పనులు చేయాలని చెపా ్పరు. అమృత సరోవరం ట్యాంక్‌లు ఈ నెలాఖరుకు పూర్తి చేయాలి. ఈ సంవత్సరం ప్లాంటేషన్‌కొత్త పనులకు సంబంధించి లబ్ధిదారుల వివరాలు తీసుకోవాలి. మండలంకు మునగ నర్సరీను లబ్ధిదారులను గుర్తించి అంచనా వేయాలని తెలియజేశారు. ఈ సమావేశంకు ఎంపీడీఓ బి.శైలజ, సూపరింటెండెంట్ ఎం.రవీంద్రబాబు, హిరమండలం, బూర్జ, ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి, కొత్తూరు, పాతపట్నం నుంచి ఎపిఒలు, ఇసిలు, టిఎలు, బీఫ్టలు తదితరులు హాజరయ్యారు.

## ఉద్యాన యూనివర్శిటీ పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన లక్ష్మణ్

సోంపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్ పెద్దపేట గ్రామంలో గల డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్శిటీ పరిశోధన కే ంద్రాన్ని ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ భగవాన్ ఆహ్వానం మేరకు సందర్శించారు. స్థలం వివరాలను, అందుబాటులో ఉన్న యంత్ర పరికరాలను పరిశీలించి ఈ పరిశోధన కేంద్రానికి కావల్సిన మౌళిక వసతులు మరియు సిబ్బంది నియామకాల కోసం డాక్టర్ భగవాన్‌తో చర్చించడం జరిగింది. ఈసందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా ఉద్యాన రైతులకు మేలు చేయాలని భగవాన్‌ని కోరారు. ప్రిన్సిపాల్ సైంటిస్ట్ సానుకూలంగా స్పందించారని లక్ష్మణ్‌తెలిపారు. ఉద్యాన యూనివర్శిటీ పరిశోధన కేంద్రం మౌళిక సదుపాయాల కోసం మంత్రి అప్పలరాజుతో చర్చిస్తానని లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్‌తో పాటు స్థానిక ఎంపిటీసీ గోవిందరావు, వెంకటప్పలనాయుడు, యుడిఎఫ్ సభ్యులు దున్న గాంధీ, హార్టీకల్చర్ అసిస్టెంట్ హరికృష్ణ మరియు మనోహర్ పాల్గొన్నారు.

## కంచమ్మ తల్లి చల్లదనం

కంచిలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



కంచమ్మ తల్లి చల్లదనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు నిర్ణయించారు. మంగళవారం స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్దసంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. మే 30వ తేదీన ఒక్కరోజు ఈ చల్లదనం కార్యక్రమం భారీగా నిర్వహిస్తున్నట్లు సభ్యులు తీర్మానించారు. అలాగే అమ్మవారికి బంగారం వడ్డానం తయారు చేసేందుకు నిర్ణయించారు. ఈ వడ్డానంకు బంగారం ఇచ్చేందుకు భక్తులు ప్రకటించుకున్నారు. ఇంకా ఎవరైనా దాతలు బంగారం ఇవ్వదల్చుకుంటే కమిటీ సభ్యులకు తెలియజేయాలని కోరారు. సమావేశంలో విరాళాలు పలువురు ప్రకటించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌తో పాటు పాత కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

కంచిలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని పలాస ఆర్‌డిఓ సీతారాం పేర్కొన్నారు. మంగళవారం కంచిలి 1, 2 సచివాలయాలను తనిఖీ చేశారు. అనంతరం సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లుతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఎటువంటి అలసత్వం వహించకుండాపూర్తి పారదర్శకతతో పని చేయాలని ఏవైనా సాంకేతిక సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ హైమావతి, హౌసింగ్ ఎఇ అప్పారావు, ఆర్‌ఐ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళల్లో స్ఫూర్తినింపాలి

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



మహిళల్లో స్ఫూర్తి నింపాలని ముని ్సపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఎస్పీ ఆర్.రాధిక ఆదేశాల మేరకుస్ఫూర్తి అనే కార్యక్రమాన్ని 16వ వార్డు ఫకీరుపేట మండపంపై నిర్వహించారు. మహిళల భద్రత మా బాధ్యత అనే కార్యక్రమంలో చేపట్టిన నాటిక ఆకట్టుకుంది. టౌన్ ఎస్సై కె.గోవిందరావు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అలాగే శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. 18 సంవత్సరాల్లోపు అమ్మాయిలు, 21 సంవత్సరాల్లోపు అబ్బాయిలు వివాహం చేసుకోకూడదని, సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని వివరించారు. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ కార్యక్రమం గురించి వివరించారు. స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పోలీసులు మురళి, మోహిని, సంజీవయ్య, జంగమయ్య, అనూష, కె.సిపూరి, సురేఖ, శాంతి, తనూజ, తదితరులు పాల్గొన్నారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో పోలీస్ కళాబృందం 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్పెషల్ పోలీస్ క్యాడెట్ కూడా పాల్గొన్నారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కోఆర్డినేటర్ టౌన్ హెచ్‌సి రామారావు, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్‌ఎం రషీదాసుల్తానా, ఎఓ ప్రేమ్‌ఖాన్ పాల్గొన్నారు. పురుషోత్తపురం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం లత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. జీవ, అనూష, మోహిని, మురళి, జంగమయ్య, రవి, షన్ముఖరావు, రామారావు, పాల్గొన్నారు.

## యువసూర్య ఆధ్వర్యంలో చలివేంద్రం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



ఎం.తోటూరు రైల్వేగేటు వద్ద గడచిన 17 సంవత్స రాలుగా యువసూర్య చారిటబుల్ ట్రస్టు చలివేంద్రం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రూరల్ ఎస్సై కె.రామకృష్ణ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ పి.దేవేంద్రరెడ్డి, ట్రస్టు చైర్మన్ ఎం.రాంబాబు, హెచ్‌సి రామారావు, చిన్ని బైరి, కె.గోపి, కె.నారాయణ, ఈశ్వరరావు, దేవరాజు, శ్రీను, వరదరాజు, చరణ్, అభిమన్యు సాహు, తదితరులుపాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులకు దుస్తులుపంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు ఫల్గుణరావు కుమార్తె సాత్విక పుట్టినరోజు సందర్భంగాహెచ్‌ఎం లత ఆధ్వర్యంలో దుస్తులుఅందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరాజు, రాజగోపాల్, రాంప్రసాద్, ఈశ్వరి, సత్యవాణి, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, నీలిమ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ బదిలీలపై గుసగుసలు

శ్రీకాకుళం క్రైమ్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

జిల్లా పోలీస్ శాఖలో గత కొద్ది సంవత్సరాలుగా పోలీస్‌కానిస్టేబుళ్లు శ్రీకాకుళం నగరంతో పాటు సమీప ప్రాంతాల పోలీస్‌స్టేషన్‌లో పని చేసేందుకు మాత్రమే మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా జిల్లాలోని ఇచ్ఛాపురం, కవిటి, మందస, టెక్కలి, పాతపట్నం, మెళియాపుట్టి తదితర పోలీస్‌స్టేషన్‌లలో కానిస్టేబుల్, సిబ్బంది లేక అక్కడ కేసులు సకాలంలోపరిష్కారానికి నోచుకోక బాధితులకు సత్వర న్యాయం జరగడం లేదు. జిల్లాలో గత సంవత్సరాలుగా జరుగుతున ్న పోలీస్‌బదిలీలలోకానిస్టేబుళ్లు శ్రీకాకుళం నగరంలోని దిశ పోలీస్‌స్టేషన్‌లతో పాటు సిసిఎస్, ట్రాఫిక్ శ్రీకాకుళం రూరల్ పోలీస్‌స్టేషన్, ఇతర విభాగాలు, ఎస్పీ కార్యాలయంకి, నగరానికి సమీపంలోని ఎచ్చెర్ల, శ్రీకాకుళం రూరల్, గార, ఆమదాలవలస స్టేషన్‌లలో మాత్రమే పని చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పోస్టింగ్ సమయంలో అధికార పార్టీ నాయకులను ఆశ్రయించి ఉన్నతాధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి తమకు నచ్చిన చోట పోస్టింగు వేయించుకుంటున్నారు. శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లో పని చేయడం వల్ల కొత్తకొత్తవ్యాపారాలు పరిచయాలు చేసుకుంటూ ఆడుతూ పాడుతూ ఈ నగర ప్రాంతాల్లోనే ఉద్యోగం చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇటీవల కాలంలో జిల్లాలోని తీర ప్రాంతాల్లోని మెరైన్‌పోలీస్‌స్టేషన్లలో పని చేస్తున్న పలువురు కానిస్టేబుళ్లు పదవీ కాలం ఐదేళ్లు పూర్తి కావడంతో వారిని ఇతర పోలీస్‌స్టేషన్‌లకు పోలీస్ శాఖ బదిలీ చేసేందుకు సిద్ధపడింది. వీరంతా శ్రీకాకుళం నగర పరిధి పోలీస్‌స్టేషన్‌లో విధుల్లో చేరేందుకు గత కొద్ది రోజులుగా తెర వెనుక ప్రయత్నాలు మొదలుపెట్టారు. వీరికి పోస్టింగ్‌లు ఇచ్చే ఎస్పీపై ఒత్తిడి పెంచేందుకు పావులు కదుపుతున్నారు. ఇలా ప్రతి ఒక్కరూ శ్రీకాకుళం పరిసరప్రాంతాల్లో నాటుకుపోతే జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న మండలాల్లో పెద్దసంఖ్యలో ఖాళీలు ఏర్పడి అక్కడ శాంతిభద్రతల సమస్య కొంతమేర తలెత్తుతుంది. అలాగే ఆయా స్టేషన్‌లలో కానిస్టేబుళ్లు ఏళ్ల తరబడి పని చేస్తున్న సిబ్బంది సైతం తమ పిల్లలుచదువులు, వృద్ధులైన తమ తల్లిదండ్రుల వైద్య సేవ నిమిత్తం జిల్లా కేంద్రంతో పాటు సమీప మండలాల్లో ఉద్యోగాల్లో చేరేందుకు బదిలీపై వచ్చేందుకు ఆస్కారం లేకుండా పోతుంది. దీంతో వారంతా ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతూ ప్రాంతాల్లో తప్పనిసరి పరిస్థితుల్లో తీవ్ర అసంతృప్తితో అక్కడే నిర్వహించాల్సిన దుస్థితిలోఉంది. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో అధికారులు, సిబ్బంది రొటేషన్ పద్ధతిలో విధులు నిర్వహించేలా చూడాల్సిన ఆవశ్యకత జిల్లా ఎస్పీపై ఉంది. ప్రస్తుతం జరుగుతున్న పోలీస్ బదిలీలతో పాటు రానున్న రోజుల్లో చేపట్టే బదిలీల విషయంలో ఎస్పి దృష్టి సారించి జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్న పోలీస్‌స్టేషన్‌ల్లో ఖాళీలను భర్తీచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ఆమె చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సి ఉంది.

## డీజీపురంలో దళితుల కాలనీ ఇళ్ల నిర్మాణాలు కూల్చివేత

సంతబొమ్మాళి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురంలో దళితులు నిర్మించుకుంటున్న జగనన్న కాలనీ ఇళ్లను సోమవారం రాత్రి టీడీపీ వర్గీయులు కూల్చివేయడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దండుగోపాలపురంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామానికి చెందిన గొనప సునీత, కోత అమ్మాజీ, నౌపడ తవిటమ్మ, బసవల భారతి, బసవల తులసమ్మ, గుజ్జ అరుద్ర జగనన్న ఇల్లు మంజూరు చేసింది. ఈ మేరకు దళితులు ఇళ్లనిర్మాణాలు చేపట్టారు. అయితే టీడీపీ వర్గీయులు ఆ స్థలం తమదని జెసిబిలతో కట్టుకున్న పునాదులను, పిల్లర్సును కూల్చేసారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడడంతో పోలీసులు మంగళవారం రంగ ప్రవేశం చేసి ప్రస్తుతం గ్రామంలో ఘర్షణలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఆరంగి వసంతరావు వర్గీయులు తమ ఇళ్ల నిర్మాణాలను కూల్చివేసి, తమపై దాడులు కూడా చేశారని దళిత లబ్ధిదారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. టెక్కలి ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు రౌడీ రాజకీయాలు కారణంగా దళితులైన నిరుపేదల మీద టీడీపీ వర్గీయులు దౌర్జన్యాన్ని పాల్పడ్డారని, దళితులు నిర్మించుకుంటున్న జగనన్న ఇళ్లను జెసిబితో కూల్చి వేశారని సర్పంచ్ మార్పు అశోక్ ఆరోపించారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సంతబొమ్మాళి ఎస్సై మధుసూదనరావు వివరణ :

త్వరగా దళితులు నిర్మించుకుంటున్న జగనన్న కాలనీలను సోమవారం రాత్రి జెసిబితో పునాదులు పిల్లర్లు కూల్చి వేశారన్నారు. దీనిపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టీడీపీ వర్గానికి చెందిన మాజీ సర్పంచ్ ఆరంగి వసంతరావు, బెండి విష్ణుతోపాటు మరో 12 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు.

## పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

మెళియాపుట్టి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



మండల పరిధిలో గల పెద్దలక్ష్మీపురం గోకర్ణపురం, గొప్పిలి, కరజాడ, భరణికోట, మర్రిపోడు కె.పరశురాం పురం, బాణాపురం, జాడుపల్లి, పట్టుపురం, చాపర, మెళి యాపుట్టిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమానికి పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి హాజరై కార్య కర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. రాబోయే కాలంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కలిసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. వాలంటీర్లు మరింత సేవా దృక్పదంతో ప్రజలకు సేవ చేయాలని ప్రజ లు మన్నలను పొందాలని అన్నారు. అనంతరం శాసనసభ్యురాలు సచివాలయ కన్వీనర్లుకు జగనన్న నువ్వే మా భవిష్యత్తు కిట్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ ఉదయ్‌కుమార్, జెడ్పిటిసి సభ్యు లు గూడ ఎండయ్య, ఎంపిడిఓ చంద్రకుమారి, తహశీల్దార్ సరోజిని, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, వైఎస్సార్ సీపీ మండల కార్యదర్శి శ్రీకరణం శశిభూషణరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన స్టోర్‌ని ప్రారంభించిన రిలయన్స్ ట్రెండ్స్

సరుబుజ్జిలి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

ప్రముఖ అప్పారెల్, ఫుట్వేర్ మరియు యాక్సరీస్ ప్రత్యేక చైన్ ఎస్‌టిఓ రిలయన్స్ ట్రెండ్స్ విజయనగరం జిల్లాలోని గజపతినగరంలో తమ నూతన ట్రెండ్స్ స్టోర్‌ని ప్రారంభించింది. ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ 6176 అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఈ స్టోర్ గజపతినగరం ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా అందుబాటైన ధరలో తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉందన్నారు. సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్‌వేర్, కిడ్స్‌వేర్, ఫ్యాషన్ యాక్సరీస్ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్‌కింద రూ.3,999 షాపింగ్ చేస్తే రూ.249కి ఆకర్షణీయమైన బహుమతి పొందవచ్చని, రూ.3999 కొనుగోలుపై వినియోగదారులు రూ.2000 విలువ గల కూపన్లు పూర్తి ఉచితంగా పొందగలుగుతారన్నారు.

## పలువురు క్షతగాత్రులను పరామర్శించిన ఎంజీఆర్

కొత్తూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఉప్పరపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎంజీఆర్ వీరాభిమాని పిండి రామారావు గత కొద్ది రోజులు క్రితం ద్విచక్ర వాహనం నుంచి జారిపడి కాళ్లకు గాయాలయ్యాయి. అయితే విషయాన్ని తెలుసుకున ్న పాతపట్నం నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు మంగళవారం క్షతగాత్రుడైన పిండి రామారావును ఆయన స్వగ్రామంలోని ఇంటి వద్ద కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇదే మండలం పారాపురం గ్రామానికి చెందిన ఎంజీఆర్ వీరాభిమాని బుడ్డ చక్రధర్ కూడా ఇటీవల కాలంలో ద్విచక్ర వాహనం నుంచి పడిపోయి చేతికి గాయాలు అవ్వడంతో సమాచారం తెలుసుకున్న మామిడి చేతికి గాయాలైన బుడ్డ చక్రధర్ స్వగ్రామం పారాపురం వెళ్లి ఆయన్ని పరామర్శించి ఆరోగ్యం పరిస్థితులను అడిగి తెలుసుకోవడం విశేషం. క్షతగాత్రులను పరామర్శించిన మామిడి వెంట ఆరుబోలు దశరథరావు, ఎల్.ఎన్.పేట మండల నాయకులు, వెలమల గోవిందరావు, వాలిపల్లి వెంకటరమణ, కోడూరు రామారావు, యర్లంకి తిరుపతిరావు, అంపిలి పోలినాయుడు, పొదిలాపు భాస్కరరావు, కుంచాల బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## గృహనిర్మాణాలపై ప్రత్యేక దృష్టిసారించాలి

కవిటి,ఏప్రెల్4ప్రభాతవార్త:



గృహనిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు అందిస్తూ వారి పనులు వేగవంతం అయ్యేలా గృహనిర్మాణశాఖ అధికారులు సిబ్బంది ప్రత్యేక దృష్టిసారించాలంటూ ఎంఎల్‌సి నర్తు రామారావు అన్నారు. ఈమేరకు మంగళవారంనాడు ఇచ్ఛాపురం నియోజకవర్గం గృహనిర్మాణశాఖ డిఇ రామక్రిష్ణ,కవిటి ఎఇ సాయికిరణ్‌లతోపాటు పలువురు గృహనిర్మాణశాఖ సిబ్బంది అలానే ఇంజనీరింగ్ సిబ ్బంది ఎంఎల్‌సి రామారావును కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.దీంతో రామారావు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గృహనిర్మాణశాఖ సిబ్బంది విధులు సక్రమముగా నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ళనిర్మాణం చేపట్టాలని ముఖ్యముగా జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని మీరంతా మరింత శ్రమిస్తే ప్రభుత్వానికి పేరుప్రఖ్యాతులు వస్తాయని తెలిపారు.

## నాయి బ్రహ్మణుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ

కవిటి,ఏప్రెల్4ప్రభాతవార్త:



నాయి బ్రహ్మణుల ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తున్నట్లు జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజులు అన్నారు.ఈమేరకు మంగళవారంనాడు మండలం బల్లిపుట్టుగ గ్రామములో ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వ యకర్త స్వగృహంలో జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజులను కవిటి,ఇచ్ఛాపురం మండలాలకు చెందిన నాయి బ్రహ్మణులు కలిసి వినతిపత్రం అందించారు.కవిటి మండలం జగతిగ్రామములో నాయిబ్రహ్మణులకు సంబందించి ప్రత్యేక స్థలం ఉందని అందులో కమ్యూనిటీ భవనం నిర్మించేందుకు నిదులు మంజూరు చేయాలంటూ కోరారు.దీంతో జెడ్‌ఫి చైర్మన్ విజయసాయిరాజులు మాట్లాడుతూ నాయిబ్రహ్మణులపై ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపిస్తున్నారని త్వరలోనే వీరికి అన్ని విధాలుగా ఆదుకొనే ప్రయత్నాలు సాగించడంతో పాటు మీ కమ్యూనిటీ భవనానికి అవసరమైన నిధులు సమకూర్చడం జరుగుతుందని అన్నారు.ఈ కార ్యక్రమములో ఇచ్ఛాపురం నియోజకవర్గం నాయిబ్రహ్మణ కులపెద్దలు ప్రతినిదులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితులకు అండగా జగనన్న

కవిటి,ఏప్రెల్4ప్రభాతవార్త:



కిడ్నీ బాదితులకు అండగా ముఖ్యమంత్రి జగనన్న ఎల్లవేలలా ఉన్నారని ఉంటారని కవిటిమండలపరిషత్ ఉపాధ ్యక్షులు పూడినేతాజి అన్నారు.ఈమేరకు మంగళవారంనాడు కవిటిమండలం జగతి గ్రామములో కిడ్నీ బాదతో అల్లాడుతున్న లక్కోజి మల్లేశ్వరరావుకు పదివేలరూపాయిల పించనును అందించే కార్యక్రమములో పాల్గొన్నారు.ఈ సందర్భముగా పూడి నేతాజి మాట్లాడుతూ కిడ్నీబాధితులకు పూర్తి భరోసా కల్పించిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రడ్డి మాత్రమేనని ఆయన ఎన్నికల్లో ఇచ్చిన హామీని తూచా తప్పకుండా పాటించిన మహోన్నత వ్యక్తి జగనన్ననంటూ కొనియాడారు.ఈ కార్యక్రమములో పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా బోరుభద్ర పాఠశాల వార్షికోత్సవం

సంతబొమ్మాళి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, బోరుభద్రలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు చేసిన నృత్యాలు, నాటకం అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోవిందరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న పిల్లలకు నైతిక విలువలు నేర్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రాథమిక దశ నుంచే ప్రభుత్వ బడుల్లో చేర్పించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జ్యోతి, ఉపాధ్యాయులు శ్యామ్‌కుమార్, భవానీ, సిఆర్‌పి కృష్ణారావు, పిల్లల తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, మండల యువజన విభాగం అధ్యక్షుడు ముద్దపు ఆనందరావు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో పని చేస్తున్న వేతనదారులు పనులను వినియోగించుకోవాలని మండలం చిన్నసాన సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య కోరారు. మంగళవారం చిన్నసాన గ్రామంలోని చెరువు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమయపాలన, కొలతల ప్రకారం పనులు చేపడితే గరిష్ట వేతనం అందుతుందన్నారు. చెరువుపనుల ద్వారా చెరువులు అభివృద్ధి చెంది పంట పొలాలకు సాగు నీరు అందే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకుడు రమణ, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ప్రభుత్వ సలహాదారు సజ్జలను కలిసిన లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు

కొత్తూరు, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



విజయవాడలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని పాతపట్నం నియోజకవర్గనేత కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గం పరిస్థితులను అలాగే నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను సజ్జలకు వివరించినట్లు లోతుగెడ్డ అనుచరులు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. పాతపట్నం నియోజక వర్గ పరిస్థితులు విన్న సజ్జల రామకృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనేఅన్ని సమస్యలకు పరిష్కారం చూపనున్నట్లు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సజ్జల లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావుకు హామీ ఇచ్చినట్లు లోతుగెడ్డ అనుచర సభ్యులు తెలిపారు.

## సమయపాలన పాటించండి గరిష్టవేతనం పొందండి

ఆమదాలవలస, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



పని ప్రదేశాల్లో సమయపాలన పాటించడం ద్వారా గరిష్ట వేతనం పొందాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జీవి చిట్టిరాజు ఉపాధిహామీ కూలీలను కోరారు. మంగళవారం ఆమదాలవలస మండలంలోని కట్యాచారులపేట, గార మండలం తూలుగు పంచాయతీ పరిధిలో జరుగుతున్న అమృత్‌సరోవర్ చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన ఈ సందర్భంగా కూలీలు మరియు ఉపాధి సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, కనీసం 6 గంటల సమయం పాటు పని చేయడం ద్వారా రూ.270 పైచిలుకు వేతనాన్ని కూలీలు పొందవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం వేతనదారులకు రోజుకు 15 రూపాయల వేతనాన్ని పెంచిందని వారికి తెలియజేశారు. సిబ్బంది నిర్దేశించిన కొలతల మేరకు పనులు చేయాలని అన్నారు. గరిష్ట వేతనం పొందేందుకు గాను ఎంత మేర పని చేయాలన్న అంశంపై సిబ్బంది వేతనదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. చేపట్టిన పనులు గ్రామానికి, ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా కూలీలు, సిబ్బంది సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పనుల్లో నాణ్యతకు, పారదర్శకతకు పెద్దపీట వేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. సగటు వేతనం పెంపుదల ప్రతి కూలీకి 100 రోజులు ఉపాధి పనిదినాలు కల్పనపై సిబ్బంది ప్రత్యేక దృష్టిని సారించాలని ఆదేశించారు. లక్ష్యాలను చేరుకోలేని సిబ్బంది పట్ల కఠినమైన చర్యలకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఈ పర్యటనలో పీడీ వెంట ఎపిఒలు సంధ్యారాణి, జేఈ నారంనాయుడు, అప్పల నరసమ్మ, ఈసీ రాము, ఇతర ఉపాధిహామీ పథకం సిబ్బంది ఉన్నారు.

## జనం కోసం జనసేన

ఆమదాలవలస, ఏప్రిల్ 4 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం కొంచాడ, చిన్నకొంచాడ గ్రామాల్లో ఆమదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలు, షన్ముఖ వ్యూహం, అధినేత కౌలు రైతులకు అండగా నిలబడే విధానం మరియు నియోజకవర్గంలో పార్టీ గెలిస్తే ప్రజల పక్షాన నిలబడి చేసే పనులు వివిధ అంశాలతో కరపత్రం రూపంలో జనం కోసం జనసేన కార్యక్రమంలో వివరించి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు మండల నాయకులు యలకల రమణ, సిమ్మినాయుడు, బాలు, శివ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

5-4Pg10:Layout 1 4/5/23 12:32 AM Page 1



# అలా బౌలింగ్‌చేస్తే కెప్టెన్సీ వదిలేస్తా

## సిఎస్కే బౌలర్లకు ధోనీ హెచ్చరిక

**చెన్నై:** సుదీర్ఘ విరామం తర్వాత సొంతగ్రౌండ్‌లో బరిలోకి దిగిన సిఎస్కే బ్యాటర్లు చెలరేగి ఆడటంతోనే విజయం సాధించింది. భారీ స్కోరుచేసినా బౌలర్లు ఆకట్టుకోలేకపోవడంతో ఎల్‌ఎస్జీపై కేవలం 12 పరుగుల తేడాతో గెలిచి హమ్మయ అని ఊపిరి పీల్చుకుంది. అయితే మ్యాచ్‌లో పేసర్ల తీరుపై కెప్టెన్‌ధోనీ అసంతృప్తి వ్యక్తంచేసాడు. తరచుగా ఎక్స్‌ట్రాలు ఇస్తుండటంపై బౌలర్లకు కెప్టెన్ సీరియస్ వార్నింగ్ ఇచ్చాడు. చేపాక్ వేదికగా లక్నోతో జరిగినమ్యాచ్‌లో బౌలర్లు ఏకంగా 13 వైడ్లు, మూడు నోబాల్స్‌వేసారు. ఈ మూడు నోబాల్స్‌ను తుషార్‌పాండే వేసాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ రెండు మ్యాచ్‌లు ఆడిన చెన్నై 17 వైడ్లు, ఏడు నోబాల్స్‌వేయడం గమనార్హం. బౌలర్లు వైడ్లు, నోబాల్స్‌వేయడం ధోనీకి ఆగ్రహం రప్పించింది. మ్యాచ్ అనంతరం మహీ మాట్లాడుతూ బౌలర్లు సరిగ్గా బౌలింగ్‌చేయకపోతే తాను జట్టునుంచి బయటకు వెళ్తానని హెచ్చరించాడు. ఫాస్ట్‌బౌలింగ్‌లో మెరుగవ్వాలని పరిస్థితులకు అనుగుణంగా బౌలింగ్‌చేయాలని ప్రత్యర్థి బౌలర్లు ఏంచేస్తున్నారో గమనించడం ముఖ్యం అని ధోనీ చెప్పాడు. బౌలర్లు నోబాల్స్, లేదా ఎక్స్‌ట్రాలు వేయవద్దు. లేదంటే వాళ్లు కొత్తకెప్టెన్‌కింద ఆడాల్సి ఉంటుంది. ఇది నారెండో వార్నింగ్. ఆ తర్వాత నేను వైదొలుగుతాను. మేం అన్నిపరుగులుచేయడానికి పిచ్ బాగుంటమే కారణం అని ధోనీ తెలిపాడు. స్లో ఓవర్‌రేటింగ్‌కారణంగా కెప్టెన్‌పై ఓమ్యాచ్ నిషేధం పడే అవకాశం ఉండటంతో కొత్తకెప్టెన్‌కింద ఆడాల్సి ఉంటుంది జాగ్రత్త అని మిస్టర్‌కూల్ తన బ్యాటర్లను హెచ్చరించాడు.



# వాంఖడే స్టేడియంలో ఒక సీటుకు ధోనీపేరు

**ముంబయి:** సిఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్‌దోనీకి అరుదైన గౌరవం లభిస్తోంది. ముంబయి క్రికెట్ అసోసియేషన్ టీమిండియా మాజీ క్రికెటర్ అయిన ధోనీకి ఈ అపూర్వ గౌరవం ఇస్తోంది. 12 ఏళ్లక్రితం శ్రీలంకతోజరిగిన వన్డేప్రపంచకప్ ఫైనల్ స్మారకార్థం స్టాండ్స్‌లోని ఒక సీటుకు ధోనీ పేరుపెట్టాలనినిర్ణయించింది. 91 పరుగులు నాటౌట్‌గా నిలిచిన ధోనీ సిక్సర్‌తో విన్నింగ్‌షాట్‌కొట్టి 28 ఏళ్ల నిరీక్షణకు తెరదించాడు. శ్రీలంకతో ఫైనల్‌లో దోనీ కొట్టిన విన్నింగ్ షాట్ సిక్స్ స్టేడియంలో ఒకసీటుపై పడింది. ఆ సీటుకు ఇపుడు ధోనీపేరుపెట్టాలని ఎంసిఎ నిర్ణయించినట్లు ముంబయి క్రికెట్‌సంఘం అద్యక్షుడు అమోల్‌ఖేల్ వెల్లడించారు. వాంఖడే స్టేడియంలో కొన్ని స్టాండ్స్‌కు ఇప్పటికే సచిన్ గవాస్కర్, విజయ్ మర్చంట్‌లపేర్లు ఉన్నాయి. ప్రస్తుతం క్రికెట్‌చరిత్రలోనే తొలిసారి వినూత్నంగా సీటుకు ధోనీ పేరుపెడుతున్నారు.

# వెన్నునొప్పి బ్యాటర్‌కు సర్జరీ



**ముంబయి:** భారతక్రికెటర్ శ్రేయస్ అయ్యర్ సర్జరీకి మొగ్గుచూపించాడు. గత కొంతకాలంగా వెన్నునొప్పితో బాధపడుతున్న ఈ మిడిలార్డర్ బ్యాటర్ ఐసిసి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆడాలనే తలంపుతో సర్జరీకి దూరంగా ఉండాలని భావించాడు. కానీ ఫిట్‌నెస్ సాధించేక్రమంలో నొప్పి తీవ్రత పెరగడంతో శాశ్వత పరిష్కారంగా సర్జరీచేయించుకోవాలని ఆతడు నిర్ణయించుకున్నాడు. దాంతోకనీసం మూడునెలలు ఆటకి శ్రేయస్ అయ్యర్ దూరం కానున్నాడు. ఐపిఎల్ 2023కి దూరం అయిన అయ్యర్ సర్జరీ కారణంగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కుసైతం దూరం అవుతోంది. ఈ ఏడాదిచివరిలో భారత్ వేదికగానే వన్డేప్రపంచకప్ 2023 జరుగుతుంది. అప్పటికి పూర్తిస్తాయిలో ఫిట్‌నెస్‌సాధించాలనేది అయ్యర్ టార్గెట్‌గా కనిపిస్తోంది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 7నుంచి 11వరకూ భారత్‌ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే గాయంతో జస్‌ప్రీత్‌బుమ్రా యాక్సిడెంట్‌కారణంగా రిషబ్‌పంత్ డబ్ల్యుటిసికి ఫైనల్‌కు దూరం అయిన సంగతి తెలిసిందే. ఐపిఎల్ గతసీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్టుకు శ్రేయస్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈసారి దూరం కావడంతో కెప్టెన్సీని నితీష్‌రాణాకు అప్పగించారు. ఇప్పటికే ఒక మ్యాచ్‌లో ఆడిన కోల్‌కత్తా టీమ్ ఏడు పరుగుల తేడాతో డక్వర్త్‌లూయిస్ పద్ధతిలో పంజాబ్‌కింగ్స్ చేతిలో ఓడిపోయింది. ఆదివారం గుజరాత్ టైటాన్స్‌తో అహ్మదాబాద్ వేదికగా కోల్‌కత్తా ఆడుతుంది.



# ఐపిఎల్ కామెంటేటర్‌కు కరోనా

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వ్యాఖ్యాతగా ఉన్న భారత మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రా కరోనా బారినపడ్డాడు. హిందీ కామెంట్రీ ప్యానెల్‌లో ఉన్న ఆకాశ్ తనకు కరోనా పాజిటివ్ వచ్చినట్లు మంగళవారం వెల్లడించాడు. దాంతో కొన్ని రోజులు కామెంట్రీకి దూరంగా ఉంటున్నట్లు తెలిపాడు. ఐపిఎల్ హిందీ కామెంట్రీ ప్యానెల్‌లో జహీర్‌ఖాన్, సురేష్‌రైనా, వీరేంద్ర సెహ్వాగ్, అనిల్‌కుంబ్లే, రాబిన్ ఊతప్ప, ఆర్పీసింగ్; పార్థీవ్‌పటేల్ తదితర భారత మాజీ క్రికెటర్లు ఉన్నారు. వీరు ఆకాశ్‌చోప్రాతోకలిసి ఐపిఎల్ మ్యాచ్‌లకు కామెంట్రీ చెపుతున్నారు. కరోనా స్వల్ప లక్షణాలుకనిపించడంతో టెస్టులుచేయించుకోగా పాజిటివ్ వచ్చినట్లు ఆకాశ్ వెల్లడించగానే ప్యానెల్‌లోని మాజీ క్రికెటర్లలో టెన్షన్ బయల్దేరింది. నేటిమ్యాచ్ ఢిల్లీ, గుజరాత్ జట్లమధ్యజరుగుతోంది. ఈమ్యాచ్‌లో కామెంటేటర్‌గా ఆకాశ్ వ్యవహరించాలి. కానీ కొన్నిరోజులపాటు ప్యానల్‌నుంచి ఆతడు తప్పుకున్నాడు.



# ఐపిఎల్‌లో ఆర్సీబీనుంచి రజత్‌పటీదార్ ఔట్

**బెంగళూరు:** ఐపిఎల్ 2023లో ఫీల్డింగ్‌చేస్తూ మోకాలి గాయంతో న్యూజిలాండ్‌కువెళ్లిపోయిన కేన్ విలియమ్సన్ తరహాలోనే ఇపుడు ఆర్సీబీ జట్టులో స్టార్‌ప్లేయర్‌రజత్‌పటీదార్ సీజన్‌నుంచి తప్పుకుంటున్నాడు. ఆర్సీబీ ఈ సమాచారం తన అధికారిక ట్విట్టర్‌లో వెల్లడించింది. కోలుకోడానికి కనీసం మరో రెండు నెలలసమయం పడుతుందని, అందువల్ల ఐపిఎల్‌నుంచి తప్పుకున్నట్లు వెల్లడించింది. కాలిమడమ గాయం కారణంగదా రజత్‌పటీదార్ ఐపిఎల్ 2023నుంచి తప్పుకున్నాడు. ఆతడు త్వరగా కోలుకోవాలనిమేం ఆకాంక్షిస్తున్నామని, గాయం నుంచి త్వరగా కోలుకునేందుకు ఆతడికి మేం సహకరిస్తామని, పటీదార్‌స్థానంలో ఎవరిని తీసుకోవాలన్నది కోచ్‌మేనేజ్‌మెంట్ ఇంకా నిర్ణయించలేదని ఆర్సీబీ ట్వీట్‌చేసింది. గత ఏడాది ఐపిఎల్‌లో రజత్ పటీదార్‌మెరిశాడు. తనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని చక్కగా ఉపయోగించుకున్నాడు. గత ఏడాదిజరిగిన ఎలిమినేటర్‌మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌పై రికార్డుస్థాయిలో సెంచరీచేసాడు. 2022 ఐపిఎల్‌లో ఏడు మ్యాచ్‌లు ఆడిన పటీదార్ 333 పరుగులుచేసాడు. ఈ ఏడాది దేశవాళీ టోర్నీలోనూ పటీదార్ మంచి ట్యాలెంట్‌చూపించాడు. సూపర్‌ఫామ్‌లో ఉన్న ఆతడు గాయంతో టోర్నీకి దూరం కావడం విచారకరం. ఆర్సీబీకి ఆసీస్‌స్టార్‌పేసర్ జోష్‌హేజిల్‌వుడ్‌కూడా గాయంతో ఇబ్బందిపడుతున్నాడు. ఆతడు ఆరంభ మ్యాచ్‌లకు దూరం అయ్యాడు.



# వెయిట్‌లిఫ్టర్ సంజితా చానుపై నిషేధం

**న్యూఢిల్లీ:** భారత వెయిట్ లిఫ్టర్, కామెన్వెల్త్‌గేమ్స్ చాంపియన్ సంజితా చానుకు ఎఎడిఎ షాక్ ఇచ్చింది డోపింగ్ టెస్టులో విఫలం కావడంతో ఆమెపై నాలుగేళ్లపాటు నిషేధం విధిస్తూ నిర్ణయం ప్రకటించింది. భారత వెయిట్‌లిఫ్టింగ్‌సమాఖ్య అధ్యక్షుడు సహదేవ్ యాదవ్‌ధృవీకరించారు. నాడా నిర్ణయంతో సంజితాకు భారీ షాక్ తగులుతోంది. జాతీయ క్రీడల్లో వెండిపతకం గెలిచిన ఆమెనుంచి మెడల్ వెనక్కి తీసుకుంటున్నారు. గత ఏడాదినిర్వహించిన డోపింగ్ టెస్టులో సంజిత పట్టుబడిన విషయం తెలిసిందే. ఆమెనుంచి సేకరించిన శాంపిల్స్‌లో నిషేధిత అనబాలిక్‌స్టెరాయిడ్ డ్రోస్టానోలోన్ మెటాబొలైట్ ఆనవాలు లభించింది. నేషనల్‌గేమ్స్ ఈ సందర్భంగా టెస్టునిర్వహించారు. 49 కిలోల విభాగంలో పోటీపడిన సంజిత రజతం గెలిచింది. ఇపుడు ఆమెను దోషిగా తేలుస్తూ నాడా నిషేధం విదించడంతో ఆమెపతకం వదులుకుంటున్నది. అంతేకాక నాలుగేళ్లపాటునిషేధం కూడా భరించాల్సి ఉంది. గ్లాస్గో కామన్వెల్త్ క్రీడలు 2014లో 48 కిలోల విభాగంలో సంజిత స్వర్ణం గెలిచింది. 2018లో గోల్డ్‌కోస్ట్‌గేమ్స్‌లో 53 కిలోల విభాగంలో ఛాంపియన్‌గా నిలిచింది. కాగా తనపై నిషేధం నేపథ్యంలోసంజితా చాను ఇంతవరకూ స్పందించలేదు.



95 యేళ్ల వృద్ధురాలే కానీ గొప్ప అథ్లెట్.. వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఇండోర్ చాంపియన్‌షిప్స్‌- 2023లో గోల్డ్ మెడల్ సాధించిన ఆమెకు న్యూఢిల్లీ విమానాశ్రయంలో మంగళవారం ఘనస్వాగతం పలికిన అభిమానులు


# జిడిపి అంచనాలకు ప్రపంచబ్యాంకు కత్తెర..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:** ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన నూతన ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థికం నెమ్మదిస్తుందని ప్రపంచ బ్యాంకు తాజా అంచనాల్లో ప్రకటించింది. అధిక ద్రవ్యోల్బణం కారణంగా డిమాండ్ తరుగుదల ఇందుకు ప్రధాన కారణంగా పేర్కొంది. ఈ క్రమంలో కొత్త యేడాది భారత ఆర్థిక వ్యవస్థలో వృద్ధి 6.3 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. ఇదే క్రమంలో ప్రస్తుత ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న ద్రవ్యోల్బణం 6.6శాతం నుంచి 5.2శాతానికి తగ్గుతుందని ప్రపంచ బ్యాంకు పేర్కొంది. అలాగే కరెంట్ ఖాతా లోటు 5.2శాతంగా ఉంటుందని వెల్లడించింది. ఆర్థిక సర్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 6.5శాతం వృద్ధిని అంచనా వేయగా, ఆర్‌బిఐ మాత్రం 2024కి వృద్ధి అంచనాలను 6.4శాతానికి పరిమితం చేసింది. ఇదే క్రమంలో ప్రముఖ రేటింగ్స్ సంస్థ క్రిసిల్ ప్రపంచ స్థూ ఆర్థిక వ్యవస్థలో ఉన్న సవాళ్ల వాతావరణం కారణంగా 2024 నూతన ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6శాతంగా ఉండవచ్చుని అంచనా వేసింది. తాజా ప్రకటనకు ముందు ప్రపంచ బ్యాంకు భారత జిడిపి వృద్ధిరేటు 6.6శాతంగా ఉంటుందని అంచనా వేసింది. అయితే మారుతున్న మైక్రో మ్యాక్రో ఎకనమిక్ కారణాల దృష్ట్యా దానికి 30 బేసిస్ పాయింట్ల మేర తగ్గింది. 6.3శాతానికి పరిమితం చేసింది. పెరుగుతున్న రుణ ఖర్చులు, నెమ్మదిగా ఆదాయ వృద్ధి వంటి కారణాలు ప్రైవేట్ వినియోగ వృద్ధిపై ప్రభావం చూపుతుందని ప్రపంచ బ్యాంకు తన రిపోర్టులో పేర్కొంది. కరోనా మహమ్మారి సంబంధిత ఆర్థిక సహాయ చర్యలను ఉపసంహరించుకున్నందున ప్రభుత్వ వినియోగం నెమ్మదిగా పెరుగుతోందని అంచనా వేసింది. మొత్తానికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు భారత ఆర్థికవ్యవస్థ నెమ్మదించడాన్ని చూడవచ్చుని తాజా రిపోర్టులు చెబుతున్నాయి.




# టాప్ గేర్‌లో ఆటోమొబైల్ రిటైల్ సేల్స్

**బెంగళూరు, ఏప్రిల్ 4:** ఈ యేడాది మార్చి నెలలో దేశీయ వాహన పరిశ్రమలో వాహనాల రిటైల్ అమ్మకాలు 14 శాతం పెరిగి 20లక్షల యూనిట్లకు చేరుకున్నాయని డీలర్ల సమాఖ్య ఫాడా తెలిపింది. పండుగ డిమాండ్‌తో పాటు కొత్త ఉద్గార నిబంధనల అమలు నేపథ్యంలో కొనుగోళ్లు పుంజుకున్నాయి. ఫాడా గణాంకాల ప్రకారం, టూ-వీలర్లు 12శాతం, త్రీ-వీలర్లు 69 శాతం, ప్యాసింజర్ వాహనాలు 14శాతం, వాణిజ్య వాహనాలు 10శాతం పెరిగాయి. ట్రాక్టర్ అమ్మకాలు మాత్రమే 4శాతంతో సింగిల్ డిజిట్ వృద్ధిని నమోదు చేసింది. సమీక్షించిన నెలలో మొత్తం రిజిస్ట్రేషన్లు 2022లో 17,92,802 వాహనాలతో పోలిస్తే గత నెల 13.89శాతం పెరిగి 20,41,847 యూనిట్లకు చేరుకున్నాయి. గత నెల ట్రాక్టర్లు మినహా అన్ని విభాగాల్లో వాహనాల అమ్మకాలు రెండంకెల స్థాయిలో పెరిగాయి. ఈ యేడాది ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు కొనసాగడం, ఎలక్ట్రానిక్ పరికరాల కొరత, కొత్త ఉద్గార నిబంధనల కారణంగా పెరిగే ధరలు పరిణామాలమధ్య అమ్మకాలు సింగిల్ డిజిట్‌కి పరిమితం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా చెప్పారు. ఈ యేడాది వాతావరణ మార్పుల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో అమ్మకాలు నెమ్మదించవచ్చని ఫాడా అభిప్రాయపడింది. ఇప్పటికే మార్చిలో పడిన అకాల వర్షాలు, వడగళ్ల వాన వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వాహన విక్రయాలు ప్రతికూలప్రభావాన్ని ఎదుర్కొన్నాయని మనీష్ రాజ్ పేర్కొన్నారు.



# ఆపిల్ దారిలోనే వాల్‌మార్ట్

**వాషింగ్టన్, ఏప్రిల్ 4:** ప్రపంచంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన యుఎస్ సంస్థలు ఒకదాని తర్వాత మరొకటి ఉద్యోగుల తొలగింపులను ప్రకటిస్తున్నాయి. నెలలు గడిచేకొద్దీ ఈ లిస్టులో కొత్త వారి పేర్లు వచ్చి చేరుతున్నాయి కానీ పరిస్థితుల్లో మాత్రం ఎలాంటి మార్పులు రావడం లేదు. ఈ క్రమంలో మాంద్యం ముప్పు మధ్య ఆపిల్, వాల్‌మార్ట్ తాజా తొలగింపులపై కీలక ప్రకటన చేశాయి. అమెరికాకు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం వాల్‌మార్ట్ తమ కేంద్రాలలో పనిచేస్తున్న 2వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించాలని ప్లాన్ చేస్తోంది. ఆన్‌లైన్ కస్టమర్ల అవసరాలకు మెరుగైన సేవలందించేందుకు కంపెనీ తన కార్యకలాపాలను సర్దుబాటు చేయాలని యోచిస్తోందని పేర్కొంది. టెక్సాస్‌లోని ఫోర్ట్ వర్త్‌లో వెయ్యి మంది ఉద్యోగులను, పెన్సిల్వేనియాలో 600 మందిని, ఫ్లోరిడాలో 400 మందిని, న్యూజెర్సీలో దాదాపు 200 మంది ఉద్యోగులను వాల్‌మార్ట్ తొలగించనున్నట్లు తెలుస్తోంది. కంపెనీ గత నెల రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ త్వరలో పెద్ద తొలగింపులను చూడబోతున్నట్లు వెల్లడించింది. అయితే తొలగింపుల వల్ల ప్రభావితమైన ఉద్యోగులకు సంస్థలో ఇతర పాత్రలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని కంపెనీ నొక్కి చెప్పింది. జనవరితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో కంపెనీ అంతర్జాతీయ వ్యాపార నిర్వహణ ఆదాయం ఏకంగా 72శాతం తగ్గి 300 మిలియన్ డాలర్లకు పడిపోవడంతో కంపెనీ దిద్దుబాటు చర్యలను ప్రారంభించింది. గ్లోబల్ అనిశ్చిత పరిస్థితుల కారణంగా ఐఫోన్ తయారీదారు ఆపిల్ కూడా తన వర్క్‌ఫోర్స్‌ను తగ్గించుకోవడానికి సన్నాహాలు ప్రారంభించింది. కంపెనీ తన కార్పొరేట్ రిటైల్ టీమ్‌లలోని కొన్ని స్థానాల నుంచి ఉద్యోగులను తొలగించబోతున్నట్లు తాజాగా వెల్లడైంది. అయితే వాస్తవంగా కంపెనీలో ఎంత మంది ఉద్యోగులను తొలగించారనే వివరాలు స్పష్టంగా వెల్లడికాలేదు. ఆపిల్ తాజా చర్యలను తొలగింపుల కంటే క్రమబద్ధీకరించే ప్రయత్నంగా చూస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా స్టోర్ల నిర్వహణను మెరుగుపరచడానికి రూపొందించబడ్డాయని కంపెనీ చెబుతోంది.




# పెట్రో ఉత్పత్తులపై విండ్ ఫాల్ టాక్స్ రద్దు

**ముంబై, ఏప్రిల్ 4:** చమురు ఉత్పత్తి దేశాలు ఆకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయంతో ఉత్పత్తిపై విధిస్తున్న విండ్‌ఫాల్ టాక్స్‌ను తొలగించింది. దీనికి ముందు టన్నుకు రూ.3,500 చొప్పున చమురుపై పన్నును కేంద్రం వసూలు చేసింది. డీజిల్‌పై విండ్‌ఫాల్ పన్నును లీటరుకు గతంలో ఉన్న ఒక రూపాయి నుంచి 50 పైసలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. పెట్రోలియం, ఎటిఎఫ్‌పై విండ్‌ఫాల్ పన్నును పూర్తిగా తొలగిస్తున్నట్లు మంగళవారం ప్రకటించింది. చమురు కంపెనీలు ఊహించని విధంగా భారీ లాభాలను ఆర్జించినప్పుడు విండ్‌ఫాల్ పన్నును కేంద్రప్రభుత్వం విధిస్తుంది. జులైలో కంపెనీలకు అధిక లాభాలు వస్తున్న తరుణంలో ఈ పన్నును విధించింది. బ్రెంట్ క్రూడాయిల్ ధరలను అనుకరిస్తూ జులై 2022లో ముడి చమురుపై విండ్‌ఫాల్ పన్నులు టన్నుకు 23,250రూపాయలుగా అప్పట్లో కేంద్ర ప్రభుత్వం వసూలు చేసింది. ఆ తర్వాత మార్చి 21, 2023న దానిని టన్నుకు రూ.3,500కి తగ్గించింది. అయితే తాజాగా ఒపెక్ దేశాల కూటమి ఉత్పత్తిని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో సోమవారం చమురు ధర దాదాపు 6శాతం పెరిగి బ్యారెల్‌కు 84.58 డాలర్లకు చేరుకుంది. గత సంవత్సరం రెండవ అర్థభాగంలో భారత్ బ్యారెల్ చమురును 73.74 డాలర్ల శ్రేణిలో కొనుగోలు చేసింది. ప్రస్తుతం నిపుణుల అంచనా ప్రకారం రానున్న కాలంలో చమురు బ్యారెల్ ధర 100 డాలర్లకు చేరుకుంటుందని తెలుస్తోంది. ఇప్పటికే ద్రవ్యోల్బణం మొండిగా కొనసాగుతున్న తరుణంలో పెరుగుతున్న చమురు ధరలు పరిస్థితులను మరింత క్లిష్టతరంగా మారతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# వాణిజ్యం


# ఐపిఒకు మ్యాన్‌కైండ్ ఫార్మా!

**ముంబై, ఏప్రిల్ 4:** అమ్మకాలపరంగా దేశంలో నాలుగవ అతిపెద్ద ఔషధ సంస్థ. 2022 ఆర్థిక సంవత్సరానికి అమ్మకాల పరిమాణంలో రెండవ అతి పెద్దదిగా రికార్డు సృష్టించింది. తాజాగా కంపెనీ ఈ నెలలో తన ఐపిఓను మార్కెట్లోకి తీసుకొస్తోందని సమాచారం ఉన్నట్లు కూడా తెలిపింది. ఈ క్రమంలో కంపెనీ దాదాపు రూ.4,200 కోట్ల నుంచి రూ.4,700 కోట్లను ఐపిఓ ద్వారా సమీకరించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ప్లాన్ ఆచరణలోకి వచ్చినట్లయితే 2020లో గ్లాండ్ ఫార్మా చేపట్టిన రూ.6,480 కోట్ల ఐపిఓ తర్వాత ఈ విభాగంలో అతిపెద్దదిగా నిలవనుంది. ఢిల్లీకి చెందిన ఫార్మా మేజర్ గతంలో సెప్టెంబర్ 2022లో సెబీకి తన ఐపిఓకు సంబంధించిన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ పేపర్లను దాఖలు చేసింది. ప్రస్తుతం మ్యాన్‌కైండ్ ఫార్మా ప్రైవేట్ ఈక్విటీ సంస్థ క్రిస్ కేపిటల్, కేపిటల్ ఇంటర్నేషనల్ మద్దతుతో కొనసాగుతోంది. కంపెనీకి చెందిన మ్యాన్‌ఫోర్స్ కండోమ్‌లు, ప్రెగ్నెన్సీ టెస్ట్ కిట్ ప్రీగా న్యూస్ ఎమర్జెన్సీ కాంట్రాసెప్టివ్ బ్రాండ్ అన్‌వాంటెడ్-72 మార్కెట్లో చాలా పాపులర్ అయ్యాయి. పైగా మ్యాన్‌ఫోర్స్ అత్యధికంగా అమ్ముడైన కండోమ్ బ్రాండ్‌గా నిలిచింది. ప్రస్తుతం కంపెనీ వేగంగా వృద్ధి చెందుతోంది. అయితే ఐపిఓ వార్తలపై ఇప్పటి వరకు కంపెనీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మ్యాన్‌కైండ్ ఫార్మాను రమేష్ జునేజా స్థాపించారు. సంస్థ 1995లో ఫుల్లీ ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ కంపెనీగా అవతరించింది. కంపెనీ దీర్ఘకాలిక, తీవ్రమైన చికిత్సా రంగాల్లో మెడికల్ ఫార్ములేషన్లను అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్ చేయడంలో వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఇదే క్రమంలో కన్జ్యూమర్ హెల్త్‌కేర్ ఉత్పత్తులను కూడా మార్కెట్లోకి తీసుకొచ్చింది. 2022 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం కంపెనీ మొత్తం ఆదాయంలో దాదాపు 97.60 శాతం దేశీయ మార్కెట్ల నుంచి వస్తోంది.




# మహావీర్ జయంతికి మార్కెట్లు క్లోజ్

**ముంబై, ఏప్రిల్ 4:** ఏప్రిల్ 4న దేశీయ స్టాక్ మార్కెట్లకు మహావీర్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించడం జరిగింది. ఈ క్రమంలో బాంబే స్టాక్ ఎక్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లు మూతపడ్డాయి. అయితే దేశంలోని ప్రముఖ కమోడిటీ ఎక్ఛేంజ్ ఎంసిఎక్స్ కూడా మొదటి ట్రేడ్ సెషన్ కోసం మూసివేయబడింది. కానీ సాయంత్రం 5 గంటలకు రెండవ సెషన్ కోసం తెరవబడింది. వారాంతపు సెలవును పరిగణలోకి తీసుకుంటే 2023 సంవత్సరంలో దేశీయ స్టాక్ మార్కెట్లు 12 రోజుల పాటు సెలవులను కలిగి ఉన్నాయి. ఈ క్రమంలో ఏప్రిల్ నెలలోని సెలవులను గమనించినట్లయితే బిఎస్‌ఇ వెబ్‌సైట్ ప్రకారం ఏప్రిల్ 4న మహావీర్ జయంతి, ఏప్రిల్ 7న గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 14న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రేడింగ్ నిలిపివేయబడుతుంది. ఇవి కాకుండా వారాంతపు సెలవుల్లో కూడా మార్కెట్లు అందుబాటులో ఉండవని ఇన్వెస్టర్లు గమనించాలి. ఈ వారం స్టాక్ మార్కెట్లు చాలా ఒలటాలిటీని ఎదుర్కో నున్నాయి. సోమవారం మార్కెట్లు ప్రారంభానికి ముందుగానే ఒపెక్ దేశాలు తమ క్రూడాయిల్ ఉత్పత్తిని తగ్గిస్తున్నట్లు ప్రకటించడంతో ఆ ఒత్తిడి కనిపించింది. ఇప్పటికే ఉన్న ద్రవ్యోల్బణం ఒత్తిళ్లు, వడ్డీరేట్ల పెంపు వల్ల కొనసాగుతున్న ఆందోళనలకు ఈ నిర్ణం ఆజ్యం పోసింది. దీనికి తోడు రిజర్వ్ బ్యాంకు ఎంపిసి సమావేశాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వడ్డీరేట్ల పెంపు ప్రకటర ఉంటుందా? లేదా ఈసారికి రేట్ల పెంపును సభ్యులు వాయిదా వేస్తారా అనే ప్రకటన కోసం మార్కెట్లు ఎదురుచూస్తున్నాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లకు ఈ వారం పెట్టుబడులు ప్రయాణం కొంత ఆందోళనకరంగానే ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.